Volume – VII
Book No. 4

26th August, 1988
Friday
(4, Bhadra, 1910 S. E)

THE ANDHRA PRADESH

Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు.	507
2.	స్వల్పవ్యవస్థ ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు.	529
3.	సభా కార్యక్రమము.	534
4.	స్వల్పకాలిక చర్చ :	536
	తెలంగాణా ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులు	
	మరియు ఇతర అభివృద్ధి కార్యకలాపాల గురించి	
5.	ప్రకటన :	
	శాసన సభ్యులు శ్రీ వి. రాంభూపాల్ చౌదరిగారి	584
	ఆరోగ్య పరిస్థితి గురించి.	
6.	స్వల్పకాలిక చర్చ :	
	తెలంగాణా ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులు	
	మరియు ఇతర అభివృద్ధి కార్యకలాపాలు గురించి.	585
7.	సభాసమక్షమునందు పుంచిన పత్రములు.	599
8.	1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ, పట్టిక (బడ్జెటు)	
	1988-89 సంవత్సరమునకు గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు.	
	గ్రామీణాభివృద్ధి, ప్రజాభివృద్ధి (ప్రతిపాటింపబడినవి)	600
9.	స్వల్పకాలిక చర్చ :	
	తెలంగాణా ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులు	

[Continued on 3rd cover

Printed by the Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad, at Mohan Press, Nellore on behalf of M/s. Nellore Printers, Association, Nellore.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ జి. నారాయణరావు
ఉప సభాపతి	:	శ్రీ ఏ.వి. సూర్యనారాయణ రాజు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బసిరుద్దీన్ చాబుఖాన్
		శ్రీ ఏ. మహిపాల్‌రెడ్డి
		శ్రీ కె. విజేసంది
		శ్రీ కె. ఎర్రన్నాయుడు
		శ్రీ శివరావు పేట్కార్
		శ్రీ డి. చిన్నమల్లయ్య
కార్యదర్శి	:	శ్రీ ఇ. నదాశివరెడ్డి
సంయుక్త కార్యదర్శులు	.	శ్రీ ఏ. వి. జి. కృష్ణమూర్తి
		శ్రీ సి. వెంకటేశన్
ఉప కార్యదర్శులు	:	శ్రీ పి. సత్యనారాయణశాస్త్రి
		శ్రీ సి. వి. కె. ఎల్. ఎన్. వి. రామశర్మ
		శ్రీ కె. ఆర్. గోపాల్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి. మురళీధరరావు
		శ్రీ వి. వి. ఛాన్కరిరావు
		శ్రీ యస్. సూర్యనారాయణమూర్తి
		శ్రీ బి. కె. రామారావు
		శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి
		శ్రీ ఎ. ఈశ్వరశాస్త్రి
		శ్రీ ఎ. పద్మనాభన్
		శ్రీ జి. సూర్యనారాయణరెడ్డి
		శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి
చీఫ్ రిపోర్టర్		శ్రీ ఎం. హెచ్. కేశవరావు

	మరియు ఇతర అభివృద్ధి కార్యకలాపాలపైన	....	613
10.	1988-89 సంవత్సరపు వార్షిక వ్యయపట్టిక (బడ్జెటు)		
	1988-89 సంవత్సరపు గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు.	....	705
	అభ్యర్థన నెం. IX	రవాణాశాఖ	
	అభ్యర్థన నెం. XV	ప్రజా పనులు	
	అభ్యర్థన నెం. XLIV	రోడ్లు, వంతెనలు	
	అభ్యర్థన నెం. XLIII	చిన్నతరహా ఓడరేవుల అభివృద్ధి (ఆమోదింపబడినవి)	

ఆంధ్రప్రదేశ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(పదకొండు సమావేశము : ఇరవైనాల్గవ రోజు)

శుక్రవారము 26, ఆగష్టు, 1988

(సభ ఉదయం 8-30 గం॥లకు సమావేశమైనది.)

(సభాపతి ఆధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

హైదరాబాదు నగర పాలక సంస్థ కార్పొరేటరుచే నిధుల దుర్వినియోగం

231—

9585-సర్వశ్రీ జి. యస్. యస్. శివాజి(సోంసేట) పి. సుబ్బయ్య (పలమనేరు) కె. సత్యనారాయణ (ఇబ్రహింపట్నం) ఎన్. వేణుగోపాలచారి, (నిర్మల్) కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు నగరపాలక సంస్థలోని పద్మారావు నగర కార్పొరేటరు డివిజను అభివృద్ధికి ప్రభుత్వం ఉదారంగా మంజూరు చేసిన 5 లక్షల రూపాయల సొమ్మును దుర్వినియోగం చేసిన మాట, సదరు కార్పొరేటరు తమ బంధువులకు కాంట్రాక్టులను లభింపజేయుటకు కారకుడన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుపై తీసుకొన్న చర్య ఏమి?

పురపాలకశాఖ మంత్రి (శ్రీ బి. వి. మోహనరెడ్డి) :—

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జి. శ్యాంసుందరశివాజి :— మంత్రిగారు సమాధానంలో తావులేదన్నారు. 5-5-1988వ తేదీన ఒక దిన పత్రికలో వార్త వచ్చింది. పద్మారావునగర్ కార్పొ

డేటరు ఆ డివిజన్ అభివృద్ధికి సుమారు ఎంత డబ్బు ఖర్చుపెట్టి పనులు చేశారు? ఆ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ఆయనకు ఏమయినా దగ్గర బంధువులా?

శ్రీ వి. వి. మోహన్‌రెడ్డి :— మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎచ్చిన సంస్థ ఇది. 1986-87వ సంవత్సరంలో ఆ కార్పొరేటర్ ఏరియాకు రు. 2 లక్షల విలువగల పనులు చేపట్టడం జరిగింది. 1987-88వ సంవత్సరంలో రూ. 3 లక్షల విలువగల పనులు యివ్వడం జరిగింది. అక్కడున్న సమాచారాన్నిబట్టి ఏ ఆధారం లేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— మంత్రిగారు ఒక సీనియర్ ఆఫీసర్ చేత విచారణ జరిపించి వాస్తవాలు తెలుసుకొంటారా?

శ్రీ వి. వి. మోహన్‌రెడ్డి :— గౌరవ సభ్యులు చెబుతున్నారు కాబట్టి తప్పకుండా సీనియర్ ఆఫీసర్ చేత విచారణ జరిపించి వాస్తవాలు తెలుసుకొంటాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :— పత్రికలలో వచ్చే వాస్తవాలన్నిటి గురించి తెలుసుకొంటారా, లేక ఒక్క కార్పొరేటర్ విషయం గురించి పరిశీలిస్తారా?

శ్రీ వి. వి. మోహన్‌రెడ్డి :— ఏది ఎలా వచ్చినా గౌరవ సభ్యులు అడిగారు కాబట్టి నేను చెప్పాను. ఇది మునిసిపల్ కార్పొరేటర్ గురించిన సమాచారం. సీనియర్ ఆఫీసర్ చేత విచారణ జరిపిస్తాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— నామినేషన్‌పైన కావచ్చు, దేనిపైన కావచ్చు, కాంట్రాక్టులు ఇచ్చేది కార్పొరేటరా లేక ఇంజనీర్సా?

శ్రీ వి. వి. మోహన్‌రెడ్డి:— ఇది కార్పొరేషన్‌లో స్టాండింగ్ కమిటీలో యివ్వడం జరిగింది. ఏదయినా వస్తే ఎంక్వయిరీ చేయిస్తాము.

గుంటూరు పట్టణంలో మెరుగైన రీతిలో త్రాగు నీటి సరఫరా

232—

9184-ఎక్స్-సర్వశ్రీ మహమ్మద్‌జాని (గుంటూరు) సిహెచ్. జయరాందాబు (గుంటూరు-II) :— పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయము తెలిపెదరా?

గుంటూరు పట్టణమునకు మెరుగైన రీతిలో త్రాగు నీటిని సరఫరా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా పథకాన్ని చేపడుతుందా, అయినట్లు అయితే, అందుకు సంబంధించిన వివరాలేవి?

శ్రీ వి. వి. మోహన్‌రెడ్డి :— గుంటూరు పట్టణానికి నీటి సరఫరా కోసం ఒక అభివృద్ధి పథకాన్ని 1980లో చేపట్టడం జరిగింది. దాని అంచనా ఖర్చు రూ. 9.48 కోట్లు. ఈ పథకం పని అమలు జరుగుతున్నది.

శ్రీ మహమ్మద్ జానీ :— గుంటూరు పట్టణం సీటి సరఫరా కోసం 9.493 కోట్ల రూపాయలతో 1988వ సంవత్సరంలో ఒక అభివృద్ధి పథకం చేపట్టడం జరిగింది. మెయిన్ స్కీము ఏమో కృష్ణానది నుంచి నేరుగా గుంటూరు పట్టణానికి సీటి సరఫరా కోసం 9.493 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టి అది ఇప్పుడు 25 కోట్ల రూపాయలు అయింది. ఇది ఇప్పటిలో ఎంతని త్వరగా సీరు తీసుకరావాలనే ముద్దేశ్యంతోటి 1985వ సంవత్సరంలో ప్రభుత్వం ఒక మినీ స్కీమును చేపట్టడం జరిగింది. గుంటూరు ఛానల్ నుంచి తక్కెలపాడువద్ద మెయిన్ స్కీము కోసం నిర్మిస్తున్న ఒక నేచురల్ రిజర్వాయర్‌కు సీళ్ళు తీసుకవచ్చే పథకం క్రింద 1985వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది, దానికి కావలసిన నిధులు కూడా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. 1985వ సంవత్సరం డిసెంబర్‌కే ఆ స్కీము పూర్తి చేస్తామని ప్రభుత్వం చేపట్టడం జరిగింది. మరి ఇప్పటి వరకు ఎందుకు పూర్తి కాలేదు? ఎప్పటికోగా పూర్తి చేస్తారు? అలాగే పట్టణంలోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంవద్ద ఓవర్ హెడ్ ట్యాంక్స్‌కు పాత స్కీము అనగా జాగర్లమూడి నుండే సీరు నింపడం కోసం అది నిర్మించబడింది నిర్మించి కూడా రెండు సంవత్సరాలు అయింది. ఓవర్ హెడ్ ట్యాంక్‌కు ఎప్పుడు సీరు అందిస్తారు? మెయిన్ స్కీము ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ బి. పి. మోహన్ రెడ్డి :— గుంటూరు ఛానల్ నుండి 1989వ సంవత్సరం డిసెంబర్‌లో తప్పకుండా సీరు ఇవ్వడం జరుగుతుంది. దాదాపుగా ఇప్పుడున్న దానికంటే 100 లక్షల గ్యాలన్ల కెపాసిటీ ఎక్కువ యివ్వడానికి ఈ స్కీము ఏర్పాట్లు జరగబోతున్నాయి. అఫీసర్లందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. ట్రయల్‌రన్ అంచెల వారీగా చేస్తున్నారు. అదే విధంగా బ్రహ్మానందరెడ్డి స్టేడియం సెప్టెంబర్ 7వ తేదిలోగా స్కీము ఏర్పాటు చేయడం జరుగుతుంది, 1992వ సంవత్సరం నాటికి మెయిన్ స్కీమ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు :— గుంటూరు పట్టణంలోవున్న మంచినీటి సమస్యను మెరుగుపరచడానికి 1980వ సంవత్సరంలో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు దీనిని ప్రారంభించడం జరిగింది. తరువాత 1989వ సంవత్సరం నుంచి నిధులు సరిగ్గా అందక మెయిన్ స్కీమును వదిలిపెట్టి గుంటూరుకు మినీ స్కీమును ఏర్పాటు చేయడం జరిగింది. దానికి కూడా ప్రభుత్వం ఇచ్చే నిధులతోపాటు గుంటూరు మునిసిపాలిటీ దగ్గర నుంచి దాదాపు కోటి రూపాయలు పబ్లిక్ టాక్స్ షేర్స్ నుంచి కలెక్ట్ చేయడం జరిగింది. ఎల్. ఐ. పి. దగ్గర నుంచి మ్యాచింగ్ గ్రాంట్‌గా తీసుకొన్నారు. గుంటూరు మునిసిపాలిటీ నుండి ఎంత డబ్బు కలెక్ట్ చేశారు? ఎల్. ఐ. పి. దగ్గర నుండి ఎంత లోన్ తీసుకొన్నారు? అలాట్ అయినది ఎంత? అలాగే గుంటూరు [illegible] ప్రక్కల అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వుండడవలన పేలాది మంది రైతులు రోజూ [illegible]కడకు రావడం వలన మంచినీరు దొరకక ట్యాంకర్స్‌తో సీరు కొనడం

జరుగుతున్నది. అందువలన ఈ స్కీమును అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వరకు విస్తరించే ప్రతిపాదన ఏమయినా వుందా? టౌన్స్‌లోవున్న షెడ్స్‌ను ఖాళీ చేయించి ఆటో నగర్‌లో పెట్టారు. అక్కడ మంచి నీరు లేక ప్రజలు బాధపడుతున్నారు. కనుక ఆటో నగర్‌కు కూడా ఈ స్కీమును విస్తరిస్తారా?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— ఆటోనగర్ తరువాత ఇక్కడున్న అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ విషయానికి వచ్చినప్పుడు అక్కడి నుండి మునిసిపాలిటీకి రిజల్యూషన్ పంపించినట్లయితే తప్పకుండా ప్రభుత్వం తగిన చర్య తీసుకొంటుంది. మొట్ట మొదట ఈ స్కీము ఎస్టిమేషన్ దాదాపు 949.30 లక్షల రూపాయలు. ఇంతవరకు 667.30 లక్షల రూపాయలు ప్రభుత్వం, 169 లక్షల రూపాయలు ఎల్. ఐ. సి. వారు 60 లక్షల రూపాయలు మునిసిపాలిటీ వారు ఇచ్చారు. ఇప్పటి వరకు 896 30 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 329.13 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— గుంటూరు మునిసిపాలిటీ నీటి సమస్య ఆకాశం అంత దూరంలో కనిపిస్తూ వున్నది. దూరపు ప్రాంతము వారికి ఇక్కడి పరిస్థితి తెలియక గుంటూరుకు మంచినీటి కొరత ఏమిటని అనుకొంటారు. వాస్తవానికి ఇక్కడ మెడలోతు నీళ్లలో వుండి చేపలు పట్టేవాడు కూడా మంచి నీరు త్రాగక చనిపోయినట్లు వుంది. గత 4,5 సంవత్సరాలుగా పట్టణంలో నాలుగింట మూడు వంతులు ఉపయోగానికి పనికిరాకుండా నీరు అందని విషయం మంత్రిగారికి తెలుసా? అత్యవసరంగా వారికి నీరు సరఫరా చేయడానికి వారు ఏర్పాటు చేస్తున్న పథకాలు రేట్లు పెరిగే కొలది, పెరిగే కొలది మరింత కాలం, మరింత కాలం వెళ్ళి ఎనిమిదవ ప్రణాళిక కూడా వెళ్ళిపోయేటట్లు వున్నది. మంచినీటి సమస్య మీద గుంటూరు ప్రజలు విసుకేత్తమైన అసంతృప్తి కలిగి వున్నారు. దానిని నెరవేర్చే బాధ్యత ప్రభుత్వానికి లేదు. మునిసిపాలిటీదే బాధ్యత అని అనుకోవడం పొరపాటని మనవి చేస్తున్నాను. తక్షణం అక్కడి ప్రజల దాహం తీర్చడానికి తీసుకోదలచిన చర్యలేమిటి? ఎంత కాలంలో నీరు సప్లయి చేయగలుగుతారు?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— 1990వ సంవత్సరం నాటికి మెయిన్ స్కీము పూర్తి అవుతుందని చెప్పడం జరిగింది. డిసెంబర్ నాటికి నీరు ఇస్తామని చెప్పడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాతే ఫండ్స్ చక్కగా రిలీజ్ చేస్తున్నాము.

శ్రీ పి. వెంకటపతి :— ఏ డిసెంబర్ 1988 డిసెంబరేనా?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— ఈ యొక్క డిసెంబర్ వరకు అని చెప్పాను.

శ్రీ పి. వెంకటపతి :— ఇది అస్యూరెన్సేనా?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— ఇది అస్యూరెన్సే. గుంటూరు ఛానల్ ద్వారా నీరుఈ యొక్క డిసెంబర్ నాటికి యివ్వడం జరుగుతుంది.

(ఆ) అట్టి వివాహాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికై ప్రభుత్వం ప్రత్యేక పథకాలను వేటినైనా చేపడుతున్నదా?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి) :—

(అ) ఆ దంపతులలో ఎవరయి ఒకరు షెడ్యూల్డు కులానికి, షెడ్యూల్డు తెగకు, లేదా వెనుకబడిన తరగతులకు చెంది యున్నట్లయితే, ప్రోత్సాహక గ్రాంటుగా రూ. 1,000/- లను ఇచ్చే ఒక పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ గ్రాంటులో కొంత మొత్తాన్ని గృహోపకరణాలను సమకూర్చు కొనడానికి నిర్వాహకుల చేస్తు వుల రూపంలో ఇవ్వడం జరుగుతున్నది. కులాంతర వివాహం చేసుకున్న వారి సంతానానికి చట్టబద్ధంగా రాయితీలయినటువంటి స్కాలర్‌షిప్పులు, హాస్టలు సౌకర్యాలు ఇతర విద్యా విషయ రాయితీలను ఇవ్వడం జరుగుతుంది. షెడ్యూల్డు కులం, షెడ్యూలు తెగలకు చెంది కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు ప్రాధాన్యత ఇచ్చి, వారి పేర్లు, పంపించవలసిందిగా ఉపాధికల్పన కేంద్రాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

(ఆ) అవునండీ. ఆనికి సంబంధించి కులాంతర వివాహాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ క్రింది ప్రత్యేక కార్యక్రమాలను కూడా ప్రవేశపెట్టింది.

కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు

(i) ఇండ్ల స్థలాల పథకం క్రింద ఒక శాతం ఇండ్ల స్థలాలను కేటాయించడం.

(ii) కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు ఎంగిలు ఉపాధి కల్పన పథకం క్రింద ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. ఆర్. జయదేవనాయుడు :— ఇంకకు ముందు పేపర్స్‌లో హరిజనుల అమ్మాయిని పెళ్లి చేసుకుంటే 5 ఎకరాల భూమిని ఇస్తామని పబ్లిసిటీ చేసి ఉన్నారు. మరి ఆ విధంగా ఈ ప్రభుత్వం కూడా హరిజనుల అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే అయిదు ఎకరాల నేలను అందరికి ఇస్తారా? ఈ సంవత్సరం ఈ వివాహాలకు కేటాయించిన సొమ్ము ఎంతో తెలియపరచాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ప్రభుత్వం దగ్గర ఒక స్కీము ఉంది. నేను ఇంతకు ముందు కూడా ఒక ప్రశ్నకు జవాబు చెపుతూ గౌరవసభ్యులకు తెలియజేసాను. లాండ్ కొంత పర్చేస్ చేసి హరిజనులకు ఇవ్వడం జరుగుతుంది. డ్రై లాండ్ అయితే రెండు ఎకరాలు, వెట్ లాండ్ అయితే ఒక ఎకరం, ఇంతా కొంచెము ఖరీదు అయిన లాండ్ అయితే 50 పెంట్లు ఇవ్వడం జరుగుతూ ఉంది. ఆ విధమైన స్కీమ్ మరి ఒకటి ఉంది. ఈ సంవత్సరం ప్రభుత్వం రు. 8 లక్షలు ఈ కార్యక్రమానికి మంజూరు చేసిందని చెప్పి గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జాని :— వర్ణాంతర వివాహాలు చేసుకున్న వారు మీరు ఇస్తున్న రా యితీల కోసం అర్జీలు పెట్టుకొని ఉన్నారు. నా లెటర్ హెడ్ మీద డిస్ట్రిక్ట్ కలక్టర్‌కి వ్రాశాను. ఇలాంటి సందర్భములలో కనీసం ఉపాధి సౌకర్యం - గ్రామోదయ పథక ములో ప్రిఫరెన్స్ కూడా ఇవ్వాని చరిస్థిరి ఉంది. మరి ఇలాంటి వివాహాలు జరిగిన ఎన్ని కేసులలో మీరు ప్రభుత్వపరంగా సహాయం చేశారు? ఎంతమందికి లాండ్ ఇచ్చారు, లేకపోతే ఎంతమందికి ఉపాధికల్పన చేశారన్నది రాష్ట్రీ వ్యాప్తముగా చేసినది లెయజేయవలసిందిగా రము ద్వారా కోరుచున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్ట బడుతూ ఉంది. 1985-86లో రు. 4 23 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది. ఎలాట్‌మెంట్ రు. 4.53 లక్షలు, బెనిఫిషియరీస్ 423 మంది. అదే విధంగా 1986-87 చూసినట్లు అయితే రు. 3.75 లక్షలు మంజూరు చేయడం జరిగింది రాష్ట్రం మొత్తం మైన. రు 3.36 లక్షలు ఖర్చు చేయడం జరిగింది, 336 మంది బెనిఫీషియరీస్. అదే విధంగా 1987-88లో రు. 7,10,500 మంజూరు చేయడం జరిగింది. రు. 3,06,000 ఖర్చు చేశారు. బెనిఫిషియరీస్ 306 మంది. గౌరవసభ్యులు గుంటూరు జిల్లా గురించి లెయ చేశారు. రు. 25 లేలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది అందులో కేవలం రు. 9 లేలు ఖర్చు అయింది. అప్లికేషన్స్ పెట్టిన వారందరికి ఇవ్వడం జరిగింది. సర్టిఫికేట్స్ ప్రొడ్యూస్ చేయకపోతే మాత్రం ఇవ్వడం జరగదు. అన్ని సర్టిఫికేట్స్ ప్రొడ్యూస్ చేసినట్లు అయితే తప్పకుండా ఇప్పడం జరుగుతుంది. గౌరవసభ్యులు ఏమైనా స్పెసిఫిక్ కేసు లెయజేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ వి. చినమల్లయ్య :— ఈ మధ్య వ్యవసాయ కూలీల సంఖ్య పెరుగుతోంది. ఈ కుల వృత్తుల లేకుండా వీరిని నిరుద్యోగం చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? వర్ణాంతర వివాహాలు చేసుకోవడానికి ప్రోత్సహించే కార్యక్రమములో చేసుకున్న వారికి అర్హులైనటు వంటి వారికి ఉద్యోగాలు ఇచ్చే అవకాశం గురించి ఆలోచిస్తారా? అర్హతలేని వారికి రు. 10 లేలు ఇచ్చి ప్రోత్సహించే కార్యక్రమం చేపడతారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— గౌరవసభ్యులు ఈ వృత్తుల కుళ్ళి కంపు కొడు తోంది అన్నారు. ప్రభుత్వం చేసేటటువంటి కార్యక్రమం గౌరవసభ్యులకు లెయను. అందరూ కూడా సంఘం మారాలని ప్రయత్నంచేస్తే ఏదైనా మారుతుంది. లేకపోతే ఒక ప్రభుత్వమే ఏదో చేసేస్తుందనికాదు. వీరి ఇంటర్‌క్యాస్ట్ మేరేజెస్ చేసుకున్న వారికి ప్రభుత్వపరంగా తప్పకుండా ఎంకరేజ్‌మెంట్ ఉంది. అందుకే వారికి ఇవ్వవలసిన రాయితీల్ని ఇస్తూడం జరుగుతోంది.

శ్రీ వి. చినమల్లయ్య (ఇంటర్వ్యూ) :— అర్హులైన వారికి ఉద్యోగాలు, అర్హులు కాని వారికి కనీసం రు. 10 వేలయినా ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— రు. 10 వేలు వరకు అనేటటువంటి ఆలోచన లేదు కాని కొంతవరకు ఇంక్రీజ్ చేసేటటువంటి ఆలోచన ఉంది. ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇంత అని స్పెసిఫిక్‌గా చెప్పే దానికి లేదు.

(ఇంటరిప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— పెనాల్టీయల్ కమిట్‌మెంట్ ఉంది. ఆమె నంతహాగా చెప్పడానికి వీలులేదు.

This has to be discussed in the Cabinet. Then only she can say.

శ్రీమతి కె ప్రతిభా భారతి :— ఉద్యోగాల గురించి నేను జవాబులోనే తెలియ చేయడం జరిగింది. 'ఏ' ప్రశ్నకు జవాబుగా షెడ్యూల్డు కులం, షెడ్యూల్డు తెగలకు చెంది కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు ప్రాధాన్యత ఇచ్చి వారిపేర్లు పంపించ వలసిందిగా ఉపాధికల్పన కేంద్రాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని నేను తెలియజేసాను.

శ్రీ యు సాంబయ్య (నేరెళ్ల) :— ఉద్యోగాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అంటున్నారు. ఉద్యోగాలలో ఒక నిర్దిష్టమైన పెరసంటేజ్ కు కులాంతర వివాహాలు చేసుకున్నవారికి ఇవ్వడానికి ప్రభుత్వ పరంగా నిర్ణయించడం జరుగుతుందా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి — లేదండి.

మిస్టర్ స్పీకర్ :— సంఖ్య డెఫినెట్‌గా మన దగ్గిర లేదు.

శ్రీ యు. సాంబయ్య :— కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ఎంత మందికి భూములు ఇవ్వబడ్డాయి, ఇండ్లు ఇవ్వబడ్డాయి అన్న లెక్కల వివరాలు తెలియ పరచాలని మంత్రిగారికి అడుగుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఇంటర్ కేస్ మేరేజెస్ చేసుకున్న వారికి ఇన్‌సెంటివ్స్ తప్పకుండా ఇవ్వడం జరుగుతోంది. స్పెసిఫిక్‌గా ఎంతమందికి ఇచ్చారు రాష్ట్రమంతా అన్ని జిల్లాల వారీగా అన్ని సమాచారం ప్రస్తుతం నేను చెప్పలేను అని తెలియ పరుస్తాను.

శ్రీ కె వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— మంత్రిగారు ఉద్యోగాలలో ఇది అమలు పరచడంలేదు. ఇప్పటి వరకు ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి, ఎంతమందికి ఉపాధి కల్పించారు అన్నది తెలపాలి. సర్టిఫికేట్స్ ఇచ్చిన వారికి మాత్రం రు. 1000 ఇచ్చేది వాస్తవం. కాని ఉద్యోగాలలో మాత్రం ఉపాధి కేంద్రాలలో కాని, ఇటు ఇచ్చేవారు కాని దీనిని పాటించడం లేదు. అసలు 1985 నుంచి ఎంతమందికి ఇచ్చారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— టేబుల్ మీద ఇన్ఫర్మేషన్ పెడతానని ఇంతకు ముందే చెప్పాను.

శ్రీ వి. రామయ్య (నిడుమోలు) :— కులాంతర వివాహాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసుకున్న ఇన్‌సెంటీవ్స్ సరిపోయేవి కాదు. కులాంతర వివాహం చేసుకున్నవారు ఆదర్శముగా ఉండాలి అంటే వారి జీవితానికి గ్యారంటీ ఉండాలి, సమాజములో. అ గ్యారంటీ కావాలి అంటే భూమికాని ఉద్యోగవసతికాని కల్పించాలి. ప్రభుత్వ పరంగా రు. 1000 ఇచ్చాము, ఇంకోటి ఇచ్చాము అంటే వీటిని ప్రోత్సహించడానికి వీలుపడదు. కనుక కాస్త భూమి ఇద్దో లేకపోతే ఆ ఇద్దరిలో కనీసం ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చేటటువంటి పథకాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ? లేకపోతే దీనిని ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. దీని గురించి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

3.50 శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అధ్యక్ష, ఇంటర్ క్యాస్ట్ వివాహాలు చేసుకొనే వారికి ప్రభుత్వం ఆల్‌రెడీ రాయితీలు ఇస్తూ వున్నది. వర్ణాంతర వివాహం చేసుకొనే వారికి ఇండ్ల స్థలాలను, ఉపాధి కల్పనా పథకాల క్రింద ప్రిఫరెన్స్ యివ్వడం జరుగుతుంది.

శ్రీ పి. రామయ్య :— ప్రిఫరెన్స్ కాదు, దానికి ఒక జీ. ఓ. ప్రత్యేకమైన ఆర్డర్ వుండాలి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— జీ. ఓ.లో పొందుపరచిన దానినే చదువుతున్నాను.

మిన్టర్ స్పీకర్ :— వివాహము అయిన తరువాత విడాకులు ఇచ్చిన వారిని వుద్యోగములో నుంచి తీసివేయాలి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అది కరెక్టే. బెనిఫిట్ కోసం పెండ్లి చేసుకొని తరువాత వదిలిపెడితేకూడా కష్టమే.

శ్రీ పి. రామయ్య :— జీవనానికి గ్యారంటీ వుంటే డైవర్స్ తీసుకోడు.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్) :— మనకు స్వాతంత్ర్యం వచ్చి 42 సంవత్సరాలు పూర్తి అయింది. ఈ కులతత్వం నశించాలని కోరుకొంటున్నాను. ఈ కులతత్వం నశించడానికి ప్రభుత్వం ఏదయినా ప్రోత్సాహం ఇస్తున్నదా ? ముఖ్యంగా వర్ణాంతర వివాహాలు యువకులే చేసుకొంటారు కాబట్టి వుపాధి కల్పించే విషయం ఆలోచన అంటున్నారు. అలాంటి వివాహాలు యువకులే చేసుకొంటున్నారు కాబట్టి వారికి ఉద్యోగాలు అయితే ఇవ్వలేము కాని కనీసం భర్తకుకాని భార్యకుకాని వుపాధి కల్పన క్రింద లోన్ ఇచ్చి, వాళ్ళు ఒక కుటుంబాన్ని మెయిన్‌టైన్ చేయడానికి తప్పకుండా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొంటారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఆలోచిస్తుంది ప్రభుత్వమని చెప్పలేదు. మేము జీ. ఓ.లో పొందుపరిచాము. కులాంతర వివాహాలు చేసుకొన్న దంపతులకు ప్రత్యేక వుపాధి కల్పనా పథకాలలో ప్రాధాన్యత ఇచిపరకే పెట్టాము.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి) :— ఈ కులాంతర వివాహాలకు ఒక ప్రత్యేకమైన నదుపాయాలు ఏర్పాటుచేసి, ఇంపార్ట్‌న్స్ ఇస్తే తప్ప మనం ఏదో వెయ్యి రూపాయలు ఇస్తున్నాము, ఇండ్ల స్థలాలు ఇస్తున్నామంటే సరిపోదు, వారు యిస్తున్నా ఇది ఆటోమాటిక్‌గా, జనరల్‌గా ఇస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే ఈ వెయ్యి రూపాయల కొరకే, ఇన్‌సెన్టివ్స్ కొరకే వివాహాలు చేసుకొంటారా? అలా గాకుండా కులాంతర వివాహాలు చేసుకొన్న వారికి సమాజంలో వాళ్ళుగా బ్రతకడానికి వుద్యోగం కల్పించాలి. ఒక ప్రత్యేకమైన భృతి కల్పించాలి. ఉద్యోగాల కొరకే వివాహాలు చేసుకొని వెంటని డైవర్స్ తీసుకొంటారని ,మంత్రిగారు చాలా బాగా మాట్లాడారు. తెలుగు ఆడపడుచుల మీద వాళ్లకున్న అపగాహన చాలా గొప్పది. ఉద్యోగాల గురించి పెండ్లి చేసుకొని తరువాత డైవర్స్ ఇచ్చే ఖర్మ ఈ తెలుగు ప్రజలకు పట్టిందనుకోవడంలో లాభంలేదు, వారికి సమాజంలో ఒక స్టేటస్ కల్పించాలి. అందుకొరకు వాటికి ప్రత్యేకంగా వెుద్యోగాలు కల్పించి ఇండ్ల స్థలాలు కల్పిస్తారా?

మిస్టర్ స్పీకర్ :— ఇన్‌సెన్టివ్స్ కాదు. సోషల్ రిఫార్మ్ రావాలి. బూజు పట్టిన వ్యవస్థలో మార్పు రావాలి. మానసిక పరివర్తన రావాలి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ :— ఎలా ఏస్తుంది? దానికి ప్రత్యేకమైన రూల్ కల్పిస్తే ఏస్తుంది. వెయ్యి రూపాయలు, ఇండ్ల స్థలాలు మామూలుగానే ఇస్తున్నారు. పెండ్లిండ్లు చేసుకొంటానే యివ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్ :— మీకు ఆందోళన ఎందుకు? ఏదయినా ఇంపార్టెన్స్ ఇస్తారు.

శ్రీ బి. హనుమంతు (పాలేరు) :— ఈ కుల వ్యవస్థ మారిపోవాలని అందరు రాజకీయనాయకులు చెబుతున్నారు, ఈ కుల వ్యవస్థలో కొన్ని కులాలను సూచించే రెడ్లు, రావులు, ఇలా పేర్లు వున్నాయి. వీటిని తీసివేసే శక్తి ఈ రాజకీయనాయకులకు లేదా? ఏ జిల్లాలో ఎంత మందికి వుపాధి కల్పన ఏర్పాటు చేశారు? ఎన్ని దరఖాస్తులు జిల్లాల వారీగా వచ్చినవి?

మిస్టర్ స్పీకర్ :— ఆల్‌రడీ ఆవిడ ప్రామిస్ చేసింది.

శ్రీ డి. శ్రీపాదరావు (ముంధని) :— ఇన్‌సెన్టివ్స్ క్రింద వెయ్యి రూపాయలు ఇస్తున్నారుగదా, మరి ఆ వెయ్యి రూపాయలు కూడా ఎక్‌లాస్‌పూర్ గ్రామంలో కులాంతర వివాహాలు చేసుకొని మూడు సంవత్సరాలు అయినా ఇంతవరకు వారికి ఎలాంటి ఇన్‌సెన్టివ్స్ ఇవ్వలేదు. వారికి ఇప్పుడు ఒక కూతురు కూడా జన్మించింది. కులాంతర

వివాహం చేసుకొన్నందుకు అతనిని మర్డర్ కూడా చేయడం జరిగింది. పోలీసు ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు. ఇలాంటి ఇన్‌సెన్సిటివ్స్ ఇవ్వని ఇన్‌ఫర్మేషన్ మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? ఈ ఇన్‌ఫర్మేషన్ మీద యాక్షన్ తీసుకొంటారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— గౌరవసభ్యులు చూడు సంవత్సరముల క్రిందట అని చెప్పారు. 1986-87వ సంవత్సరములలోని విషయం అయి వుండవచ్చు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి 6 వేల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. దానిలో 3 వేల రూపాయలు ఖర్చు అయింది. వారు స్పెసిఫిక్‌గా ఏమయినా అందలేదని అంటే తప్పకుండా ఇస్తాము.

శ్రీ డి. శ్రీపాదరావు :— కరీంనగర్ జిల్లాను ఇచ్చారు. ఎక్‌లాస్‌పూర్ గ్రామానికి డబ్బు అందలేదని చెప్పాను. ఎంక్వయిరీ చేసి ఆమెకు ఇప్పిస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— వారు సర్టిఫికేట్స్ ప్రొడ్యూజ్ చేయవలసిన అవసరం వున్నది. తప్పకుండా ఇస్తాము.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :— ఈ వర్ణాంతర వివాహాలు జనరల్‌గా ప్రేమించి పెండ్లి చేసుకొనే వాటిలో జరుగుతూ వుంటాయి. సామాన్యంగా స్టూడెంట్స్ చేసుకొంటూ వుంటారు. అలా చేసుకొన్నప్పుడు వాళ్లు హైయ్యర్ స్టడీస్ చదువుకోడానికి - ఎం. ఎస్. సి. కానీ, బి. ఎస్. సి. కానీ, మెడికల్‌లో కానీ, ఇంజనీరింగ్‌లో కానీ వాళ్లకు ప్రోత్సాహం కల్పించడానికి ఏమయినా పర్సెంటేజ్ ఏర్పాటు చేస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అలాంటి వారికి స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం జరుగుతుంది.

యువశక్తి కార్యక్రమాలు

286—

9493-సర్వశ్రీ ఎం. కాశిరెడ్డి, జి. నాగిరెడ్డి, ఎస్. వేణుగోపాలచారి:- యువజన సేవల మరియు క్రీడలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ఏయే జిల్లాలలో 'యువశక్తి' కార్యక్రమాలను ప్రారంభించిన విషయం వాస్తవమేనా :

(ఆ) ఆ కార్యక్రమాల ద్వారా క్రీడాకారులకు అందజేస్తున్న సహాయం ఏమి?

యువజనసేవలో, క్రీడల శాఖామంత్రి (శ్రీ జె. ఆర్. పుష్పరాజ్):—

(అ) అవునండీ.

(ఆ) యువశక్తి కార్యక్రమాల ద్వారా క్రీడాకారులకు ప్రత్యేకంగా విశిష్టమైన సహాయం ఏదీలేదు.

యువశక్తి కార్యక్రమం క్రింద శిక్షణకై గుర్తించిన యువజనులు

237—

9717. శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్) యువజన సేవలు మరియు క్రీడల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో యువశక్తి కార్యక్రమం క్రింద శిక్షణా సదుపాయములు ఇచ్చుటకై గుర్తించిన యువజనుల సంఖ్య ఎంత ;

(ఆ) యువజనులకు ఎంపికచేయుటకై అనలంభించిన విధ్యయ ప్రమాణము లెవ్వి;

(ఇ) సదరు పథకం క్రింద గరపిన శిక్షణ ఎట్టిది, వారికి ఏ ఏ రంగాలలో ఉపాది అవకాశాలు కల్పించబడినవి;

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :—

(అ) యువశక్తి కార్యక్రమం క్రింద మొదటి బృందంలో 400 మంది అభ్యర్థులను గుర్తించడం జరిగింది. రెండవ బృందంలో శిక్షణ పొందటానికి మరో 700 మంది అభ్యర్థులను గుర్తించడమౌతుంది.

(ఆ) అభ్యర్థుల ఎంపికలో మండలాన్ని ప్రాతిపదికగా తీసుకోవడం జరుగుతుంది, కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి, వయో పరిమితి 18 నుండి 35 సంవత్సరాలు అర్హమైన కేసుల విషయంలో వయో పరిమితి సడలింపు వుంటుంది. ప్రతి జిల్లాలోను ఈ క్రింది వారితో ఎంపిక మండలి ఏర్పాటయింది.

1. జిల్లా కలెక్టరు — చెయిర్మను
2. సంబంధిత సంస్థల ప్రిన్సిపాళ్లు — సభ్యులు
3. జనరలు మేనేజరు, సంబంధిత జిల్లా పారిశ్రామిక కేంద్రం — సభ్యులు
4. యువకో ఆర్డినేటరు/యువశక్తి ప్రతినిధి — సభ్య సమావేశ కర్త
5. యువశక్తి రాష్ట్ర స్థాయి సంఘం సభ్యులు — సభ్యులు

ఎంపిక మండలివారు ఈ క్రింది అర్హతలను ప్రధానంగా పరిగణించారు.

1) వయోజనులు.

2) ఎసిసి. ఎస్‌సిసి, స్కౌట్ గ్యాడెట్లు.

3) యువజన కార్యకలాపాలలో పాల్గొన్నవారు.

4) వికలాంగులు.

5) షెడ్యూలు కులాలు. షెడ్యూలు జాతులు, వెనుకబడిన తరగతులకు రిజర్వేషను నియమావళిని అనుసరించడమంది.

సి) ఎంపిక చేసిన యువజనులకు ఈ క్రింద నైపుణ్యాలలో శిక్షణ ఇస్తారు.

1. గ్రామీణ ఎలక్ట్రిషియన్.

2. గ్రామీణ మెక్నీషియన్.

3. గ్రామీణ ఆటో మెక్నీషియన్.

4. గ్రామీణ ఎలక్ట్రిక్ మెక్నీషియన్.

5. గ్రామీణ గృహ నిర్వహణ.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):— ప్రశ్న నం. 9493 (236). మరియు 9717 (237) రెండు ప్రశ్నలు ఒకటే శాఖకు సంబంధించినవి కాబట్టి రెండు కలిపి ఒకేసారి చర్చించుకొంటే సమయము కలిసి వస్తుంది.

మిష్టర్ స్పీకర్:— అలాగే చేద్దాము.

డా॥ ఎస్. వేణుగోపాలాచారి :— రాష్ట్రంలోని ఏదు జిల్లాంలో అనగా ఏ. ఏ జిల్లాల్లో మేప్ చేశారు, జిల్లా వైజ్ బడ్జెట్ అలకేషన్ ఎంత, మా అదిలాబాద్ జిల్లాలో ఎంపిక సంఘం ద్వారా సెలక్షన్స్ జరగలేదు. అందుచేత పర్టిక్యులర్స్ యివ్వమని కోరుతున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :— యువశక్తి కార్యక్రమాన్ని శ్రీకాకుళం, విశాఖ పట్టణం, కృష్ణా, చిత్తూర్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ ఈ ఏదు జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఈ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో కార్యక్రమం మీద 36 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 68 లక్షల రూపాయలు ఈ ప్రోగ్రామ్ క్రింద కేటాయించడం జరిగింది. తరువాత అదిలాబాద్ జిల్లాలో ఈ ఎంపిక సంఘం కాన్‌స్టిట్యూట్ చేయడం లేదని చెప్పడం జరిగింది. ఎంపిక సంఘంలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వుంటారు. వారు వివిధ అంశాలను దృష్టిలో పెట్టుకొని వెయిటేజెస్ ఇస్తూ ఎంపిక చేయడం జరిగింది.

.00 శ్రీ ఎ. మాధవరెడ్డి :— మంత్రిగారు మొదటి దశలో 400 మందిని, రెండవ దశలో 700 మందిని మొత్తం 1100 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని సమాధానం చెప్పారు. ఈ 1100 మందిలో ఎంతమందికి శిక్షణ ఇవ్వడం జరిగింది, ఎంతమందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది, శిక్షణ పొందే అభ్యర్థులకు స్టయిఫండ్ ఇస్తున్నారా, యూత్ సర్వీసెస్‌ను, యువశక్తిని మెర్జ్ చేసే ప్రతిపాదన వున్నదా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :— గత సంవత్సరం 400 మంది అభ్యర్థులకు ఎంపిక చేసి ట్రయినింగ్ ఇవ్వడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం 700 మందిని ఎంపికచేసి ట్రయినింగ్ ఇవ్వడం జరుగుతున్నది. కోర్సు సంవత్సరం వుంటుంది, దానిలో తొమ్మిది నెలలు ఇన్‌స్టిట్యూషనల్ ట్రయినింగ్, మూడు నెలలు ఎక్స్‌పీరియన్స్‌షిప్

పెంటుంది ఈ సంవత్సర కాలంలో నెలకు ఒక్కొక్క క్యాంటీన్‌కు 800 రూపాయలు మెస్ వార్డీల క్రింద, ఇతర ఖర్చుల క్రింద ఖర్చు చేయటం జరుగుతున్నది.

శ్రీ, ఎమ్. బాలకృష్ణారావు (గన్నవరం) :— యూనిట్ క్రింద ఎస్టాబ్లిష్‌మెంట్ నుండి కొంతమంది లేకి క్యాంటీన్‌లకు చిత్తూరు జిల్లాలో ట్రైనింగ్ ఇచ్చి ఇస్తుంది ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన పబ్లిక్ ట్రేనింగ్ సెంటర్‌లో ఎడ్రెడిటెడ్‌గా తీసుకోలేదు. చేర్చుకున్నవారికి కూడా స్టయిఫండ్ ఇవ్వలేదు. ఎలా ట్రైనింగ్ ఇస్తున్నదో దానిని ఎడ్రెడిటెడ్‌గా చేర్చుకోవాలని, చేర్చుకున్న వారికి స్టయిఫండ్ ఇవ్వాలని ఆదేశాలు ఇస్తారా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :— చిత్తూరు జిల్లా ముసలి గుంట సబ్‌స్టేషన్‌లో ముగ్గురు లేకి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ఈ సంవత్సరం 20 మందికి ట్రేడింగ్ ట్రైనింగ్ చేసుకోవడం జరిగింది. ఎడ్రెడిటెడ్‌గానే ఇటువంటి ట్రైనింగ్ సెంటర్‌లలో ఇప్పించడం జరుగుతున్నది.

శ్రీ ఎ. మాధవరావు :— యువశక్తిని, యూనిసెఫ్‌వాళ్ళను కలిపే ప్రయత్నం చేస్తున్నారా? యువశక్తిలో స్టాఫ్ లేని స్టేషన్‌లలో మీ స్టాఫ్ ఆపరేట్ చేస్తున్నట్లు మీ దృష్టికి వచ్చిందా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :— యూనిసెఫ్‌ను, యువశక్తిని కలిపే ప్రతిపాదన లేదు. ఈ రెండూ సెపరేట్ ప్రోగ్రామ్స్. గ్రామీణ యువతను ఎంపిక చేసి వారికి సరైన మార్గం చూపి రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేయడం ముఖ్యంగా వుంది. యూనిసెఫ్‌లో క్రింద వేరే షెడ్ ప్రోగ్రామ్ వుంది. ఎక్కడ ఫ్రీ ఎనర్జీ ఉన్నా యువత కేంద్రం కూడా యూనిసెఫ్ డిపార్టుమెంటు తరపున పని చేస్తున్నది. జిల్లాలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేని మాట వాస్తవమే. ప్రస్తుతం జిల్లా కలెక్టరు యూనిసెఫ్ కో ఆర్డినేటర్‌గా ఉపయోగపడడం జరుగుతున్నది. ఇక స్టేట్ ఫండ్ మినిమమ్ అవుతున్నట్లు మా దృష్టికి రాలేదు. నెలకు 800 రూపాయలు ఇవ్వాలని జి.వో. ఇస్యూచేసి కలెక్టరుకే ఎలాట్ చేయడం జరిగింది. కలెక్టర్ ఆర్డర్ ద్వారా స్టయిఫండ్ రిలీజ్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. నాగేశ్వరరావు (దొత్తగూడెం) :— స్టయిఫండ్ 800 రూపాయలు నాకు సంవత్సరాలకు పెంచి ఇస్తున్నారా? ఇంకా ఏమైనా తేడాలు వస్తే ఎంత వరకు పెంచి ఇస్తారు? ఈ విధానానికి ప్రభుత్వం చేస్తున్న సహాయం ఏమీ లేదు. ఏమి చేస్తారో చెప్పండి?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :— ట్రైనింగ్ పొందే ఆ సంబంధిత వ్యక్తులు ఇన్సూరెన్స్ లర్నర్‌షిప్‌లో ఎన్‌రోల్ చేస్తున్నారు. ఎందుకంటే 117 మందిలో 44 మంది వరకు ఇన్సియర్ ఆర్గనైజర్స్‌గా వున్నారు. వీరి ఆఫీస్‌లో ఉంచినట్లైతే యువశక్తి యూనిట్స్ రిజిస్టరు చేసుకోవడం, రిజిస్టరు అయినవాటి ద్వారా గ్రామాలకు సంబంధించిన

గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో వారిని ఇన్‌వాల్వ్ చేయడం జరుగుతుంది. ట్రయినింగ్ ఫార్తి అయిన తరువాత ఒక్కొక్క అభ్యర్థికి 2 వేల రూపాయలు విలువచేసే కిట్‌ను ఇవ్వడం జరుగుతుంది

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— మూర్ సర్వీసెస్‌కు కేటాయించిన డబ్బు ఎంత? యువశక్తికి కేటాయించిన డబ్బు ఎంత? మూర్ సర్వీసెస్‌కు పున్న చైర్‌మన్, డైరక్టర్‌కి పున్న చైర్‌మన్‌లలో అయ్యే ఖర్చు ఎంత? ట్రయినింగ్ సెంటర్స్‌కు అయినున్న ఖర్చు ఎంత? ఎంత మంది అభ్యర్థులకు ఉద్యోగాలు దొరికాయి, ఎంతమందికి దొరకలేదు? ఆ వివరాలు చెప్పగలరా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :— యువశక్తికి మేనేజింగ్ చైర్మన్ పున్నారు కాని మూర్ సర్వీసెస్‌కు చైర్మన్ లేరు. యువశక్తి ప్రోగ్రాము క్రింద ఎంపిక చేసిన అభ్యర్థులకు ట్రయినింగ్ ఇచ్చే నిమిత్తం కొండాపూర్‌లో 25 ఎకరాలలో నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను కోటి రూపాయల వ్యయంతో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు చేసిన అభ్యర్థనను ఆమోదించినందుకు ఐ. టి. ఐ. లకు, పాలిటెక్నిక్‌లకు ఎట్టాంటి వేసి ట్రయినింగ్ ఇవ్వడమని జరుగుతున్నది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : గత సంవత్సరం, ఈ సంవత్సరం మూర్ సర్వీసెస్‌కు ఎంత డబ్బు ఎలాట్ చేశారు? యువశక్తికి ఎంత డబ్బు ఎలాట్ చేశారు, యువశక్తి చైర్మన్, ఆయన ఆఫీసు మెయింటెనెన్స్ ఎంత ఖర్చు చేస్తారు?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ : మూర్ సర్వీసెస్ గురించి విడిగా లు రావాలంటే సభ్యులు ప్రత్యేకంగా ప్రశ్న వేయాలి. గత సంవత్సరం అభ్యర్థులు ట్రయినింగ్ నిమిత్తం రు. 88 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం 88 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించడం జరిగింది.

9.10 శ్రీ పి. జనార్ధనరెడ్డి : మరి మూర్ సర్వీసెస్‌కు ఎంత అమౌంట్ అలాట్ చేసినారు?

మిస్టర్ స్పీకర్ : — ఆ డీటైల్స్ అన్నీ టేబుల్ మీద పెట్టించండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : — యువశక్తి ప్రోగ్రాము గురించి అయినా చెప్పమనండి.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ : — మూర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి 11 లక్షల రూపాయలు, యువశక్తికి సంబంధించి 88 లక్షల రూపాయలు, నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించి ఒక కోటి రూపాయలు కేటాయించడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జానీ :— మొదటి ప్రశ్నలో ప్రధానంగా స్పోర్ట్స్‌మెన్‌కు ఈ యువశక్తి కార్యక్రమాలలో రిజర్వేషన్లు ఇస్తారా అని ప్రశ్నించడం జరిగింది. దానికి

మంత్రిగారు ప్రత్యేకంగా ఏమీ ఏర్పాట్లు లేవని చెప్పారు. ఇప్పటికయినా నరే స్పోర్ట్స్ మెన్‌లకు ప్రత్యేకంగా యువశక్తి కార్యక్రమాలలో రిజర్వేషన్స్ ఏర్పాటు చేస్తారా? జిల్లాలో ఈ కార్యక్రమాలన్నీ చేస్తామంటున్నారు. అందులో టెక్నికల్‌వైజ్ ఆయిల్ ఇంజన్లు. ట్రాక్టర్లు, రిగ్గులు, చేతి పంపులు, సీటి పంపులు, రేడియోలు, టి. వీ.లు, లౌడ్ స్పీకర్లు, ఆడియో, వీడియో వీటికి సంబంధించి జిల్లాల్లో కలెక్టరు కమిటీ చైర్మన్‌గా వుండి ఈ కార్యక్రమాలు తీసుకొంటామంటున్నారు. జిల్లాల్లో వర్క్‌షాప్‌లు లేవు. వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేసే కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందా? అది లేకపోతే ఈ వుద్దేశ్యం అసలే పనికిరాదు. వర్క్‌షాప్‌లు ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో నెహ్రూ యువక కేంద్రం ద్వారా అయినా చేయండి లేకపోతే ఇండస్ట్రీయల్ ద్వారా చేయండి. ఇక్కడ సర్టిపై చేయబడిన కేటగిరీలో టెక్నీషియన్స్‌ను తయారు చేయడం కోసం వర్క్‌షాప్‌లు అవసరం అవుతాయి. కాబట్టి ప్రభుత్వ పరంగా వర్క్‌షాప్‌లను చేపడతారా? స్పోర్ట్స్‌మెన్‌లకు ప్రత్యేకంగా ఏమయినా రిజర్వేషన్స్ ఏర్పాటు చేస్తారా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :— స్పోర్ట్స్‌మెన్‌లకు సంబంధించి ప్రభుత్వం పరిశీలించడం జరుగుతుంది. స్పోర్ట్స్‌మెన్‌లకు ఒక సంవత్సరం ట్రెయినింగ్ ఇచ్చిన తరువాత 2 వేల రూపాయల విలువచేసే కిట్ వారికి యివ్వడం జరుగుతుంది. తరువాత వారు మండల్ వైజ్ యువశక్తి యూనిట్‌గా రిజిష్టర్ కావాలి. తరువాత ప్రభుత్వ పరంగా కానీ. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్స్ ద్వారా కానీ వాళ్లను ఇన్‌వ్వాల్ చేయాలనేది ప్రభుత్వ వుద్దేశ్యం.

శ్రీ మహమ్మద్ జానీ :— ఇప్పుడు జిల్లాల్లో ఏ సెంటర్స్‌లో ట్రెయినింగ్ యిస్తారు?

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :— గుంటూరు జిల్లాలో ఇస్తాము.

శ్రీ మహమ్మద్ జానీ :— ఎలక్ట్రికల్ మోటార్‌లు, రీవైండింగ్‌లు, ట్రాక్టర్లు, రిగ్గులు, గ్రామీణ ప్రాంతంలో వున్న సీటి పంపులు, చేతి పంపులు తయారు చేయడానికి ఎక్కడ ట్రెయినింగ్ సెంటర్స్ వున్నాయి?

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :— 9 నెలలు ఇన్‌స్టిట్యూషనల్ ట్రెయినింగ్ యిచ్చిన తరువాత 3 నెలలు ప్రభుత్వమే ప్రభుత్వం యొక్క సంస్థలలోనూ, ప్రయివేట్ సంస్థలలో కానీ అప్రెంటిష్‌షిప్ ట్రెయినింగ్ ఇప్పించడం జరుగుతూ వున్నది. తరువాత సొసైటీ రిజిస్ట్రేషన్ అవుతుంది.

శ్రీ సి. హెచ్. జయరాంబాబు :— ఇప్పుడు గిరిజన శాఖా మంత్రిగారు యువశక్తి పేరుతో నిరుద్యోగులైన యువకులకు ఎలక్ట్రిసిటీలోను, ఆడియో, వీడియో ట్రెయినింగ్‌లు ఇస్తామన్నారు. స్వశక్తి పేరుతో ఇండస్ట్రీ డిపార్ట్‌మెంట్ కూడా కొంత మందికి ట్రెయినింగ్ యివ్వడం జరుగుతుంది. ఆ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి,

సంబంధంలేదా? ఎందువల్లనంటే ఆ ట్రెయినింగ్ పిరీయడ్‌కాగానే వాళ్ళు రోడ్లమీద వుండడం జరుగుతూ వున్నది. యువశక్తి అని చేపట్టిన కార్యక్రమానికి నెహ్రూ యువక కేంద్రం నుంచి డబ్బులు రావడం జరుగుతూ వున్నది. రూరల్ ఏరియాలలో యాక్టివిటీస్ పెంచడానికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు దేశ వ్యాప్తంగా నెహ్రూ యూత్ క్లబ్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం యిస్తున్న డబ్బును రాష్ట్ర ప్రభుత్వం యువశక్తి అనే కార్యక్రమంగా పేరుమార్చి దానికి డైవర్ట్ చేస్తున్నదని మేము అనుకొంటున్నాము. ఎందుకంటే కలెక్టరును కమిటీ చైర్మన్‌గా నెహ్రూ యూత్ సెంటర్ కో ఆర్డినేటర్‌ను ఎక్స్ అఫిషియో సెక్రటరీగా పెట్టారు. కనుక డబ్బు ఏమో కేంద్ర ప్రభుత్వంది పేరేమో రాష్ట్ర ప్రభుత్వముది. ఇది యథార్థమేనా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :— యూత్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ యువ శక్తి ప్రోగ్రామ్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది. కేంద్రానికి సంబంధించిన నెహ్రూ యువక కేంద్ర కార్యకలాపాలన్నీ యూత్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ కో ఆర్డినేట్ చేయడం జరుగుతూ వున్నది. అయితే ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ఒక డెసిషన్ తీసుకొని ఈ యూత్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ కంట్రోల్ క్రింద నెహ్రూ యువక కేంద్రం పని చేయడానికి వీలులేదని నెహ్రూ యువక సంఘటన అని పేరు మార్చడం జరిగింది. కేవలం వారు ఆఫీసర్లమీద ఆధారపడకుండా యూత్ కాంగ్రెస్‌కు చెందిన వారినే ఆర్గనైజర్స్‌గా పేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కేవలం పార్టీ పరంగా మా కార్యక్రమం చేయడానికి కేంద్రం తలపెట్టిందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— మన రాష్ట్రంలో జిల్లా స్థాయిలో క్రీడల ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించడానికి జాతీయ స్థాయిలో అర్జున్ అవార్డ్ యిస్తున్నారు. మరి ఈ క్రీడలను ప్రోత్సహించడానికి మన రాష్ట్రంలో ఏకలవ్యుడనే అవార్డ్‌ను యివ్వడానికి ప్రభుత్వం ఏమయినా యోచిస్తున్నదా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :— నెహ్రూ యువక కేంద్రం సెంట్రల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ తరఫున గతంలో నేరుగా పనిచేసింది. అయితే డిపార్ట్‌మెంట్‌తో సంబంధం లేకుండా ఒక ఎం. పి. గారిని వేసి యూత్ కో ఆర్డినేట్స్‌ను కూడా రీ పాట్రియేట్ చేసి వారి ఒరిజినల్ డిపార్ట్‌మెంట్‌కు మరి పార్టీ కార్యకర్తలందరిని కూడా యూత్ కో ఆర్డినేటర్స్‌గా దేశం అంతా కూడా అన్ని జిల్లాల్లో నియమించడం జరిగింది.

(ఇంటరప్షన్)

SRI A. DHARMA RAO (Duggirala) :— It is highly objectionable, Sir.

MR. SPEAKER :— You put the question. Let him speak. I will get the answer provided one person speaks.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— కేంద్రం నుంచి పెచ్చే డబ్బులు యువశక్తి కింద ఖర్చు పెడుతున్నారు.

శ్రీ పిహెచ్. జయరాంబాబు :— సెంట్రల్ గవర్నమెంట్ నెహ్రూ యువ సర్వీస్‌కు డబ్బు ఇస్తుంది. దానిని రాష్ట్ర ప్రభుత్వం యువశక్తి కార్యక్రమంగా మార్చిందా? ఆ డబ్బు ఖర్చు పెడుతున్నారా అని అడిగితే దేశ వ్యాప్తంగా నెహ్రూ యువ సంఘటన అని పెట్టారు. యూత్ కాంగ్రెస్ వాళ్లను ఆర్గనైజర్స్‌గా వేస్తున్నారని అన్నారు. యూత్ కాంగ్రెస్ అంటే పార్టీ వాళ్లను వేస్తున్నారనే పద్ధ్యేశంతో అన్నారు, ఆ విషయం మాకు అర్థం కాలేదు, దానిని పొలిటికలైజ్ చేయాలి. ఒక కామెంట్ చేశారు, ఎక్కడ యూత్ కాంగ్రెస్ వాళ్ళను అపాయింట్ చేశారు.

మిష్టర్ స్పీకర్ :— నెహ్రూ యువక కేంద్రంలో ఎవరు రావాలన్నది వీరికి సంబంధంలేదు. కాబట్టి యూత్ కాంగ్రెస్ వస్తుందా అనే కండిషన్స్ అన్నీ కేంద్రమే నిర్ణయించుకోవాలి. You answer whether the same funds are utilised for yorth services

SRI A. DHARMA RAO :— He bid not answer but he has thiown on the Central Government.

MR. SPEAKER :— You put the questton and don't expect the answer as you desire let him answer in his own way.

SRI A DHARMA RAO :— It should not be contraty the questton.

శ్రీ జె. ఆర్, పుష్పరాజు :— కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నెహ్రూ యువ శక్తి కేంద్ర విధులను ఈ రాష్ట్ర ప్రభుత్వ యూత్ సర్వీస్ డిపార్ట్‌మెంట్ క్రింద వివియోగించడం లేదు. పోతే మారినటువంటి కేంద్ర ప్రభుత్వ విధివిధానాన్ని మాత్రం ప్రస్తావించడం జరిగింది.

మిష్టర్ స్పీకర్ :— డోన్ట్ వే దట్. బాల్‌రెడ్డిగారు అడిగిన ఏకలవ్య గురించి చెప్పండి.

శ్రీ జె ఆర్. పుష్పరాజు :— 'ఏకలవ్య' అవార్డ్ ప్రవేశపెట్టే ఆలోచన ప్రస్తుతానికి లేదు.

సంగారెడ్డిదగ్గర శివంపేట రహదారి నంతెన నిర్మాణం పూర్తి చేయుట

238—

*9908- సర్వశ్రీ జి. నాగిరెడ్డి, బి. జనార్ధన్ (చెన్నూర్), పి. చంద్రశేఖర్ :- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) మెదక్ జిల్లాలో సంగారెడ్డి సమీపాన చూదు సంవత్సరాల క్రితం చేపట్టిన శివంపేట రహదారి వంతెన నిర్మాణం ఇంకనూ పూర్తికాని విషయం వాస్తవమేనా;

(ఆ) ఎప్పటిలోగా సదరు వంతెన నిర్మాణాన్ని పూర్తిచేసి దానిపై రాకపోకలను అనుమతించు అవకాశం కలదు ?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :—

(అ) అవునండీ.

(ఆ) 1989 సెప్టెంబరు నాటికి పూర్తవుతుంది.

శ్రీ పి. చంద్రశేఖర్ :— ఈ పని మొదలయి ఎన్ని రోజులు అయింది ? ఇంతవరకు జరగకుండా పుంచడానికి కారణాలు ఏమిటి ?

శ్రీ కె. జానారెడ్డి :— పని మొదలు అయి సుమారు నాలుగు సంవత్సరాలు కావస్తుంది. కాని కాంట్రాక్టర్ కొంత ఆలస్యం చేయడం మూలాన కొన్ని డిజైన్స్‌లో మార్పులు రావడం, వీటన్నిటి దృష్ట్యా ఆలస్యం అయింది. కాంట్రాక్టరుకు ఎప్పటి కప్పుడు నోటీసు ఇస్తూ 21 వేల రూపాయల పెనాల్టీ వేసి చసూలు చేయడం జరిగింది. ఇప్పుడు పని చుమ్మరంగా జరుగుతుంది. సెప్టెంబర్ నాటికి అని వారికి సమాచారం అందించినప్పటికి జూన్ వరకు పని పూర్తి చేయడానికి ఆదేశించి వున్నాము. జూన్ వరకు పని పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నాను.

ఎల్-34 వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ డీప్‌కట్

239—

*9881- సర్వశ్రీ ఎ. లక్ష్మీనారాయణ (మిర్యాలగూడ), ఎన్ రాఘవరెడ్డి (నక్రెకల్), పి. వెంకటపతి, బి. వెంకటేశ్వరరావు (మధిర) :— పెద్ద తరహా, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయమును తెలిపెదరా :

(అ) నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద తలపెట్టిన ఎల్-34 ఎత్తిపోతల పథకం క్రిందగల ప్రజలు ప్రధాన కాలువ డీప్‌కట్ వద్ద, ఆ ప్రాంతంలో భూగర్భజలాలు తరగిపోవటం వలన ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఎల్-34ను మంజూరు చేయటానికి ప్రస్తుత స్థితి ఏమిటి ;

(ఇ) సదరు ఎత్తిపోత పథకం ఎప్పటికి మంజూరు అవుతుంది?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :—

(అ) అవునండీ,

(ఆ) (ఇ) ఎల్-34 ఎత్తిపోతల నీటి పారుదల పథకానికి హైడ్రాలాజికల్ అనుమతి నిచ్చే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది.

9.20 శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎంతకాలం నుండి పరిశీలిస్తున్నారు? ఎంతకాలంలో పరిశీలన పూర్తి అవుతుంది? నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద 9.60 టి. ఎమ్. సి. వేస్టేవాటర్ ఎలొకేషన్ వుంది. 72వ మైలు వరకూ లక్ష ఎకరాలకు ఇవ్వాలని వుంది. దాని క్రింద నీరు ఇవ్వటానికి అవకాశం వుంది. 9.44 టి.ఎమ్.సి. నీరు వాడుకున్నా ఇంకా 1.1 విల్వ వుంది. దానితోపాటు ఎ.ఎల్. 35 ఎత్తిపోతల పథకం క్రింద 1.20 టి. ఎమ్. సి. నీటిని ఉపయోగించటం లేదు. వెంసూరు పథకం క్రింద 518 ఉపయోగించడం లేదు. ఈ విధంగా మిగిలివున్న నీటిని ఎలాట్ చేయటానికి అవకాశం వుంది. నాగార్జున ఎడమ కాలువ క్రింద 100 నుండి 120 అడుగుల లోతున డీప్‌కట్ జరిగినందువల్ల అక్కడవున్న బావులు ఎండిపోయాయి. కొత్త సౌకర్యం కల్పించకపోగా వున్నసౌకర్యం తీసేస్తున్నారు. వెంటనే వాటర్ ఎలొకేట్ చేసి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించటానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— సభ్యులు చెప్పింది ఏ నుండి జడ్ వరకూ అంతా వాస్తవమే, నేను అంగీకరిస్తున్నాను. ప్రభుత్వం త్వరగా అనుమతి ఇచ్చి ప్రారంభిస్తుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద 99.75 టి. ఎమ్. సి. నీరు ఇవ్వటానికి అవకాశం వుందనీ, దానిలో 90.15 టి. ఎమ్. సి. పారుదలకు అని, 9.60 ఎత్తిపోతల పథకమునకు కేటాయించబడిందన్న విషయం వాస్తవమా? ప్రశ్నలో అడిగిన ఎత్తిపోతల పథకం గురించి నడిగూడెం మండల అధ్యక్షుడు మంత్రిగారికి మెమొరాండం ఇచ్చారు. అది ఇంకా పరిశీలనలో వుందంటు న్నారు. వెంకటాయిపాలెం వద్ద 120 అడుగుల డీప్‌కట్ ప్రవ్వినందువల్ల ఆక్కడ త్రాగడానికి నీరు లేకుండాపోయింది. అలాగే ఖమ్మం జిల్లాలో ఏనుకూరు దగ్గర డీప్‌కట్ వల్ల చెరువులు ఎండిపోయాయి. పంట పొలాలు పోయాయి. అక్కడ ఎప్పుడుండి గిరిజనులు వున్నారు, వీటినన్నిటిని ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— 9.661 టి. ఎమ్. సి. వాటర్ నాగార్జునసాగర్ ఎడమ కాలువలో ఇరిగేషన్ ఆయకట్టుకు తక్కువ అయినందువల్ల ఈ నీటిని లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఇవ్వాలనీ, నీటిని నల్గొండ జిల్లా వరకూ పరిమితం చేయాలని మొట్టమొదట జీ. ఓ. ఇవ్వడం జరిగింది. ఖమ్మం జిల్లా నుండి విజ్ఞప్తి అందిన తరువాత రిమైనింగ్ వాటర్,

ఏదైనా వుంటే ఏకరేజ్ మార్చి కొన్ని స్కీమ్స్‌కు పీలైనంతవరకూ ఇవ్వటానికి పరిశీలిస్తుంది. గౌరవసభ్యులు చెప్పిన స్కీమ్స్‌ను త్వరలో పరిశీలించి ఆమోదం తెలుప బడుతుంది.

శ్రీ వి. వెంకటేశ్వరరావు :— పెంకటాయపాలెం టీప్‌కట్ 120 అడుగుల వరకూ లెగింది. అలాగే ఏనుకూరు వద్ద కూడా చాలా లోతు లెగింది. పొలాలకు ఒక చుక్క నీరు రాడంలేదు, చెరువులన్నీ ఎండిపోయాయి. ముఖ్యమంత్రిగారు అక్కడకు వచ్చినప్పుడు వాగ్దానం చేశారు. వాటిని ఎప్పట్లో చేస్తారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— 39లో పెంకటాయపాలెం, ఏనుకూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు కూడా వున్నాయి. ఇన్వెస్టిగేషన్ అవి సిద్ధంగా వున్నాయి. నిధుల లభ్యతబట్టి చేపట్ చేయబడతాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నిధుల లభ్యతబట్టి చేస్తామంటే ఎలా? 72వ మైలు వరకూ లక్ష ఎకరాలకు ఇవ్వాలని మీ ఒప్పందంలోనే వుంది. మోరల్ రెస్పాన్సిబిలిటి వుంది. ఇన్ని సౌకర్యం కూడా తీసేశారు ఇది కాంప్లీట్ చేయటానికి వున్న ఇబ్బంది ఏమిటి?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ప్రతి సంవత్సరం రెండు మూడు స్కీములు చేపట్ చేయడం జరుగుతుంది. హైడ్రాలాజికల్ క్లియరెన్స్ లభించిన వాటిని వెంటనే చేపడుతున్నాము.

శ్రీ వి. చందర్‌రావు (బోధన) :— ఎల్. 34, ఎల్ 36 స్కీములకు సర్వే జరిగింది గాని ఇంతవరకు హైడ్రాలాజికల్ క్లియరెన్స్ ఇవ్వలేదు. వీటికి హైడ్రాలాజికల్ క్లియరెన్స్ ఇచ్చి చేపడతారా? ఎంతకాలంలో చేపడతారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఈ స్కీమ్స్ను ఆస్మి ఇన్వెస్టిగేట్ చేయబడి 9 661 టి. ఎమ్.సి. రానే ఎడ్జస్ట్ చేయడం జరుగుతుంది. నిధుల లభ్యత బట్టి చేపట్ చేయ బడతాయి ఈ సంవత్సరం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. వారు చెప్పిన స్కీములకు క్లియరెన్స్ ఇస్తాము.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— అధ్యక్షా, టీప్‌కట్స్ ఎక్కడ జరుగుతున్నాయో అక్కడ సీటి పనరులు ఎండిపోతున్నాయి. రైతులు నష్టపడుతున్నారు. మిట్టపల్లంలాంటి నీరు లేదు. కనీసం త్రాగడానికి కూడా నీరు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు మానవతా దృష్టితో ఆటువంటి ప్రాంతాలలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సీటి సరులు కల్పించటానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఎక్కడ టీప్ కట్స్ వున్నాయో, ఎక్కడ మంచి సీటి కొరత వున్నదో అక్కడ త్రాగునీటికి ప్రాధాన్యత ఇచ్చి స్కీమ్స్ తయారుచేసి

ఇవ్వడం జరుగుతున్నది. మిట్టకండాల డీపీకట్ విషయంలో సర్వే జరిగి కార్యక్రమం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్‌అలి (నుజాతానగర్) :— నిధులు లభ్యం అయినప్పుడు మాత్రమే ఈ స్కీములు ఇంప్లిమెంట్ చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. నిధులు ఎప్పుడు లభ్యం అవుతా ఎ? పెంటాయపాలెం, ఎనుకూరు రెండూ నా నియోజకవర్గంలో వున్నాయి. ఇదివరకో వీటి పని ప్రారంభిస్తామని చెప్పారు. ఏది నిజమో చెప్పాలి.

* 9.30 శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, నాగార్జునసాగరు కెనాల్ క్రింద వున్నటువంటి యీ లిఫ్ట్ స్కీములకు అన్నిటికి కూడా సర్వే కార్యక్రమము రచూరు అయింది, వారికి రెలుసు. హైడ్రోలాజికర్ క్లియరెన్సెస్ కూడ ఇచ్చాము. అయితే రెండు మూడు స్కీములు కేంద్ర చేయాలని గత మూడు సంవత్సరాల నుండి ప్రయత్నాలు చేస్తున్నాము, దానిలో యివి కూడ జరుగుతాయి. తప్పనిసరిగా వారు చెప్పిన స్కీములు కూడ త్వరగా ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తాము. అంతేగాకుండా కొన్ని లిఫ్ట్ స్కీములు ఎ. పి. ఐ. డి. సి, చేస్తున్నది, అవి సెపరేట్‌గా టీర్ చేస్తాము.

శ్రీ పి.వెంక్. వెంకటరావు (మైలవరం) :— మేజరు ప్రాజక్టుల వున్నచోట చాలాచోట్ల డీపీకట్స్ వున్నవి ఆ డీపీకట్స్ వున్నచోట, ఉన్న ఎగ్జిస్టింగ్ వాటరు సోర్సెస్ వర్క్యులేట్ అవ్వడానికి ఇరిగేషన్ డిపార్టుమెంట్‌గా తయారు అవుతుంది. కాబట్టి డీపీకట్స్ వున్న చోట్లా ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ప్రేంకింగ్ వాటరు ఎటుతు ప్రభుత్వం తప్పకుండా ప్రయారిటీ ఇచ్చి తీసుకోవడం జరుగుతుందని అంతకు ముందే చెప్పాను.

ఎస్. ఆర్. బి. సి. డీపీకట్ పనికి సబ్ కాంట్రాక్టర్లు

240—

*9458. సర్వశ్రీ ఏ ధర్మారావు, డి కె. నమరసింహారెడ్డి (గద్వాల్), పి. సుబ్బయ్య, కె. సత్యనారాయణ (సికింద్రాబాద్ కంటోన్మెంట్), యస్. వెంకిగోపాలాచారి, కె. ఎర్రన్నాయుడు, కె. హరీశ్వరరెడ్డి (పర్చి), చంద్రశేఖర్ (విశాఖపట్నం) :— పెద్దతరహా, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలియపరచగలరా?

(అ) శ్రీశైలం కుడిగట్టు కాలువ కాంట్రాక్టరు టీపీకట్ పనికి కాంట్రాక్టు నిబంధనలకు విరుద్ధంగా సబ్ కాంట్రాక్టర్లను తీసుకొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సబ్ కాంట్రాక్టర్లను అనుమతించడానికి గల కారణాలేమి, ఈ విషయంలో అతనిపై తీసుకొన్న చర్య ఏమి?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఏ. ధర్మారావు (దుగ్గిరాల) :— శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌కు సంబంధించి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులెటరుకు పనకచెర్లకు మధ్య, యీ డీపీకట్‌కు సంబంధించిన వర్క్‌లో, మేసర్స్ కాంట్రాక్టరు రాను సర్కు చేయకుండా, సబ్ కాంట్రాక్టర్సుకు యిచ్చాడని, ఆ సబ్ కాంట్రాక్టర్సు యీ సర్కును సరిగా స్టాండర్డుగా చేయలేదని చెప్పింది. చెంచయ్య, మేసర్స్ కాంట్రాక్టరు బిల్లు డ్రా చేసి సమయములో సబ్ కాంట్రాక్టర్సుకు బిల్లు ఇవ్వకపోవడంవల్ల వారు సర్కు చేయలేకపోయారని పత్రికలలో ప్రముఖంగా వార్తలు వచ్చాయి. మంత్రిగారి సమాధానంలో అలాంటిది ఏమీ లేదని చెప్పారు. లేనప్పుడు పత్రికలలో అంత ప్రముఖంగా వచ్చిన వార్తను ప్రభుత్వం ఖండించవలసిన బాధ్యత వుంది. అలా ఖండించకపోతే అక్కడ ఫ్రాడ్ జరుగుతుందని ప్రజలు అపోహ పడడం వుంది. అందుచేత ఎప్పటికైనా చెప్పి చేసి అలాంటిది వుంటే చర్య తీసుకుంటారా? లేకపోతే దానిని ఖండిస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— నా సమాధానంలో సబ్ కాంట్రాక్టర్సుకు ఇవ్వలేదని, సబ్ లెటింగ్‌కు యివ్వలేదని చెప్పాను. అయితే మొత్తం 16 కిలో మీటర్లు వున్నటువంటి దానిలో 17 రిచెస్ చేశాము. ఆ 17లో 4 రిచెస్‌లో మాత్రము పవర్ ఆఫ్ అటర్నీ ద్వారా ఆ కాంట్రాక్టర్ చేయించడం జరిగింది. పవర్ ఆఫ్ అటర్నీ ద్వారా జరిపిస్తే ప్రభుత్వానకు ఎ విధంగాను ఆటంకము లేదు. ఎందుకంటే మేము బిల్స్, చెక్స్ యిచ్చేప్పుడు కేవలము ఒరిజినల్ కాంట్రాక్టరు పేరుతో యిస్తున్నాము. అతను పవర్ ఆఫ్ అటర్నీ చ్చి జరిపించుకుంటున్నాడు విచ్ ఈజ్ నాట్ సబ్‌లెటింగ్ ఆర్ సబ్ కాంట్రాక్ట్, ఈ విధంగా సంచిని పేపర్లలో వచ్చింది, దానిని అప్పుడే ఖండించడం జరిగింది. ఇప్పుడు దాదాపు 95 పర్సంటు వర్కు పూర్తి అయింది. కేవలం 5 పర్సంటు వుంది. ఇప్పటివరకుగల పవర్ ఆఫ్ అటర్నీ - కాంట్రాక్టరు గోడవల్లో ప్రభుత్వము ఏమీ జోక్యం చేసుకోలేదు. అతడు కోర్టునుండి తెచ్చుకొని, పోలీసు బందోబస్తు చేసుకొని అక్కడ వర్కు చేయించడం జరుగుతోందని తమద్వారా తెలియ జేస్తున్నాను.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానము

240-ఎ:

అవినీతి నిరోధక శాఖ దాడుల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ ఉద్యోగులను సస్పెండు చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం - 10082 - ఇ :

సర్వశ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్), సి.హెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి) :—

ముఖ్య మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు చెబుతారా :

(అ) అవినీతి నిరోధక శాఖ దాడుల ఫలితంగా నేర సంబంధమైన పత్రాలను స్వాధీనం చేసుకున్న కారణంగా నస్పెండు చేయబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ అధికారుల పేర్లెవ్వి ; వారిపై ఎలాంటి చర్య తీసుకొన్నారు;

(ఆ) అట్టి సంఘటనలు పునరావృతం కాకుండా సదరు సంస్థ యొక్క యాజమాన్యాన్ని సమర్థవంత మొనరించుటకై తలపెట్టిన చర్యలెవ్వి ?

ముఖ్యమంత్రిగారి తరపున ఆటవీ శాఖ మంత్రి (శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు) :— అధ్యక్ష.

(అ) అవినీతి నిరోధక శాఖ వంపిన నిదేదికను పురస్కరించుకొని, రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలో ఆర్థిక విషయాల జనరల్ మేనేజరుగా పనిచేస్తున్న శ్రీ కె. నారాయణరావును ఆ సంస్థ మేనేజింగు డైరక్టరు 26-7-1987 తేదీన నస్పెండు చేశారు. నస్పెండు అ...న అధికారి 27-7-1987 నేదీన హైకోర్టు సింగిల్ జడ్జి నుంది స్టే ఉత్తరువు పొందారు. దానిపై సంస్థ పెట్టుకున్న అప్పీలును విచారించి దివిజను దెంచి 20-7-1988 తేదీన ఇచ్చిన ఉత్తరువుల ప్రకారం స్టేను తొలగించినందువల్ల, ఆ అధికారి నస్పెన్షనులో ఉన్నారు

(ఆ) (I) రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ తమ ఉద్యోగులు వారి వారి ఆస్తులకు సంబంధించి వార్షిక వివరణలను దాఖలు చేసే పద్ధతిని ప్రవేశపెట్టింది. అంతేగాక రూ. 5,000/-లు అంతకు పైబడి విలువచేసే ఆస్తిని సేకరించుకునేందుకు సంస్థ నుండి పూర్వానుమతి పొందాలని కూడ వారిని కోరడం జరిగింది.

(ఇ) (II) సంస్థ అజమాయిషీలోని వివిధ శాఖలను జనరల్ మేనేజర్ల మళ్ళీ తిరిగి కేటాయించడం ద్వారా వాటి పంపిణీని హేతుబద్ధం చేయడం కూడ జరిగిందని ఆ సంస్థ తెలియజేసింది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్ష, ఈ ఒక్క ఆఫీసర్లే గాకుండా - పత్రికలలో కూడ వచ్చింది. 21 ఫిబ్రవరి, 1988 నాడు యీ అధికార్ల యిండ్లపై దాడి జరిపితే వారి యిండ్లలో ఎన్నో ఆస్తులు దొరికాయి అని - ఎ. సి. బి. వారు రైడ్స్ జరిపారు. నారాయణరావుగారే గాకుండా మోటీ లన్ ఆఫీసరు ఇంటిపైన కూడ రెయిడ్ చేయడం జరిగింది. ఆయన ఇంట్లో అనేక ఆస్తులు దొరుకాయని చెప్పింది. ఆడ ఎంతవరకు నిజం ? ఏమేమి ఆస్తులు దొరికాయి ? అవన్ని ఎస్టిమేట్ వేసి సస్పెన్షన్ చేశారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : — జనరల్ మేనేజరు (అడ్మినిస్ట్రేషను) శ్రీ రామేశ్వర ప్రసాద్ మోదీ మీద కూడ 21-1-88 నాడు 1947 అవినీతి చట్టములోని సెక్షను 5 (2), సెక్షను (5) (1) (ఇ) వివాగిం క్రింద కేసు రిజిస్టరు చేయడం జరిగింది.

28-1-88 నాడు అతని యింటిని, అదే సమయములో యితర ప్రాంతాలలోని ఆయన బంధువుల యిండ్లను సోదా చేయడం జరిగింది. ఆ సోదాలో ఆదాయం, వ్యయం, ఆస్తులకు సంబంధించి అనేక పత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎ. పి. బి. ప్రిలిమినరీ రిపోర్టును పంపించింది. ఇంకా ఫైనల్ రిపోర్టు పంపించలేదు. అతనిని యింపార్టెంటు పొజిషనులో పెట్టవద్దని - ఫైనల్ రిపోర్టు వచ్చేవరకు - అన్‌ఇంపార్టెంట్ పొజిషనులో పెట్టుమన్నారు ఎ. సి. బి వారు. ఆ విధంగానే ఎస్. ఎఫ్. సి.యం.డి, అతనిని అన్‌యింపార్టెంట్ పొజిషనులో పెట్టడం జరిగింది. ఫైనల్ ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత యీయన ఏమి చేశాడు, ఎంతవరకు ఆస్తులు సంపాదించాడు అనేవాటి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి. వర్సిరెడ్డి :— ఆగ్రో యిండస్ట్రీస్‌కు సంబంధించిన ఆఫీస్‌కార్స్‌ను అనే పెద్ద యూనిట్ నిజామాబాదులో వుండినది. ఇతను అవినీతికి పాల్పడి, పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌కు సంబంధించిన ఆ సంస్థను చాలా తక్కువ ధరకు ఎవరికో ప్రైవేటు వారికి అమ్మివేయడం జరిగింది. ఆ విషయము పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీలో చర్చకు వచ్చింది. ఇతనికి దాని విషయములో చాలా సంబంధం వుంది. ఆ ఫ్యాక్టరీని చాలా తక్కువ ధరకు యితని ద్వారా అమ్మిన విషయము నిజమా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— అవి అన్నీ సమగ్రంగా ఎంక్వయిరీ చేయడం జరుగుతుంది. అతని మీద ఏమీ ఎలిగేషన్సు వున్నవో అవి అన్నీ క్షుణ్ణంగా ఎంక్వయిరీ చేసి ఎ. సి. బి. రైడ్‌లో దొరికిన ఆధారాల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి నర్సిరెడ్డి :— స్టేటు ఫైనాన్సియల్ కార్పొరేషనులో చాలా అవకతవకలు జరిగాయి. ఎందరికో యిండివీడ్యుయల్స్‌కు, ఎన్నో యూనిట్లకు అప్పులు యిచ్చి ఆ యూనిట్లను సిక్ చేసి ఆ తరువాత పనిచేయకుండా చేసి చాలా తక్కువ ధరకు తమకు కావలసిన బంధువులకు అమ్మించడం జరుగుతోంది. ఈ ఎ. పి. కార్స్ విషయములో అట్లా చేయడం జరిగింది. వీటి అన్నింటి గురించి సమగ్రమైనటువంటి దర్యాప్తు జరిపించ వలసిన అవసరం వుంది. ఒక హౌస్ కమిటీని వేసి దర్యాప్తు చేయించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? ఈ ఆర్గనైజేషనులో చాలా కుంభకోణాలు వున్నాయి, ప్రభుత్వానికి నష్టం జరుగుతోంది, కార్పొరేషనుకు నష్టం జరుగుతోంది, అప్పులు యిచ్చిన యూనిట్సును సక్రమంగా నడవకుండాచేసి ప్రైవేటు యిండివీడ్యుయల్స్‌కు చాలా తక్కువ ధరలకు అప్పజెప్పడం జరుగుతోంది. వీటి అన్నింటిని పరిశీలించడానికి హౌస్ కమిటీని వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— ఈ స్టేటు ఫైనాన్సియల్ కార్పొరేషను భారతదేశములోనే సక్రమంగా నడుపబడే ఫైనాన్సియల్ కార్పొరేషను. సౌంక్షన్సు

అండ్ డిస్పర్స్‌మెంట్సులో నెంబరు 2 యిన్ ది కంట్రీ. విజయవాడలో నెంబరు 3 యిన్ ది కంట్రీ. అదే విధంగా ఎప్పటివరకు రు. 1561 కోట్ల అప్పు యిచ్చారు. దాదాపు రు. 4,260 కోట్ల ప్రొడక్షను అయింది. 2,27,310 మందికి ఎంప్లాయ్‌మెంటు పొటెన్షియల్ క్రియేట్ చేశారు. అదే విధంగా అపుట్ స్టాండింగ్స్ - లాస్ట్ ఇయర్ 11 పర్సంటు, యీ సంవత్సరము 12.7 పర్సంట్ రోజెస్ట్ ఆఫ్ ది కంట్రీ - సాగరా ఎస్ ఎఫ్ సి.ల కన్నా యీ ఎస్ ఎఫ్ సి. సక్రమంగా పనిస్తుచేస్తున్నదని ఘనతచేశ వ్యాప్తంగా దీనికి గుర్తింపు వచ్చింది.

(సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

ఉ॥ 9.40 శ్రీ నారాయణరావు, మోసి అనే వారిద్దరూ లాంగ్ స్టాండింగు డి.ఎమ్.ఒగా ఉన్నారు కనుక వారిమీద ఎ.సి.బి. రెయిడ్సు చేయడం జరిగింది. ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు చేస్తే డిపార్టుమెంటువారు వారిమీద దృష్టిని తీసుకొంటున్నారు. దానికి హౌసు కమిటీ చేయగలిగినంత అనుకరం ఏమీ లేదు. బాగా పనిచేసిన సంస్థ కనుక, మంచిపేరు సంపాదించిన సంస్థ కనుక హౌసు కమిటీ అండదండ లేదు. దీనిగురించి ఎక్కువగా ఎగ్జేగ్రేషన్ రావడం జరిగింది. నారాయణరావుపై ఛార్జ్ ఆ మధ్య రు. ఎక్ష 80 లేల ఎక్కువ ఎసెట్సు పెట్టుకున్నారని ఛార్జ్ అయింది. ఫైనల్ రిపోర్టు 12-8-1988న వచ్చింది. తరువాత డిపార్టుమెంటల్ ఎంక్వి లేవని తరువాత ఆయనమీద క్రిమినల్ చర్యలు పెట్టడం జరుగుతుంది. మోసి మీద ఎసిబి ఫైనల్ ఎంక్వి రిపోర్టు రాలేదు. వచ్చిన తరువాత ఆయనమీద ఏదో చర్య తీసుకోవడం జరుగుతుంది. ఆ పేపరు స్టేట్‌మెంటు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. వాటిమీద ఎంక్వి చేస్తున్నాము. సమగ్రంగా ఎంక్వి చేసి ఎవరికీ వదిలిపెట్టే ప్రశ్నలేదు. ఎవరైనా తప్పు చేసారో వారందరిమీదా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్కడ రీఆర్గనైజ్ చేయడం జరిగింది. ఇది రకు ఇద్దరికే ఉండేది. ఇప్పుడు ఆఫీసరు లేకుండా హేరుబద్ధంగా అందరినీ ఎఫెక్టివ్ చేసాము. అవి సక్రమంగా పనిచేయడానికి ఎ.ఎమ్. డి. అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ఏమో దీనిలో ప్రాఫిట్‌లు వచ్చే పనిలేదు, ఎసిబి వారు చేస్తున్నారు. ఏసిబి ఎంక్వి ఏదో రిపోర్టు ఆ పని పరువాత పెట్టుగా వారిమీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER. - I wanted to clear one point. When specific allegations are brought against the Corporation officials where they have made a Unit sick deliberately and thereby selling to other interested persons. They are not challenging the competency or efficiency.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఎ. పి. కార్పొరేషన్‌లో ఈ కుంభకోణం అంతా జరిగింది. దానిని పరిశీలించడానికి హౌసు కమిటీ వేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— దీనికి సంబంధించి మోడి మీద ఎఫిగేషన్సు ఉన్నాయి కనుక దానిని ఎంక్వయిరీ చేస్తున్నాము. ఆయనమీద ఏమైనా ఉంటే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

మిస్టరు స్పీకర్ :— కొన్ని కోట్లు రూపాయలుది అని పేపర్లలో వచ్చింది.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— అది ఆయనమీద ఎఫిగేషను, ఎంక్వయిరీ జరుగుతున్నది. ఫైనల్ రిపోర్టు ఇంకా రాలేదు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత యాక్షను తీసుకుంటామని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఎసిబి వారు అస్సీ చూస్తారు. ఈ విధంగా అండర్ వాల్యూచేసి అమ్మించిరని సిబిచేసి అమ్మించిరని ఆయన భార్య ఎల్. ఐ. సి. ఏజంటుగా ఉందనిదాని - వీటన్నింటిని ఎంక్వయిరీ చేస్తున్నాము. ఆయన మీద కొన్ని ఎఫిగేషన్సు వచ్చా - అవన్నీ ఎంక్వయిరీ చేస్తున్నాము. ఆయన ఏమైనా పొరపాటు చేసారని అంటే ఆయనమీద తగిన చర్య- తీసుకొనడానికి ప్రభుత్వం రాని సంస్థ రాని ఏమాత్రమూ వెనుకాడదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వర్ధనెడ్డి : - ఆ ఎంక్వ రీ రిపోర్టు వచ్చే వరకు ఆ ఎ. పి. కార్స్ను ప్ర చేటు ఇందివిద్యుసు సరఫరా ఆపుగించమంటా దానిని అట్లాగే అట్టిపెడతారా :

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— దానికి సంబంధించిన విషయం నా దగ్గర లేదు. అది ఏమైనా ఉంటే తప్పకుండా చర్య తీసుకుంటా ము.

MR. SPEAKER : I will post it to-morrow. Let the Minister come prepared with the information

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : - ఎస్సారె, ఇప్పుడు వర్ధనెడ్డిగారు అడిగారు ఎసి వాటు ఎన్ని కేసు లో రె డ్ చేసారని ప్రశ్నన్ అడిగారు. నారాయణరావు గారిని చెప్పారు. అక్కడ పంచనుంచి ఆఫీసర్సు ఇళ్ళమీది రెయిడ్ చేసారు ? స్పెసిఫిక్ ఎస్టు మా దగ్గర ఉంది. మీరు చెబుతోడ్గా చేస్తున్నారు, కొన్ని కోట్ల రూపాయలు వారు ఎగ్గొట్టి చేస్తున్నారు, అధికారులందరూ అవినీతికి పాల్పడుతున్నారు. ఈ క్వశ్చన్ నేసిన తరువాత ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, దీనిని ఆణచాలనే ఆలోచన ఉంటే వెంటనే హౌసు కమిటీకి ఒప్పుకుంటే అ పోతుంది. మీ దగ్గరి చాలా పాట్లు ఉన్నాయి.

MR. SPEAKER :— You give those names to the hon'ble Minister.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— మేము నేమ్సు సెపరేట్‌గా ఇవ్వడం కాదు. ఆయన హౌసు కమిటీకి ఒప్పుకుంటే సరిపోతుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— వారు ఇచ్చిన ఎఫిగేషన్సుమీద ఎంక్వయిరీ చేయడం జరుగుతుంది. ప్రతీదానికి హౌసు కమిటీ వేయడం మంచిదికాదు, ప్రభుత్వం

ఉంది. ప్రభుత్వం మీద నమ్మకం లేకపోతే మీరు అడగాలి. రిపోర్టు ఇచ్చిన తరువాత సంతృప్తికరంగా లేకపోతే అడగవచ్చు. ఎవరినీ వదలిపెట్టవలసిన అవసరంలేదు.

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :— ప్రభుత్వం ఎఫెక్టివ్‌గా, క్లీన్‌గా నడవాలనే ఉద్దేశంతో మీకు సహాయం చేయడానికి ఈ క్వశ్చన్ వేసాము. ఈ క్వశ్చన్‌ను ఆధారంగా చేసుకొని మీరు పైనాన్సు కార్పొరేషనును క్లించ్ చేయండి, మీరు చేయడంలేదు. నందినీ ఫ్యాబ్రిక్సు ప్రయివేటు లిమిటెడ్, కట్‌కూరు, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. మ్యా విజయలక్ష్మి ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ లిమిటెడ్, కట్‌కూరు, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. వారు మూడు సంవత్సరాల నుంచి కట్టకపోయినా వారి దగ్గర లంచాలు తీసుకొని డెలిబరేట్‌గా ఆపేస్తున్నారు. గభరా కంటిన్యువస్ కాస్టిక్ ప్రయివేటు లిమిటెడ్ ఉప్పల్, హైదరాబాద్. సాగర్‌లాల్ మెమోరియల్ హాస్పిటల్, ముషీరాబాద్, హైదరాబాద్. జగదాంబ ఇంజనీరింగు ప్రయివేటు లిమిటెడ్, జీడిమెట్ల, హైదరాబాద్ ఇవే కాకుండా పేరే డీఫాల్టర్సు ఉన్నప్పటికీ డబ్బులు తీసుకొని లోన్సు ఇస్తున్నారు. కొంత మంది చెక్స్ ఇస్తే బ్యాంకు అవి చెల్లవని డిక్లేర్ చేసినా పైనాన్సు కార్పొరేషను ఎటువంటి యాక్షను తీసుకోవడం లేదు. Hon'ble Minister war pleased to compare to some of the financial institutions in India. He is hestiating to disclose the names. అవి ఎంత బాగా ఉన్నాయో తెలియదు. మీరు ఇతర కార్పొరేషన్సుతో కంపేర్ చేయవలసిన అవసరం లేదు. మీరు హౌసు కమిటీ వేయండి. హౌసు కమిటీ వేస్తే క్లియర్ అవుతుంది. హౌసు కమిటీవల్ల ప్రమాదం ఏమి ఉంది? ఎంతమంది ఆఫీసర్సుమీద ఏపిటి దాడులు చేసారని అంటే జవాబు ఇవ్వడం లేదు. వర్సిరెడ్డిగారు స్పెసిఫిక్‌గా మోడి అని చెబితే వారి గురించి చెబుతున్నారు. నేను 10 మంది పేరులు చెబితే మళ్ళీ వారిగురించి చెబుతారు. Because, he is hesitating to disclose the names...

Mr. SPEAKER :— To-morow he will give all the details.

స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు ముగిసినవి.

సభాకార్యక్రమము

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్) :— అధ్యక్షా, తమరు ముద్రగడ పద్మనాభంగారు ఎలేజ్ చేసిన పైల్స్ పెట్టిస్తామని అన్నారు.

MR. SPEAKER :— It will come on Monday.

శ్రీ వి. మోహనరంగారావు (విజయవాడ-ఈస్ట్) :— అధ్యక్షా, ఆగష్టు 15వ తేదీన విజయవాడ దగ్గర బోరంకిలో గృహదహనాలు, జాతీయ జెండా తగలబెట్టిన దాని మీద 304 నోటీసు ఇచ్చాము. తమరు అడ్మిట్ చేసామని అన్నారు. 10 రోజులైంది

అయినా ఇంతవరకు దాని అజపజ లేదు. కాంగ్రెస్ కార్యకర్తల ఇళ్ళమీద దాడిచేసి ఇళ్లు తగులబెట్టి, జాతీయ జెండాలు తగులబెట్టి - ఈ రకంగా ప్రవర్తిస్తూ ఉంటే ఇప్పటికి పైము కేటాయించలేదు. చాలా సిగ్గుచేటైన విషయం. జాతీయ జెండాను తగులబెట్టే పరిస్థితికి ఆ పార్టీ దిగజారి పోయింది. అందుచేత ఆ 304 ఎప్పుడు వస్తుంది.

మిస్టరు స్పీకర్ :— మీరు నా ఛాంబర్సుకు రండి.

శ్రీ వి. మోహనరంగారావు :— అధ్యక్ష, మీరు దయచేసి ఇప్పుడు ఎనౌన్సు చేయండి. నేను మీ దగ్గరకు వచ్చాను. ఎడ్మిట్ చేసామని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు అయిపోతున్నాయి.

మిస్టరు స్పీకర్ :— మీ ఫ్లోర్ లీడరు ద్వారా, చీఫ్‌విప్ ద్వారా పంపించండి. అది ఎడ్మిట్ చేస్తాను.

శ్రీ వి. మోహనరంగారావు :— నేను స్వయంగా మీ దగ్గరకు వచ్చాను, అందరూ ఉండగా మీరు అడ్మిట్ చేసారు.

మిస్టరు స్పీకర్ :— నేను అడ్మిట్ చేసాను. పోస్టింగు కోసం డేట్సు ఇస్తున్నారు. ఆ డేట్సు ప్రకారం చూస్తున్నాము.

శ్రీ వి. మోహనరంగారావు :— జాతీయ జెండాను తగులబెడుతున్నారు, ఇళ్లు తగులబెడుతున్నారు. దానివి సీరియస్‌గా తీసుకోకపోతే ఎలాగ? మా సమస్యలను ప్రభుత్వంవారు తీసుకోరూడదని అనుకున్నారా?

మిస్టరు స్పీకర్ :— అడ్మిట్ అయింది, పోస్టింగు ఉంది. సమయం లేదు కనుక పోస్టు చేయలేదు. ఫ్లోర్ లీడరుతో సంప్రదించి పోస్టింగు చేస్తామని చెప్పాను.

శ్రీ వి. మోహనరంగారావు :— ఎప్పుడు ఇస్తుందో చెప్పండి.

మిస్టరు స్పీకర్ :— ఛాంబర్సుకు రండి. నిన్ననే పి. జనార్ధనరెడ్డిగారు వచ్చి డేట్సు తీసుకున్నారు. ఏఏ క్వశ్చన్సు ఎక్కడెక్కడ పోస్టు చేయాలంటే చెప్పారు. మీరు ఛాంబర్సులోకి రండి. ఏది ముందు కావాలో చెప్పండి అది పోస్టు చేస్తాను.

శ్రీ వి. మోహనరంగారావు :— మీరు కావాలని ఆపుతున్నారు.... క్రిమినల్ కేసు ఉండగా ఏమి మాట్లాడుతారు అని అంటున్నారు....

MR. SPEAKER :— If you want, you may come to my chambers and represent. It you are not the satisfied, what can I do?

....

స్వల్పకాలిక చర్చ :

తెలంగాణా ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులు మరియు ఇతర అభివృద్ధి కార్యకలాపాలు గురించి.

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి :— అధ్యక్ష, ఈనాడు రాష్ట్రములో ఉన్నటువంటి రాష్ట్ర వైశాల్యములో 42 శాతము విస్తీర్ణము కలిగినటువంటి ...

మిస్టర్ స్పీకరు :— సారీ ఫర్ ఇంటరప్షన్. ఫ్లోర్ లీడర్సు హోఫ్-ఎన్ అవర్ మాట్లాడండి. మిగతా వారికి కూడా అవకాశం యివ్వాలి. దయచేసి కో అప రేట్ చేయండి.

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి :— అధ్యక్ష, దయతో మీరు చర్చకు అనుమతించారు. ఈనాడు మన రాష్ట్ర వైశాల్యములో 42 శాతము విస్తీర్ణము కలిగినటువంటి తెలంగాణా ప్రాంతములో 38 శాతము జనాభా ఉన్నటువంటి ప్రజానీకానికి సంబంధించినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు విషయం; యింకా డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్‌కు సంబంధించిన విషయాలు గురించి చర్చించడానికి తమరు అవకాశం యిచ్చారు. తప్పకుండా ఆ పరిధిలోనే మాలో ఉన్న ఆవేదనను ఉద్రేకపూరితం కాకుండా అణగ ద్రొక్కుకుని చెప్పడానికి ప్రయత్నం చేసాను. ఆ చెప్పడంలో ఎవరినీ ఉద్దేశించిగానీ, ఏ పార్టీని ఉద్దేశించి చెప్పడం అనేటటువంటిది ఉండదు. మాకు కలిగిన బాధలు ఏవైతే ఉన్నాయో— వాటి చారిత్రకమైన పరిస్థితులు ముందుగా చెప్పవలసి ఉంది. ఎవరికైనా బాధ కలిగితే మన్నించవలసిందిగా కోరుతున్నాను. యిది చాలా ముఖ్యమైన సమస్య. ముఖ్యమంత్రిగారు ఉండి ఉంటే బాగుండేది. వారు లేకున్నా మిగతా మిత్రులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తెలంగాణా వారి సమస్యల గురించి ఈనాడు చర్చించుకోబోతున్నాము. చారిత్రాత్మకమైన విషయాలలో - మొట్టమొదట ఈ ప్రాంతము హైదరాబాదు రాష్ట్రానికి చెందినటువంటి ప్రాంతము. ఈ ప్రాంతములో ఉన్నటువంటి సోషియల్, కల్చరల్, ఎకనామిక్ కండిషన్సు దృష్టిలో పెట్టుకుని అప్పటి పరిస్థితులలో ఆ ప్రాంతములో అప్పుడున్నటువంటి రాజకీయ నాయకులు అందరూ కూడా ఆనాడు ఇది ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినట్లయితే అన్ని విషయాలలో న్యాయం జరుగుతుంది అని వాదించడం, అప్పటి హైదరాబాదు రాష్ట్రములో అంటే 1952 సంవత్సరములో మొట్టమొదటగా ఉద్యమంగా మొదట రూపు దాల్చుకుని ఈ ప్రాంత ప్రజలకు జరుగుతున్న అన్యాయాలు గురించి. ఉద్యోగాలు గురించి చేసినటువంటి ఉద్యమం అప్పటి చరిత్ర యిప్పుడు ఉన్న పెద్దలందరికి తెలుసు. తెలియని వారికి మీ ద్వారా వారి దృష్టికి తీసుకుని పోతున్నాను. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫార్మేషను ముందు దృష్టిలో పెట్టుకుని చర్చించవలసి ఉంటుంది. ముల్కీ—

తెలంగాణా ప్రాంతంలోని సాగునీటి
ప్రాజెక్టులు మరియు ఇతర అభివృద్ధి
కార్యకలాపాల గురించి.

రూల్స్ పెమ్మట స్టేట్ రీఆర్గనైజషను కమీషను 29-12-1953వ తేదీన ఏర్పాటు చేసిన తరువాత అప్పటి కేంద్ర ప్రభుత్వము హైదరాబాదు రాష్ట్రాన్ని ఏమి చేయాలి? ప్రత్యేక రాష్ట్రంగా కొనసాగించాలా? లేకపోతే రాష్ట్రాలను దృష్టిలో ఉంచుకుంటే - కల్చరల్ బ్యాక్ గ్రౌండు, హిస్టారికల్ బ్యాక్ గ్రౌండు, ఎకనామిక్ బ్యాక్ గ్రౌండును దృష్టిలో పెట్టుకుని చేయాలా అనే ఆలోచన చేయడం - అదే సమయంలో దేశ వ్యాప్తంగా మిగతా ప్రాంతాలను కూడా దృష్టిలో పెట్టుకుని 29-12-1953వ తేదీన స్టేట్స్ రీ ఆర్గనైజేషను కమీషను - ఫజల్ ఆలీ కమీషను దా. కుంజ్రూ, కె. యం. పణిక్కర్ గార్లతో నియమించబడింది. ఆ కమీషను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రాజకీయ పక్షాల ప్రజలతో మాట్లాడిన పెదవ వారు యిచ్చిన రిపోర్టు 386-388 పేజీలలోని పేరాలో "ఈ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్రము యిస్తే న్యాయము జరుగుతుందని - అది వాస్తవమని అంగీకరించక తప్పదు. లింగ్విస్టిక్ స్టేట్స్ అని భాషా ప్రయుక్త రాష్ట్రాలు అనే పేరుతో ఫోర్స్డ్ ఇంటిగ్రేటెడ్ స్టేట్ గా ఆంధ్ర ప్రదేశ్ ను ఏర్పాటు చేశారు. జంటిల్మెన్ ఎగ్రిమెంటు 28-2-1956 తేది ప్రకారం ఈ ప్రాంతములో - తెలంగాణా ప్రాంతానికి చెందిన నాయకులు అందరూ కూడా ఇంటిగ్రేటెడ్ స్టేట్ ను వ్యతిరేకించారు. కొన్ని రాజకీయ కారణాల వలన అప్పటి నాయకులతో ఓకరు ప్లేటు తిప్పడం వలన ఇంటిగ్రేటెడ్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ అవతరించింది. ఈ రాష్ట్రమును ఏర్పాటు చేసినప్పుడు పెద్ద మనుష్యుల ఒప్పదం ప్రకారం రీజనల్ కౌన్సిలు - With autonomous powers of regional council to deal with the development works, planning, expenditure, finance and execution of public works... వాటినన్నిటిని యిచ్చి రీజనల్ కౌన్సిలు అన్నారు. తరువాత ఒకచేళ ఈ ప్రాంతం వాడు ముఖ్యమంత్రి కాకపోతే ఇక్కడి వారికి ముఖ్యమంత్రి పదవి ఉండాలి అన్నారు. తెలంగాణా సర్వీసెస్ స్టేట్ గార్డు చేయడం కోసము కొన్ని నియమ నిబంధనలతో ప్రెసిడెన్షియల్ ఆర్డరు యివ్వడం జరిగింది, రాష్ట్రము ఏర్పడిన తరువాత జరిగినటువంటి పరిణామాలు ఏమిటో తమరందరికి తెలుసు. ఈనాడు ఎప్పుడున్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వమును ఒక మాట కూడా అనను. వారు ఏ విధంగాను బాధ్యులు కాలేరు. కాని ప్రతి ఒక్కరూ హృదయంపై చేయి వేసుకుని వాస్తవ పరిస్థితులను గమనంలోనికి తీసుకుని ఈ ప్రాంతానికి జరిగినటువంటి అన్యాయం ఎంత ఉందో - బాధాపూర్వకంగా ఉంటుంది - కొన్నిసార్లు చెప్పడానికి మాటలలో గద్గద స్వరము ఏర్పడుతుంది, కాని చెప్పక తప్పదు. ఎక్స్ ప్లాయిటెడ్ పీపుల్, ఎక్స్ప్లాయిటరు - both have been in a specific identify ఈ వ్యవస్థ యింత దూరం వచ్చింది.

It leads to a sort of organised economic explotation of the region— అని మరచితోచద్దని నమ్రతంగా గౌరవ పూర్వకంగా మనవిచేస్తున్నాను. రాజకీయ పక్షాల భాగస్వామ్యం ఉందని చెప్పకతప్పదు. ఈ ప్రాంతములోఉన్న ప్రజా ప్రతినిధులు - రాజకీయనాయకులుగాని-With a llttle exception, they have surrendered to the political Majerity of Andhra region in a do cile manner.

n 9 **తీన 10.00** డొనైల్‌గా సరెండర్ అయిపోయిందని నవినయంగా మనవిచేయక తప్పదు. ఇది జరిగిన పిదప స్టేట్స్ రీ ఆర్గనైజేషన్ కమీషన్‌వారు ఇచ్చిన రిపోర్టులో ఈ ప్రాంతంలోని సమస్యలు సమైక్య రాష్ట్రంలో పరిష్కారంకావని, అందుపల్ల ఈ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేస్తేనే పరిష్కార మౌతాయని, అలా చేయడంతప్ప గత్యంతరం లేదని అన్నప్పుడు ఒకే భాష మాట్లాడే ప్రజలకు ఒకే రాష్ట్రం వుండాలన్న నినాదంలో 1956లో ఆంధ్ర రాష్ట్రంలో మమ్ముల్ని కలిపే జరిగిందేమిటి? 1956 నుండి 1969 వరకు జరిగిన పరిణామాలవల్ల 1969వ సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరినీ కదిలించిన మహోధృతమైన 'తెలంగాణా ఉద్యమం' వచ్చిన సంగతి మీ అందరికీ తెలుసు. అందులో ఎవరెవరు ఉన్నారో, ఏ ఏ పాత్ర వహించారో నేను చెప్పవలసిన పనిలేదు, ఆ విషయం ప్రతి ఒక్కరికీ తెలుసు. అటువైపు వున్నవారిలో చాలా మంది అనాడు ప్రధాన పాత్ర వహించారు. ఇటువైపు వారు కూడా ఉన్నారు. మా ప్రాంతానికి అన్యాయం జరిగింది, మాకు పరిరక్షణ కావాలని ఎలుగెత్తి చాటితే అప్పుడు ఎన్నో సలహాలతో, ఎన్నో తర్కవితర్కాల మధ్య ఉద్యమాన్ని ఎవరు నీరుకార్చారు? ఎందుకు ఆ ఉద్యమం తదుపరి ఆపబడింది? ఆ ఉద్యమం సందర్భంగా ప్రజలకు ఒక విధమైన ఆశ కల్పించి, మీ కోర్కెలన్నింటినీ సమైక్య రాష్ట్రంలోనే తీరుస్తామని మాటఇచ్చి దీనిని ఇదేవిధంగా కొనసాగించడంలో తరువరి ఏమైందో ప్రీకు తెలుసు. 1976 ఆఖరులో మళ్ళీ అటు ఆంధ్ర ఉద్యమం, ఇటు తెలంగాణా ఉద్యమం వచ్చింది. దాని ఫలితం ఏమిటి? 6 పాయింట్ ఫార్ములాను ఏర్పాటు చేశారు. ఈ 6-పాయింట్ ఫార్ములా రావడంతో తెలంగాణా ప్రజలకు కాస్తో కూస్తో మిగిలివున్న దానిని కూడా భూస్థాపితం చేయడం జరిగిందన్న విషయం తమద్వారా మనవిచేస్తున్నాను. ఒక్కొక్క బిట్‌ను వైజ్‌గా, డిపార్ట్‌మెంట్‌వైజ్‌గా ఈ విషయాలను చర్చిస్తూపోతే ఈ సభ సాయంత్రం వరకు కూర్చున్నా చర్చ పూర్తికాదు. నేను మొట్టమొదటే మనవిచేశాను, ఇందుకు ఇప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని నిందించను. ముఖ్యమంత్రిని గారిని నిందించను. కాని మాకు జరిగిన నష్టం ఏదైతే ఉందో, మాకు కలిగిన బాధ ఏదైతే ఉందో, మాకు జరిగిన అన్యాయం ఏదైతే ఉందో, రాజకీయంగా, ఆర్థికంగా ఏ విధమైన ఇన్వేషన్ ఈ ప్రాంతంపైన జరుగుతుందో, మమ్ముల్ని ఈ రాష్ట్రంలో థర్డ్

రేట్ సిటిజన్స్‌గా ట్రీట్ చేసే పరిస్థితి ఉందో - దానిపట్ల మా ఆవేదను, బాధను వ్యక్తం చేయక తప్పదు. ఒక్కొక్క డిపార్ట్‌మెంట్‌వారీగా తీసుకొంటే సాయంకాలం అంతా సమయం సరిపోదు కాబట్టి ఎక్కువ సమయం తీసుకోకుండా ఎడ్యుకేషన్, హెల్త్ మరియు ఇరిగేషన్ - ఈ మూడు అంశాల గురించే చెపుతాను. ఈ ప్రాంతంలో ఇన్వేషన్ చేయడానికి ఏ విధంగా బేక్‌గ్రౌండ్ ఫౌండేషన్ ఏర్పాటుచేయడం జరిగిందో ముందుగా విద్యా విషయం చెపుతాను. రూరల్ బేక్‌గ్రౌండ్‌తో వున్న ఈ ప్రాంతంలో ఏర్పాటుచేసిన విద్యాలయాలు, కళాశాలలు, యూనివర్సిటీల సంఖ్యగానీ, విద్యార్థుల సంఖ్యగానీ, ఉపాధ్యాయుల సంఖ్యగానీ ఒక్కసారి పరిశీలిస్తే - In a programmed, systematic and determined manner there has been social and economic invasion. జరుగుతోందో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతంలోని లిటరేసీ పర్సెంటేజ్ తీసుకొందాం. రాష్ట్ర వ్యాపితంగా వుండే లిటరేసీ పర్సెంటేజ్ 29.9 పర్సెంట్ అయితే ఆంధ్ర ప్రాంతంలో లిటరేసీ పర్సెంటేజ్ 32.79, రాయలసీమ ప్రాంతంలో లిటరేసీ పర్సెంటేజ్ 30.17 కాగా తెలంగాణాలో లిటరేసీ పర్సెంటేజ్ 22 మాత్రమే. స్టేట్ ఏవరేజ్ 29 పర్సెంట్ అంటే ఇక్కడి పర్సెంటేజ్ ఎంత? It is far less than the State average. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జనాభాలో 38 శాతం జనాభా తెలంగాణాలో వుండగా 29 శాతం మాత్రమే ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయి. 44 పర్సెంట్ జనాభా వున్న ఆంధ్ర ప్రాంతంలో 47 శాతం హైస్కూల్స్ ఉన్నాయి. అట్లాగే 18 పర్సెంట్ జనాభా వున్న రాయలసీమ ప్రాంతంలో 23 శాతం ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయని మనవిచేస్తున్నాను. నేను కొన్ని ఫిగర్స్ చెపుతాను. రాష్ట్ర వైశాల్యంలో ఈ ప్రాంతం 42 పర్సెంట్ కవర్ చేస్తోంది. రాష్ట్ర జనాభాలో 38 శాతం ఈ ప్రాంతంలో ఉందని మొదటే మనవిచేశాను. అలాంటి చోట టీచర్ల సంఖ్య, విద్యార్థుల సంఖ్య విషయం తీసుకొందాం. ఆంధ్ర ప్రాంతంలో టీచర్ల సంఖ్య 50 వేలకు ఒక రెండువందలు మాత్రమే తక్కువగా ఉంది. కాని తెలంగాణాలో 23,756 మంది టీచర్లు మాత్రం ఉన్నారు. అంటే ఇక్కడి 9 జిల్లాలలో టీచర్ల సంఖ్య 23,756 మాత్రమే కాగా అక్కడి 9 జిల్లాలో వున్నటువంటి టీచర్లసంఖ్య దాదాపు 50 వేలు. అట్లాగే నాలుగు జిల్లాలు గల రాయలసీమలో కూడా టీచర్ల సంఖ్య తక్కువగా ఉంది, అక్కడి టీచర్ల సంఖ్య 20,622. అక్కడ జిల్లాల సంఖ్య తక్కువ అని చెప్పవచ్చు కాని జిల్లాల సంఖ్యను దృష్టిలో పెట్టుకొన్నప్పటికీ ఆ సంఖ్య తక్కువే. ఇక జూనియర్ కాలేజీల విషయం చూద్దాం. ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం వీర్పాటు చేసిన మండల వ్యవస్థలో 423 మండలాలు ఉన్నాయి. ఈ 423 మండలాలలో ఇప్పటి దాకా 264 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. 233 మండలాలు వున్నటువంటి రాయల

సీమలో 136 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. తెలంగాణాలో 444 మండలాలు ఉంటే జూనియర్ కాలేజీల సంఖ్య 174 మాత్రమే. ఈ ఫిగర్స్ చూస్తే పరిస్థితి ఎలావుందో మీకు అర్థమౌతుంది. ఇక డిగ్రీకాలేజీల విషయం తీసుకొన్నప్పుడు ఆంధ్ర ప్రాంతంలో 165 డిగ్రీ కాలేజీలు వుంటే తెలంగాణాలో 74 మాత్రమే ఉన్నాయి. ఈ ఫిగర్స్‌లో వేరియేషన్ చూడండి. figures speak themselves ఇక ఎక్స్‌పెండిచర్ ఆన్ యూనివర్సిటీ విషయం చూద్దాం. అధ్యక్ష, నేను మాటిమాటికీ ఆంధ్ర ప్రాంతం, రాయలసీమ ప్రాంతం, తెలంగాణా ప్రాంతం అనడం కాస్త బాధకరంగానే ఉంది. ఎందుకంటే ఇటూ, అటూ నాకు చాలామంది మిత్రులు ఉన్నారు. వాని ఈనాటి వ్యవస్థ ఏ విధంగా ఉంది అంటే తెలంగాణా సమస్యను గూర్చి మాట్లాడాలన్నా, తెలంగాణా సమస్యను ఎవరు ప్రస్తావించినా వారు దేశద్రోహులో లేక దుష్ట శక్తులో లేక సంకుచిత భావం కలవారో అన్న ధోరణిలో కొందరు కొట్టిపారేస్తున్నారు. అలాంటి ఆలోచన రానివ్వకండి, హృదయంపై చేయిచేసుకొని వాస్తవ పరిస్థితులను అర్థంచేసుకొని ఈ ప్రాంతానికి న్యాయం చేయడంలో మీరంతా సహకరించాలసి అవసరం ఎంతైనా వుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

10.10 యూనివర్సిటీ విషయాలు తీసుకున్నప్పుడు, కోస్తా ప్రాంతంలో ఇప్పుడు ఆంధ్రా యూనివర్సిటీ, నాగార్జునా యూనివర్సిటీతోబాటు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ విజయవాడలో, మూడు యూనివర్సిటీలు. దానికితోడు రూరల్ యూనివర్సిటీ ఒకటి వెడతాము అని చెప్పారు. అంటే నాలుగు యూనివర్సిటీలు అక్కడ అన్నమాట. మరి రాయలసీమలో అధ్యక్ష, వెంకటేశ్వర యూనివర్సిటీ, కృష్ణదేవరాయ యూనివర్సిటీ పద్మావతి మహిళల యూనివర్సిటీ మూడు యూనివర్సిటీలు రాయలసీమలో పెట్టారు, మరి తెలంగాణాలో ఉండేది ఒకటే ఒక యూనివర్సిటీ అది వరంగల్లులో ఉన్నటువంటి కాకతీయ యూనివర్సిటీ. అంటే గౌరవ సభ్యులు ఉస్మానియా యూనివర్సిటీ, ఆయన చదివిన యూనివర్సిటీ మరిచిపోతున్నారు అని అనవచ్చు. ఉస్మానియా యూనివర్సిటీ ఈనాడు సిటీకి పరిమితము అయి ఉన్నటువంటి యూనివర్సిటీ త్రూ అవుట్ స్టేట్ ఎఫిలియేషన్ ఇచ్చారు తప్ప అది తెలంగాణా ప్రాంతానికి అనేటటువంటి పద్ధతిలో దానిని లెక్కలోనికి తీసుకోవడం జరగడంలేదు. కాబట్టి తెలంగాణా ప్రాంతానికి 38 శాతం జనాభా ఉన్నటువంటి ప్రాంతానికి 42 శాతం విస్తీర్ణంలో ఎన్నటువంటి ప్రాంతానికి ఈ రాష్ట్రంలో ఒక్క యూనివర్సిటీ అంటే మీకు ఏ విధంగా న్యాయం జరుగుతుందో మీరు ఆలోచించండి. టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయంలో చూస్తే తెలంగాణా ప్రాంతానికి ఏ విధంగా సిస్టమేటిక్‌గా ప్లానుడు పద్ధతిలో ఎక్స్‌పాన్షన్ జరుగుతోందని చెప్పడానికి వీలవుతుంది. కోస్టల్ ఆంధ్రలో ఈనాడు ఇంజనీరింగు కాలేజీల సీట్లు 400 సీట్లు

ఉన్నాయి. రాయలసీమలో 325 సీట్లు ఉన్నాయి. మరి తెలంగాణాలో ఎక్స్‌క్లూజివ్‌గా తెలంగాణాకి అంటే 25 సీట్లు కొత్తగూడెం మైన్సు స్కూలు. కొత్తగూడెంలో తప్ప మరి ఎక్కడా లేవు. రీజినల్ ఇంజనీరింగు కాలేజి వరంగల్లు అంటే అది రాష్ట్రానికి సంబంధించి నటువంటి. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి నిధులతో ఉన్నటువంటిది కాదు. మరి దానితోబాటు ఈనాడు ఒకసారి డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ పోలో పెక్కిక్కు సీట్ను విషయంలోగాని లేకపోతే పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్ను విషయంగాని లేక పోతే నంబర్ ఆఫ్ మెడికల్ కాలేజస్ విషయంలోగాని తీసుకున్నప్పుడు, అధ్యక్ష, ఈనాడు మెడికల్ కాలేజి విషయాన్ని తమ ముందు వివరముగా మనవి చేస్తాను. ఈనాడు కోస్టల్ ఆంధ్రలో నంబర్ ఆఫ్ సీట్ను మెడికల్ కాలేజీలలో 350 ఉన్నాయి. మరి రాయలసీమలో 220. 350తో బాటు కోస్టల్ ఆంధ్రలో ప్రయివేటు పేమెంట్ ఓవర్ బై గవర్నమెంటు కాలేజీల యొక్క ఏంద సీట్లను కలిపితే 450 సీట్లు ఏస్తాయి. మరి తెలంగాణాలో ఉన్నటునంటి చంద సీట్లు మటుకే ఏంద సీట్లతో పెట్టినప్పుడు మరి ఈ ప్రాంతంలో ఉన్నటుఏంటి ఎంతో ముంది విద్యాపంతులకు ఎంతో ముంది చదువుకునిపైకి రావాలి అని తపనతో ఉన్నటువంటి. విద్యాభ్యాసం చేయాలి అన్నటుఏంటి దుగ్ధతో ఉన్నటువంటి వారికి అవకాశాన్ని కల్పించకుండా దెబ్బతీస్తున్నటుంటి పరిస్థితి ఇది కల్పిస్తున్నదా లేదా? ఇక హాస్పిటల్ నర్సుల ట్రయినింగు విషయంలో కూడా ఏ విధంగా జరుగుతూ ఉంది. నేను వివరాలు ఇస్తాను. చాల విషయాలు ఉన్నాయి గాని నేను చాల టైము తీసుకోకుండా మీరు అర్ధగంట అని అన్నారు కాబట్టి మీరు దయతో ఇచ్చిన టైము లోపల చెప్పవలసినది చాల ఉన్నందున కొన్ని మాత్రమే చెబుతాను. కోస్టల్ ఆంధ్రలో నర్సెస్ ట్రయినింగుకి 102 సీట్లు ఉన్నాయి. రాయలసీమలో 70 ఉన్నాయి. తెలంగాణాకి 30 మటుకు ఉన్నాయి. మరి ఈ ఫిగర్సు చూస్తే అది ఎవరికైనాగాని స్టాగరింగు అవుట్‌లుక్ ఇస్తుందని మనవి చేస్తున్నాను హాస్పిటల్‌లో చెప్పు సంఖ్య తీసుకుంటే స్పెషలిస్టు హాస్పిటల్స్ తీసుకుంటే లేకపోతే లోకల్ బాడీను నడుపుతున్న సబ్సిడైజుడు ఇన్‌స్టిట్యూషన్సు తీసుకోండి, సబ్సిడైజుడు ఇన్‌స్టిట్యూషన్సు ద్వారా ఎక్కడైతే మెడికల్ ఇన్‌స్టిట్యూషన్సు నడపబడుతూ ఉన్నాయో వాటిని తీసుకోండి. మీరు చూడండి కోస్టల్ ఆంధ్ర ఈనాడు 196 డిస్‌పెన్సరీస్, రాయలసీమలో 96 డిస్‌పెన్సరీలు ఇచ్చారు, గవర్నమెంటువారు ప్రోత్సహించి తెలంగాణా ఏరియాలో ఒక్కటికూడ లేదు. ఈ విధంగా ఒక్కొక్క డిపార్టుమెంటుకి చూస్తూపోతే చాల ఉన్నాయి. కాబట్టి ఇక నేను ఒక ఇర్రిగేషన్ గురించి చెబుతాను.

ఇర్రిగేషన్ గురించి వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో ముఖ్యంగా కృష్ణా గోదావరి జలాలు. తెలంగాణాలో కృష్ణా గోదావరి జలాలు తెలంగాణా ప్రాంతానికి జీవనాధార

మైనటువంటి జీవ నదులు. ముఖ్యంగా కృష్ణానదిని తీసుకున్నప్పుడు కృష్ణానది ఏ ప్రాంతంలో ప్రవహిస్తుందో ప్రక్కనే ఉన్న జిల్లాలలో తీసుకుని చేసిన్ ఏరియాని తీసుకున్నప్పుడు మరి రాయలసీమలో కర్నూలు జిల్లాలో ప్రవహిస్తున్నది తెలంగాణాలో మహబూబ్‌నగర్ నుంచి నల్గొండ జిల్లాలో ప్రవహిస్తున్నది. అధ్యక్ష, నేను ఎందుకు ఇది మనవి చేయవలసి వస్తున్నది అంటే జంటిల్‌మెన్ ఎగ్రిమెంటు లోపల ఈ నదీ జలాలు ఈ పంపిణీ వ్యవహారాన్ని గురించి చర్చించడం జరిగింది అది హుదా చాల మంది లెండు. మరి పెద్దమనుషుల ఒప్పందంతోబాటు ట్రిబ్యునల్ తదుపరి దిస్కన్ చేసినటువంటి తీర్పు ప్రకారంగా జరిగినటువంటి విషయాలు ఉటంకిస్తూ మనం చర్చించ దలచుకున్నప్పుడు ఈనాడు ముఖ్యంగా డ్రోట్ ప్రోన్‌నెస్ అంటే ఇక్కడ ఉన్నటువంటి కరువు పరిస్థితులు ఇక్కడ ఉన్నటువంటి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి భౌగోళిక స్వరూపాలు, తరువాత ఆ ప్రాంతం యొక్క కేచ్‌మెంటు ఏరియాలు వీటి అన్నిటిని దృష్టిలోకి తీసుకున్నప్పుడు, ఏ ప్రాంతంలో ఎంతెంత కేచ్‌మెంటు ఏరియా ఉంది అన్నప్పుడు, ఈనాడు కృష్ణానది జలాలకు కేచ్‌మెంటు ఏరియా రాయలసీమలో 5414 స్క్వేర్ మైల్సు ఆంధ్రలో 3860 స్క్వేర్ మైల్సు తెలంగాణాలో 20,167 స్క్వేర్ మైల్సు ప్రవహిస్తున్నది. ఈ కేచ్‌మెంటు ఏరియా ప్రకారం లెక్క తీసుకుంటే ఒకసారి వాడుకుంటున్నటువంటి నీళ్లను పరిగణనలోకి తీసుకున్నప్పుడు ఏ విధంగా అన్యాయం ఎక్కడ జరిగిందో ఒకసారి పరిశీలన చేసుకుంటే అర్థం అవుతుంది. మరి ఈనాడు ఆంధ్ర ప్రాంతానికి 877 శతకోటి ఘనపుటడుగులు నీరు ఇవ్వడం జరుగుతూ ఉంది. ఈ ఫిగర్సు అన్నీ కూడా ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి ఫిగర్సు అని మనవిచేస్తున్నాను. మరి రాయలసీమ ప్రాంతం వారికి 12 టి ఎం. సి. జలాలు ఇస్తామని అన్నట్టుగా ప్రకటించడం జరిగింది. తెలంగాణా వారికి 266 టి. ఎం. సి. ఇస్తున్నట్టుగా ప్రకటించడం జరిగింది. నేను పి రాలు ఇచ్చినాను నా మనవిని తప్పకుండా ఉంచుకోవాలి. పర్సంటేజి ఆఫ్ ఇర్రిగేషన్ ఏరియా, ఒకసారి తీసుకున్నప్పుడు అందరికి లెక్కసిన వి యం. Needs of the basin must be given top priority After satifying the needs of the basin we can think of other things. It is an accepted principle. అది ఎక్సెప్టెడ్ ప్రిన్సిపుల్ అని ఎంత ఒకరికి చెప్పినా ఇంకా ప్రకారం లేకుండా ప్రతి చెప్పడంలో ఇరిగేషన్ పర్సంటేజీ లెక్కకొస్తున్నప్పుడు ఈనాడు కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి పెర్సంటేజి ఆఫ్ ఇర్రిగేషన్ బాదాపు 32 శాతానికి వస్తూ ఉంది. మరి కడప 10.90 పర్సంటు ఉంది. మహబూబ్‌నగర్‌లో 15.60 పర్సంటు ఉంది నల్గొండ 35.80 ఉంది. రంగారెడ్డి డిస్ట్రిక్ట్‌లో ఎందుకంటే రంగారెడ్డి జిల్లా కూడా కృష్ణా బేసిన్‌లో పడుతుంది కాబట్టి అంటూ ఇవ్వడం అంటే చెరువులు క్రింద

బావుల క్రింద ఇచ్చిన దానిని లెక్క పెట్టకుంటేనే అక్కడ ఉన్నటువంటిది చూస్తే 15 పర్సంటు కూడా నక్రమంగా రావడంలేదు. వాస్తవంగా తీసుకుంటే అది కూడా లేదు, ఇంకా తక్కువ ఉంది ఇంకా రంగారెడ్డి జిల్లాలో ఉన్న సంగతి ఇక్కడ ఉన్నటువంటి రంగారెడ్డి జిల్లా శాసన సభ్యులకు తెలుసు. వీటితోబాటు ఏవరేజి రెయిన్ ఫాల్ విషయంలో తీసుకున్నపుడు కర్నూలు జిల్లాలో 622 మిల్లి మీటర్లు, వర్షము ఉంది. కడప 697 మి. మి. ఉంది. మహబూబ్‌నగరులో 7.05 మి. మి. నల్గొండ 7.02 మి. మి. రంగారెడ్డి జిల్లాలో 500 మి. మి. అన్నింటికంటే తక్కువ ఉన్నటువంటి పరిస్థితి. లెక్క తీసుకున్నపుడు మరియు ఈ ప్రాంతంలో ఉన్న పెర్సంటేజ్ ఆఫ్ ఇర్రిగేషన్ తీసుకున్నప్పుడు మరి తెలంగాణా ప్రాంతానికి ఎంత అన్యాయం జరిగిందో నేను మీతో మనవి చేస్తున్నాను. అధ్యక్ష, ఈనాడు మరి సీళ్ల విషయంలో వచ్చినప్పుడు నేను ఏదో రాయలసీమ సోదరులు ఈ సభ లోపల వాళ్లకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని చెప్పారు కాబట్టి వాళ్లకి కౌంటరుగా చెబుతున్నాను అనేటటువంటి దానిని రాసీయవద్దు. వాళ్ళకు ఇచ్చేది మీరు ఇవ్వండి. వాళ్ళు మా సోదరులు. వాళ్ళు వాడుకుంటున్న. వాళ్ళు చేస్తున్న దానికి వద్దు అని మేము చెప్పము. మంత్రిగారు ఆ ప్రాంతంనుంచే వచ్చారు. ఏమయ్యా మా ప్రాంతానికి అన్యాయంగా నువ్వు మాట్లాడుతావు అంటే నేను ఏ ప్రాంతానికి అన్యాయంగా మాట్లాడను నా ప్రాంతానికి జరుగు తున్నటువంటి అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడమే నా కర్తవ్యం, దీంట్లో తప్పుగా భావించవద్దని మనవి చేస్తున్నాను. ఈనాడు తెలంగాణా ప్రాంతంలో మొత్తం కృష్ణా జలాలు 800 శతకోటి ఘనపుటడుగులు నీరు ఉన్నా ని చెప్పినది ఇది ట్రిబ్యునల్ ఎవార్డు ఇస్తే బచావత్ ట్రిబ్యునల్ ఎవార్డులో ఉన్నటుంటిది తమ దృష్టికి ఒకటే పేరగ్రాఫ్, పేజి 288 లోనిది తప దృష్టికి తెస్తాను.

10.20 "The State of Andhra Pradesh no doubt has been allocated enough water for historical reasons, but still the Telangana part of the State of Andhra Pradesh stands in need of irrigation The area which we are considering for irrigation formed part of the Hyderabad State and had there been no division of State, there would have been better chances for the residents of the area to get irrigation facilities for Mahaboobnagar district." వాస్తవానికి యీ రాష్ట్రం ఏర్పడడం పిల్ల అందరికంటే ఎక్కువ నష్టం మహబూబ్‌నగర్ జిల్లా వారికేనని చెప్పక తప్పదు. మహబూబ్‌నగర్ జిల్లాలో గద్వాల, అలంపూర్ ప్రాంతాలు మొట్టమొదలు కర్నాటక జిల్లాలో ఉన్న రాయచూర్ జిల్లాలో ఉండేవి. అప్పటి హైదరాబాదు స్టేటులో అప్పటి తుంగభద్ర లెఫ్ట్ కెనాల్ క్రింద చేసే స్కీములు అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులు క్రింద

దాదాపు 7 లక్షల ఏకరాలు నీరు అంది భూములు సస్యశ్యామలం చేసే విధంగా స్కీములు రెడీ అయి ఉంటే మమ్మలను గొంతుకకోసినట్లు యీ రాష్ట్రపతి పాలనలో చేశారు. అట్లాగ కలిపినపుడు మాకు న్యాయం జరగారికిదా? ఈ రాష్ట్రంలో ఉండాలంటే యీ 7 లక్షల ఎకరాలకు మహబూబ్‌నగర్ జిల్లాకో నీరు యివ్వవలసిన బాధ్యత యీ ప్రభుత్వం మీద ఉంది దీని కొరకు మేము ఎన్నోసార్లు అడిగినా దాదాపు 155 టి. ఎం. సి. వాటర్ అందే కార్యక్రమాలు ప్రభుత్వానికి సబ్‌మిట్ చేసి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు నీరు యివ్వాలని కోరడం జరిగింది. ఫీమా ప్రాజెక్టు క్రింద 30 టి. ఎం. సి. నీరు అడిగాము. అది కొత్తగా అడగలేదు. ఈ ఫీమా ప్రాజెక్టు అప్పటి హైదరాబాదు రాష్ట్రంలో అన్ని స్కీములు తయారయిన ప్రాజెక్టు దానికి 30 టి. ఎం. సి. అడుగుతున్నాము. ఎల్లంపల్లి ప్రాంతానికి 20 టి ఎం.సి, చింతపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద 20 టి.ఎం.సి, పెద్దెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద 20 టి ఎం. సి, సుంకేసుల లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద 20 టి ఎం.సి, ఆర్.డి ఎస్.కు 5 టి.ఎం సి. నీరు అడుగుతున్నాము. అదే విధంగా తుంగభద్ర ఎడమ కాల్వ విషయంలో ఒరిజనల్ ప్లాను ప్రకారం కర్ణాటక ప్రభుత్వంలో చర్చించి ఇంకోవిధంగా కాంపెన్‌సేట్ చేసి ఆ నీరు మా ప్రాంతానికి రావలసిన నీరు యివ్వించవలసిన అవసరం ఎంతైనా ఉంది ఇంక శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ క్రింద 30 శతకోటి ఘనపుటడుగులు నీరు అడుగుతున్నాము. దానికి లేనిపోని పేచీలు లేవదీయడం జరిగింది. ఇక నాగార్జునసాగర్ నీరు విషయంలో మొట్ట మొదట జరిగిన ఎగ్రిమెంటు ప్రకారం 26 టి. ఎం సి. వాటర్ ఎంతో మాకు రావలసి ఉంది. ఆ వాటర్‌ను హైలెవెల్ కెనాల్ ద్వారా మా ప్రాంతానికి అందించాలి. ఇక బచావత్ కమీషన్‌వారు యిచ్చిన జూరాల ప్రాజెక్టు ఏది అయితే ఉందో దానికి మీరు ఖర్చుపెట్టిన డబ్బుకు చెబుతున్న మాటలకు ఎక్కడా పొంతనలేదు. 1990 నాటికి నీరు యిస్తామన్నారు. మొత్తం 265 కోట్లు జూరాల ప్రాజెక్టుకు ఎస్టిమేటు చేసి 48 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. అస్సీ క్లియరెన్సు ఉన్న ప్రాజెక్టుకు రు. 15 కోట్లు ఖర్చుపెట్టి వాటర్ ఎలకేషన్ లేని ప్రాంతాలకు ఎలాంటి హక్కులు లేని ప్రాంతాలకు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఇది ఏమి న్యాయం, యిది ఏమి ధర్మం? తెలంగాణా ప్రాంతం అంటే అంత కడగట్టుగా ఉందా? మీరు తీసుకున్న ప్రాజెక్టులు ఒక్క సంవత్సరంలో కడతానే ధైర్యం మీకు ఉన్నపుడు సరిగా డబ్బు కేటాయించాలి. అట్లా చేయకుండా ఏదో విచ్చర చేసినట్లు ఏదో సంవత్సరానికి రు. 20 కోట్లు యిస్తున్నాము 10 కోట్లు రూపాయలు యిస్తున్నాము అంటే ఎట్లాగు? ఆ యిచ్చిన డబ్బులో కూడా సగానికిపైన ఖర్చుపెట్టవద్దు అని ఉత్తరువులు యిస్తూ ఎక్కువ ఖర్చుపెట్టే చర్యలు మానుకోవాలని ప్రభుత్వంతో చేస్తే ఏ విధంగా న్యాయం జరుగుతుంది? మరి జూరాల

ప్రాజెక్టులో బచావత్ ఎవార్డు ప్రకారం 17.84 శతకోటి ఘనపుటడుగులు నీరు రావాలి. ఈ సమైక్య రాష్ట్రం ఏర్పడినందువల్ల యీ విధంగా అన్యాయం జరిగింది. బచావత్ కమీషన్ ఎవార్డు ప్రకారం జూరాలలో 17.84 శతకోటి ఘనపుడడుగులు ఉండవలసిన చోట యీ ప్రభుత్వం 10.5 శతకోటి ఘనపుటడుగుల నీరు ఉండే విధంగా మార్పు చేసారు. దానివల్ల వచ్చిన నష్టపరిహారం చేరే విధంగా మేము కాంపెన్‌సేట్ చేయాలన్నపుడు మేము చెప్పిన స్కీములు యిస్తే కాంపెన్‌సేట్ అవుతుంది, న్యాయం జరుగుతుంది. ఇప్పుడు సోన్ ఏరియా పెర్సంటేజ్ లెక్కలోకి తీసుకున్నపుడు రాష్ట్రంలో సోన్ ఏరియా లో 42 శాతం తెలంగాణాలో ఉందని ముందే చెప్పాను. 17.82 లక్షల హెక్టార్లు రాష్ట్రంలో కెనాల్స్ క్రింద ఇరిగేట్ అవుతూ ఉంటే తెలంగాణాలో 3.8 లక్షల హెక్టార్లు కెనాల్స్ క్రింద ఇరిగేట్ అవుతూ ఉంది. మొత్తం రాష్ట్రంలో ఇరిగేట్ అయ్యే గ్యాస్ ఎరియా 43.37 లక్షల హెక్టార్లు తెలంగాణాలో 12.34 లక్షల హెక్టార్లుగా ఉంది. మోటల్ నెట్ సోన్ ఏరియా రాష్ట్రంలో 107.53 లక్షల హెక్టార్లు అయితే తెలంగాణాలో 45.22 లక్షల హెక్టార్లు సోన్ అవుతున్నది. అంటే 43 శాతం సోన్ ఏరియా తెలంగాణాలో ఉంది. కోస్తాల్ ఏరియాలో 37.94 లక్షల హెక్టార్లు సోన్ ఏరియా అయితే నెట్ ఇరిగేటెడ్ ఏరియా 20.16 లక్షల హెక్టార్లుగా ఉంది. రాయలసీమలో 45.22 లక్షల హేక్టార్లు నెట్ సోన్ ఏరియా అ యితే ఇరిగేటెడ్ ఏరియా 9.89 లక్షల హెక్టార్లుగా ఉంది. ఈ ఫిగర్ చూస్తే రాయలసీమ ప్రాంతానికి కూడా అన్యాయం జరిగిందనే యిక్కడ వర్తి ఒక్కరూ ఒప్పుకోవాలి. ఇప్పుడు రాయలసీమ సోదరులు ఏజిటేషన్ చేపట్టారు. అక్కడ న్యాయం జరగాలంటే ఏమి చేస్తారు? ఇప్పుడు మంత్రి కృష్ణమూర్తిగారికి బాగా తెలుసు. అప్పుడు మా దగ్గరనే ఆమోన హార్చున్నారు. కాంగ్రెసు ప్రభుత్వం ఉన్న కాలంలో కూడా తెలంగాణా నీరుకొరకు పోట్లాడము. ఈరోజు కొత్తగా ఏమీ అడగడంలేదు. మీరు ఆ విషయం పరిశీలించి చూసుకోవచ్చు. మాకు జరిగిన అన్యాయం, కష్టము, నష్టము గురించి అడుగుతూ ఉంటే మీరు స్పందించవలసిన అవసరం ఉందా లేదా? దీనికి ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఈరోజు కృష్ణా చేసిలో కాచ్‌మెంటు ఏరియా చూడవచ్చును. రాయలసీమలలో ఉండే పర్సంటేజ్ 18.31 శాతం. కోస్తాల్ ఆంధ్రలో 18.11 పెర్సంటు ఉంటే తెలంగాణాలో కాచ్‌మెంటు ఏరియా 68.5 ఆ విధంగా తెలంగాణాలో 68.5 పెర్సంట్ కాచ్‌మెంటు ఎరియా ఉంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇరిగేషన్ కమీషన్‌వారు కూడా యీ ఏరియా అంతా కూడా వెనుకబడిన, క్షామ ప్రాంతంగా ఉన్న ఎరియా అని చెప్పడం జరిగింది. ఆ విధంగా కాచ్‌మెంటు ఏరియా సాటిస్‌పై చేస్తున్నది, డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాగా సాటిస్‌పై చేస్తున్నది, జియోగ్రాఫికల్‌గా కూడా సాటిస్‌పై చేస్తున్నది.

ఇన్ని సాటిన్‌పై చేసినపుడు మన రాష్ట్రంలో ప్రవహించే నీటిలో మాకు సరిగా కేటాయించి న్యాయం చేయాలి. మేము సమైక్య రాష్ట్రంలో కలిసినందువల్ల నష్టం జరిగింది కాబట్టి మా ప్రాంతానికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ 10.30 ఇక భీమా ప్రాజెక్టు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ మొదలైనవి తీసుకొంటే భీమా ప్రాజెక్టును ఏడవ ప్రణాళికలో ప్రపోజ్ చేయవలసిన అగత్యం ఎంతైనా వుంది కాని ఇంతవరకూ ఒక్క నయాపైసా కూడా ఈ ప్రాజెక్టుకొరకు కేటాయించలేదు. ఈ ప్రాజెక్టుతోపాటు మెదక్ జిల్లాలోగల సింగూరు ప్రాజెక్టు విషయం కూడా ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. సింగూరు ప్రాజెక్టు నుంచి హైదరాబాదుకు 4 టి.ఎం.సి.ల నీరు ఇవ్వాలనీ. అదేవిధంగా దానికి క్రింద 40 వేల ఎకరాలు సాగుబడిలోకి తేవాలనీ ఉద్దేశించబడితే మొదటినుంచీ దానిని నిర్మాణం నిరోధించబడుతున్నది. కెండర్స్ పిలిచి 16 కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకొన్నా ఈ ప్రభుత్వం ఇప్పటిమటుకు చేసిందేమిటో చెప్పవలసి వుంది. వున్ను తప్పుగా అర్థం చేసుకోవద్దు. నేను స్పెసిఫిక్‌గా చెప్పవలసొస్తోంది. ఏదో సహాయం చేస్తున్నామని చెప్పి On 10 th May, 1983 this Government stopped all the works by a telegraphic order. ఈ ప్రాంతంపట్ల ఎందుకు ఈ విపక్షత అని అడుగుతున్నాను? ఇప్పటిదాకా రూపాయి ఖర్చు పెట్టనివ్వకుండా మొత్తం కార్యక్రమాన్ని స్తంభింపజేశారు. ఎందుకంటే ఇది తెలంగాణాలో ఉంది. ఇలా చేయడానికి తెలంగాణావారు మీ మెజారిటి క్రింద, బానిజం క్రింద మొత్తంగా సరెండర్ అయిపోతారన్న భావం మొదటి నుంచీ ఉండబట్టాలేక వేరే కారణం ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. ఇక కార్పొరేషన్స్, బోర్డ్స్, గవర్నమెంట్ అండర్‌టేకింగ్స్ మొదలైనవాటిలో 2:3:5 ఉందారి— basing on the backwardness of the region మళ్ళీ ఒకసారి ఆలోచించి తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేయాలన్నప్పుడు Autonomous regional council giving full powers with regard to the finances and execution of administration must be given to the Telangana area. తెలంగాణా ప్రాంతానికి చాలా అవసరమని ఒనది చేస్తున్నాను. ఈనాడు ఇదే పద్ధతిలో కార్యక్రమాలు కొనసాగిస్తే— Already there is a feeling in the minds of the Telangana people that this has been reduced to a colony, there has been an economic invasion, there has been an administrative invasion and there has been a political invasion over this region. అనే భావన కలిగింది. ఆ భావనను పోగొట్టాలి. మా బాధలను, ఆవేదనను చెప్పుకొనడానికి వీరు అవకాశం ఇవ్వారు. ఎలాంటి అప్రజాస్వామిక పద్ధతిలో చెప్పడంలేదు. నేర ఎవరినీ కించపరచే ధోరణిలోగానీ, అవమానపరచే

ధోరణిలోగాని మేము విషయాలను చెప్పడంలేదు. మేము ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ మీ ముందు ఉంచుతున్నాం. ఈనాడు ఇండస్ట్రీ తీసుకొన్నా, ఏజినెస్ తీసుకొన్నా, సర్వీసెస్ తీసుకొన్నా - ఏ విషయం తీసుకొన్నా. ఎక్కడికిపోయినా తెలంగాణా వాడంటే థర్డ్ రేట్ సిటిజన్‌గా పనికిరానివాడనే భావన కల్పించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రం 1956లో ఏర్పడింది. ఇప్పుడు మనం 1988లో వున్నాం. ఈ 32 ఏళ్ల సహచర్యం తరువాత ఈనాడు ప్రత్యేక రాష్ట్రం రావాలని మేము కోరడం లేదు. వాని వాస్తవ పరిస్థితులు మనవి చేస్తున్నాను. ఈ ప్రాంతానికి న్యాయం జరగాలి. ముఖ్యమంత్రిగారు ఈనాడు ఇలాంటి విషయాలలో స్పందిస్తున్నారు కాబట్టి వారిపైనాకు విశ్వాసం ఉంది. కాబట్టి ఈ ప్రాంతాలన్నిటికి న్యాయం చేయడానికి ప్రభుత్వం ఒక్కసారిగా ఒక ఎటానమస్ కౌన్సిల్ ఏర్పాటుచేయాలి. ఇదివరకు జంటిల్‌మెన్ ఎగ్రిమెంట్ ప్రకారం కోజనల్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేసి తరువాత రద్దు చేయడం జరిగింది. దానిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేసింది. ముఖ్యమంత్రిగారు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను ప్రస్తావించి విమర్శిస్తూ కాబట్టి కాంగ్రెసోళ్ళు రద్దుచేసిన జోనల్ కౌన్సిల్ విషయంలో కూడా వారు ప్రతిస్పందించి జోనల్ కౌన్సిల్‌ను పునరుద్ధరించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన తమకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నాపని ముగించుకొంటున్నాను

శ్రీ ఎన్. రాజారెడ్డి :— ఉపాధ్యక్ష, నా పరిసిహోర్డ్డిగారు ఇందాకా కొన్ని విషయాలు చెప్పారు. అయితే నాకు కాలమెచ్చువో నేను ఏకీభవించకపోయినా వారు చెప్పిన ఫిగర్స్ మాత్రం ప్రభుత్వం ఇచ్చినవే. కాబట్టి అవి వాస్తవమైనవేనని మనవి చేస్తున్నాను. మిమ్మల్ని రాజశేఖరరెడ్డిగారు, మైసూరారెడ్డిగారు, ఎంపీ నరసింహారెడ్డి గారు చెప్పిన ఫిగర్స్ వాస్తవమైనవే. ఈ ప్రాంతాల వెనుకబడిన మాట నిజమన్నమాటికి యదార్థమే. ఎందుకు వెనుకబడిందనేది బ్రిటిష్ పరిపాలన చరిత్ర అనవచ్చు. అలాగే తెలంగాణ ప్రాంతం వెనుకబడి పోవడం నిజాం పరిపాలనమొక్క చారిత్రక అనవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి ఎన్నిసంవత్సరాలు అయింది? 41 సంవత్సరాలపాటు వున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు, గత ఏ సంవత్సరంలోగా వున్న తెలుగుదేశం ప్రభుత్వం ఈ అసమానతలను రూపుమాపడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నది అన్నదే ప్రశ్నార్థకం? ఈ ప్రాంతం వెనుకబడిందని అనడంలో ఎలాంటి సందేహం వ్యక్తపరచడం లేదు. ఆ రోజే వెనుకబాటుతనం అన్నది ఇప్పటిదా? అసలు ఆల్ - ఇండియా ఏవరేజ్ తీసుకొంటే ఆంధ్రదేశం వెనుకబడి వుంది. అక్షరాస్యుల సంఖ్య తీసుకొంటే ఆల్ - ఇండియా ఏవరేజ్ 36 పర్సెంట్ అయితే మనం 20 పర్సెంట్‌లో వున్నాం. అందులో, ఇక తెలంగాణా 22 పర్సెంట్ మాత్రం వుంది. అది వాస్తవం. ఒకవేళ జిల్లాలవారీగా తీసుకొంటే నల్లగొండ విషయం తీసుకొంటే అక్షరాస్యులు శాతం 16 శాతంకూడా లేదు.

అ . తే ఈ వెనుకబాటు తనాన్ని ఏవిధంగా తొలగించాలన్న విషయంలో ఈ ప్రభుత్వాలకు ఒక ప్లాన్ లేదు. ఆ ప్లాన్ ఎందుకులేదంటే మా అభిప్రాయం ప్రకారం ఇది పెట్టుబడిదారీ లక్షణం. పెట్టుబడిదారీ లక్షణంలో ప్లాన్ ఉండదు. ఎందుకు ఉండదు అన్నది చెప్పవలసి వస్తే మీరు చూస్తూనే ఉన్నారు. ఒకడికి గుడిసెకూడా దిక్కులేకుండా పోతోంది. వాడికి మిరికి రాలుపగట్టి ఇల్లు. మరొకడికి ఎడంతస్తులమేడ ఉంటే ఇంకో మూడు స్టోరీస్ కట్టి తద్దినం ఇచ్చే పరిస్థితి ఉంది. ఒకరికి అపారమైన సంపద పుంటే మరొకడికి తిండిగింజ కూడా లేని పరిస్థితి ఏర్పడుతున్నది. ఒకడికి పని దొరకదు, మరొకడు ఎంత పని చేయకుండా ఊరికే తిండితిని చిన్నది అరక్క మూలపడే పరిస్థితి. ప్లాన్‌లేకపోవటంవల్ల ఈ ఎంతమైన పరిస్థితి వస్తున్నది. అందుకని సోషలిస్టిక పద్ధతిలో మార్చుకోకుండా ఈ పరిస్థితి మారుతుందని నేను నిర్ధారించలేదు. ఇది లక్షణం మారుతుందని మా పార్టీ కూడా విశ్వసించడంలేదు కాని డిస్పారిటీస్‌ను

ఉ॥ 10.40 కొంతవరకు తొలగించడానికి ప్రయత్నిస్తే అది సాధ్యమవుతుందని మాత్రం చెప్పగలను. మొదట్నుంచీ కూడా ఈ రాష్ట్ర చరిత్రలో తెలంగాణా వాదం ఎంతో ఉన్న రోజులలో నేను 1963 నుంచి 72 వరకూ సభ్యుడిగా ఉన్నాను. రెండు వాదాలు వచ్చాయి. సెపరేటీ తెలంగాణా, సెపరేట్ తెలంగాణా అన్నవాదం చాలా తీవ్రమైంది. సభ్యులు ఏమనుకొన్నా చేయవచ్చు. దాని సమైక్య రాష్ట్రానికి వీటి అన్నిటికి పరిష్కారం అని అనారు అన్నారు, మనం చెప్పగలిగాము. మేం చాలా ఖచ్చితంగా చెప్పాము ఇది కూడా పరిష్కారం, సమైక్య రాష్ట్రమే పరిష్కారం మార్గం అని సమైక్య రాష్ట్రంలో ఉన్న వనరులు ఉపయోగించుకొని అన్ని ప్రాంతాలలో ఎన్నటికంటి వెనుకబడ్డతనాన్ని దూరంచేయటానికి ఆ విధంగా ఉంది. దానికి సంబంధించి 1. 2 జంటిల్మెన్ అగ్రిమెంట్స్ జరిగాయి. ఆర్ పార్టీ ఒప్పందాలు జరిగాయి. అది మాత్రమే కాకుండా 4 ప్రభుత్వాల మధ్యలో ఒప్పందాలు జరిగాయి. ఆ ఒప్పందాలకు ఎంత విలువ ఇచ్చి చేస్తున్నాము అనేది ఒప్పందాలు అమలు జరుగుతున్నాయో చూడవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు చెప్పారు, తెలంగాణా ప్రాంతంలో బాగా వెనుకబడిన ప్రాంతం మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాలే. అవును నిజంగా వెనుకబడిన జిల్లాలే. అలాగే ఉత్తర తెలంగాణా మరొక విధంగా వెనుకబడిన ప్రాంతం. సాంస్కృతిక పరంగా వెనుకబడి ఉన్నారు, రాజకీయ చైతన్యంలో వెనుకబడి ఉన్నారు, ఇంకా చాలా అంశాలలో వెనుకబడి ఉన్నారు. ఎవరైనా ఇదంతా ఎన్ని ఏళ్ళలో అన్నీ పూర్తి చేయగలరు అని అడిగితే ఇరవై ఏళ్ళలో అని చెప్పగలిగే పరిస్థితి కూడా లేదు. దీనిని జిల్లా వారీగా ఏర్పరచే ప్రభుత్వం పరిశీలించవలసి ఉంది. రాకేజెస్ మంజూరు చేసేటప్పుడు, హైస్కూల్స్ మంజూరు చేసేటప్పుడు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ అప్‌గ్రేడ్ చేసేటప్పుడు మండలి వారీగా చూడాలి

కొన్ని మండలాల్లో తక్కువ ఉన్నాయి. కొన్ని మండలాల్లో ఎక్కువ ఉన్నాయి. తక్కువ ఉన్న మండలాలకు ప్రయారిటీ ఇచ్చి చేయవలసి ఉంది. అదే విధంగా సైనూల్స్ ఎక్కువఉన్న మండలాలను దృష్టిలో పెట్టుకొని ఆ జిల్లా మొక్కు మిగర్చి మీ దగ్గరపెట్టుకొని చూస్తే, తప్పనిసరిగా మార్పులు రానివానికి కొంతవరకూ అవకాశం ఉంది. అదే విధంగా ప్రాజెక్టులకు వచ్చు కేటాయించేటప్పుడు ఏ జిల్లాలో ఏ ప్రాజెక్టు పారుతోంది అది ఆ జిల్లాలో ఎంత పర్సంటేజు వీరు ఇస్తుంది, ఎంత పని యూనిట్ కాస్ట్ పేస్తున్నదీ ఎంత ఎకరమూ కవర్ చేయడానికి ఇప్పుడిస్తే వచ్చు ఉపయోగ పడుతుంది అని సక్రమంగా పరిశీలించినట్లు లేదు కేటాయింపులు చేసినట్లయితే ఈ రకమ ఫిర్యాదు చేస్తున్నం రాదు. కానీ అలా జరగకపోవడం లేదు. జరుగుతున్నది లేదు. చెప్పేవానికి, వినేవానికి పొంతన ఉండడం లేదు. కాంగ్రెసు ప్రభుత్వం పరిపాలనలో ఇంకా ఎత్తు ఫిలింగా వచ్చింది. నేనొక మాట చెబితే మిత్రులు కోప్పడకుండుకొంటారు. రావడానే ఇది ఆల్లా గొరారనుకొంటున్నారు. ఆ విధంగా డిస్పారిటీ ఉంటే అవకాశం వారికి వచ్చిన పర్సు దాచుకోవడంగా ప్రపంచ్ము అనుకొంటారేమో. వ్యర్థాలాపెట్టి ఆ ప్రాంతా పాలను ఆదరం చేసుకొని బతిగి జనంలో కిలాఫ్ము అని అట్లా ఆలోచించుకొని ఉండు వాని నాకు అప్పుడప్పుడు అనిపిస్తూంటుంది రాబట్టి ఈ వ్యర్థాలాపాలు ఆ విధంగానే కొనసాగించారు ఏమీ పెద్ద మార్పులేదు. అంత పెద్ద తెలంగాణా ఉద్యమం వచ్చిన తరువాత కూడా జరిగిన మార్పేమీ లేదు. 'గుం గుమ గుంచం గుంచే రాగం' అన్నట్లు జరిగింది కాస్త. ఇవి చెప్పుకోవ్ము. చాలా రకాలు జరిగిందని మాత్రం చెప్పగలను. ఇరిగేషన్ పాలసీ చెయ్యడానికి ప్రణాళికా సంఘానికి మనవి చేసేదేముంటే. మూడు ప్రాజెక్టులకు ఎక్కువదే మనకు రాష్ట్ర రాదు. తెలుగుగంగ, శ్రీశైలం ఎత్తుగట్టు కాలువ. పోచం పాడు రిజర్వాయర్ వీటి మీద ఎంత ఖర్చు అవుతుంది. కేటాయింపులు చూస్తే మీకే అర్థం అవుతుంది. ఆ తేడా మీకే తెలుస్తుంది, ఆ తేడా ఎందుకు మీరు సంవత్సరం వారీగా కేటాయించేది ఎంత? ఇప్పుడు మంత్రిగారు లెక్కలు చెబితే సంతోషిస్తాను. ఇంతవరకూ శ్రీశైలం ప్రాజక్టుకు మీరు పెట్టిన ఖర్చు చాలా తక్కువ. అలాగే శ్రీశైలం మీద పోతున్న సంవత్సరం 100 కోట్లు చెప్పారు. నేను కూడా చాలా లెక్కలు చేసాను. ఎందుకంటే వాటి మీద నీళ్ళు నా పోయినవని. మిగతా వీధి ఉన్నా లేకున్నా అనిచెప్పి నేను కూడా ఒక విధంగా సంతోషించాను. తీరా చూస్తే ఇప్పటికి రు. 100 కోట్లు సుంచీ ఖర్చుపెట్టింది కేవలం రు. 9 కోట్లు అని తెలిసాక ఇదెక్కడి అన్యాయమో అర్థంకాలేదు. ప్లేయరెన్సు రాలేదు. మెషిన్స్ రాలేదు. ఫారెన్ఎక్స్చేంజ్ వల్ల ఇదంతా పోయింది అన్నారు నిజమే అనుకోకుంటాము - అంతకన్నా పూర్వం నాగార్జునసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ వున్నాయి, లిఫ్ట్ ఇరిగేషన్‌కు 10 టి.ఎం.సి.ల వాటర్ ఇప్పుడే

మంత్రిగారు అంగీకరించారు. ఒక ప్రశ్న సందర్భంలో. నీటి ఎరొకేషన్ కూడా వుంది. దానిమీద అప్పుడు తెలంగాణా ప్రాంతం భూమి ఎక్కువ లేదు కనుక ఎడమ కాలువమీద 72 మైలు క్రింద ఒక లక్ష ఎకరాలకు నీరు ఇస్తామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా. నాగార్జునసాగర్ ఖర్చులో భాగంగా, ఆ తరువాత నాగార్జునసాగర్‌లో కరెంటు ఉత్పన్నం అయినదాని ఇస్తామని అన్నారు. ఆ తరువాత కరెంటు ఉత్పన్నం కాలేదు కనుక - ఎంత కాలం ఆగుదామని చెప్పి రైతులు నీటిని ఎలాగూ పోతున్నాయి కదా, అని, కో ఆపరేటివ్ పటకం క్రింద పెట్టుకొన్నారు. ఆ కో-ఆపరేటివ్ పథకం గురించి మీరు చేసింది ఏమిటి? బ్యాంకులో అప్పులు తీస్తే పగం కూడా సాగలేదు. మిగతా పగం మీదులు పెట్టిరెచ్చినా రాలేదు. వాళ్లూ, వీళ్లూ జుట్టు పట్టుకొనే పరిస్థితి వచ్చింది. ఇది సాధ్యం కాదని తిరిగి ప్రభుత్వాన్ని తీసుకోమంది. తీసుకొన్నారు. తీసుకొని ఇప్పటికీ ఏ రైతుకూ డబ్బు ఇవ్వలేదు. లిఫ్ట్ పరిచేయడంలేదు. ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేదు. కారణం ఏమిటి? బ్యాంక్స్ ఇచ్చేది క్లియర్ చేయలేదు. నాగార్జున సాగర్ భాగంలో చేయవలసిన దానిని ఐ.టి.పి.కి అప్పచెప్పి నిర్వహణ చేసి మిగతా ఎకరాలు చేయమంటే, నాదిక్కుగాదు, ఏవరి దిక్కనో తీసుకుపొమ్మని నాకు తగిలించి - నేను ఏమని ఎక్కువ చెప్పేది, గుడ్డ ఎక్కువ చెప్పేది అంటున్నది. నాగార్జునసాగర్ సంగ లేమనని ఇరిగేటర్ వాళ్లను లాగితే వైగడు కేటాయిస్తున్నారు. ఏ లక్ష ఎకరాలకు ఎన్నాళ్ళకి ఇస్తారు? మీ ఆలోచన ఏమిటి? ఇప్పటికే 20 సంవత్సరాలు దాటిపోయింది. ఇప్పటి కూడా ఇప్పటికిపోలే ఎప్పటి సంవత్సరానికి ఇస్తారు? ఆశ్చర్యానికి ఏమిటి? దానికి ఏ ఆధారం లేకుండా? ఆసలు పూర్తిచేయగలరుగదా? వాటినన్నిటిని చేయవచ్చుకదాఅని అనుకుంటున్నాను. నేను ఇంకొకటి ప్రశ్న సందర్భంలో మాట్లాడితే మంత్రిగారు రు. 2 కోట్లు ఇచ్చాము అన్నారు. మీ 2 కోట్లు ఎందుకు ఇస్తారు? నాకు అర్థంకాలేదు. 20 సంవత్సరాలు అయినా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు పూర్తి చేయకపోతే, ఇంకా ఎన్ని సంవత్సరాలకు పూర్తి చేస్తారు? మంచినీళ్ళు కూడా లేకుండా ఎన్నాళ్ళుంచారు. నీళ్ళకు ఎరొకేషన్ ఉంది, మిడ్ మానేరు పథకం. శ్రీరాంసాగర్ పరిస్థితి కూడా అంతే. ప్రొఫెసర్ జయశంకర్ గారు కాలంలో సిద్దిపేట్ మేజర్ ఇరిగేషన్ పంపులు ఉన్నప్పుడు ఆయన నిజామాబాద్ జిల్లాలో, కుర్మాపేటలో మీటింగుపెట్టి వచ్చి, వచ్చే పోయేటప్పుడు కాలు అంటే నిజమే అనుకొని ప్రయత్నం చేస్తారు. ఆయన పోయి వెంటనే ప్రభుత్వం మారిన తరువాత ఆయన నిజామాబాద్ పెట్టి మీటింగ్‌పెట్టి, 30 మంది మందిని సమీకరించి దాడి చేస్తారు. ఆ తరువాత ఆందోళనగానూ చేస్తారు. ఆ తరువాత రామగుండంగారు ఎంతో నిజామాబాద్ జిల్లా అక్కడే వుంది. కాలువ అక్కడే వుంది. ఎక్కడున్న పరిస్థితి అక్కడే. జూరాల ప్రాజెక్టు గురించి సమగ

సింహాద్రిగారు చెప్పారు. ఎంతో కాలం నుంచీ జూరాల గురించి చెబుతున్నారు. 1956లో రాష్ట్రం ఏర్పడిన నాటినుంచీ అయ్యా ఈ తుంగభద్ర నీళ్ళు రాష్ట్రం పోయింది మహబూబ్‌నగర్ జిల్లా, ఈ జిల్లాకు నీళ్ళు కావలసిన అవసరం వుంది. ప్రయారిటీ ఇచ్చి ఇవ్వవలసిన అవసరం వుందని చెబితే వాస్తవంగా ఇప్పటి పరిస్థితి ఎలా వుంది. ఇరిగేషన్ లేదు. డబ్బులేదు, పర్మిషన్‌లేదు, అదిలేదు, ఇదిలేదు అని ఏదో ఒక చెబుతున్నారు. గత ప్రభుత్వం చేసిన విధానంలోనే మీరు ఎందుకు చేస్తున్నారని అడుగుతున్నాను. అది గాకుండా దాని పైన్ తగ్గిస్తున్నారు, అది కూడా మరొక సమస్య క్రింద మారుతోంది. ఇటువంటి సమస్యలు ఎందుకు జరుగుతున్నాయి? ఈ విషయాలన్నీ గమనించే మా సుందరయ్యగారు ఒక పనిచేసారు. ఈ తగాదాలన్నీ ప్రాంతాలవారీగా వస్తాయని. ఇది ఆక్కడ లేదు, జిల్లాలవారి సమస్య తీసుకొని ఆ జిల్లాలో ఇప్పుడున్న నీటి వనరులు ఎన్నెన్ని, అదే విధంగా ఎంతనీరు ఉపయోగించుకొంటోంది, న్యాయంగా ఎంత రావాలి వుంది ఆయా జిల్లాలో సోన్ ఏరియా ఎంత? వాస్తవ కల్టివబుల్ ఏరియా ఎంత? ఇంకా ముందు, ముందు రాగలిగింది ఎంత దానికి ఎంతనీరు ఇవ్వవచ్చు అని జిల్లా వారీగా ఎలొకేషన్ చేసి చూపించారు. దానిలోబాటు వారు ఒకమాట చెప్పారు. రాష్ట్రంలో వున్న నీరు అంతటినీ ఉపయోగించుకోవలసిన అవసరం వుంది. ఇవ్వాళ ఏన్నో ఆధునికి వనరులు వచ్చాయి, దిగువకుపోదు, ఎగువకుపోదు అనడానికి వీలులేదు. డబ్బులు వుంటాలే గానీ నీరు ఫలానా కాడికి పంపాలంటే పంపవచ్చు. ఖర్చుదే ప్రశ్న. ఖర్చు కూడా వనరులు చూసుకోకుండా ఏది పడితే అది చేయమని అడిగేదానికి సిద్ధంగాలేము. మీకు ఆ తలంపు వుంటే తప్పనిసరిగా ఈ జిల్లా గురించి ఈ ప్లాన్, ఈ జిల్లా గురించి ఈ ప్లాన్ అని, వెనుకబడిన జిల్లాకు ఈ ప్లాన్ చేస్తున్నామని ఈ ప్లాన్‌వల్ల ఈ జిల్లా యొక్క సమస్యలు రాగుపడతాయని చెప్పండని ప్రతి సంవత్సరం అడుగుతున్నాను. ఈ సంవత్సరానికి మళ్ళీ బడ్జెట్‌లో మనం చర్చించే గత సంవత్సర డిస్‌పారిటీ ఇంత పర్సెంటేజులో వుంది, ఈసారి ఇంత పర్సెంటేజ్ ఇంత తగ్గించుకుంటూ వచ్చాము, విద్య విషయంలో ఇంత, ఎకనామికల్‌గా ఇంత, సాంస్కృతికంగా ఇంత, ఇరిగేషన్ ఏరియాలలో ఇంత అన్న పద్ధతిలో మీరు చేసుకొంటూ వస్తే తప్పనిసరిగా మార్పు వుంటుంది. ఈ విధంగా మీరు నిజంగా కృషి చేస్తున్నారని నమ్మడానికి ఆస్కారం
10.50 ఉంటుందని మనవి చేసుకొంటున్నాను. అందుకొరకు మేము కోరుతున్నది ఒక్కటే, ఇది ఏదో కింతకోషతో పోయేదికాదు, దీనిమీద ప్రభుత్వం చాలా శ్రద్ధ తీసుకోవాలి. ప్రాంతాలు వేరుకాదు. ఈమేళ కోస్తా ఆంధ్ర ప్రాంతం అంటే అంతా ఒక్కటే చెప్పేది. కాని శ్రీకాకుళం జిల్లాలోని భూమి చాలా హైర్ హైల్ లాండ్, ఉర్వపాతం వుంది. వరదలు ఉన్నాయి. నీళ్ళన్నీ సముద్రంలోకి పోతున్నాయి. వారికి వేద్యంలేదు. కాని

వారికి పండించేదానికి అవకాశం వుంది. అక్కడ వంశధార దిక్కూదివాణంలేదు పోయి చూస్తే సీళ్ళు ఇస్తే పశ్చిమ గోదావరి జిల్లాలో భూములకన్నా ప్రహ్మాండముగా పండులాయి. వారి పరిస్థితీ అట్లాగే వుంది. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలో చింతలపూడి ప్రాంతం చూస్తే మొత్తం పరిస్థితి అలాగే ఉంది. వర్షపాతం ఎక్కడెక్కడిదో సముద్రంలోకి పోతోంది. ఉన్న నీరు ఉపయోగంలోకి లేకపోతే ప్రయోజనం లేదు. అట్లా ఏ ఏ ప్రాంతాలు ఎక్కడెక్కడ వెనుకబడి వున్నాయో అనేది ప్రభుత్వం గమనించి, ప్లాన్ తయారు చేసి ఆ ప్లాన్‌ను అమలుజరిపేదానికి సరయిన పద్ధతిలో మీరు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఆ విధంగా ఏప్‌పారిటీస్‌ను తొలగించాలి. అలాగే వెనుకబడిన ప్రాంతాలకు 10, 20 శాతం మీరు ఏ మేరకు ఇవ్వగలుగుతారో కాని దానికి కేటాయింపు చేసి అది ఏ ఏ జిల్లాల్లో ఏ ప్రాంతం వెనుకబడి వుందో ఆ ప్రాంతానికి కేటాయింపులు ఆ రూపములో చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. లేకపోతే ఇంకో విధంగా కాదనిచెప్పి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్ష, ఈ సమస్య చాలా సున్నితమైన సమస్య అని అందరం అనుకోవడం వల్ల మామూలు విషయంగా మారింది. సున్నితం అనుకొని ఉండే విషయాలు కూడా చెప్పుకోవడం దాచాపు మానేసుకోవడంవల్ల ఈ ప్రాంతానికి నష్టం ఏదయితే జరుగుతూ ఉందో అది ఇంకో రూపంగా రెట్టింపు పెరగడం అవుతోంది కాని దానిని ఏవిధంగా రెక్టిఫై చేసి ఈ ప్రాంతానికి జరిగేటటువంటి అన్యాయాన్ని ఆరికట్టాలి అనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేకపోవడం చాలా విచారకరమైన విషయమని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అంటే తెలుగుదేశం ప్రభుత్వమేకాదు. గతములో వున్నటువంటి ప్రభుత్వాలు ఎంతో కాలం నుంచి ఉండి ఎన్ని ఉద్యమాలు వచ్చినప్పటికి ఎన్ని ఆందోళనలు జరిగినప్పటికి ఏఒక్కరూ కూడా ఆ ఉద్యమం కాలములోతప్ప తరువాత దానిని పరిగణనలోనికి తీసుకొని, దానిని మనస్సులో వుంచుకొని ఒక కమిట్‌మెంట్‌గా తీసుకొని, ఒక తలంపుగా తీసుకొని ఈ ప్రాంతానికి అన్యాయం జరిగింది. దానిని దూరం చేసే ప్రయత్నం చేయలేదంటే అందులో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఈ రోజు తెలంగాణా ప్రాంతములో - నమరసింహారెడ్డిగారు, రామిరెడ్డిగారు చెప్పినట్లుగా ఇంకా ఇతర సభ్యులు చెప్పబోయేవారు - వ్యవసాయ రంగంలో, ఇరిగేషన్‌లో, ఎడ్యుకేషన్‌లో ఇండస్ట్రీస్‌లో అనేక రంగాలలో ఈ ప్రాంతానికి ఎంతో నష్టం జరిగింది. అభివృద్ధి జరగవలసిన ప్రాంతం అభివృద్ధి జరగకుండా ఎట్లా ఉండేది అట్లాగే ఉండి పోయింది అని చెప్పారు. అంతేకాదు. నేను ఒక అడుగు ముందుకు వేసి చెప్పాలంటే ఈ ప్రాంతపు ప్రజలు మానసికంగా బాధపడుతున్నారు అన్న విషయాన్ని ఇప్పటకైనా మనము గమ

చించవలసిన అవసరం ఎంతయినా ఉందని నేను మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ఈ విషయాన్ని తెలుసుకొని స్పందించక పోయినట్లయితే, మనము అర్థం చేసుకొని చెప్పి చేయకపోకపోయినట్లయితే ఈ ప్రాంతపు ప్రజలు ఓర్చుకోలేక, సహించలేక ఇంక తెగించి ముందుకు పోయిన రోజున ఎవరూ అనే స్థితిలో ఉండలేరన్న విషయాన్ని ఈ ప్రభుత్వం కాని, లేకపోతే ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండే ప్రజాసీకం అంతా కూడా గమ చించవలసిన అవసరం ఎంతయినా ఉందని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఈరోజు హైదరాబాదును ఒకసారి చూసినట్లయితే ఈ ఫిగర్స్ నమరసింహారెడ్డిగారు, రాఘవరెడ్డిగారు చాలా వరకు చెప్పారు కాని ఈ ప్రాంతములో ఉండేటటువంటి ప్రజాసీకం యొక్క మన స్తత్వము. వారు ఫీలవుతున్న విషయాన్ని, మానసికంగా వారు ఏ విధంగా బాధ పడుతున్నారు అనే విషయాన్ని శాసన సభ్యులకు అందరికి చెప్పకతప్పదనే విషయాన్ని కడుపి ద్వారా మనవి చేస్తున్నాను. ఈ రోజు హైదరాబాదు తీసుకుంటే హైదరాబాదు రాష్ట్రం నిజామ్ కాలములో ఉండేటప్పుడు గ్రామాలను అన్నిటిని దోచి, గ్రామాలలో ఉన్న డబ్బును రాబట్టుకొని వచ్చి ఈ పట్టణంయొక్క అభివృద్ధి కోసం మొత్తం డబ్బును ఉపయోగించారు, ఈ పట్టణాన్ని అభివృద్ధి చేశారు. అభివృద్ధి చేసిన పట్టణం ఈరోజు విశాలాంధ్ర అయిన తరువాత, ఇది రాజధాని అయిన తరువాత ఈ పట్టణం హైదరాబాదు వాసులకు ఉపయోగం చాలా తక్కువగా ఉంటోంది. హైదరాబాదు వాసులు ఈ పట్ట ణాన్ని చాలా తక్కువగా ఉపయోగించుకోవడమే కాకుండా చాలా తక్కువ లాభపడు తున్నారు. ఇక్కడ ఉండే ప్రజాసీకం అంతా ఆస్తులు అమ్ముకొని, ఇళ్లు అమ్ము కొని, ఇళ్లను అమ్ముకొని రిక్షాలు లాక్కోవడం, కూలి చేసుకుంటూ ఈరోజు ఈ పట్టణ ములో ఎంతోమంది బాధపడుతున్నారనే విషయాన్ని మనము గమనించాలి. వారి బాధలు తొలగించాలంటే ఈ పట్టణములో ఉండే వారికి అవసరమైనటువంటి ఉపాధి కల్పించాలి, వారు ఆర్థికంగా బాధలు పడుతున్నారు కాబట్టి వాటిని తొలగించడానికి ప్రయత్నం చేయాలి. ఈ రోజు ఇండస్ట్రియల్‌గా ఉద్యోగాలలో ఈ ప్రాంతము వారికి కాకుండా ఇతర ప్రాంతాల వారికే ఎక్కువ మందికి లభించి ఈ ప్రాంతమువారు దినదినానికి నిరు ద్యోగం పాలవుతున్నారని దినదినానికి వారు మానసికంగా బాధపడుతున్నారన్న విష యాన్ని మనం గమనించాలని మీదృష్టికి తీసుకు వస్తున్నాను. ఈరోజు హైదరాబాదులో రిక్షాలాగే వారు ఎవరు, ఈరోజు హైదరాబాదులో ఆటోలు నడిపేవారు ఎవరు, ఈరోజు హైదరాబాదులో కూలిపని చేసేవారు ఎవరు, ఈరోజు హైదరాబాదులో భవనాలు, ఇళ్లు నిర్మించేవారు ఎవరు? ఈ తెలంగాణా ప్రాంతములో ఉండేటటువంటి వారు ఉన్నవి అమ్ముకొని పేదత్వానికి గురయి ఏమీలేక ఈ పనులకు దిగజారారు. మానసికంగా ఎంతో బాధపడుతున్నారు. ఈరోజు హైదరాబాదులో ఉద్యోగాలు ఎవరికి దొరుకు

తున్నాయి. కార్లలో ఎవరు తిరుగుతున్నారు ఎవరు చేస్తున్నారు అనేది ఇక్కడ ఉండే పేద ప్రజానీకం మనసులో ఏ విధంగా బాధపడుతున్నారనే మనమంతా అర్థం చేసుకోక పోతే వారు ఒకరోజు తెగించి మరి ఈ అన్యాయం జరిగిందని గ్రహిస్తే మనం ఎక్కడ ఉంటామనే విషయాన్ని గమనించవలసిన అవసరం ఉందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

మరి ఈ ప్రాజక్టుల విషయానికి వస్తే ఇంతవరకు సమరసింహారెడ్డిగారు వారంతా చెప్పారు. మా తెలంగాణా ప్రాంతానికి ఎంతో అన్యాయం జరిగిందని వారు చెప్పారు. నేను మళ్ళీ ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేకపోయినా ఒక విషయం మీదృష్టికి తీసుకురావలసుకొన్నాను. ఈ హైదరాబాదు రాష్ట్రం అప్పుడు కర్నాటక, మహారాష్ట్ర తెలంగాణా ఈ మూడు ప్రాంతాలు కలిసి ఉండేది. 1947 తరువాత స్వాతంత్ర్యం సంపాదించిన తరువాత మూడు 1952లో ఎన్నికలు జరిగిన తరువాత కూడా ఈ ప్రాంతానికి చేరేగా బి. రామకృష్ణారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ రోజులలో ఈ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం, చాలా వీదత్వానికి గురైన ప్రాంతం. చాలా మంది ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి ఇక్కడ ఉండే ఉద్యోగావకాశాలకు అన్నిటిని ఉపయోగించుకొని, ఇక్కడి ఉద్యోగాలు కూడా సంపాదించుకొని ఈ ప్రాంతం వారిని వెనక్కు నెట్టుతున్నారనే ఉద్దేశముతో ఆ రోజులలో ములీ్క, నాన్‌ములీ్క పేరుతో ఉద్యమం చేపట్టడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కాదు, అంతకు ముందే ఉంది. వీళ్ళాంధ్ర కావాలని అనుకున్న రోజున 1956లో ఫజులాలి కమిషన్ రీ ఆర్గనైజేషన్ సందర్భములో వారు కూడా అనుమానాన్ని వ్యక్తపరిచారు. ఈ ప్రాంతములో ఉండేటటువంటి ప్రజానీకం చాలా వీదవారు, చదువు లేనటువంటివారు, వెనుకబడినవారు. ఆలోచనాశక్తి తక్కువ ఉన్నవారు వీరిని తెలివి ఉన్నవారితో కలిపినట్లయితే ఈ ప్రాంతాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేసే అవకాశం వుందన్న అనుమానాన్ని ఆరోజే వ్యక్తం చేయడం జరిగింది. అది అక్షరాలా నిజం అయిందని చెపితే తప్పులేదనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ఆ రోజులలో మనము అంతా ఒక భాషా ప్రాంతముగా, ఒక భాష మాట్లాడేవారం ఒకచోట వుండాలి ఒక రాష్ట్రముగా వుండాలి, మనము అంతా కలిసిమెలసి అన్నదమ్ములుగా ఉండాలనే కోరికతో. ఉద్దేశముతో ఒక పెద్దన్న బాగుంటే తమ్ముడు బాగోలేకపోతే, ఆర్థికంగా కాని ఇతరత్రాకాని అన్ని విధాలా ముందుకు వచ్చి సహాయం చేసి మరి లేచిగున వుండేవాడిని పైకి తీసుకువస్తాడనే భావముతో అందరు కలిసిపోవడానికి ఆ రోజు సిద్ధపడినాము. ఆ రోజులలో ఒక భాష మాట్లాడేవారం, ఒకే భాషా ప్రాంతంగా ఒకచోట ఉండాలి అనే కోరికతో - పెద్దన్న బాగుంటే తమ్ముడు బాగ లేకపోతే ఆర్థికంగా, ఇతరత్రా కాని అన్ని విధాలా ముందుకు వచ్చి సహాయంచేసి,

11.00

అడుగంటిన వాడిని పైకి తెస్తారనే ఉద్దేశంతో అందరం కలసి ఉండడానికి సిద్ధపడ్డాము. కానీ దురదృష్టవశాత్తు అనుకున్న రీతిగా జరగలేదు. 1956వ సంవత్సరం నుంచి 1988కి దాదాపు 32 సంవత్సరాలు గడిచిన తరువాత కూడా ఆ ప్రాంతీయ అసమానతలు అదే విధంగా వుండడమే కాకుండా ఇంకా దినదినానికి పెరుగుతున్నాయనడంలో అతిశయోక్తి ఏమీ లేదు. ప్రభుత్వం ఎందుకు గమనించలేదు: ప్రతి సంవత్సరం ఎన్నో సార్లు బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వానికి సలహాలను ఇచ్చాము. వెనుకబడిన ప్రాంతాలను గుర్తించండి. వెనుకబడిన ప్రాంతాలను సర్వే చేయండి. వెనుకబడిన ప్రాంతాలకు ఏమి కావాలో చూడండి. అసమానతలు తొలగించడానికి ప్రయారిటీస్ ఫిక్స్ చేయండి. అట్లా ఫిక్స్‌చేసి, ఆ ప్రాంతాలను కూడా ఇతర ప్రాంతాలతోపాటు పైకి తెచ్చే ప్రయత్నం చేయమని చెప్పినా, ఈ ప్రభుత్వం గుర్తించలేదు. గత సంవత్సరం ఆర్థిక మంత్రి మహేంద్రనాథ్‌గారికి చెబితే ఎక్కడ వున్నాయో చూపండి, ఆలోచిస్తామని చెప్పారు. క్షమించాలి. వారు చెప్పింది ఆరోజు నాకు చాలా బాధ కలిగింది.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి (ఆర్మూరు) :— ఈ సభలో ఒక గౌరవ మంత్రిగారిని పట్టుకొని, అటువంటి మాటలు మాట్లాడడం సాంప్రదాయం కాదు. దయచేసి ఆ మాటలను ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ పి. వర్సిరెడ్డి :— నేను ఆన్‌పార్లమెంటరీగా మాట్లాడలేదు. నేను వారు చెప్పిన మాటలే అన్నాను. అన్‌పార్లమెంటరీ అనుకుంటే విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధంగా వున్నాను, నాను అభ్యంతరం లేదు.

(ఇంటరప్షన్)

వారికి కళ్ళు కనపడడంలేదని అనలేదు. కళ్ళు ఉపయోగించడం లేదనే భావంతో చెప్పాను. వారిని తిట్టాలని, చూషించాలని ఏనాడూ లేదు. ఇప్పుడూ లేదు. మా పరిస్థితి ఈ విధంగా వుంది. ప్రభుత్వ ధోరణి ఇట్లా వుందని చెప్పడానికి మాత్రమే కానీ ఇతరత్రా కాదు. వాస్తవంగా నా మాటలవల్ల బాధకలిగితే, వాటిని వెనక్కి తీసుకోడానికి అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్ :— విత్‌డ్రా చేసుకోండి.

*** Expunged on ordered by the chair.

శ్రీ పి. నర్సిరెడ్డి :— 1956వ సంవత్సరంలో జంటిల్‌మెన్ ఎగ్రిమెంట్ జరిగింది. హైదరాబాదు రాష్ట్రంలో వుండే మంత్రులు, పెద్దమనుషులు, ఆంధ్ర ప్రాంతంలో గల మంత్రులు, పెద్దమనుషులు అందరూ కలసి జెంటిల్‌మెన్ ఎగ్రిమెంట్ చేశారు. ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని దాగుచేసుకోవాలి, ఏవిధంగా సంబంధాలు వుండాలి అనే దానిపై ఒప్పందం కుదిరింది. అందులో ఒక ముఖ్యమైన విషయం సభ దృష్టికితెస్తాను. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంలో ఒక డెప్యూటీ చీఫ్ మినిస్టర్ ఉండాలి, ఆ పదవి తెలంగాణాకు చెందిన వ్యక్తికే వుండాలి అనేది ఆ రోజులలో ఒప్పందంలో ఒక భాగం. ఆంధ్రా ప్రాంతం నుండి చీఫ్ మినిస్టర్ కావాలి అని వుంది.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పదవి గురించి పోట్లాడడం అజాగళస్తనం లాగా వుంటుంది కానీ ఉపయోగపడేది కాదు. నర్సిరెడ్డిగారికి చెబుతున్నాను. ఆనాడు విజాం కాలంలో కూడా హైదరాబాదు మహమ్మదీయులు కాకుండా యు. పి. నుంచి కూడా మహమ్మదీయులు వచ్చి ఉద్యోగాలు ఆక్రమించారనే గోల ఉండేది. కాయస్థులు వచ్చి ఈ ప్రాంతంలో గల ఉద్యోగాలను, మార్వాడీలు వచ్చి వ్యాపారాలను ఆక్రమించడం అనేది చారిత్రిక సత్యం. క్రొత్తది కాదు.

శ్రీ పి. నర్సిరెడ్డి :— మన గతి ఇప్పటికీ అట్లాగే ఉంది. విజాం వున్నప్పుడు వార్తు నుంచి కాయస్థులను తెచ్చి పెట్టారు. ఆంధ్రులు వచ్చినందువల్ల ఈగతి పట్టింది. అదే చెబుతున్నాను. ఎప్పుడూ కూడా మాకు న్యాయం జరగడం లేదనేందుకు చెబుతున్నాను. వేరే మాట కాదు. ఏది ఏమయినా నా భావాలు నా ఇష్టం వచ్చినట్లు, ఎంత వరకూ అన్‌పార్లమెంటరీ కాదో, అంతవరకు చెప్పవచ్చును. రాఘవరెడ్డిగారు, రాజేశ్వరరావుగారు సమైక్య వాదులు, చాలా పెద్ద ఇంటిగ్రేషనలిస్టులు. నాకు అసుమానం లేదు. వారు అట్లా వుండడం వల్ల నాకు బాధ కూడా లేదు. కానీ నేను చెపరేటిస్టును. ఇంటిగ్రేషన్‌లో నాకు నమ్మకం లేదు. ఈ రాష్ట్రం ఇట్లా వుంటే తెలంగాణాకు న్యాయం జరగదు అని మనవి చేస్తున్నాను. ఎందుకు చెబుతున్నానంటే ...

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— 35 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్‌వారు మిగిల్చింది ఇదా? సెపరేట్ చేద్దామనే ఈ రాష్ట్రాన్ని ఇట్లా పెట్టారని అనుకుంటాను.

శ్రీ ఎ. నరేంద్ర :— నర్సిరెడ్డిగారొక విషయం క్లారిపై చేయాలి, వారు సెపరేటిస్టువని అన్నారు. సంతోషం. ఒకప్పుడా? ఇప్పుడు కూడా సెపరేట్ తెలంగాణా కావాలని వారు కోరుతున్నారా?

శ్రీ సి. నర్సిరెడ్డి :— నేను చెబుతాను. నేను జనతా పార్టీకి చెందినవాడిని. మా నాయకుడు జయప్రకాష్ నారాయణ్‌గారు చిన్న రాష్ట్రాలలో విశ్వాసం ఉంచి ఆనాడే చెప్పారు. పరిపాలన సక్రమంగా జరగాలి అంటే చిన్న రాష్ట్రాలైతేనే బాగుంటుందని అన్నారు. అభివృద్ధికి అందుబాటులో వుంటుంది. అన్ని విధాలా రాష్ట్రాలను బాగు చేసుకోవచ్చును. అనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ పార్టీలో ఉన్న వ్యక్తిగా నేను కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాను. ఏదేమైనా అన్యాయం సహించడం చాలా కష్టం అని మాత్రం మనవి చేస్తున్నాను. ఈ ప్రాంతంలో తరచుగా గతంలో ముల్కీ, నాన్‌ముల్కీ అని, తరువాత ప్రత్యేక తెలంగాణా ఉద్యమంఅనీ వచ్చిన దానిలో దాదాపు మూడు నుంచి నాలుగు వందల మందిని పిట్టలను కాల్చినట్లు కాంగ్రెస్ వారు కాల్చి చంపారు.

(ఇంటరప్షన్)

అప్పుడు కాంగ్రెస్‌లో ఉండి, వారు తప్పు చేస్తున్నారనే ఉద్యమంలోకి వెళ్లాను. అంత జరిగినా కూడా మళ్ళీ ఒక ఒప్పందం కుదిరిన తరువాత, 6 పాయింట్ ఫార్ములా అని రకరకాలుగా ఒప్పందాలు పెట్టుకొని, రీజనల్ కమిటీ అని పెట్టుకొని కూడా పరిస్థితి మెరుగు కాలేదు. ఉన్న వెనుకబడిన తనం అట్లాగే వుంది. ఈ ప్రాంత ప్రజలు ఎట్లా ఉన్నవారు, అట్లాగే వున్నారు. మానసికంగా వున్న బాధ ఈ రోజుకీ తగ్గలేదు. సెకెండ్ క్లాస్ పౌరులగాకాదు, కనీసం థర్డ్‌క్లాస్ పౌరులుగా కూడా లేకపోగా ఆంగ్లేయులు చాలా ధారుణంగా ప్రజలను ఎట్లా చూశారో, ఆ విధంగా మమ్మలిని చూస్తున్నారని చెబితే, అతిశయోక్తి కాదు. ఈ ప్రాజెక్టులు మొదలైన వాటి విషయంలో సభలో ఎన్నోసార్లు చర్చించాము. శ్రీశైలం ప్రాజెక్టు గురించి చర్చించినప్పుడు, శ్రీశైలం ఎడమకాలువ, దానికి సీటి కేటాయింపుకు కన్నెలా, లిఫ్ట్ ఇరిగేషనా అనేది ఎన్నోసార్లు చర్చించాము. కానీ ఈ నాటికీ ఏ పథకం కూడా రూపకల్పన కాలేదు. ఏ పథకం ద్వారా ఈ ప్రాంతానికి నీరు అందిస్తారు? ఎప్పటికి అందిస్తారు? 1992 నాటికి ఇస్తామని మాటలు చెబుతున్నారు. తగిన డబ్బు కేటాయించకుండా నీరు ఇస్తామంటే ఎట్లా నమ్మేది?

11.10 అదే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది. దానిని డిజైన్ చేసిన రోజున దాని ఆయకట్ దాదాపు 15 లక్షల ఎకరాలకు అనుకొన్నాము. 20 సంవత్సరాల క్రితమే ఆ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాము. 20 సంవత్సరాలు గడిచిన తరువాత కూడా ఈరోజు దాని క్రింద 3, 4 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందిస్తున్నారు. ఎక్కడా సీటి గొడవ లేదు. అస్యూర్డ్ వాటర్ విషయం లేదు, సెంట్రల్ వాటర్ కమీషన్ వాటర్ ఇచ్చేదానిలో లేదు కదా, క్లియరెన్సు సమస్య లేదుకదా. అన్ని సక్రమంగా వున్న

ప్రాజెక్టు, తెలంగాణా ప్రాంతానికి, వెనుక బడిన ప్రాంతానికి నీరు అందించలేరా ? దానికంత ప్రాముఖ్యం ఎందుకు ఇవ్వలేదు ? కాంగ్రెసులో వారు ఇవ్వలేదు. వారు పాపాత్ములు, తప్పుచేసారు, అందుకే వారిని ప్రక్కకు పెట్టేసారు. మీరు వచ్చి 5 సంవత్సరాలయింది. మీరు ఎందుకు నీళ్ళు ఇవ్వడంలేదని అడుగుతున్నాను. అదే విధంగా శ్రీశైలం ప్రాజెక్టుకు వస్తే, మహబూబ్‌నగర్ జిల్లాలో 61 గ్రామాలు శ్రీశైలం ప్రాజెక్టులో మునిగిపోయాయి. శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా ఆ 61 గ్రామాలకు మహబూబ్ నగర్ జిల్లాకు వీసమెత్తు లాభంలేదు. హైదరాబాదు రాష్ట్రంలో ఉండేటప్పుడు అక్కడ తుంగభద్ర ప్రాజెక్టు నుంచీ రిజర్వాయర్ కెనాల్ ద్వారా వచ్చి ఆలంపూర్, గద్వాల్ ప్రాంతానికి నీరు అందించారు. అప్పర్ కృష్ణా ప్రాజక్టు నిర్మాణం అయితే దాని ద్వారా మహబూబ్‌నగర్‌లో ఉండెటటువంటి తాలూకాలో ఆత్మకూరు వగైరాలకు నీరు అందించారు. భీమా ప్రాజెక్టు నిర్మాణం చేసి మఖ్తల్, ఆత్మకూరు, నాగర్‌కర్నూలు మరియు కొల్లాపూర్ ప్రాంతాలకు నీరు అందించి, ఈ మొత్తం ప్రాజెక్టుల ద్వారా దాదాపు 7 లక్షల ఎకరాలకు మహబూబ్‌నగర్ జిల్లాలో అందించవలసిన అవసరం ఉందని గవర్నమెంటు వారు ప్రకటించారు. ఈ బుక్‌లెట్‌లో ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో నీరు అందిస్తున్నారా ?

జూరాల ప్రాజెక్టుకు 17.84 టి.ఎం.సి.ల వాటర్ ఎలాట్‌మెంట్ వుంది. జూరాల రిజర్వాయర్ డిజైన్ చేసినది 10.5 కి మాత్రమే చేసారు. ఎందుకు దానికి తక్కువ డిజైన్ చేసారు ? ఎందుకు దానిని క్రిందరు తీసుకువచ్చి డిజైన్ చేయలేదు ? హై లెవల్ కెనాల్ పైన పెట్టుకోగలిగారుకదా ? ఎందుకు ఈ విధంగా ఈ ప్రాంతానికి వచ్చిన నీరు ఉపయోగం కాకుండా అన్యాయం చేసారన్న విషయాన్ని అడుగుతున్నాను. అదే విధంగా ఆర్.డి.ఎన్ కెనాల్ వుంది. డిజైన్ చేసింది 85 వేల ఎకరాలకు. కానీ ఆ ప్రాజెక్టు ద్వారా మాకు అందిస్తున్న నీరు, 53, 54, వేల ఎకరాలకు మాత్రమే. నీరు ఉన్నప్పటికీ, సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్సు ఉన్నప్పటికీ, కేవలం ఈ వెనుక బడిన ప్రాంతం అని లిప్ సింపతీ నోటితో మాత్రం అంటున్నారు గానీ ఈ ఉండే నీరు అందించకిపోవడం, క్లియరెన్సు లేనటువంటి వాటికి రు. 100 కోట్లు ఖర్చుపెట్టడం ఇదెక్కడి న్యాయం ? మాకు న్యాయం చేస్తారంటే ఈ విధంగా నమ్మాలో అర్థం కావడం లేదు. అదీ గాకుండా భీమా ప్రాజెక్టు గురించి ప్రభుత్వం సర్వే డివిజన్స్ పెట్టింది. సర్వే జరిగింది. ఫీజిబిలిటీ రిపోర్టు గవర్నమెంటుకు అందింది. ఆ రిపోర్టు గవర్నమెంటు ముందు మంజూరు కోసం ఉంది. దానిలో అందర్భాగమయిన సంగంబండ రిజర్వాయర్ ఆనకట్ట పెడితే దాని ద్వారా చాలావు 24 వేల ఎకరాలకు నీరు అందించే

ఆవకాశం వుంది. నేను ఇరిగేషన్ మంత్రిగారిని కలసి, ఆయ్యా, మా ప్రాంతం చాలా వెనుకబడి ఉంది, మీరు సహకరించండి అని బ్రతిమాలి, ఒప్పించి, మెప్పించి చేసుకొంటామని ప్రయత్నం చేసాను. నా చేతిలో ఏమీ లేదు, ముఖ్యమంత్రిగారు అంగీకరించాలి, వారి చేతిలో ఉంది అన్నారు. ఆఆరికి ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళి, నమస్కారం పెట్టి అయ్యా, ఈ ప్రాంతం చాలా బీద ప్రాంతం, అన్యాయం జరిగిన ప్రాంతం, 7 లక్షల ఎకరాలకు నీరు రావలసిన ప్రాంతం. 24 వేల ఎకరాలకయినా భీమా అంతర్భాగమయిన చిన్న రిజర్వాయర్ నిర్మాణం చేస్తే, ఏ ఇబ్బందులూ లేక నీరు పారుతుంది దానికి కనికరించండి అంటే ముఖ్యమంత్రిగారు వినడానికి సిద్ధంగాతేరు. ఓపిక లేదు. ఈ పథకాన్ని ఆర్డర్ చేసుకొని షరిష్కారం చేసి ఈ ప్రాంతానికి ఏమయినా సహాయం చేద్దామా అన్నటువంటిది లేదు. నా ఏన్నికలలో వారు ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు భీమా ప్రాజెక్టు మేము చేపడతామని వాగ్దానం చేసారు. ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం, ఈ ప్రాంతంలో భూములు విస్తారమయినవి, దీనికి మేము సహాయం చేస్తామని వాగ్దానం చేసారు, కనీసం ఇప్పటికయినా కనికరించి ఈ సందర్భంలో నయినా ప్రకటిస్తే ఏంతో సంతోషిస్తాము. సవినయంగా మీ ద్వారా వారిని ప్రార్థిస్తున్నాను, మిట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ఇది గద్వాల్‌కు నిర్ణయించబడి వుంది. కృష్ణాపైన వుంది. దీనిని కూడా చేపట్టినట్లయితే ఆ వెనుకబడిన ప్రాంతానికి చాలా లాభం కలిగే అవకాశంవుంది. దయచేసి ఈ సందర్భంలో వీటినన్నిటిని పరిశీలించి జవాబు చెప్పేటప్పుడు సమగ్రంగా ఆలోచించి చెప్పాలని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ ప్రాంతం ఎంత వెనుకబడిన ప్రాంతమో మీకు మనవి చేస్తాను. కెనాల్ ఇరిగేషన్ ఆంధ్రప్రదేశ్‌లో కోస్తాల్ ఆంధ్రలో 13,16,281 హెక్టార్లకు వుంది. కానీ తెలంగాణా ప్రాంతానికి కేవలం 3,16,789 మాత్రమే అంటే ఒక్క గుంటూరు జిల్లాలో సమానం. కేవలం గుంటూరు జిల్లాలో 3,17,791 హెక్టార్లకు కెనాల్ ద్వారా వీటి పారుదల అవకాసం ఉంటే, యావత్ తెలంగాణా ప్రాంతానికి ఒక్క జిల్లాలకు ఉంటూ వుండే పారుదల అవకాశం మాత్రమే అన్న విషయాన్ని నేను స్టేటిస్టికల్ రిపోర్టు ఆధారంగా, ఇది గవర్నమెంటు వారు ఇచ్చిందే, దానిలో పొందుపరచిని విషయమే మనవి చేస్తున్నాను - ఎక్కడినుంచో తెచ్చింది కాదు. ఇంత వెనుకబడితే, ఇంత నిర్లక్ష్యం చేస్తే, ఈ ప్రాంతం ఎప్పుడు బాగుపడుతుంది? ఎలా బాగుపడుతుంది? మా గతి ఇంతేనా అని మీతో మనవి చేస్తున్నాను అందుకనే ఈ ఇంటిగ్రేషన్ పైన వాకు నమ్మకం పోయిందని మళ్ళీ, మళ్ళీ మనవి చేస్తున్నాను. నిజంగా ఇంటిగ్రేటెడ్ స్టేట్ ఉండాలంటే, నిజంగానే సమైక్యత ఉండాలంటే, మీరు ఈ ప్రాంతంయొక్క ఇబ్బందులను, ఇక్కట్లను, ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను ఈ ప్రాంతంలో ఉండేటటువంటి అసమానతలను వీటిని ఆన్నిటిని గుర్తించి, టాప్ ప్రయారిటీ ఇచ్చి ఈ ప్రాంతాన్ని ఆదుకొన్నప్పుడే ఈ ఇంటిగ్రేషన్‌కు అవకాశం వుంటుంది. లేవట్లయితే, మీరే - మీరే విడిపోవడానికి అవకాశం సృష్టించినవారవుతారికి ఈరోజు మీ ద్వారా

ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఏది ఏమయినప్పటికీ ఈ సందర్భంలో ఒక విషయం చెప్పక తప్పదు. హుస్సూబాదనగర్ బిల్లాలో వుండే మాయు చాలా విస్తారమయిన ది ఎయి. నీటి పారుదల వున్నవి అన్నీ పోయిన విషయం మీకు తెలుసు. ఇక్కడ వుండే ప్రధానికం సాధారణంగా పాలమూర్ కేవర్ అన్న పేరుతో దేశం అంతా వరిన పోయి, ఈ వారతదేశంలోనే పెద్ద పెద్ద ప్రాజెక్టులు - నాగార్జునసాగర్, శ్రీశైలం, హుస్సేన్‌సాగర్ వంటి ప్రాజెక్టులను నిర్మాణం చేసిన విషయం మీకు తెలుసు. దానీ మంత్రివర్గం ఈ ప్రాంతంలో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మాణం చేసుకోలేకపోయినందువల్ల ఇంతే నీరంగా మారిపోయి ఎంత వారికరంగా మారిపోయిందంటే ఆ ఎండలు, ఎండలకు ఎండిపోయిన ప్రాంతం, ఏ ప్రాంతం, ఎన్నడూ లేని పోకడలు పోతున్నాయి. ఇదేనా, ఇదేనా ఇవ్వవలసింది ఇదేనా మీరు. ప్రభుత్వం గమనించడానికి ప్రయత్నం చేస్తే ఈ దారుణ పరిస్థితులు రాకుండా చేయవచ్చు. ఇప్పటికీ మేం నిష్పక్షపాతంగా ఈ [illegible] చూపిస్తున్నాం. ఇదివరకు ఎప్పుడూ లేనంత ఘోరమయిన పరిస్థితులు ఈ జిల్లాకు ఇవాళ ప్రాప్తించాయి. ఎంత ప్రయత్నం చేసినా ఇక్కడ ప్రజలు వలసలు పోవడం ఆపలేకపోతున్నారు. ఇక్కడ ప్రజలు ఎంతో కష్టాలు పడుతున్నారు. ఇక్కడ ఎన్నో ఆత్మహత్యలు జరిగాయి. ఇంకా ఎన్నో జరుగుతున్నాయి. ఇక్కడ ఎన్నో [illegible] ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయో ప్రభుత్వం ఆలోచించాలి. ఇక్కడ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతున్నది.

పెట్టాలి. ఒక కీజనల్ కమిటీ మళ్ళీ పునరుద్ధరించింది. ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుంది లేదా ఎప్పటికప్పుడు రెన్యూ చేయడానికి ఒక అవకాశం కల్పించింది. అప్పుడే ఈ ప్రాంతానికి న్యాయం చేకూర్చిన వారౌతారు లేకపోతే రానే రాదు అని మనవి చేస్తున్నాను. కమిటీ నాకీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపు కొంటున్నాను.

[illegible]

[illegible]

[illegible]

వస్తున్నందుకు విచారపడుతూ, పునరుద్ఘాటన చేస్తూవున్నాను సమస్య పరిష్కారం అది కానే కాదు. సమస్యల పరిష్కారం ఈవమగ్రమైన ఆంధ్రదేశంలో, విశాలాంధ్రలో, సమగ్రమైన భారతదేశంలో, మనమంతా సమైక్యంగా ఆలోచించి,ఎవరి వంతు కర్తవ్యాన్ని వారలము సక్రమంగా నిర్వర్తిస్తున్నామా, లేదా అని ఆలోచిస్తే తప్ప పరిష్కారం కాదు, కాబట్టి ఈ పరిష్కారానికి, ఈనాడు మన చర్చలకు ఏ పరిస్థితులలో కూడ ఏర్పాటు వాదమే పరిష్కారం కాకూడదని, సమైక్య ఆంధ్ర దేశంలోనే సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి, ఆందోళన చేయాలని, ఇన్నిప్రాంతాల వారము కలిసి పోరాడాలని మనవి చేస్తున్నాను. అధ్యక్ష, సీటి సమస్య వచ్చినప్పుడు నేను మొదటే మనవి చేశాను. ఆంధ్రదేశంలో మనం ఒక రకమైన మిథ్యలో వున్నాము. ఆ మిథ్య వాదాన్ని, ఆ తెరను చీల్చి, ఆ భ్రాంతిని చీల్చి, చెండాడితే కాని, బాహ్య జగత్తులో అడుగు పెడితే తప్పని సరిగా ఆత్మ విశ్వాసంతో, రాయలసీమ వారమే కాని, తెలంగాణా వారమే కాని, ఆంధ్ర ప్రాంతం వారమే కాని, ఒకరిని వొకరం సానుకూలంగా సహృదయంతో అర్థం చేసుకోగలుగుతాము. ఏమిటి మిథ్య అంటే: మన రాష్ట్రానికి ఏదో సీటి కొరత వున్నదని, కృష్ణలో నీరు లేదని, గోదావరిలో నీరు లేదని, రాయలసీమకు రాదని, తెలంగాణాకు వెళ్లలేదని, ఈ పద్ధతిలో మిథ్యావాదం చేస్తున్నారు. వాస్తవంగా పరిశీలిస్తే ఆధ్యక్ష, బచావత్ వారు 800 టియంసి సీటిని ఎవార్డు చేశారు. నిజమే. యావత్ భారత దేశంలో లెక్కలు చూస్తే కృష్ణానదీ ప్రవాహం పొంగి పొరలే పద్ధతి చూస్తే రెండు, మూడు సంవత్సరాలకు ఒకసారి అయినా విస్తృతంగా, విశాలంగా నీరు సముద్రంలో కలిసిపోతున్నది. మన రాష్ట్రంలో ఈనాడు రాయలసీమ మిత్రులు కోరిన ప్రాజెక్టులు అన్నీ అంగీకరించి, అలాగే తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా నల్గొండ, మహబూబ్‌నగర్ ఈరెండు, మూడు జిల్లాలలో అవసరమైన ప్రాజెక్టులు పూర్తిగా నిర్మించడానికి సరిపడే నీరు వున్నది. బచావత్ కమీషన్ రిపోర్టు పరిధిలో. ఆ పరిభాషలో ఏ విధంగా మలుపించగలుగుతాము: ఏ విధంగా చూపించ గలుగుతాము అనే ప్రక్రియ పేరు. దాని గురించి తరువాత ఆలోచిద్దాము. ఎట్టి పరిస్థితుల్లో కూడా, మనం ఈనాడు దేశంలో వున్న ప్రాజెక్టులు, తలపెట్టిన ప్రాజెక్టులు, ప్రజలకు వాగ్దానం చేసిన ప్రాజెక్టులు అన్నింటిని, కాకపోతే రెండు, మూడు సంవత్సరాలకు ఒకసారి పట్టినన్ని నీరు, అవసరమైన నీరు లభ్యం కాకపోవచ్చు. కాగా మంచినీటి కొరకు, కొరత వుండదు. ఒక పంటకు కొరత అసలే వుండదు. కనుక ఒక రకంగా మనం సానుకూలంగా, యుక్తితో వ్యవహరిస్తే తప్పనిసరిగా మన అండర్ కన్‌స్ట్రక్షన్, అండర్ కాంపెన్‌సేషన్ కాని వున్నటువంటి ప్రాజెక్టులు అన్నీ క్రమేణా క్రొత్తగా తీసుకోవచ్చు. గ్రాంట్ చేయవచ్చు. వాటి ద్వారా మన ప్రజలందరికి దాహం తీర్చడమే కాకుండా, ఆహార పంటల సౌకర్యం అందించుకోవచ్చును అనే ఆత్మ విశ్వాసం మాకు వున్నది. ఇంచుకోవాలని కోరుతున్నాను. లేదు అనే స్థానం మంచి పోకూడదు. నీరు వున్నాయి. వాటిని ఉపయోగించే పద్ధతుల్లో సరి అయిన

వారికి సరి అయినటువంటి ప్రాధాన్యతను యిచ్చినట్లయితే తప్పని సరిగా, ఈనాడు కాక పోతే రేపు అందించుకోగలము. ఆర్థిక వనరుల విషయంలో పోరాడదాము. కేంద్రప్రభుత్వంలో పోరాడుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం కొందరితో పోరాడుతున్నది. అన్ని పార్టీల వారము పోరాడదాము. కనుక నాయకులను మభ్యపెట్టుకోవడం మంచి, రాష్ట్ర నాయకులలో ప్రాధాన్యతలు సవరించుకోవడము, ఆ విధంగా చూస్తే రాష్ట్రాభివృద్ధికి సీమాత్రం ప్రమాదం వుండదు. అభివృద్ధిని సాధించుకొన్నాగానే శక్తి వుందని మనకి చేస్తున్నాను. కాబట్టి అలాంటి పరిస్థితులలో కృష్ణా, గోదావరి నదులలో నీరు పుష్కలంగా వున్నప్పుడు, మన కేటాయింపులను సవరించమనే అర్హత, అవకాశం వున్నప్పుడు, మనం ఏమి చేయాలంటే, ఇదివరకు గత 10, 50 సంవత్సరాలనుంచి అగలు నీటి వినియోగం గురించిన ఆనుపూర్వం చూస్తే కొంత మేరకు తెలుస్తుంది. ఈనాడు కృష్ణా డెల్టాలో, గోదావరి డెల్టాలో, లేకపోతే నాగార్జునసాగర్ క్రింది నీటివినియోగం, వినియోగం చూసినట్లు అయితే మనం ఎంత అలాట్‌మెంట్‌గా వినియోగిస్తున్నామో స్పష్టం అవుతుంది, మన దృష్టి అంతా దానిపైన పోవాలి. మన దృష్టి ప్రాంతాలు, జిల్లాలు, మరొకదాని పైన రాకుండా, మన దృష్టి అంతా నీటిని సంరక్షించుకునే విధానం మీద లగ్నం చేయాలి. నీటిని పొదుపు చేసుకోవాలి అంటే, నీటి పంపకం సరిగా కావాలి అంటే శాస్త్రీయమైన అవగాహనతో మనం, మన ఇంజనీర్లు అంతా కలిసి ఖచ్చితంగా నీటియొక్క పొదుపుపరమపైన కేంద్రీకరించినట్లు అయితే ఈ రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులకు నీరు సంపాదించిపెట్టవచ్చును. మొదట, కృష్ణా డెల్టా క్రింద నీటి ఉపయోగం ఎలా వుంది? నీరు ఎక్కువ నిరుపయోగంగా పోతున్నది. ఎన్నిచందల టి. యం, సి. ల నీరు సముద్రంలోకి ప్రవహిస్తున్నది? పొలాలలోని నీరు ఏ విధంగా నిరుపయోగంగా పోతున్నది? చూడగా శాస్త్రజ్ఞులు భూమిని చూసి వ్రాసిన రచనలు అనేకం పరిశీలిస్తే, వచ్చే 20, 30 సంవత్సరాలలో కృష్ణా డెల్టా ఎడారిగా మారిపోతుందని చెబుతున్నారు. మంచి, సారవంతమైన భూమిలోని కణాలు కొట్టుకుపోయి ఇసుక మిగులుతుంది. ఎందుకూ పనికిరాని యిసుక ఎక్కి మిగులుతుంది. కృష్ణా, గోదావరి డెల్టాలలో వచ్చే 30 సంవత్సరాలలో నీరు యిలాగే ప్రవహిస్తే, సారవంతమైన నేల, పనికిరాని నేలగా తయారవుతుంది. రాజస్థాన్‌లాగా తయారు అవుతుందనే భావాన్ని లెక్కలతో సహా అందరికీ చెబుతున్నారు. కాగా, కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలకి, ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు ఈ నాలుగైదు జిల్లాల ప్రాంతాలకి ఖచ్చితంగా ఒక ప్రత్యేకమైనటు వంటి ఎంజనీరింగు పనులు కలిగించే విధంగా 'నీరు నీరు పొదుపు చేయాలి' అనే విషయం తెలుపుతూ. ఒక పంట, రెండు పంటలు, ఎలాంటి పంటలు చేయాలి? కేవలం వరి వేసుకోవడం న్యాయం కాదు. వరికి బదులు అనేక మెట్ట పంటలు చేయవచ్చు. మొదట భూమిని రక్షించుకుందాము. భూమి పాడవుతున్నదనే విషయం ముందు అర్థమయ్యే విధంగా చేస్తే, మన వ్యవసాయశాఖ, యిరిగేషన్ శాఖ, అన్నిరాజకీయ పక్షాల వారము ఒక అభిప్రాయానికి వచ్చి ఒక శాస్త్రీయ పరిశోధన చేయించి రిపోర్టు తయారు చేయించి,

జిల్లాలో, ప్రతి తాలూకాలో, మండలంలో ఏ విధంగా నష్టం జరుగుతోంది అనేది లెక్కలు వేస్తే, తప్పనిసరిగా మన రైతాంగం, కృష్ణా, గోదావరి, గుంటూరు ప్రాంతాలలోని రైతాంగం రాష్ట్రీయమైన పునరాలోచనను గురించి వ్యతిరేకిస్తారు అనే అనుమానం
11.30 ఏమాత్రం అనవసరం చేసు. తప్పని సరిగా రాష్ట్రప్రభుత్వానికీ సహకరిస్తుంది. ఏ పంటకు నీరు ఉపయోగించాలనేది గుర్తుచేసుకోవాలి. నీటి వినియోగం చూసినప్పుడు నీరు స్వచ్ఛగా పోతూవుంటుంది, సముద్రంలో కలుస్తూవుంటుంది. దానికి ముఖ్య కారణం లైనింగ్ చేయకపోవడం, పైంటిఫిక్ పద్ధతిలో నీరు ప్రవహించే పద్ధతి అనుసరించక పోవడంవల్ల ఎంతలు టి. ఎమ్. సి. నీరు వృధా అవుతున్నది. వ్యవసాయానికి ఉపయోగపడటంలేదు. సముద్రంలో కలుస్తున్నది. నాగార్జునసాగర్ క్రింద, శ్రీరామసాగర్ క్రింద 4 5 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడంలేదు. దానికి కారణం కాలువల పరుచుత్తుపై కేంద్రీకరించ లేకపోవడం, ప్రియారిటిలో పెట్టుబడి పెట్టకపోవడం, కాలువల లైనింగ్, మేజైనింగ్ విషయాలపై మనస్సిని కేంద్రీకరించకపోవడం. వాటిపై దృష్టిని కేంద్రీకరించి పనిని పూర్తు చేస్తే తప్పనిసరిగా నీరు ఉపయోగంలోకి వస్తుంది. తెలంగాణా ప్రాంతానికి చెందిన మిత్రులు కొందరు విచారాన్ని వెలిబుచ్చారు. తెలంగాణా ప్రాంతంలోని నల్గొండ జిల్లాకు భీమా ప్రాజెక్టులవల్ల 30 టి. ఎమ్. సి. నీరు, కల్వకుర్తి స్కీము ద్వారా 20 టి. ఎమ్. సి. నీరు, ఎగువపాము స్కీము ద్వారా 26 టి. ఎమ్. సి. నీరు ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టెయిల్ టెనల్ ఫ్రం రాయచూర్ టు గద్వాల ఇన్ మెహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ 10 టి ఎమ్. సి. నీరు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ క్రింద 30 టి. ఎమ్. సి. నీరు ఇలా 115 టి. ఎమ్. సి. నీరు కృష్ణా జలాల ద్వారా తెలంగాణా ప్రాంతానికి అత్యవసరమన్న విషయంలో సందేహం లేదు. దాని అవి ఎలా ఎస్తాయంటే ఎచ్చి తీరుతాయి, రాయలసీమ మిత్రులు చెప్పే 11 స్కీముల విషయంలో కొన్ని ఇబ్బందులు వుండవచ్చు. కర్నాటకలో ఎంత కిలోమీటర్ల దూరం ప్రయాణంచేసి మన రాష్ట్రానికి నీరు రావాలి కనుక అది ఒక సమస్యగా దానిని చేరే దర్శించుకోవచ్చు. అనంతపురం జిల్లాను రక్షించవలసిన బాధ్యత కేవలం రాష్ట్రప్రభుత్వం పైననేలేదు. ఆ బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై కూడా వుంది. అది పూర్తిగా ఎడారిగా మారిపోయే ప్రమాదం వుంది, దీనిని ప్రధానమైన సమస్యగా తీసుకొని మనం కేంద్రంతో పోరాడవలసివుంది. కడపజిల్లా పరిస్థితి వేరు, అనంతపురం జిల్లా పరిస్థితి వేరు, కర్నూలుజిల్లా పరిస్థితి వేరుగా భావించి చూడాలి. అనంతపురంజిల్లా సమస్య తక్షణ సమస్య. రెండు గుగంగ 29 టి. ఎమ్. సి. వాటర్ కలుషితంకాని రాయల సీమకు కృష్ణాజలాల నుంచి 130, 120 టి. ఎమ్. సి. కంటే ఎక్కువ అవసరం లేదు. అలాగే తెలంగాణా ప్రాంతానికి 115, 120 టి. ఎమ్. సి.ల వాటర్ ఇచ్చే అవకాశం కూడా వుంది దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం సహృదయంతో చర్చలు జరపాలని కోరుతున్నాను. కమిటీ వేశారు, సంతోషం. కాని అన్ని పార్టీలకు ఆమోద యోగ్యం కాకపోతే కమిటీలో చర్చించినా ప్రయోజనం లేదు. కాంగ్రెసు సభ్యులు కూడా చర్చల్లో పాల్గొనాలి ...

శ్రీ ఎం. బాగారెడ్డి :— మమ్మల్ని పిలవలేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— బాగారెడ్డిగారికి టి. వో. లెటర్ వ్రాశాను. పేర్లు సజెస్ట్ చేస్తే తరువాత చర్చించుకోవచ్చును.

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఇరిగేషన్ మంత్రిగారికి తెలియదేమో గాని ముఖ్యమంత్రి ఉపయం బ్రేక్‌ఫాస్ట్‌కు అన్ని పార్టీలవారిని పిలిచారు కాని కాంగ్రెస్‌వారిని బాయ్‌కాట్ చేశారు, పిలవకుండా సలహా ఇవ్వమంటే ఎలా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— బ్రేక్‌ఫాస్ట్‌కు పిలవడం, పిలవకపోవడం ముఖ్యమైనది కాదు. నీటి పంపకం విషయంలో మీ విలువైన సలహాలు, మీ పాత్ర చాలా అవసరం. మీరు తప్పకుండా పాల్గొంటే బాగుంటుంది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు :— రాష్ట్ర శ్రేయస్సుకు, రాష్ట్ర అభ్యుదయానికి సంబంధించి వారికి భాగస్వామ్యం వుంది. దానిని ప్రభుత్వం గుర్తించింది. వారికి లెటర్ వ్రాయడం జరిగింది....

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— భాగస్వామ్యం లేదని మేము అనడం లేదు, మేమూ ఒప్పుకుంటున్నాము, కానీ

Mr. Speaker :- You can participate. You join the Committee.

Shri M. Baga Reddy:- How can I attend without the invitation?

మిస్టర్ స్పీకర్ :— అసెంబ్లీలో చర్చ జరుగుతున్నది, ఇక్కడ చెప్పడం జరిగింది ప్రత్యేకంగా ఇన్విటేషన్ ఎందుకు?

శ్రీ ఎన్. టి. రామారావు :— బాగారెడ్డిగారు పాల్గొనాలని కోరుతున్నాను, వారు పాల్గొంటారనే నమ్మకం, విశ్వాసం నాకు వుంది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— నాకు నిన్న రాత్రి ఎనిమిది గంటలకు లెటర్ వచ్చింది. మా పార్టీ వారితో చర్చించాలి చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— చర్చించి సానుకూలమైనటువంటి నిర్ణయానికి వస్తే ప్రయోజనం కలుగుతుందని మా దృఢ విశ్వాసం. రెండవది నా మనవి ఏమంటే- ముఖ్యమంత్రిగారు ఏమీ అనుకోకపోతే- గౌరవనీయ సిటి పారుదల శాఖ మంత్రిగారు తప్పనిసరిగా కమిటీలో వుండాలి, వారి సలహాలు, వారి కృషి చాలా వుపయోగపడుతుంది గాబట్టి-కాని ముఖ్యమంత్రిగారి అధ్యక్షతలో జరిగితేనే దానిలో నిర్ణయాలు చేయడానికి వీలుంటుంది. నీళ్ళ పంపకం గురించి అందరి అభిప్రాయాలు వచ్చినప్పుడు, యిందువీర్లు చెప్పినప్పుడు, అన్ని రాజకీయ పార్టీలవారు వస్తారు గాబట్టి ఆ సంఘం కొన్ని సముచిత మైన నిర్ణయాలు చేయడానికి గాని, ఆలోచించడానికి గాని అమూల్యమైన సలహాలు

యిష్వగల ముఖ్యమంత్రిగారు కూడ వుండి, వారు దానికి అధ్యక్షత వహించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేశారు. ఏమైనప్పటికీ కమిటీ రిపోర్టు అంతా ప్రభుత్వానికి వస్తుంది. నేనే పరిశీలించి చేస్తాను. కాబట్టి దీని విషయంలో వారు ఏమీ అన్యథా భావించవలసిన అవసరం లేదు. నీటి పారుదల శాఖ మంత్రిగారు వుంటే వారికి చర్చ కావలసిన వివరాలు వుంటాయి, ఆయన దాహ్యత కలిగిన వ్యక్తి, ఆయన వుంటే బాగుంటుందని, వారి చైర్మన్‌షిప్ అని తమ ఆవ్యార్థ్యములో జరిగినటువంటి పీటింగులో అనుకున్నాము

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— గౌరవనీయ ముఖ్యమంత్రిగారికి ఎంతకంటే ముఖ్యమైనటువంటి రాష్ట్రంలో మరొకటి వుండబోదు. వారికి పని చుంతదు అని చెప్పవలసిన అవసరం లేదు, తప్పనిసరిగా గౌరవ మంత్రిగారు వున్నారని చెబుతున్నారు. చర్చ చాలా టెన్షన్ హోరైజ్‌గా జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారి యొక్క చిలువైన సలహాలు అవసరము.

శ్రీ ఎన్. టి. రామారావు :— నేను ప్రతి విషయములో కూడ మీ వెనుకాల వున్నాను. మొన్న అఖిలపక్షాల సమావేశము ఏర్పాటు చేసినప్పుడు నీటి పారుదల శాఖ మంత్రిగారు ఆఖిలపక్షంగా వుండాలనుకున్నారు. ఆ ప్రకారము చేయడం జరిగింది. ప్రతి విషయములో నేను పూర్తిగా మీ వెనుకాల వుంటాను, మీ ఆలోచనలు పరిశీలిస్తూ వుంటాను అని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— మా మధ్యలో వుండాలి, మా వెనుకాల కాదు.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్) :— ముఖ్యమంత్రిగారు చైర్మన్‌గా వుండాలి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—మరొకసారి ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు లేకపోతే ప్రయోజనం లేదనే అభిప్రాయం చాలా మంది ప్రముఖులలో వుంది గాబట్టి చెబుతున్నాను. గౌరవ నీటిపారుదల శాఖ మంత్రిగారు అధ్యక్షత వహించవచ్చని కాదు. వారి శక్తి సామార్థ్యాలు వుపయోగపడుతాయనే నమ్మకం వుంది. దాని రాష్ట్ర వ్యాపితంగా నీళ్ళ గురించి ఒక రకమైనటువంటి పునఃపంపకం, ఒక రకమైనటువంటి పునరాలోచన జరుగుతున్నప్పుడు, కనీసం సబ్జెక్టు చర్చిస్తాం గాబట్టి అంటున్నాము. అయితే ఈ రాష్ట్రంలో అధికార పార్టీ ముఖ్యమంత్రిగారి ప్రత్యేక కలగచేసుకుంటే బాగుంటుందని, వారి చైర్మన్‌షిప్ అయితే బాగుంటుందని సలహా క్షణక్షణము అవసరం గాబట్టి చెప్పవలసినదిగా వారు ఆ బాధ్యత లంచకిరించాలని, వారి అధ్వర్యములో యీ కమిటీ సార్థకముగా పని చేస్తుందనే వ్యక్తి అభిప్రాయం మా పార్టీ తరపున మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవ సభ్యులు చూసిన ఆప్యాయత విధానానికి వారు కోరినట్లయితే-ఆనాడు ఆ విధంగా కోరడం జరిగిందని మనవి చేశాను- దానిని పరిశీలించి తప్పకుండా దానివల్ల ప్రత్యేక ఉపయోగము జరుగుతుందనుకున్నప్పుడు నేరు ఆలోచించవలసిన అవసరం వుంది, ఆలోచిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. ఈశ్వరరావు :— పరిశీలించకుండా కొన్ని నిర్ణయాలు సులభంగా చేసే శక్తి ఎంతయు గాబట్టి- మీకు ఏమి తప్పు జరుగదు- యీ నిర్ణయం అమాంతం చేసి వేయండి. మొత్తం అందరు హర్షిస్తారు. నేను, ముఖ్యమంత్రిగారు దీనిని ఆమోదించారని ఖాఁచి ముందడుగు వేస్తాను. నిజంగా రాష్ట్రములోని కాంగ్రెస్ పార్టీవారితో సహా అందరం ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఆ కమిటీలో కూర్చుంటే అన్ని సమస్యలు పరిష్కరించుకోవచ్చు. మూడు మాసాలు అని చెప్పారు. కాబట్టి యీ మూడు మాసాలలో కనీసం మూడు నాలుగు పర్యాయాలు చర్చిస్తే తప్పనిసరిగా యీ రాష్ట్రములో వున్నటువంటి అనుమానాలకు సంపూర్ణ నివృత్తి కలుగుతుందనే అభిప్రాయం వుంది. మనది ఆఖరున వున్న రాష్ట్రము. మనం మిగులు జలాల గురించి చర్చ తీసే బదులు- ఎందుకంటే-అసలు ఎన్ని మిగిలినా మనవే,మన హక్కు అది. 300 టి.యం.సి.మిగిలినా 330 మిగిలినా,500 మిగిలింది వుపయోగించుకుందాము.పరదా కాలములో యింకా ఎక్కువ వుపయోగిస్తాము. ఈ శాసన సభలో యీ సబ్జెక్టు మీద యింతకంటే ఎక్కువ మాట్లాడడం నాకు భావ్యంగా అనిపించడం లేదు. నేను ఆ చర్చల్లోకి పోవడం లేదు. కాని ఆంధ్ర దేశము నిజంగా కృష్ణా జలాల మిగులు జలాలను ఎక్కువ వుపయోగించుకునే అధికారం కలిగి వుంది. ఎన్ని, ఏమిటి అని వివరంగా చర్చిస్తాముగాని ఎగువలో ప్రాజక్టుల కింద్ర కేంద్ర ప్రభుత్వ జడ్జిమెంటు ద్వారా కేటాయించిన సీటిని, ఒక చుక్క కూడ ఎక్కువ పోకుండా, ఒక చుక్క కూడ తక్కువ గాకుండా ఎంతగానో వుపయోగించుకోగల యుక్తితో, ప్రయత్నముతో వుంటే తప్పనిసరిగా మన ప్రాజక్టులు అన్ని నిర్మాణము చేసుకోగలుగుతాము, అన్ని ప్రాంతాల ప్రజలకు సంతృప్తి కలిగిస్తామని మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం గమనించాలి. ప్రభుత్వమువారి ఆలోచనలో ఒక పొరపాటు వుంది. ఎవరైనా యింజనీర్లు అపార్థం చేసుకుంటే క్షమించాలని కోరుతున్నాను. మన యింజనీరింగు టెక్నాలోజీలో సీటి పారుదలకు సంబంధించిన ఆలోచనలు- యిప్పటికి కూడ 40, 50 ఏండ్ల నుండి వస్తున్నటువంటి లేకపోతే అంతకు పూర్వము నుండి వస్తున్నటువంటి క్యాలుకులేషన్సు చేస్తున్నాము. నేను పంటలు మార్పిడి విషయం మనవి చేశాను: అలాగే మోడర్నైజేషను ఆఫ్ కెనాల్స్ గురించి మనవి చేశాను. ఇవి రెండింటిని దృష్టిలో పెట్టుకోవడమే గాకుండా ప్రాజక్టులు సాంక్షను చేసేప్పుడు ఎన్ని చోట్ల ఏ ఏ సదుపాయాలు వున్నవి, ఎన్ని ఎండల చెరువులు వున్నవి. వీరు ఎంత ప్రాధాన్యం అయిపోయిందనేది గుర్తించాలి. ఈనాడు, సీరు కరగించిన బంగారం ప్రతి చుక్క ప్రాణప్రదం. అలాంటి సీటిని సద్వినియోగము చేసుకోవాలంటే పీక్‌ను

తయారు చేసేప్పుడు చక్కగా ఆలోచించాలి. తెలంగాణ ప్రాంతములో కాకతీయుల కాలమునాటి చెరువులు, అలాగే రాయలసీమలో మిగతా చోట్ల అనేక చెరువులు వున్నాయి. అలాంటి చెరువులను మరమ్మత్తు చేయడానికి మన మైనరు యిరిగేషను కేటాయింపులు సరిపోవడం లేదు. కొత్త చెరువు కట్టడం లేదు సరిగదా, ఉన్న చెరువులను మరమ్మత్తు చేయడానికి డబ్బు ఏ మాత్రము సరిపోవడం లేదు, ఏదో పైకిన్ సిస్టంపెట్టి కష్టపడుతున్నారు. దానివల్ల ఫూర్తి కావడంలేదు. మైనరు యిరిగేషను ద్వారా నీటిని పొదుపు చేసుకోవాలి. వర్షం నీరే గాకుండా చెరువు కాలములో అనేక పద్ధతుల ద్వారా గ్యారంటీడ్‌గా వున్న జలాధారం నుండి పంపు చేసి, లిఫ్ట్ చేసి పొదుపు చేసుకుంటే ప్రయోగకుడు మంచి. అటువంటి మెయిన్ పనులు చేస్తున్నప్పుడు ఇంజనీర్లు ఏమి చెబుతున్నారు. లిఫ్ట్ యిరిగేషను ఎక్కడ లిఫ్ట్ చెయ్యాలి? సిద్ధాంతంగాను పది సంవత్సరాలలో గిడ్డితోసహా రావాలని గాని లేకపోతే చెనిటిట్స్ 1.1 పైసల్స్ వుండాలని గాని సిద్ధాంతం చెబుతున్నారు. ఆ సిద్ధాంతం పనికి రాదు. పనికి వచ్చే సిద్ధాంతం ప్రాజక్టును కట్టండి. చైనా నుండి నేను తెలుసుకున్నదేమంటే, ఎక్కడెక్కడ నీళ్ళు వుంటే అక్కడక్కడ మహా జనాన్ని నమీ రించి శ్రమదానాలు చేసి ప్రాంత పరిశరాల పద్ధతులో నీళ్లను పొదుపు చేయడం గాని చెక్ డామ్స్ కట్టడం చిన్న ఇర్రాయేషన్ కట్టడానికి ఎక్కువ ప్రయత్నం చేస్తారని నీళ్ళను దాచుకోవడాన్ని. అనేక కోట్ల ఎకరాలకు నీళ్ళు అందించే పద్ధతులో చేస్తున్నారు. మనదేశం, స్వాతంత్ర్యం వచ్చి 42 సంవత్సరాలు అయినప్పటికి, ఇరిగేషను విషయములో మన అభివృద్ధి నత్తనడకలో వుంది. ఎందుకంటే నీటి పారుదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి చిన్న ఆనకట్టలను, చిన్న పెద్ద చెరువులను, రిజర్వాయర్లను మరమ్మత్తు చేసి, గవర్నమెంటు పీఠిస్టే చేసి తూములను మంచి నీళ్ళు దాపాడుకునే ప్రయత్నము పైన ఆలోచన చేయడం లేదు. ఎప్పటికప్పుడు ప్రాప్త కాలజ్ఞతతో ఎమ్‌హోక్‌గా నిర్ణయాలు చేసి ఏదో మరమ్మత్తు కారకు ఖర్చు పెట్టడం తప్ప కేటాయింపులు తక్కువగా వుంటున్నాయి. అందులో వున్న దుర్మార్గాన్ని గురించి చెప్పనక్కరలేదు. ఎంత అన్యాయం జరుగుతుందో చెప్పనక్కరలేదు. అలాంటప్పుడు ప్రాజక్టుల యొక్క పునర్నిర్మాణములో ఇంజనీర్లు పాత టెక్నాలజీని పరిపెట్టి కొత్త పాటు సిద్ధాంతాలను స్వస్తి చెప్పి, కొయ్య మెదడు నుండి. పుదెక్ హెడెక్‌నెస్ లంటారు, యిది బ్యూరోక్రసీలో వుంది, ఇంజనీర్లలో వుంది, దీనిని విమర్శగా తీసుకోవాలి, ఆహ్వానం చేసుకోవాలి. బయటకు రావాలి. కొన్ని కట్టుదిట్టాలకు బానిసలై పోతున్నారు. వాళ్ళ నీటిని సద్వినియోగం చేసుకోవడం లేదు. అందుకని ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవానికి ప్రయత్నం చేయాలి. ఉదాహరణకు చెబుతున్నాను. కరీంనగరం జిల్లాలో శ్రీరాంసాగరు క్రింద, ఎందాక సభ్యులు చెప్పినట్లుగా, నాలుగైదు లక్షల ఎకరాలకు నీరు అందకపోతున్నారు. 15 లక్షల ఆయకట్టు వుంది. చెందని ప్రాంతాలు వున్నాయి, డబ్బు లేదు, వాపమనుతున్నారు. డబ్బు సంపాదించాలి, ఎట్లా మిడ్ డ్ బ్యాంకువారు యిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర సంబంధాలలో మార్పు రావాలి. కేంద్రము నుండి డబ్బు రావాలి. కేంద్రముతో పోరాడాలి, డబ్బు

సంపాదించాలి, అప్పుడు పూర్తి అవుతుంది, అయితే కొన్ని పథకాలు వున్నవి. ఎత్తిపోతల పథకము లాంటివి - కరీంనగరం - కాకతీయ కాలువ, ఆ స్లూయిస్ నుంచి ఎక్కే గోదావరి జలాల సంగతి మీకు తెలుసు. బ్రహ్మాండంగా నీరు వచ్చే అవకాశం వుంది. కాలువ కెపాసిటీ 9 వేల క్యూసెక్స్ సీటి ప్రవాహం వుంది. 15 లక్షల ఆయకట్టు పూర్తి అయినా ఏ నెలలో కూడ నాలుగైదు వేల క్యూసెక్స్ నీరు వినియోగించే అవకాశం లేదు. ఒక కాలువ వుంది, దానిలో మూడు నాలుగు వేల క్యూసెక్స్ సీటి ప్రవాహక శక్తి బాగా వుంది, తూముల నుండి నీరు ఎక్కే అవకాశం వుంది. కరీనం శ్రీరాంసాగర్‌లో నీరదలు వున్నప్పుడు, ప్రక్క తాలూకాలలో అయిదారు వందల చెరువులకు నందించిన ప్రాంతం వుంది. అది ముంచినీటి కరువుతో బాధపడుతున్నది, దాని గురించి ఎత్తిపోతల పథకాలు పెట్టి, ఒకటి కాంపల్లినద్ద, రెండవది లోయర్ మానేరుమీద పెట్టి ఆ ప్రాంతములో వున్న అప్‌ల్యాండ్ ఏరియాస్‌ను సస్య శ్యామలం చేయవచ్చు, ఒకవంచకు అయినా నీరు యివ్వవచ్చు, మంచినీరు యివ్వవచ్చు. మరో అయితే రు. 10, 20 కోట్లు ఆవశ్యకం. ఆ 20 కోట్లలలో 10 కోట్ల శ్రమదానం మేము చేయిస్తామని, మేము నిలబడుతామని ముఖ్యమంత్రిగారికి మనవి చేశాను, రెండు ఏండ్ల నాడు. బహు ఉత్సాహంగా దానిని క్రాంతి పథకం క్రింద మారుస్తాం, ప్రకటిస్తామని చెప్పిన ముఖ్యమంత్రిగారు - నేను చెప్పిన మీదట చేసినట్లుగా - కాళ్ల చేతులకు సంకెళ్లు వేసుకొని, మనం కట్టుబాటు చేసుకున్న సిద్ధాంతాలవల్ల - సాహసించి నిర్ణయం చేయకపోవడంవల్ల యీనాడు అక్కడ ప్రజలు ఆల్లాడిపోతున్నారు. వారు న్యాయముగా రెండు పార్లమెంటు ఎన్నికలలో వాగ్దానము చేశారు, అనేక సందర్భాలలో చెప్పారు. మొన్న వారు కరీంనగరము వచ్చినప్పుడు చెబితే, ఒప్పుకున్నాను కదా చేస్తాం బ్రదర్ అన్నారుగాని చేయడానికి సంకల్పబలం రావడంలేదు. మాకేమి అభ్యంతరం లేదు, మీరు నిర్ణయం చేయండి, జనం వందయిరాలు, వేల మంది వచ్చి కాలవలు త్రవ్వి శ్రమదానం చేసి యీ మాట్టు తీసుకువస్తారా లేదా మీరే కళ్లారా చూస్తారు. మేముంచరాదు యం. ఎల్. ఏ. లను అక్కడ నిలబెట్టి పని చేస్తాము. కాబట్టి ప్రజా సమూహాన్ని కదిలించి ప్రజల విశ్వాసం చూరగొని ప్రజల ప్రాజక్టుగా ప్రకటిస్తే తప్పని సరిగా అనేక ఎత్తిపోతల పథకాలు, అనేక చిన్న, పెద్ద ఆనకట్టలు, రిజర్వాయర్లు పూర్తి చేసుకొని, రాష్ట్రములో పొదుపరితనముతో నీళ్లను చాగా వుపయోగించుకొని సమస్యలను పరిష్కారము చేసుకోగలుగుతాము. అలాగే వరంగల్, నల్లగొండ జిల్లాలలో ఎత్తిపోతల పథకాలు రావాలి. అయితే యివి అన్ని యిప్పుడే కాకపోవచ్చు. కేంద్రానికి పంపించిన పథకాలు - హై లెవెల్ కెనాల్ టు శ్రీరాంసాగర్ - సాధ్యం కాదన్నారు. దాని
11 50 వల్ల చాలా అన్యాయం జరిగింది. అసలు గోదావరి జలాలు ఉపయోగం కావాలంటే శ్రీరామసాగర్ ప్రాజక్టు తరువాత ఇచ్చంపల్లి ప్రాజక్టు అవసరం. ఇచ్చంపల్లి క్రింద ఇంకా మనం అనుకున్నటువంటి పోలవరం ప్రాజక్టు - ఇవన్నీ కావాలి. పోలవరం ప్రాజక్టు కావాలంటే మొదట ఇచ్చంపల్లి ప్రాజక్టు కావాలి. ఇచ్చంపల్లి లేకుండా

పోలవరం కడితే పోలవకం నిలవదు. పోలవరం పచ్చేప్పటికి సీటి తాకిడి చాలా ఎక్కువ ఉంటుంది, అది ఊహించలేము. పోలవరంకు శంకుస్థాపన చేసాము. ఇచ్చంపల్లి గురించి ఆలోచన లేదు. అది ఇంటర్‌స్టేట్ వ్యవహారం అంటారు. ఇంటర్‌స్టేట్ అయిరే ఏమిటిః కూర్చోబెట్టండి, ఒత్తిడి చేద్దాము. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులను, మంత్రులను కూర్చోబెట్టి చర్చించవచ్చు. ఇచ్చంపల్లిపల్ల భూములు మునిగినప్పటికి, ఆదపులు మునిగినప్పటికి నష్టపరిహారం చెల్తే వాటిని ఎలాగ పునర్నిర్మాణం చేస్తాము. ఎక్టిమేట్సు సవరిద్దామని చర్చిద్దాము. కాని అది ఇంటర్‌స్టేట్ ప్రాబ్లంఅని చర్చించకుండా ఉండాలను కుంటే లాభంలేదు. ముందు ఇచ్చంపల్లి ప్రాజక్టుకావాలి, ఆ తరువాత పోలవరంప్రాజక్టు కావాలి. మేము హైదరాబాద్ మంచినీటి సరఫరాకు వ్యతిరేకం అని కాదు, కొంత మంది అపార్థం చేసుకొంటున్నారు. హైదరాబాద్‌కు నాగార్జునసాగర్ నుంచి నీరు తీసుకొని రావాలని అన్నారు. ముఖ్యమంత్రిగారు నిర్ణయం ప్రకటించారు. దానికి మేము అభ్యంతరం కాని ఆందోళన కానిదాదు మేము చేసేది. ఆ కృష్ణానదిపైన అంత ఒత్తిడి ఉన్నప్పుడు, పైన రాయలసీమ ప్రాంతానికి, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల వారికి తాగ్గు నీటికోసం బాధలు పడుతున్నప్పుడు - బాధ కంటే ఎక్కువ అనుమానాలవల్ల బాధ రోగంగా మారిపోయి గందరగోళానికి దారితీస్తున్నప్పుడు ఇంకా 5 టిఎమ్‌సిలు కాని 10 టిఎమ్‌సిలు కాని ప్రెషరైజు చేయడం ఎందుకు? ఇదివరకు ఆ ఎక్స్‌పర్టు కమిటీవారు చెప్పినట్లు సెకండు ఫేజు క్రింద ఇచ్చినప్పుడు ఆ కంతాలపల్లి ఎక్కడైతే ప్రాణహిత, ఇంద్రావతి గోదావరిలో కలిసి బ్రహ్మాండంగా ఉధృతంగా నీళ్ళు వస్తాయో, ఇంకొక రాష్ట్రానికి కూడా సహకరించే శక్తి ఉందో ఆ ప్రాంతంలో మీరు ఒక ఆనకట్టకట్టి నీళ్ళు తీసుకొని వస్తే హైదరాబాద్ పిటీకి పాగుండేది. హైదరాబాద్ సిటీ ఈవేళ 20 లక్షల జనాభా కాదు, కోటి జనాభా అయినా శాశ్వతంగా నీరు ఇవ్వగలిగినటువంటి నజీవమైన జలాధారం కంతాలపల్లి దగ్గర వుంది. అలాగే దుమ్ముగూడెం దగ్గర ఆనకట్టకడితే దుమ్ముగూడెంనుంచి నీరు తీసుకొని వెళ్ళి - నాగార్జునసాగర్ ద్వారా ఇరిగేట్ కాగలిగే ఎడమ కాలువ క్రింద వున్న పొలాలకు గోదావరి ద్వారా నీరు ఇవ్వవచ్చు. ఆ విధంగా నాగార్జునసాగర్ నీరు సేవ్ చేయవచ్చు. ఆది రాయలసీమలో ఉపయోగించుకుందాము లేకపోతే అనంతపురంనకు ఉపయోగించుకుందాము బదులు ఇచ్చి. ఎన్నో ప్రక్రియలు ఉన్నాయి. ఎన్నో ప్రయత్నాలు ఉన్నాయి. చిత్తశుద్ధి ఉంటే స్నేహితులుగా కూర్చొని ఆలోచిస్తే సాధ్యం అవుతుంది. కనుక ఈనాడు పులిచింతల వ్యతిరేకించేది కాదు. పులిచింతల అనేది కొత్త ఆయకట్టు ఏమీలేదు. ఈనాడు కొత్త ఆయకట్టు రావలసింది, సీటిని ఉపయోగించగలిగి ఇచ్చంపల్లి, ఆ తరువాత పోలవరం. ఇదివరకు నల్గొండ జిల్లాలో, మహబూబ్‌నగర్ జిల్లాలో కొంతను అయినటువంటి ముఖ్యమైన స్కీములు ఉన్నాయి, వాటికి కేటాయించవచ్చు. ఈ కేటాయింపుల విషయంలో గందరగోళాలు ఎచ్చాయి. ఈవేళ ఎవరైనా తలచుకుంటే కరీంనగర్ జిల్లాలో ఎత్తిపోతల పథకాల గురించి చెప్పగొడితే, నల్గొండ జిల్లాలో చెప్పగొడితే ప్రత్యేక తెలంగాణా వాదానికి

అవసరమైనటువంటి సరంజామా, సరుకు - ఇంధనం అంతా వుంది. ఈ పాము ఇంధనంతో మళ్ళీ పిచ్చి రేకెత్తించడం మంచిది కాదు. ఈ రాష్ట్రం యొక్క సమగ్రత, సర్వతో ముఖాభివృద్ధి కొరకు మనమందరం ఏ ప్రయత్నం ప్రారంభించామో అందులో తెలుగు దేశం అధినేతగా శ్రీ రామారావుగారు వచ్చి రాష్ట్రంలో ఒకే పార్టీ క్రిందనో, ఒకే ఛత్రచ్ఛాయ క్రిందనో లేక ఒకే డైరెక్షన్‌లో పోవడానికో ఏ మంచి అనుకూల వాతావరణం ఏర్పరిచిందో - రాజకీయంగా మాకు ఎన్ని అభిప్రాయ బేధాలు వున్నప్పటికీ - రాష్ట్ర సమైక్యతకు బ్రహ్మాండమైన గట్టి పునాదులు వేస్తుతున్నామో దానిని కూడా దెబ్బతీసే ప్రయత్నం చేస్తే మహాపరాధం అవుతుంది. ఇది శ్రీ రామారావుకు వ్యతిరేకం కావి శ్రీ రాజేశ్వరరావుకు వ్యతిరేకం కావి శ్రీ బాగారెడ్డికి వ్యతిరేకం కాని-ఎవరికి వ్యతిరేకం తలపెట్టినా కాని ఇటువంటి సమైక్యతకు ఏర్పడిన గట్టి పునాదులను దెబ్బతీసే ప్రయత్నం మహాపరాధం - మహాపరాధమే కాదు జాతికి వ్యతిరేకం, దేశద్రోహం అని మనవి చేస్తున్నాను. అది ఎప్పటికీ రాజీపడదు. అది కాపాడుకొంటూనే శ్రీ రామారావుగారు ఇచ్చే ప్రాధాన్యతలను, వారు చేటికి ప్రాముఖ్యత ఇవ్వడం లేదో, ఏ ఇరిగేషను ప్రాజెక్టులకు ప్రాముఖ్యత ఇవ్వడం లేదో, రాయలసీమను విస్మరిస్తున్నారో, తెలంగాణాను విస్మరిస్తున్నారో, మా కోరికలను దెబ్బతీయడం లేదో, ఏ విధంగా వేటి విషయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారో నేను బడ్జెటు ప్రసంగంలో చెప్పాను. సబ్సిడీలకు, అప్పులకు, బిడ్డీలకు ప్రాధాన్యత ఇస్తున్నారు, నిజమైన డెవలప్‌మెంటు కార్యక్రమాలకు ఇవ్వడంలేదని చెప్పాను. మళ్ళీ వాటిగురించి ఇప్పుడు నేను చెప్పదలచుకోలేదు. మళ్ళీ వాటిగురించి పోరాడదాము, ఎంతో తీవ్రంగా పోరాడదాము. ఎన్ని త్యాగాలు అయినా చేస్తాము. ఆ విధంగాచేసి మాత్రమే రాయలసీమ జలాలను, తెలంగాణా జలాలను, ఎత్తిపోతల పథకాలను సాధించుకోవాలి, సాధించుకొని తీరుదాము. ఈ రాష్ట్రంలో ఇది లేకపోవడంవల్ల అభివృద్ధి కుంటుపడింది. ఈ రాష్ట్రాభివృద్ధి అంటే పరిశ్రమల పంగతి చెప్పనక్కరలేదు. వ్యవసాయ అభివృద్ధే మన అభివృద్ధి. వ్యవసాయం లేకపోతే, పంటలు పండకపోతే ప్రజలలో నిరుత్సాహం, నిస్పృహ తప్ప మరొకటి లేదు. వ్యవసాయం ఆగిపోయింది. ఎప్పుడు మాట్లాడినా ముఖ్యమంత్రిగారు, పైనాన్సు మినిస్టరుగారు వరుసలు చెబ్తాయి, అనావృష్టి వచ్చిందని చెబుతున్నారు. అనావృష్టిని తట్టుకునే విషయంలో మీరు ఎంతవరకు విజయవంతమైనారు? ఎంతవరకు కరువు బాధను తట్టుకునే శక్తిని సంపాదించారు? ఇన్‌ఎల్టు మెకానిజం కావాలి. మన రాష్ట్రానికి నీళ్ళు ఇస్తున్నా .. వాటిని వినియోగించుకోని ఎన్ని కరువులు వచ్చినా, 2, 3, 4 సంవత్సరాలు కరువు ఎదురైనా తట్టుకునే స్థితికి రావాలి.

శ్రీ సి. వర్సిరెడ్డి :— ఆధ్యక్ష, పాయింటు ఆఫ్ క్లారిఫికేషను. శ్రీ రాజేశ్వర రావుగారు ఇంటిగ్రేషను రావాలనుకొనడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. మాకు అభ్యంతరం లేదు. వాని మనం ఎన్నాళ్ళనుంచో ఇంటిగ్రేషన కోసం ప్రయత్నం చేస్తు

న్నాము. చేసిన వాగ్దానాలలో, ఇంటిగ్రేషను ।కాపాడడానికి చేసిన ప్రయత్నాలలో ఏ మేరకు సాధించగలిగామో చెప్పగలిగితే ఐ యామ్ వెరీ హాపీ.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షె, ఒక విషయం సవినయంగా మనవి చేస్తున్నాను. సమగ్రమైనటువంటి ఐక్య రాష్ట్రి విషయం మాట్లాడుకునే సమస్యలు సద్భావంతో పరిష్కరించాం. ఏవి వెనుకబడిన ప్రాంతాలుగా వున్నయో వాటన్నింటికి సరైనటువంటి పోషణ జరిగించడం మన ।బాధ్యతగా మాట్లాడుతున్నాము కాని దీనిలో మిగిలినటువంటి ఏర్పాటు వాదాలు - ఇటువంటివి దయచేసి ఎవరూ అనడం మంచిది వాదని సవినయంగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ సి. వర్సిరెడ్డి :— అధ్యక్షె, నేను రోజున ఏర్పాటు కావాలని కోరలేదు. ఏర్పాటువాదాన్ని వాదించినవారిలో నేను ఒకడిని. ఏర్పాటులోనే మోక్షం వుందని చెప్పాను. ఏర్పాటు అయితే రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పాను. కాని ఈరోజున ఏర్పాటు చేసేది చీఫ్ మినిస్టరుగారి చేతిలో లేదు. అది మా భాగం అని చెప్పాము. చెప్పడంలో తప్పుఏమీ లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఛావమే ప్రచారం అవుతుంది. ప్రచారమే విషం అవుతుంది. మాట చాలా విలువైనది. కనుక దానిని ఏ విధంగాను ప్రకోపించే దిగా దయచేసి వాడవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వర్సిరెడ్డి :— కరెక్టే. ఆ మాట మాట్లాడకుండా చేయడానికి వాతావరణం సృష్టించవలసినటువంటి బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉందనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అది నేను స్వీకరిస్తున్నాను - ప్రభుత్వాధినేతగా. అందరికీ న్యాయం చేస్తానని మనవి చేస్తున్నాను

శ్రీ జి. వి. సుధాకరరావు (అక్కెట్టిపేట) :— రాష్ట్రి సమగ్రత కాపాడే బాధ్యత మనందరిమీద వుందని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. దానికి వారిని అభినందిస్తున్నాను. ఈ రాష్ట్రి సమగ్రత కాపాడడానికి కావలసిన యంత్రాంగం గురించి వారు ఆలోచిస్తున్నారా ? యంత్రాంగాన్ని ఒప్పుకొనడానికి సిద్ధంగా వున్నారా ? దానిని నిరాకరించడానికి కారణాలేమిటి ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షె, పాయింటు ఆఫ్ సబ్‌మిషను. శ్రీ నర్సిరెడ్డి గారి కోసమో, శ్రీ రామారావుగారి కోసమో - ఎవరికోసమో ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండేది కాదు రాష్ట్రి ప్రజలు దశాబ్దాల తరబడి, శతాబ్దాల తరబడి పోరాడి వేలాది మంది త్యాగంచేసి సమైక్యతను సాధించుకున్నారు. ఈ సమమైక్యతను చెడగొట్టడానికి ఇదివరకు తీవ్రంగా ప్రయత్నం జరిగింది. ఇప్పుడు ఆ ప్రయత్నాన్ని ఎవరూ హర్షించరు, సహించరు అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం

ఉంది. కొందరి ప్రయోజనాల కోసం మొత్తం రాష్ట్రమే బలికావడం ఎవరం, ఎట్టి పరిస్థితులలో సహించేది లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నర్సిరెడ్డి :— సెపరేషన్ అనే వాదన చేస్తున్నారని అంటున్నారు. ఇంటిగ్రేషన్ కొందరికోసం అని ఎందుకు అనుకోకూడదని నేను అనకూడదు. శ్రీ రాఘవరెడ్డిగారికోసమే ఇంటిగ్రేషను అని నేను ఏందుకు అనకూడదు. సెపరేట్ కావాలని 300, 400 మంది చనిపోయారే. దానికేమీ విలువ లేదా? దానికి ఎలువ ఏముంది? త్యాగాలు చేసిన వారికి కనీస న్యాయం జరుగలేదని అడుగుతున్నాము. వారు ఇంటిగ్రేటెడ్‌గా ఉండాలంటే వారికి అన్యాయం జరిగించి వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నాము. పోరాటం ఏమి జరుగుతున్నదని అడుగుతున్నాను 12.00

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— నేను మొట్టమొదటగా మనవిచేశాను. తెలంగాణా సమస్య ఎత్తినంత మాత్రాన తెలంగాణా గురించి మాట్లాడినంత మాత్రాన అన్‌టచ్ బుల్‌గా, అన్‌లాస్‌గా చూస్తే — ప్రత్యేక రాష్ట్రం ఏర్పరచాలని అడిగినంత మాత్రాన దేశద్రోహం అని రాజేశ్వరరావుగారు మాట్లాడుతున్నారే ఆ భావం వారి మనస్సు నుంచి తీసివేయాలని అడుగుతున్నాను.

(Interruption)

Mr. SPEAKER :— I am going to give you sufficient time. Please say what do you want to say.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— గౌరవ సభ్యుడు అ విధంగా అర్థము చేసుకుంటే క్షమించమని, నన్ను సరిగా అర్థము చేసుకోండి, అని కోరుతున్నాను ఇప్పుడు మరే సమస్య లేదు. తెలంగాణా ఊసు ఎత్తగానే మహాపాపము అనే వారిలో నేనుకాను. నేను కూడా యిటు తెలంగాణా అభివృద్ధి కొరకు, తెలంగాణా ప్రాజెక్టుల కొరకు, తెలంగాణా వెనుకబాటుతనం గురించి తెలంగాణా ప్రాంతానికి నష్టము జరిగింది అని ముఖ్యమంత్రిగారిని నిలదీసి అడగాలి, అనే వాడినికాని దీనికి పరిష్కారం తేదు నేను విడిపోతాను, విడదీస్తాను తెలంగాణా విడిపోవాలి అనే భావము ఏదైతే వచ్చిందో అది తెలంగాణాకు నష్టము, దేశానికి ద్రోహము నా దృష్టిలో ఆ అభిప్రాయమే కాని మరొకటి కాదు. స్వీకరించండి. స్వీకరించకపోతే

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అందుకే అధ్యక్ష, నేను మొదటనే చెప్పాను The docile surrender of politicians from Telangana is the main root for this.

శ్రీ పి. నర్సిరెడ్డి :— వారు ఇంటగ్రేషనిస్టు, నేను సెపరేటిస్ట్. లోకనాయక్ జయప్రకాశ్ నారాయణ పెద్దనాయకులు, చిన్న నాయకులు కూడా చెప్పారు. చిన్న రాష్ట్రాలైతే అభివృద్ధి చేయడానికి వీలుగా వుంటుంది. పరిపాలకు వీలుగా వుంటుంది అని చెప్పారు. అందులోనాకు విశ్వాసం వుంది. అందులో తప్పులేదు. ఎవరెవరి

విశ్వాసాలు వారివి. అంతమాత్రాన వారు దేశద్రోహులు అని అనుకోవడం తప్పు. దేశభక్తి మాకు కూడా ఎంతో ఉంది.

శ్రీ పి.వెంక. రాజేశ్వరరావు :— అధ్యక్ష, చిన్న రాష్ట్రాలు గురించి చెప్పారు చిన్న రాష్ట్రాలుగా మార్చి చేయాలి అన్నారు. యీ రోజున ప్రత్యేక తెలంగాణా పెట్టమంటే క్వీస్టా జేసిన్‌లో ఉన్నటువంటి రాయలసీమ ప్రజలు గతి ఏమవుతుంది. పెన్న బేసిన్‌లో ఉన్నటువంటి వారికి ఒక చుక్క నీరు యివ్వడానికి వీలు లేదు. ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే శ్రీశైలం నుంచి ఒక చుక్క నీరు యివ్వడానికి వీలు లేదు. రాయలసీమ ప్రజలు మనసోదరులు కాదా? రాయలసీమ చరిత్రమనది కాదా? రాయలసీమ వారసత్వం మనది కాదా? అని సాధ్యమా? ఏది ఏమైనా నేను ఆ చర్చకు పోదలచుకోలేదు. ఆంధ్రదేశంలో లెజిస్లేచర్ మాట్లాడే వారి సమైక్యత సర్వసేలా విత్యం ఉండాలనేది మన యొక్క ధ్యేయంగా ఉండాలని మనవిచేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

యిందులో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. కాని చరిత్ర పరిష్కారం చేసింది, వక్ర మార్గంలో త్యాగాలు చేసామని చెప్పుకున్న వారికి అవి తిరిగి రావని గుణపాఠం నేర్పింది చరిత్ర. కాబట్టి మనకు జరిగినటువంటి అన్యాయాలను సరిదిద్దుకుని యివి పునరావృత్తం కాకుండా చూసుకోవాలి. యిప్పుడు కూడా న్యాయ ప్రకారంగా వారికి చేయకుండానే చరిత్ర చేబుతుంది. నిజంగా యీనాడు తెలంగాణా చర్చలో చాలావరకు ఎ మిగిలిన జరిగిన అన్యాయాలు గురించి ఎంతవరకు జరిగిన చరిత్ర గురించి చెప్పారు. ఎవరు చేశారు ఏ పార్టీలు చేశాయి అని అంటే కాంగ్రెసు వారి పరిపాలనలో జరిగింది. వాడు ఒప్పుకుంటున్నారు. వారు కారు అంటున్నారా, కాదనటం లేదే.... ఆనోసుండి ముఖ్యమంత్రులు వచ్చారు. అనేక ప్రయత్నాలు చేశారు. పెట్టుబడులు పెట్టలేకపోయినారు. ఎవరు వారికి వారి వారి జిల్లాలను. వారి వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని చూశారే తప్ప వెనుకబడిన ప్రాంతము సమగ్రాభివృద్ధికి వారు ఏమీ చేయలేదు. ముందు బాగా ఉన్నవి ముందు జరిగినవి. నోరు ఉన్నవాడికి ముందు. నోరులేని వాడికిలేదు. కాని యివాళ కూడా అదే విధంగా తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగితే తప్పనిసరిగా తిరుగుబాటు ఎస్తుంది. తిరుగుబాటే రాదు అనుకుంటే మిమ్మల్ని ఘెరావ్ చేస్తారు కూడాను. తెలంగాణా ప్రాంతానికి ప్రాధాన్యత యిచ్చి సీటిపారుదల స్కీములు మంజూరు చేయకపోతే అందోళన చేస్తారు. త్యాగాలు చేస్తారు. జైళ్లకు వెళ్ళుతారు. మీ చుట్టూ తిరుగుతూ మిమ్మల్ని ఘెరావ్ చేస్తారు. మిమ్మల్ని పనిచేసుకోకుండా చేస్తారు, అట్లాంటి త్యాగాలు అవసరం. అట్లాటి పోరాటాలు అవసరం. దీని కోసము రాష్ట్రాన్ని కోసుకోమంటారా? తలరాయ కోసుకోమంటారా? అటువంటి పద్ధతులు ఎదురుకోవాలి. తెలంగాణా ఉద్యోగులకు అన్యాయం జరిగింది అని చెబుతున్నారు. రాయలసీమ సమస్యలు వచ్చినప్పుడు

ఆక్కడ లక్షల ఉద్యోగాల విషయంలో అన్యాయం జరిగిందని చెబుతున్నారు. ఆవి అన్ని పరిశీలించాలి. సిక్స్‌పాయింటు ఫార్ములా ఇంప్లిమెంటు చేస్తున్నామాం అప్పటి కప్పుడు ఎసెంబ్లీలో ప్రశ్న వస్తే ఎవరైనా కంప్లయింటు చేస్తే అప్పటికప్పుడు ఏదో సమాధానం చెప్పి దాటిపోవడం కాదు — నిజంగా సిక్స్ పాయింటు ఫార్ములా ఇంప్లిమెంటేషనులో పొరపాట్లు జరిగినవి. అవి పరిశీలించవలసి ఉంది. అధికారులు ఏ స్థాయిలో ఎక్కడ పొరపాటు చేశారనేది గుర్తించి వారిని శిక్షించాలి, చంపించాలి. ఒకనాటికి సిక్స్ పాయింటు ఫార్ములా అక్కరలేకుండా చేయాలి అనేది ప్రాక్టికల్‌గా అసలు చేయాలి. కొందరు రీజినల్ కమిటీస్ కావాలి అన్నారు. లేకపోతే ఇంకా కమిటీ కావాలి అన్నారు. రీజినల్ కమిటీ ఉండగా అన్యాయం జరుగుతోంది అన్నాయిం అరికట్టాలంటే రీజినల్ కమిటీలు కాదు, ప్రత్యేక ప్రాంతీయ కమిటీలు కావాలి. వెనుకబడ్డ ప్రాంతానికి జరిగినటువంటి అన్యాయాలు అరికట్టాలంటే వీటి ఏర్పాటుకోసం పోరాటం సాగుతూ ఉందారి. వెనుకబడ్డ ప్రాంతాలకు సమైక్య గ్యారంటీ ఎలా సమర్థవంతమైన పరిష్కారం సమైక్యంగా లేకుండా ఉంటే ఎవరెవరి పార్టీలలో, సిద్ధాంతాలో వీరిపై మాకులు వీరిపో ఎమ్మార్వోలు, ఎమ్మార్వోలు వీరిని ఉంచాలనే ట్లు కట్టబెట్టుతారో అనే దుర్మార్గంతో బయట పోరాడని వస్తుంది, సమర్థవంతమైన పరిష్కారం కాని సమస్యల పరిష్కారానికి రైతులు పోరాడాలి బిక్షిత, కార్మికులు బిక్షిత, ప్రజాతంత్ర బిక్షిత రావాలి. సాధించినంతవరకు ప్రజల్ని ఉంచే పరిస్థితి వస్తుంది, లాగి వేస్తారు, తీసిపారేస్తారు. మరొక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటారు. మన లక్ష్యాలకు మన కార్యక్రమాలకు అనుగుణంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటారు. అందుకు సిద్ధపడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాము. అది రావడము. అది సరియైన మార్గము. దయచేసి నన్ను అపార్థం చేసుకోవద్దని కోరుతూ సమైక్య సమగ్ర ఆంధ్ర రాష్ట్రంలో తెలంగాణా అభివృద్ధికి, [illegible] కంకణము కట్టుకుని మనం అందరం ముందుకు పోవాలని మనవి చేయ బోయిన్న కమిటీలో పెద్దలందరూ ఉండాలని ముఖ్యమంత్రిగారు ఈ కమిటీకి అధ్యక్షులుగా ఉండాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి — శ్రీ వి. రాంభూపాల్ చౌదరి గారికి హార్టు ఎటాక్ వచ్చిందని, ఉస్మానియాకు పంపారని తెలిపింది. వారి పరిస్థితి ఎట్లాగు ఉందో చెప్పాలి.

మిస్టర్ స్పీకరు :— హాస్పిటల్‌కు పంపడం జరిగింది. చేన్ ఎరేంజ్ చేసి పంపడం జరిగింది.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— వారి కండిషను గురించి సభకు చెప్పడం మంచిది.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి (మలకపేట) :— అధ్యక్ష, ఈరోజున వెనుకబడ్డ సమస్యల గురించి మనం ఎక్కడ చర్చించుకుంటున్నాము. ఈ అఖిలాంధ్ర ప్రాంతములో ప్రత్యేకమైనటువంటి సమస్యల చెప్పడం వలన మా పార్టీ వేర్పాటువాదాన్ని

సమర్థిస్తున్నారని ఎవరైనా అనుకుంటే అది పొరపాటు అని చెబుతూ నేను ప్రారంభిస్తున్నాను. ప్రపంచములో ఎక్కడ ఎంతే ప్రజలు బ్రతకడానికి అవకాశముందో,
12.10 సోర్సెస్ వున్నాయో, అక్కడ మాత్రమే జనసాంద్రత వుంది. ఈ జనసాంద్రత ప్రపంచంలో చూస్తే, హిమాలయాలకు ఆటుపైపు వున్న వాతావరణ పరిస్థితులవల్ల, అదే విధంగా, పెద్ద పెద్ద డిసర్ట్స్ ఈ ఎట్‌మాస్‌ఫియర్ ఈ చేసి ఇబ్బందికలిసి వున్న ప్రాంతము చాలట్టి, పండించి ఎక్కువ పండించుకోవడానికి అవకాశమున్న ప్రాంతము కాబట్టి, ఇక్కడ జనసాంద్రత ఎక్కువగా వుంది. అదే విధంగా ఎక్కడయితే ఎక్కువగా ఫెర్టైల్‌గా వున్నాయో, అక్కడ జనసాంద్రత తక్కువగా వుంటుంది. రాజస్థాన్ చూస్తే ఎడారి, అక్కడ జనసాంద్రత తక్కువ. ఇక్కడ ఎంతో ఏ జిల్లాలో ఫెర్టైల్ ల్యాండ్స్ వున్నాయో, అక్కడి జిల్లాలో వున్న జనసాంద్రత తక్కువ. అందుకే ఫెర్టిలిటీ పోతూ వుంటారు. మహబూబ్‌నగర్ జిల్లా చెనుకుబడిన ప్రాంతం కాబట్టి- అంటే ప్రతిబంధకాలే అవకాశాలు లేవు కాబట్టి, అక్కడ నుండి జనం పాలమూరు ఎంప్లాయ్‌మెంట్ పేపర్‌తో మొత్తం దేశములో ఎక్కడికక్కడ వెళ్ళిపోతున్నారు. వీన్ని అర్థం చేసుకోమ్మని కోరుతున్నాను, వున్నటువంటి విషయంలో రీజనల్ ఫీలింగ్స్ ఎందుకు ఎక్సైట్ అవ్వడం సరికాదు సభ్యులు సరిగా మాట్లాడుతున్నారు. బడ్జెట్ ఎలోకేషన్ చేస్తున్నప్పుడు సరిగా ఎలోకేట్ చేస్తున్నాము, ఇంప్లిమెంటేషన్‌లో ఎక్కడికి, వాస్తవ ఆబ్జెక్టివ్ దృష్టితో చూస్తే, అన్ని అనుమానాలకు దారితీస్తున్నది. ఎనామలీస్ పాయింట్‌లో చూస్తే, తెలంగాణా రీజన్‌లో మనకున్న పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని ఎంత ఖర్చు చేసిన తక్కువ ఎంత: దీనిమీద పెట్టిన ఖర్చు ఎంత: ప్రాజెక్టులైజ్ చూస్తే, ఫైలింగ్ లేదు. వాటి ప్రతి డిమాండు, ప్రతి డిపార్టుమెంట్ చూస్తే, ఈ ప్రాంతానికి ఎలాంటి చేయడములో పక్షపాతంగా చేస్తున్నది. అంటే ఇక్కడ ఖర్చు చాలదంటేది, ఓగరా ప్రాంతాలకు డబ్బు డయివర్ట్ చేస్తున్నారని అనుమానాలు కూడా కాదు వాస్తవంగా అదే జరుగుతున్నది చెబుతున్నాను. ఉదాహరణకు శ్రీరాంసాగర్ చూస్తే, చునం సరియైన ఎలోకేషన్ చేయాలి రాని ఎక్కడ ఖర్చు చేయలేదు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ రెగ్యులేటర్‌కు రు. 3 కోట్లు ఖర్చు చేస్తున్నామని ఎన్. టి. రామారావుగారు గవర్నమెంటుకి ఇచ్చిన మొదటి రోజునే చెప్పారు. ఎలాట్ చేశామని అన్నారు. మూడు కొట్లని తిరువాత 4 కోట్లు, 6 కోట్లు అని చెప్పారు. కాని ఖర్చు ఎంత అంటే ఎ. 30 లక్షలు మాత్రమే. ఇది 1983-84లో ఖర్చు చేసింది. ఆ 30 లక్షలు రప్పు, ఆ రోజు నుండి ఈరోజు వరకు ఇప్పటివరకు ఖర్చు చేయలేదు ప్రతి ప్రాంతానికి ఎంత డబ్బు కేటాయించారు: ఎంత ఖర్చు చేశారు: ఈ విషయాన్ని పరిశీలించేందుకు ఇంకా ఎందుకు రీజనల్ ఇంబ్యాలెన్స్ చెక్ చేస్తూ వుండేది. ఏ ప్రాంతములో ఎంత ఖర్చు చేస్తున్నారు: ఎంత ఖర్చు చేయవలసి వుంది: ఏ రకంగా ఖర్చు పెట్టాలి అనేది ఆ కమిటీవారు చూసేవారు. ఇప్పుడు ఆ కమిటీని తీసివేయడంవల్ల, తెలంగాణాలో జరిగే ఖర్చును చెక్ చేసేవారు లేరు. దీన్ని ప్రభుత్వము గ్రహించాలని కోరుతున్నాను.

ఈరోజు మనకున్న ముఖ్యమైన సమస్యలు, వాటర్, విద్య, వైద్యము. వీటిలో ముందుగా నీటి సమస్య చూస్తే, ముఖ్యమంత్రిగారు ఎక్స్‌పర్ట్ కమిటీ వేస్తున్నాము. అన్ని రీజిన్స్‌కు సంబంధించి అన్ని సమస్యలను సమగ్రంగా ఆలోచించే కమిటీని వేస్తున్నాము, అందులో ఇంజినీర్స్, పొలిటీషియన్స్ అన్ని విషయాలను దృష్టిలో తీసుకొని తరువాత ఒక డెసిషన్‌కు, రావచ్చని, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును పరిశీలనచేసి, తప్పకుండా ఆచరిస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు ఈ కమిటీని కొంత మంది బాయ్‌కాట్ చేస్తామని అన్నారు. బాయ్‌కాట్ చేయడంలో అర్థమేమీ కనిపించడం లేదు. ఒకసారి మాకు అన్యాయం జరిగిందని, మాకు అన్యాయం జరిగిందని చెబుతున్నవారే ఆ కమిటీ ముందు వచ్చి మాకు అన్యాయం జరిగిందని కమిటీని కన్విన్స్ చేస్తే బాగుండేది. పొంటి కల్ మోటివేషన్‌తో ఈ విషయంలో ఆలోచన చేయుద్దు. ఇదే రకమైన టాక్టిక్స్ కాంగ్రెసువారు చేస్తున్నారు, అందుల్లోనే తెలంగాణాకు, రాయలసీమకు న్యాయం జరగ లేదని చెబుతున్నాను, అసెంబ్లీలో ఎక్స్‌పర్ట్ కమిటీ ముందు అన్ని వర్గాలవారు, వారి వారి అభిప్రాయాలను చెప్పి అన్ని సమస్యలను పరిష్కారం చేయాలని మా పార్టీ అభిప్రాయ పడుతున్నది. అసలు ఈ వాటర్ సమస్యకు మూల కారణం కేంద్ర ప్రభుత్వము. గోదావరి తీసుకుంటే ఏ రాష్ట్రానికి ఎంత నీరునో అప్పుడే ఎలాకేట్ చేశామని అంటే, ఎలాకేట్ చేసిన తరువాత ఏ ప్రాజెక్టులను క్లియర్ చేయడం లేదు ఆ ప్రభుత్వం, చాలకున్న అంశాలాన్ని దానిమీద పెట్టించి, ఇక్కడ ఎన్ని సమస్యలను సృష్టించారో అన్ని సమస్యలను మానవాళి సమాజహితంలో అంటే వారు ఎప్పుడూ ఎవరంటే చేస్తారో అదేరకంగా ఇక్కడ చేస్తున్నారు. ఎందుకంటే ఈరోజు కేంద్రంలో దాగా కెడ్డిగారి, రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంది వాళ్ళు అక్కడకు వెళ్ళి ఏంచక్ క్లియరెన్స్ తీసుకొని రాహూడదుఇప్పుడు గోదావరినది మీద ఇంచంపల్లి ప్రాజెక్టు [illegible]. అయితే ఆ ప్రాజెక్టుకు క్లియరెన్స్ రాలేదు.

(ఉప సభాపతి ఆధ్యక్షస్థానములో వున్నారు)

ఇదే నాయకులు ఒకప్పుడు దాగా అంటే అనేవాళ్ళే లేరనే స్థాయిలో, ఇక్కడ చెట్లు గుట్టలు మునిగిపోతున్నాయని, నక్కలు చచ్చిపోతాయని, అక్కడ నుంచి చెప్పిస్తూ, దీనికి అడ్డు పడుతున్నారు. దానికి ఎవరు? ఆ దాగా అంటే మీ పార్టీ కాదా? దాన్ని అతిక్రమించి పర్మిషన్ ఇవ్వాలసింది మీరు కాదా? ఎక్కడ నుండి మీరు తెచ్చారు? ఈ ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రమే బేకప్ చేయాలని అడుగుతున్నాము. ఆంధ్ర రాష్ట్రములో ఒక ప్రాజెక్టును కూడా కేంద్రము బేకప్ చేయలేదు. అయితే మిగతా రాష్ట్రాలలో బేకప్ చేశారు. అక్కడ పెద్ద పెద్ద ప్రాజెక్టులను నిర్మాణం చేసింది. అక్కడున్న సమస్యలను సాల్వ్ చేసింది. ఇక్కడున్న సమస్యలను ఎందుకు సాల్వ్ చేయలేదు. ఇక్కడి ప్రజలకు అవసరం లేదా? ఇక్కడి భూములలో వంటలు పండనియా? కాంప్లన్ చేయలేదు? ఇప్పటికైనా సరే, కాంగ్రెసు వారు మిగతావారు అందరూ కలిసి కేంద్ర వర్గాలు

త్వాన్ని, ఇచ్చంపల్లి ప్రాజెక్టును పేకప్‌చేసి, కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు క్రింద నీరు తెప్పించాలని వుంది. ఈ రకంగా వేసిన పక్షములో, కేంద్ర ప్రభుత్వాన్ని 'మేము ఇక్కడ ఈ ప్రాజెక్టును ఇవ్వము, మీరు ఫలాని దగ్గర కట్టుకోండి ఇస్తాము' అని చెప్ప మనండి. అయితే అది మాత్రం ధైర్యము లేదు. మీరు మీరు కొట్లాడుతూ వుండండి, మేము చూస్తూ వుంటాము అని చెప్పి, రెండు పెట్లం కథలాగా చేస్తున్నది. ప్రాపర్‌గా ఫలాని చోట అని ఇవ్వడమనే ఆలోచన లేదు. కేంద్ర ప్రభుత్వము.

మం॥ 12-20 దానికోసంకోట్లాడుతున్న కృష్ణా అని మాత్రమే నేను చెప్పవలసి వస్తుంది. అదే పక్షంగా ఉండగలంలో ఉన్నటువంటి ప్రజలు 4, 5 సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్నారు. రెండు రోజులకు ఒక పూట నీరు ఇస్తున్నది ఆ సందర్భంలో వారి సమస్యలను పరిష్కారం చేయాలనే దృష్టితో ఈ రాష్ట్ర ప్రభుత్వము కృష్ణా నుంచి నీరు తీసుకురావాలి అంటే, కృష్ణ నుంచి వేరేలా గోదావరి నుంచి వేరేలా అనే విషయం ఈ రోజు మీరు కాంగ్రెస్ వారు చెప్పుకోవడం లేదు. చెప్పే ధైర్యము వారికి లేదు. ఇంతకు ముందు దానిని ఆమోదించినటువంటి ధైర్యం మిస్సయింది. నైతిక హక్కువారికి ఎక్కడ ఉంది:

(ఇంటరప్షన్)

ప్రాజెక్ట్ మీరు రాసి. ప్రాజెక్టు రిపోర్టులు మీరు మనం చెప్పాం. మన సబ్జెక్ట్ చేసిన రాసి కేంద్ర ప్రభుత్వానికి పంపాం ఏం చేయాలనే ఆలోచన అది చేసి పంపించిన ప్రభుత్వానిదే అని చెప్పకి తప్పదు. వారికి ఇంత సిగరాలు ప్రజలు గురించి ఎలోచించేటటువంటి చిత్తశుద్ధి లేదని మాత్రమే నేను చెప్పవలసి వస్తుంది, కాంగ్రెస్ వారు రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా కాంగ్రెస్ వారు అసలు ఆలోచన చేయడానికి అని మాత్రమే నేను చెప్పగలుగుతాను.

(ఇంటరప్షన్)

అధ్యక్ష, తెలుగుదేశం ప్రభుత్వం రాకముందు చేతనవుతుందా కాదా: బాగారెడ్డి గారి దాగ తెలుసు. బాగారెడ్డిగారికి చేతనైతే వారి పార్టీ వరకు దెసిషన్ తీసుకునే ట్లుంటే ఒకి రకముగా వుంటుంది....

(ఇంటరప్షన్)

తెలుగుదేశం ప్రభుత్వం రాకముందు రివర్ వాటర్సు ఏవైతే ఉన్నాయో వాటన్ని టీ మాదా ఇలకు ముందే ఎలాట్ చేసారు మరి రివర్ వాటర్సు ఏ రకంగా ఆ రోజు ఇంతకు ముందు ఎలాట్ చేసినారో ఎవరు ఎలాట్ చేసినారో ఈ హవుసులో ఉన్నటువంటి వారందరికి తెలుసు కాంగ్రెస్ వారికి బాగా తెలుసు. ఎందుకంటే వారే చేసినారు కాబట్టి. మరి వారు చేసినటువంటి రివర్ వాటర్ ఎలోకేషన్సు అనుసరించాలా వద్దా: తెలుగుదేశం గవర్నమెంటు వీరిని ఇంప్లిమెంటు చేయాలా వద్దా: మీరు చేసినటు

వంటి నిర్ణయాలు ఏవైతే ఉన్నాయో వాటిని ఆచరించమంటారా వద్దంటారా ? ఈ విషయం సూటిగా అడుగుతున్నాను. ఇండైరెక్టుగా చెప్పడం కాదు. ప్రొపోకేటివ్‌గా చెప్పడం కాదు. మీరు చేసిన నిర్ణయాలు ఈ ప్రభుత్వం వారు అనుసరించాలా వద్దా ? బోఫోర్సెడ్డి పాలెం హెచ్ రెగ్యులేటర్ సుధాకరరావుగారు ఉన్నప్పుడే చేశారు. ఇప్పుడు ఎందుకు అడ్డు పెడుతున్నారు ? ఇప్పుడు దీనికి ఎందుకు క్వరీ, చేస్తున్నారు ? —(నవ్వులు)— ఎప్పుడూ నవ్వడం కోసం నేను చెప్పడంలేదు, వాస్తవాలను మాత్రమే నేను చెప్పదలచుకున్నాను. కీజియన్ లోపల ఎక్స్‌ప్లాయిటేషన్ ఎవరు చేసినా అది సరి అయినది కాదని నా ఉద్దేశం. అధ్యక్ష, ఇక విషయాలలోనికి వచ్చినట్లయితే చాల విషయాలు ఉన్నాయి. ఇరిగేషన్‌కి సంబంధించి నేను మళ్లా వస్తాను.

ఎడ్యుకేషన్‌కి సంబంధించిన విషయాలలో ఏమైనా సరే ముందు స్టాండెర్డైజని, యూనిని రెచ్చగొట్టేటటువంటి కార్యక్రమాలు మనం తీసుకోకూడదు. కాని కొన్ని మనం పెద్దు కేసుల క్రింద తీసుకుని చూసినట్లయితే చూసినట్లతే వారిని రెచ్చగొట్టడానికి కావలసినటువంటి పనులు మనం చేస్తునట్టుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మన రాష్ట్రంలో రాష్ట్ర స్థాయి యూనివర్సిటీస్ ఎన్ని వున్నాయి ? ఈ రాష్ట్రస్థాయి యూనివర్సిటీలలో ఏవి ఏ ప్రాంతాలలో వున్నాయి ? ఈ వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలో ఒక్కటి అయినా వున్నదా ? ఈరోజు మెడికల్ యూనివర్సిటీ వుంది అంటే విజయవాడలో ఉంది. పద్మావతి యూనివర్సిటీ వుంది అంటే తిరుపతిలో వుంది రూరల్ యూనివర్సిటీ ఏమో శ్రీకాకుళంలో పెడుతున్నారు. మరి తెలంగాణా ఏరియాలో ఒక రాష్ట్రస్థాయి యూనివర్సిటీని మీరు చూపించండి. తెలుగు యూనివర్సిటీ వుంది అని అంటే దాని సెంటర్సు తెలంగాణా ఏరియాలో ఒక్కటిలేదు. కాకతీయ యూనివర్సిటీ అనేది రీజినల్ యూనివర్సిటీ. అది స్టేటువైడు యూనివర్సిటీ కాదు. కాబట్టి మీరు ఈ రకమైన విచక్షణ లేకుండా చూడాలని మనవి చేస్తున్నాను. అదే రకంగా యూనివర్సిటీల యొక్క ఎక్స్‌పెండిచరు చూసినట్లయితే కోస్టల్ ఆంధ్రలో రు. 1071 లక్షలు ఖర్చుపెడితే, రాయలసీమలో రు. 539 లక్షలు ఖర్చు పెడితే తెలంగాణా ఏరియాలో రు. 173 లక్షలు మాత్రమే ఖర్చు పెడుతున్నారు. మరి దీనిని బట్టి ఇక్కడ ఉన్నటువంటి 9 జిల్లాలలో మనం ఖర్చు పెడుతున్నటువంటిది ఎంత తక్కువనో మీరు ఒకసారి ఆలోచించవలసింగా కోరుతున్నాను. అదే రకంగా ఇక్కడ ఉన్నటువంటి లోకల్ యూనివర్సిటీలో ఎక్కువ భాగము బోట్ సైడర్సు ఎస్తున్నారు. ఇక్కడ వుండే సెనేట్‌లోగాని సిండికేటీలోగాని, వైస్ ఛాన్సలర్సుగాని బయటవాళ్ళను మాత్రమే తీసుకుని వేస్తున్నారు. ఎక్కడా పనికి రానటువంటి వారిని పొలిటికల్ రిహెబిలిటేషన్ కొరకు తీసుకువస్తున్నట్టుగా వుంది. దీని వలన ఇక్కడ వున్న వారిలో విరుత్సాహము పెరుగుతోంది. ఇప్పుడు రాబోయే సెలక్షనులో కూడా కాకతీయ యూనివర్సిటీకి బయటి వారిని తీసుకువచ్చి వేయాలని చూస్తున్నారు. ఈ రకంగా రీజినల్ సెంటిమెంట్సు వస్తున్నాయని తెలిసి ఇది సమగ్రతకు సహకరించేటటువంటి విషయం కాదని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఈ

.యూరల్ యూనివర్సిటీ కనీసం ఆదిలాబాదులో పెట్టాలని నేను కోరుతున్నాను. అదే రకంగా మెడికల్ విషయంలోకి వచ్చినట్లయితే ప్రొద్దున నమరసింహారెడ్డిగారు కొన్ని పాట్లు పెప్పారు. దాని మెడికల్ ఎక్యుకేషన్‌కి సంబంధించిన విషయాలలో ఈరోజు మాము రీజియన్సులోను అంధ్ర రీజియన్‌లో 452 ఎం. బి. బి. ఎస్. సీట్లు ఉంటే 243 పి. జి. సీట్లు ఉన్నాయి. రాయలసీమలో 220 ఎం.బి.బి.ఎస్. సీట్లు వుంటే 144 పి జి. సీట్లు ఉన్నాయి. దాని తెలంగాణాలో 9 జిల్లాలలో కేవలం చంద మాత్రమే ఎం బి.ఎస్. సీట్లు ఉంటే ఈ చందలో 72 మాత్రమే పి.జి. సీట్లు ఉన్నాయి. మరి ఎగదా దాటికి పీటికి పోలిక ఎక్కడ వుంది? ఎంత వ్యత్యాసం ఉంది ఒకసారి గ్రహించ వలసిందిగా కోరుతున్నాను. ఈ వ్యత్యాసాలు లేకుండా ఒకసారి విద్యార్థులలో ఒక రకమైన సెంటిమెంట్సు కనక దెవలప్ అయినట్లయితే మేరు వాటిని ఆపలేరు. ఇంత ప్రాబ్లమ్సు ఉన్న వునాదే కదుబుకుంది పీయొక్క సర్వైవల్‌కే దెబ్బ తగులుతుందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మరి ఎలక్ట్రిసిటీ చూసినట్లయితే ఎలక్ట్రిసిటీ కిపార్టుమెంటులో రీజినర్‌గా ఇంజినీర్సులు ఎన్ని ఉన్నారు అంటే వాటిని చెప్పలకము కాదు. ఉదాహరణకు మనం ముఖ్యమైనటువంటి అగ్రికల్చరల్ పంపుసెట్లు చూసినట్లయితే ఆంధ్రా రీజియన్‌లో ఉన్న అప్లికేషన్సులో 38.5 పెర్సంటు మనం పంపు సెట్సు ఇస్తున్నాము టార్గెట్సు అవి. రాయలసీమలో 51.08 పెర్సంటు మనం ఇస్తున్నాము. దాని తెలంగాణా వరకు చిచ్చినట్లయితే ఇక్కడ కేవలం 24.4 పర్సంటు మాత్రము ఇస్తున్నాము. అంటే మొత్తం స్టేటులో 2 లక్షల 43 వేల పంపుసెట్లకు అప్లికేషన్సు పెట్టి ఉంటే 75 వేలు మాత్రమే మనం ఇస్తున్నాము. ఈ 75 వేలలో అంటే 31 పర్సంటు. దాని వరంగల్లు జిల్లాలో 52 వేలు పంపుసెట్లకు అప్లికేషన్సు పెట్టుకున్నారు. కేవలం ఏరంగల్లు జిల్లాలో. వాళ్లకి ఇచ్చినటువంటి టార్గెట్ 5,500 మాత్రమే. అంటే కేవలం 10 పర్సంటు మాత్రమే ఇస్తున్నారు. ఈ రకమైనటువంటి ఇంబాలెన్సెస్ ఎందుకు జరుగుతున్నాయి? ఈరోజు ఎలక్ట్రిసిటీ జనరేషన్ కనుక చూసినట్లయితే ఎక్కువైతే జనరేషన్ ఉంటో అక్కడే ఈరోజు లో వోల్టేజి వుంది. జనరేషన్ ఉన్నటువంటి రాముగుండం దానికి ప్రక్కన ఖమ్మం, వరంగల్లు, ఆదిలాబాదు, నిజామాబాదు కరీంనగరు జిల్లాలో లో వోల్టేజి ట్రాన్సు ఫార్మర్లు కాలిపోవడం గత 3, 4 సంవత్సరాలుగా మేము రిగ్యులర్‌గా చెబుతున్నాము. దానిని వెంటనే రెక్టిపై చేయాలని.

రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్‌లలోను మున్సిపాలిటీ నగరములోను యింత మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులను) యింతవరకు మార్చి చేయనందులకు విరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 98,97,57,000/- for Urban Development by. Rs. 100/-

హైదరాబాద్‌లోని మున్సిపల్ కార్పొరేషన్‌కు సరి అయిన నిధులను కేటాయించ నందులకు ప్రజలు ఆందోళన చెందుటవలన విరసనలు తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

హైదరాబాద్‌లోని పాత పట్టణం అభివృద్ధినందస్థ అయిన ఖిల్ ఖిత్‌బ్ షా అభివృద్ధి పంస్థకు సాలీనా 10 కోట్ల రూపాయలు నిధులను ఇవ్వనందులకు విరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ సంస్థకు సాధారణ 100 కోట్లు ఆదనముగా నిధులను ఇవ్వనందులకు మేము నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములో తాళ్లగడ్డలో కమ్యూనిటీ ప్లే గ్రౌండ్‌ను స్టేడియంగా మంతనరకు పనిని ప్రారంభించనందులకు నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్ మెట్రోపాలిటన్ జిల్లాలకు కలిపే రహదారులలో ఇన్నర్ రింగు రోడ్డును అవుటర్ రింగు రోడ్డు పనిని 10 సంవత్సరముల నుండి ప్రారంభించినప్పటి నుండి మంతనరకు పూర్తి చేయనందులకు నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములో దత్తాత్రేయ కాలనీలో (ఓవర్ హెడ్ ట్యాంకు) వాటర్ ట్యాంకు పనిని 5 సంవత్సరములు అవుతున్నప్పటికి మంతనరకు పూర్తి చేయనందులకు నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs 100/-

హైదరాబాద్‌లోని ఎమ్. సి. హెచ్. లోని యు. సి. డి. ద్వారా బాలవాడీ టీచర్లు సాంఘిక సాంక్షేమము ద్వారా నడిచే వృత్తి టీచర్లును 25 సంవత్సరముల నుండి పనిని చేస్తున్నప్పటికీ వారిని పర్మినెంటు చేయనందులకు మేము నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములోని హకీం పేటలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని యున్న పూ ఆక్రమణ దారులను మంతనరకు తొలగించనందుకు మేము నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలో వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్) సరిగ పని చేయనందున నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs, 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని కార్వాన్ నుండి లంగర్‌హౌజ్‌కు మధ్యగల మెుగల్‌కనాల వద్దగల రోడ్డులో మొత్తం వర్షపునీరు నిల్చుండుట వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుట వలన విరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని గంగబౌలి నుండి మల్లెమెట్ వటరాజ్‌నగర్ రోడ్డులో వీధి దీపములు వేయనందుకు విరసన తెల్పుచున్నాము

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

చార్మినార్ నియోజక వర్గంలోని పురానపూల్ వద్ద గల ఎన్.యు. నగర్ హరిజన బస్తీయందు నిర్మించుచున్న హుడా వారి భవనములు సకాలములో పని పూర్తి కానందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని టోలి మిజీద్ నుండి మూసీనది గల నాలను ఆధునీకరించనందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములో చారిత్రాత్మక గోల్కొండ కోటలో అక్రమముగా భూఆక్రమణ దారులు ఆక్రమించుకొని అక్రమముగా ఇండ్లు కట్టుకొనేదానిని యింతవరకు అపవండులకు విరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని జియాగూడ మున్సిపల్ పార్క్‌ని అభివృద్ధి పరచ వండులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని మెహదిపట్నం నుండి కార్వాన్‌కి గల రోడ్డును ఇంతవరకు మెుల్ల పనిని పూర్తి చేయనందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని జియాగూడ ప్రాంతము నుండి మూసీనదికి గల కాల్వను డ్రైన్ కాల్వగా నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని కల్వంపుర మరియు షెర్పిమన్ పార్క్‌లను పున ర్నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs. 98,,79,57,000/- for Urban Development by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని పురానాపూల్ నుండి కార్వాన్ గల మెయిన్‌రోడ్డు పునర్నిర్మించనందులకు నిరసన తెలియజేయుచున్నాను.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని అప్పర్ టూల్‌పేట్ నుండి మంగల్‌హాట్‌కు గల రోడ్డును నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 98,79,57, 000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని మొగల్‌కనాలా బ్రిడ్జిని నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని టోలిచౌకి వద్ద వంతెన నిర్మించనందులకు నిరసన తెలియజేయుచున్నాను.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములోని జెబాభాగి ప్యాలెస్‌లో అక్రమముగా ఇండ్లుకట్టు చున్నవారికి యింతవరకు నిలుపనందులకు, కట్టినవాటిని ఎమ్. సి. హెచ్. వారు కూల గొట్ట నందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని దత్తాత్రేయ కాలనీ చంద్రభవన్ హోటల్ నుండి మల్లపెల్లా వరకు వర్షపు నీటికొరకై పెద్ద నాలాను పనిని యింతవరకు ప్రారంభించ వందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79.57,000/- for Urban Development by. Rs. 100/

కార్వాన్ నియోజక వర్గములోని ఆంధ్ర ఫ్లోర్ నుండి ఇందిరానగర్ కాఛర్‌బాగ్ వరకు పెద్దనాలాను ఎంతవరకు పనిని ప్రారంభించలందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57.00౧/- for Urban Development by. Rs. 100/-

హైదరాబాదుకు కృష్ణానదిలోని నాగార్జునసాగర్ నుండి త్రాగేనీరును అందించటా నికి ఎంతవరకు పనిని ప్రారంభించనందులకు మేము నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాను నియోజక వర్గములోని 9వ వార్డులో గోల్కొండ, లంగర్‌హౌజ్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనికిను ద్వారా ఉన్ని బస్తీలలో డ్రైనేజ్ లైను యింత వరకు పూర్తి చేయ నందులకు మేము నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79.57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని 13వ వార్డులో బిలాల్‌నగర్, గంగానగర్, గంగాబౌలి, దాండీవాడి, లక్ష్మినగర్, కార్వాన్ కేశవస్వామినగర్, ఎమ్.సి.హెచ్. కాలనీ జియాగూడలో డ్రైనేజ్ లైను యింతవరకు పూర్తి చేయనందులకు మేము నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములోని సబ్‌జీమండిని ఎమ్.సి.హెచ్. ద్వారా ఆనునిక ముగా ఏర్పాటు చేయనందులకు నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములోని జియాగూడలోని పెద్దనాలాను మూసీనది వరకు పనిని యింతవరకు ప్రారంభించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములోని పుల్లారెడ్డి జూనియర్ కాలేజ్ నుండి మూసీనది వరకు పెద్దనాలాను పనిని యింతవరకు ప్రారంభించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by Rs. 100/-

ఆసిఫ్‌నగర్ నియోజక వర్గంలోని కట్టెలమండి నాంపల్లి దగ్గర ప్రాంతములో హరిజనుల కొరకు పక్కా ఇళ్ళు కట్టనందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by Rs. 100/-

ముసీరాబాదు నియోజక వర్గంలోని రాంనగర్ నుండి విద్యానగర్‌గల లోలెవల్ (లోలెవల్) బ్రిడ్జిని హైలెవెల్‌గ నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని జియాగూడ మోకల మండిని ఆధునికరించ నందులకు నిరసన తెలియజేయుచున్నాను.

597, Sri Desini China Mallaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

హైద్రాబాద్ శ్రీ వెంకటేశ్వరా హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీకి అర్బన్ సీలింగ్ పర్మిషన్ ఇవ్వకుండ చేయడం వలన క్లియరున్న పేదవారు గృహ నిర్మాణం చేయకుండా ఆపివేయటానికి ఉపయోగపడే చర్యకు నిరసనగా.

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

మంచినీటి కొరతలను నివారించ నందులకు నిరసనగా.

599. Sri Puthumbaka Venkatapathi :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 98,79,57,000/- for Urban Development by. Rs. 100/-

నర్సాపూర్ మున్సిపాలిటీలో మంచినీటి నష్టము పథకం అభివృద్ధి పరచి, వినియోగంలోకి తెచ్చుటకు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

RURAL DEVELOPMENT

DEMAND No. XXXVI Rs. 408,73,19,000/-

600. Sri N. Raghava Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

మండలాలేర్పరచి వాటికి అవసరమైన ఆర్థిక పనులు కలుగజేయవి దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

నల్లగొండ జిల్లా డి.ఆర్.డి.ఏ. ఆఫీసువారు చెట్లపేర ఇతర విధాల చాలా డబ్బు దుర్వినియోగ పర్చినా విచారించకుండా ఆఫీసు అవినీతి నిలయంగా ఉన్నా ఏళ్లకొలది అవటి అధికార్లను మార్చనిదానికి నిరసనగా.

604. Sri A. Dharma Rao : | Sir, I beg to move :

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/

Failure to provide employment to the Rural unemployed.

605. Sri N. Indrasena Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

గవపవరం కో ఆపరేటివ్ బ్యాంకులో స్థానిక సర్పంచ్ అక్రమంగా డబ్బు తీసుకున్నా ఏ రకమైనటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

వేములవాడ మండలము కోడిమందు గ్రామములో గ్రామీణ క్రాంతి పథకము జరిగిన అక్రమాలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

స్కూల్ పిల్లల యూనిఫామ్ కొన్నటువంటి బట్టల విషయంలో హైయ్యర్ కోటేషన్స్ ఉన్నవారికే డబ్బు చెల్లించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

వలిగొండ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీమతి పి. విజయ 28-3-1988న అధ్యక్ష పదవిని కోల్పోయింది. కాని సంబంధిత మంత్రిగారు వేటి ఇవ్వడంవల్ల పదవిలో కొనసాగుతుంది. ఇది అప్రజాస్వామ్యం. నిరసనగా.

611. Sri R. Srinivas Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

కొల్చారం మండలం వినిగండ్ల గ్రామములో ప్రభుత్వము నిర్మించిన బలహీన వర్గాల కాలని నిర్మాణములో అవకతవకలు జరిగి నివాసయోగ్యము లేకుండ నిరుప

యోగంగా కాలని పడి ఉన్నందున విచారణ జరిపి బాధ్యులైన వారిని శిక్షించి, కాలనీలో నివసించుటకు అనువుగ పునర్నిర్మాణము చేయుటలో విధల మైనందుకు నిరసనగా.

612. Sri N. Indrasena Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

గ్రామీణ క్రాంతి పథకం నిధులు దుర్వినియోగానికి నిరసనగా.

613. Sri A. Narendra :— Sir, I beg to move :—

To reduce the allotment of Rs. 408,73,19,000/- fo Rura Development by. Rs. 100/1

మండలాలు ఏర్పాటైనా, మండలాలలో పనరులకు సరైన నిధులు కేటాయించ వందువలన.

614. Dr. R. Ravindra Nath Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

అలంపూర్ నియోజక వర్గములో గిసి వర్స్ ఇన్‌వెక్షన్ ఉన్న గ్రామాలలో మంచినీటి స్కీములు ఏర్పాటు చేయకపోవడమువల్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

అలంపూర్ టౌన్‌కు కాంప్రెహెన్సివ్ వాటర్ స్కీము పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 408, 73,19,000/- for Rural Development by. Rs. 100/-

మనోపాడు మండలములోని ఉండవెల్లి, కంఠపాడు, చిన్న అమురాలపాడు బుద్దిపాడు గ్రామాలను అలంపూరు మండలములో కలపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rura Development by. Rs. 100/-

అలంపూర్ మండలములోని సుల్తానాపూర్, ర్యాలంపాడు, జిల్లెలపాడు గ్రామాలను నందికొట్కూరు మండలములో చేర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

అయిజ మండలములోని వెంకటాపూర్, యాపదిన్నె, గుడిదొడ్డి, కిష్టాపూర్, కుర్వపల్లి గ్రామాలను శాంతినగరము మండలములో చేర్చనందుకు నిరసనగా.

619. Sri Baddam Bal Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 408,73.19,000/- for Rural Development by. Rs. 100/-

రాష్ట్రములోని అన్ని గ్రామాలకు రక్షిత మంచినీటిని పథకము ద్వారా త్రాగేనీరు అందించనందులకు నిరసన తెల్పుతున్నాము.

620. Sri Derini China Mallaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

జిల్లాలో మండల ప్రజాపరిషత్ కు కనుగుణమైన గ్రామాలను మార్చి చేర్చి పరిపాలనా సౌలభ్యము చేయుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

మొగిలిపాలెం గ్రామం చిగురు మామిడి మండలం 5 కిలోమీటర్ల దూరముండగా 25 కిలో మీటర్ల దూరమున్న తిమ్మాపురం మండలంలో కలిపినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 408,73, 9,000/- for Rural Development by. Rs. 100/-

ఇందుర్తి నియోజక వర్గములోని అనేక గ్రామాలకు రోడ్ల సౌకర్యము, రోడ్లుపుండి కల్వర్టులు నిర్మించలేనందుకు, వాగులపై, వంతెనల నిర్మాణము చేపట్టలేనందుకు కనీసం 3000 జనాభావున్న గ్రామాలకైనా, రూరల్ వాటర్ సప్లయి స్కీములు నిర్మించ లేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 408,73, 9,000/- for Rural Development by. Rs. 100/-

2½ గ్రేడ్ మున్సిపాల్టీలను మేజర్ పంచాయితీలను, ఈరోజు చేసే ఆలోచన వున్నందులకు నిరసనగా.

624. Sri Bodepudi Venkateswara Rao :— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs, 100/-

కృష్ణాజిల్లా ఎర్రుపాలెం మండలంలోని ఎర్రుపాలెం-చీమలపాడు రోడ్డు గుంటలు పడి ఛిద్రమైనందున వెంటనే మరమ్మత్తులకు శాంక్షన్ చేసి, యింతవరకు మరమ్మత్తులు చేపట్టనందునా, మరియు పోనకల్ మండలం రావినూతల లక్ష్మీపురం రోడ్డుకు నిధులు మంజూరై, మెటల్ రోడ్డు వేయనందుకు నిరసనగా.

625. Sri Putumbaka Venkatapathi :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 408,73,19,000/- for Rural Development by. Rs. 100/-

గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలంలో రేగులగడ్డ పంచాయితీని మేర్పాటు చేయనందుకు, చుప్పాళ్ల మండలంలోని చాగంటివారి పాలెంను ప్రత్యేక పంచాయితీగా మేర్పాటు చేయనందుకు, నత్తెనపల్లి మండలంలోని గరిసువాడ ప్రత్యేక పంచాయితీని మేర్పాటు చేయనందుకు నిరసనగా.

Mr. Speaker :— Cut motions are moved The House is adjourned till 4-00 P. M. for further disbcussions.

(The House ther adjourned at 1 47 P. M. till 4-00 P. M. in the eve ning).

సభ సాయంకాలము 4.00 గంటలకు తిరిగి సమావేశమైనది.

(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

స్వల్పకాలిక చర్చ :

తెలంగాణా ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులు, మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు గురించి.

శ్రీ ఎ. మహిపాల్‌రెడ్డి:— అధ్యక్ష, ఈ రోజు ప్రత్యేకించి ఆంధ్ర రాష్ట్రములో మొదటి నుండి వెనుకబడిన ప్రాంతం అయిన తెలంగాణ సమస్యల గురించి తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడుకోవడం జరుగుతున్నది. దాని గురించి మాట్లాడే ముందు రెండు ప్రాంతాలు కలసి భాషా ప్రయుక్త రాష్ట్రముగా ఏర్పడడానికి సంబంధించిన పుట్టు పూర్వోత్తరాల గురించి చర్చించడం అవసరమని భావిస్తున్నాను. సమరసింహారెడ్డిగారు యీ విషయములో కొంతవరకు విపులంగానే చెప్పారు. ప్రప్రథముగా మన దేశములో భాషా ప్రాతిపదికి మీద భాషా సంయుక్త రాష్ట్రాలు కావాలనే దానికి సంబంధించిన ప్రతిపాదన అప్పటి ప్రధాన మంత్రి 1953 డిశంబరు 22 నాడు పార్లమెంటులో ఎనౌన్స్ చేయడం జరిగింది. ఈ దేశములో వున్నటువంటి రాష్ట్రాలను రీఆర్గనైజేషను చేయడం చాలా అవసరం గాబట్టి ఒక కమీషనును వేస్తాము, ఆ కమీషను రికమండేషన్సు ద్వారా తగినటువంటి చర్య తీసుకుంటామని ఆ రోజు చెప్పడం జరిగింది. దానికనుగుణంగానే హోం ఎఫేర్స్ మినిస్ట్రీ-631/23/19/53 డేటెడ్ 29 డిశంబరు, 1953 రోజున ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా సయ్యద్ ఫజలాలి కమీషనును ఏర్పాటు చేయడం జరిగింది, ఆవాడు ఒరిస్సా గవర్నరుగా వున్న సయ్యద్ ఫజలాలిగారి అధ్యక్షతన హృదయనాథ్ కుంజ్, The then Mtember of the Council of states Sri Madhav Paniker, who is ambassador of Egypt సభ్యుడుగా సభ్యులుగా యీ కమీషనును ఏర్పాటు

చేయడం జరిగింది. ఈ కమీషను దేశములోని వివిధ ప్రాంతాలను పర్యటించినట్లుగానే హైదరాబాదు నగరాన్ని సందర్శించి అప్పుడున్న అనేక రాజకీయ పార్టీల అనేక సంస్థల సాంస్కృతిక సంస్థల యొక్క అభిప్రాయాలను సేకరించి ఒక డీటేల్డు రిపోర్టును గవర్నమెంటు ఆఫ్ యిండియాకు యివ్వడం జరిగింది. ఆ రిపోర్టులో, హైదరాబాదు నగరానికి ప్రత్యేక సంస్కృతి వుంది. యిక్కడ వున్నటువంటి మూడు భాషల ప్రజలు చాలా కలసిమెలసి వుంటున్నారు, యీ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా హైదరాబాదు స్టేటుగా పెట్టాలని వారు రికమండు చేయడం జరిగింది, హైదరాబాదు రాష్ట్రంలో ఆనాడున్నటువంటి ప్రజానీకము - మహారాష్ట్రులు, కన్నడీలు గాని తెలుగువారు గాని ఉర్దూ మాట్లాడేవారుగాని అందరూ కలసిమెలసి వున్నటువంటి సంఘటనను మనం చూశాం. ఎందుకంటే, యీ కలసిమెలసి వుండడం అనే సంస్కారం ఆనాడు హైదరాబాదు ప్రజానీకానికి-అప్పుడు ఎప్పుడో వచ్చింది గాదు-దక్షిణ భారత దేశములో బహమనీ సుల్తాన్లు పరిపాలించే కాలము నుండి యీ ప్రాంతాలు అన్ని కలసి ఒకే రాజ్యం క్రింద వున్నవి గాబట్టి వారందరు అన్యోన్యముగా వుండడం జరిగింది. అయినప్పటికీ ఆనాటి కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా భాషాప్రయుక్త రాష్ట్రాలు కావాలి, ఒకే భాష మాట్లాడే ప్రజలు రెండు చోట్ల వుండే బదులు ఒక పెద్ద రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే, ఆ సంయుక్త రాష్ట్రములో నీటిపారుదల విషయములో గాని యితరత్ర గొడవలు లేకుండా అభివృద్ధి అయ్యే అవకాశం వుందనే భావముతో ఆంధ్రప్రదేశ్-ను-విశాలాంధ్రగా-ఏర్పాటు చేసే నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయానికంటే ముందు ఆనాటి హైదరాబాదు ప్రజానీకము ఆనాటి హైదరాబాదు నాయకులు, ఆనాటి హైదరాబాదులో వున్నటువంటి వివిధ సంస్థలు తీవ్ర వ్యతిరేకతను తెలియజేశాయి. అయినప్పటికీ దానికి ఒక సొల్యూషన్ చేయాలి, వెనుకబడిన ప్రాంతాన్ని బాగా అభివృద్ధి అయిన ప్రాంతముతో కలిపేప్పుడు కొన్ని కండిషన్సు వుండాలని, తెలంగాణ యింటరెస్టును ప్రొటెక్ట్ చేయడానికి పేట్ గార్డును ఏర్పాటు చేసి దీనిని ఒకే రాష్ట్రముగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను అప్పుడు హోం మినిష్టరుగావున్న గోవింద వల్లభ్‌పంత్‌గారు యిక్కడి నాయకులకు అటు ఆంధ్ర రాష్ట్ర నాయకులకు తెలియ

పేజీ 4.00 జేయడం జరిగింది. తద్వారా తెలంగాణా పేపర్‌గార్డు క్రింద రూపొందించినటువంటి ఒక ఒడంబడికమీద తెలంగాణా పెద్దలు, ఆనాటి హైదరాబాద్ స్టేట్ పెద్దలు, ఆంధ్ర స్టేట్ పెద్దలు సంతకాలు చేయడం జరిగింది. ముఖ్యంగా ఆనాడు ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, ఉప ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి శ్రీ పీలం వంజీవరెడ్డిగారు, ఆనాటి మంత్రివర్గంలో ఉన్నటువంటి శ్రీ గౌతులచ్చన్నగారు, ఆంధ్ర పి. సి. సి. అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ఆంధ్ర వైపున సంతకాలు చేయడం జరిగింది. తెలంగాణాకు వచ్చేప్పటికి ఆనాటి హైదరాబాద్ స్టేట్ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు, వారి మంత్రివర్గంలో ఉన్నటువంటి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, డాక్టరు చెన్నారెడ్డిగారు, ఆనాటి పి. సి. సి. అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావుగారు తెలంగాణా వైపున

సంతకాలు చేయడం జరిగింది. కొన్ని ప్రత్యేకమైన షరతులతో 1956 నవంబరు ఒకటవ తేదీన శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు నిజామాబాద్ వచ్చిన సందర్భంలో ఆంధ్రరాష్ట్రీ అవతరణను ప్రపథంగా నిజామాబాద్‌లో ఎనౌన్సు చేయడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రీ అవతరణ తరువాత 1969 వరకు బాలా సామరస్యంగా రోజులు గడచి పోయాయి. ముఖ్యంగా 1969 జనవరి మాసం నుండి ఎప్పుడైతే తెలంగాణా ప్రజలను అపోహలు మొదలయ్యాయో - రాజకీయంగా, ఆర్థికంగా, ఇతరత్రా తెలంగాణా ప్రజలు చిన్న చూపు చూడబడుతున్నారని వచ్చిందో అప్పుడు ఇక్కడ ఉన్నటువంటి యవతరంలో, ఉద్యోగులలో తీవ్ర నిరసన వ్యక్తం కావడం జరిగింది. ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ఏ ఒక్క నాయకులు రాజకీయ ప్రయోజనం కోసం చేసారని ఎవరైనా అంటే నేను దానితో అంగీకరించను. ఇది వాస్తవం కాదు. ఆనాడు ఉన్న యువతరంలో రగిలినటువంటి అసంతృప్తి కారణంగా మాత్రమే ఆనాడు ఆ ఉద్యమం రావడం జరిగింది కాని ఏ ఒక్కరి ప్రయోజనాలకు కాదు. అయితే ఉద్యమ ఫలితాలు ఎవరైనా రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా మలచుకున్నారేమో కాని ఉద్యమం ప్రారంభించింది నాయకులు కాదని మనవి చేస్తున్నాను. మౌలికమైన సమస్య ఏమిటిః 1969లో తెలంగాణాలో ఎందుకు ఇంత పెద్ద అసంతృప్తి రావడానికి కారణం అయిందని ఆలోచిస్తే తెలంగాణా ప్రజలకు నైజాం రాజు క్రింద ఉన్నప్పుడు కూడా యాజిటేషను చేయడం తప్పులేదని మనవి చేస్తున్నాను. 1952కు పూర్వం ముల్కీ నిబంధనల కోసం నైజాం రాజు మీద తీవ్ర ఒత్తిడి తీసుకొని రావడం జరిగింది. ఉత్తర ప్రదేశ్ నుంచి ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పిస్తున్నారు, నిజాం నవాబు వారికి పెద్దపెద్ద ఉద్యోగాలు ఇస్తున్నారు, స్థానికులను నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నదనే పెంటిమెంటు మీద ఆనాడు నిజాంనవాబు మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకొని రావడం జరిగిందని మనవి చేస్తున్నాను, ముల్కీ రూల్సు ఇంప్లిమెంటేషను కోసం ఆనాడు ఉద్యమం చేసిన తరువాత హైదరాబాద్ సివిల్ సర్వీస్ రెగ్యులేషన్సు ఆఫ్ 1919ను ప్రాబేట్‌చేస్తూ ఇంకా సవరణలు ఇచ్చి పకడ్బందీగా ముల్కీ రూల్సు అమలు చేయడానికి నిజాం నవాబుగారు ఆ రోజున ఒప్పుకున్న సంగతి నేను మనవి చేస్తున్నాను. ప్రత్యేకించి 1328, 1354 ఫసలీల మధ్యన ఈ ముల్కీ గురించి ప్రజలలో అసంతృప్తి బాగా ప్రబలిందనే సంగతి నేను గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ ముల్కీ రూల్సు ఫారం చేసిన రోజున నైన్త్ ఖుర్దాద్ 1354 ఫసలీనాడునుంచి ఇంప్లిమెంటు అవుతున్న ముల్కీ రూల్సులో అత్యంత కీలంమైనది, అత్యంత ప్రాధాన్యమైనది రూల్ 3 అని మనవి చేస్తున్నాను. The Public Employment Act of 1957 and Andhra Pradeseh Public Employment Rule of 1957... రూల్ 3లో ఏమి అంటున్నారంటే 15 సంవత్సరాలు తెలంగాణాలో నివాసం కలిగిలేకపోతే ప్రభుత్వోద్యోగాలకు అర్హుడు కాదనే నిబంధనను ఆ ముల్కీలో చేర్చడం జరిగింది. తెలంగాణా యాజిటేషను ఎప్పుడైతే ప్రారంభమైందో అప్పుడు మొట్టమొదటగా విద్యార్థులు తెలంగాణాకు ఇచ్చినటువంటి

సేదగాడ్డు ఇంప్లిమెంటు చేయాలని, ఈ మూర్కి నిబంధనలను అమలు చేయాలని కోర వం ఇరిగినుని మనవి చేస్తున్నాను. ఎప్పుడూ ప్రత్యేక రాష్ట్రం రావాలనే నినాదంతో ఈ ఉద్యమం మొదలు కాలేదని రుజువ్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మిలిస్టులాస్తే 1969-69 సం.ల్లారా మన్నిలాంలో పెద్దమనుషుల ఒప్పందాలను ఉల్లంఘించినందుకా అట్లాగా తాము తెలంగాణా ప్రజలారా ప్రజలందని మనవి చేస్తున్నాను. 1956లో ఎరిగినయినుంటి మన్న వరకు తెలంగాణా ఇన్నుమిందిటి ఉద్యోగుల సంఖ్య ఎంత ఎంత మిగతాకేరకు లక్ష తెలంగాణా బిడ్డలకు ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వడం వల్లనే మిందిన పెట్టుకు ఎరిగింది. 1961 జన్మేస్సు గణంలో ఒక్క మిల్లు ఉండే ఎంది, మరి కర్మాగారం ఎంది, ఈ రాష్ట్రంలో తెలంగాణా ఎంతమంది ఎంత శాతాన్లో ఉన్నారో చెప్పమని చేప్పకోమనట్లు ఆ రోజుల్లో ఎంతో ఎంత ఎంది ఎరిగింది. ఎక్కడెంది కిరోసిన్ ఆయిల్ ఉపయోగ్ మన్నుల్ ఎంతమంది కాంట్రాక్టర్లు ఎంతమంది ఉన్నారో ఇవన్నీ లెక్కలు తీయడంలో ఈ మిగుల్ బిల్లు లేక్కలనికి నిమిషాలు పట్టింది. కాని తెలంగాణా ఎంత ఎరగ చేస్తున్నదో ఇవ్వడానికి రు. 37 కోట్లు లెక్కకుంటాయి. ఎరాలు ఎన్నయినా ఎది తెలంగాణా కోసరం రుపాయి రు. 1-00 కోట్లు వై మిగులు బడ్జెట్ ఇవ్వడానికి ఎర్పాటయింది. కాని తెలంగాణాలో ఖర్చు చేస్తానని తీర్మానాలు ఎన్నికి పెట్టడానికి నిరాకరించడం జరిగింది. ఈ ఎరిచేస్తూనే తమ మిగతా మొత్తాన్ని ఆదాయం ఎంతమాత్రమైనా ఎర్చు చేయడానికి ఎర్పాటు చేయడం జరిగింది. ఇలా ఎరిగిన రు.37 కోట్లు వైచిలుకు రు.20 కోట్లు ఇవ్వాలని తెలంగాణా ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఒక సలహా ఇవ్వడం జరిగింది. ఎక్సిస్ ఫార్ములా కమిషను యొక్క రిపోర్టును ఒప్పుకుని దాని ప్రకారంగా కొన్ని ప్రదానాంశానికి నిధులు 10, 50 కోట్ల రూపాయలు అయినా ఖర్చు చేయగలగాలని కేంద్ర మంత్రివాలికి సలహా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నేను ఒక విషయం కూడా మనవిచేస్తాను. మిగులు నిధులు ఆ రోజులలో సుమారు రు. 20 కోట్లు ఉన్నాయని అంటే ఆనాటి ప్రభుత్వాని చిత్తశుద్ధి లేకుండా తెలంగాణా అభివృద్ధికి ఏమాత్రం ఇంపార్టెన్స్ లేకుండా ఆ రు 200 కోట్లు తెలంగాణాలో ఎచ్చినట్లుంది ఎచ్చును తెలంగాణా ప్రజల మీద ఖర్చు చేయకుండా తీసుకొని పోవడం తెలంగాణా ప్రజలు దురదృష్టంగా భావిస్తున్నాను. ఏమైనప్పటికీ ఈ నిధులన్నీ తరువాత వాళ్ళు ఖర్చు పెడతామని అప్పటికప్పుడు ముఖ్యమంత్రిగారు ప్లోర్ పేడర్సును, ఆపోజిషన్ పేడర్సువందరికీ పిలిచి ఒక ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ ఒప్పందం మీ వంతరాలు చేసినవారో ఇప్పుడు అసెంబ్లీలో కూర్చుని ఉన్న శ్రీ సి.హా. వాజేశ్వర్ రావుగారు కూడా ఉన్నారు. ఆ ఒప్పందం ప్రకారం తెలంగాణా ప్రాంతానికి జరిగిన అన్యాయాలు తెలంగాణా మిద్దాం ఎమెంబర్లతో ఎద్దేవా ప్రాంతంగా తెలంగాణా ప్రజలు జరిగినయ్ అంటి ఎన్నాయాలు - వీటన్నింటినీ సరిచేస్తామని ఆనాటి ముఖ్యమంత్

గారు అఖిలపక్ష నాయకుల సమావేశంలో హోమ్ ఇవ్వడం జరిగింది. ఆ హోమ్ మేరకే కొంతమంది ఉద్యోగులను ఆ తరువాత కాలంలో ఇక్కడ నుంచి ఆంధ్ర ప్రాంతానికి బదిలీ చేయడం జరిగింది. దాంతో ఆందోళనాపూరితమైనటువంటి వాతావరణం ఏర్పడింది. ఇక్కడి నుంచి బదిలీ చేయబడిన 22 మంది ఉపాధ్యాయులు ఉన్నతన్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఉన్నారు, ఈ ఆర్డరు చెల్లదు, ఈ ఆర్డరు ప్రకారంగా మమ్మల్ను తొలగించి మా డిప్లొమాను పరిగణనలోకి తీసుకోవడం లేదని వారు హైకోర్టును మరో ఉన్నతన్యాయస్థానాన్ని హైకోర్టులో వారికి అనుకూలంగా తీర్పు రావడం జరిగింది. ఈ తరువాత సుప్రీంకోర్టుకి అపీల్ చేసుకున్నా కరు
1.20 వారి ప్రయత్నం కోర్టులో రావడం జరిగింది, ఎందుకంటే సుప్రీంకోర్టుకు వెళ్ళడం ఆ తరువాత సుప్రీంకోర్టును గుర్తుపెట్టి ఆర్డరు రాబట్టి చేయడం జరిగింది. ఈ విధంగా చాలా విస్తృతంగా పరిశీలించినప్పటికీ తెలంగాణా ప్రజలలో సుప్రీంకోర్టు తీర్పు ఎంతో ఆవేదనను ఆందోళనను గురి చేసింది, ఈ తీర్పు ప్రకారం ఎన్నటికీ పెద్ద మను ష్యులు చెప్పినటువంటి ఒప్పందం ఈ ప్రభుత్వాలు తెలంగాణా ప్రజలకు సేఫ్ గార్డు విషయంలో ప్రభుత్వ అధికార, ఎమినిస్ట్రేటివ్ పరమైనటువంటి మార్పు కోసము ఈ తీర్పుతో మొదలు అయినది. ఈ తీర్పు చివర సంవత్సరంలో 1970 - 71 సంవత్సరములో తెలంగాణాలో పరిస్థితులు ఎగసిపడి, పరిస్థితులలో తెలంగాణా ప్రాంతము పెద్దమిత్తున తెలుగుదనము జరిగి ది మన్నికలు లేని కొత్త చూపు ఏర్పరిచింది దేశంలో గొప్ప గొప్ప నాయకులు వారాంతంది చిన్న రాష్ట్రంగా ఉండే దగుంటుందనే సత్యాన్ని చాలా చోట్ల చెప్పుకున్నారు. మాహా ప్రయుక్తి రాష్ట్రాలని భాషా ప్రాతిపదికగా రాష్ట్రాలుగా చేయండి, చిన్న రాష్ట్రాలనేది భారతీయ ఐక్యతకు, సమగ్రతకు ఎమీ నష్టము ఉండ పని ఆ నాయకులు చెప్పడం జరిగింది. కాంగ్రెసు ప్రముఖ నాయకులు హనుమంతప్ప గారు ఫ్లానింగ్ మీద వారు అన్న మాటలు ఎక్కడ ఏన్నపెంచుకుంటున్నాను.

The demand for separate State slowly gained support of some senior Congressmen of other States, For instance, Shri K Hanumanthi Rao who was also Chairman of the Administrative Reforms Commission, supported the plea of division of the State. He argued in the Lok Sabha on 21st August, 1969 that "if two States were formed out of present Andhra Pradesh, if two or three States were carved out of Maharashtra and if separate Gujerat and Sourashtra were to be recreated on the basis of people's will, which would Make no difference to the integrity of the country. If they feel that the flood gates of separatist demands would be opened if the Telangana demand Itconceded, let me warn you that if the gates are not opened, the floods will wash away the tank and cause further damage" అప్పటి కాంగ్రెసు నాయకుల అభిప్రాయాలలో సవరేట్ తెలంగాణా స్టేట్ వల్లన కలిగే నష్టము ఏమీ లేదని చాలా చోట్ల వ్యక్తము అయినది. ఏ కారణము వల్లనో కేంద్ర ప్రభుత్వము దినిజను ఆఫ్ స్టేట్స్ విషయంలో స్ట్రాంగ్

స్టాండు తీసుకోవడం జరిగింది. ఆ విధముగా ఆ ఉద్యమం నిర్వీర్యమైనది. నర్సి రెడ్డిగారు 400 మంది మరణించారని, మరి కొంతమంది 300 మంది చనిపోయారని చెప్పారు. సుమారు 350 మంది చనిపోయారు, శాసనసభ్యులు జైలులో చాలా నెలలు గడిపారని మనవి చేస్తున్నాను, స్పీకరు గారు : శ్రీ జి. నారాయణరావుగారు చాలా స్ట్రాంగ్ సపరేటివ్స్. ప్రత్యేక తెలంగాణా కావాలని కోరారు.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— అందులో పొరపాటు ఏమీ లేదు.

శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి :— 1969 సంవత్సరము నుండి 1971 సంవత్సరము వరకు సుదీర్ఘంగా సాగినటువంటి తెలంగాణా పోరాటం ఒక విధంగా చెప్పాలంటే— జైఆం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం కంటె గొప్ప గాను. బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం కంటే గొప్పగా, తెలం గాణా ప్రజలు పోరాడారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని మనవి చేస్తున్నాను. రానున్నకాలంలో యింత ఆవేశంగా పోరాటం వస్తుందని అనుకోవడం లేదు. 1971 వరకు సాగిన వజిజేషను వలన సేఫ్‌గార్డున్ను ఇంప్లిమెంటు చేసే తరుణంలో ఆంధ్రలో "జై ఆంధ్ర" ఉద్యమం రావడం దాని వలన బోటల్‌గా తెలంగాణా ఉద్యమం డైల్యూట్ కావడం చాలా మందికి తెలిసిన విషయమే. 1973 సంవత్సరములో పిక్స్ పాయింట్ ఫార్ములా అని ప్రెసిడెన్షియల్ ఆర్డరు యిచ్చారు. తెలంగాణా సేఫ్‌గార్డ్సు చెల్లవని, కోర్టు పరిధిలోనికి పోతే నిలవదు అని ప్రెసిడెన్షియల్ ఆర్డరు ద్వారా కొన్ని రాయితీలు తెలంగాణా ప్రాంతానికి కల్పించడం జరిగింది. ప్రెసిడెన్షియల్ ఆర్డరు వలన తెలంగాణాకు నా ఉద్దేశ్యంలో జరిగిన లాభం కంటె నష్టము ఎక్కువ అని మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రజలకు తెలంగాణాలో ఉన్న ఉద్యోగాలు విద్యాసంస్థలలో విద్యార్థులకు ఎడ్మిషను తమకే వస్తాయిన్ ఏ పెంటిమెంటు అయితే ఉందో అ పెంటి ఈ ప్రెసిడెన్షియల్ ఆర్డరు వలన డైల్యూట్ అయినది. నాలుగు సంవత్సరాలు హైదరా బాదులో ఉండి చదువుకుంటూ లోకల్ కేండెట్ అయి ఉంటే వీరికి అవకాశం ప్రెసిడెన్షి యల్ ఆర్డరు వలన మామూలుగా చాలామంది తెలంగాణా వారికి మెడికల్ కాలేజ్ లోను. ఇంజనీరింగు కాలేజెస్‌లోను, ఎగ్రికల్చరల్ కాలేజెస్‌లోను సీట్సు రాక పోవడం అనేది చాలా విచారకరమైన విషయం అని మనవి చేస్తున్నాను, యిప్పటికీ అసమానతలు—శ్రీ నరసింహారెడ్డిగారు చెప్పిన భాషలో అయితే ప్రజలు సెకండు గ్రేడు సిటిజన్సుగా భావిస్తున్నారు. దీనికి బాధ్యులు ఎవరు అని అంటే వెనుకబడ్డానికి కారకులు ఎవరు అని ఆలోచిస్తే ఇన్ని సంవత్సరాలుగా పరిపాలించిన కాంగ్రెసు ప్రభు త్వాలు. వారి ములా తగాదాల వలన, ముఠా తత్వాల వలన నాయకత్వం తగాదాల వలన వారికి జరిగిన అన్యాయానికి యిది నిదర్శనమని మనవిచేస్తున్నాను. రాజకీ యంగా తెలంగాణా చాలా వెనుకబడ్డ ప్రాంతము. అయినా కూడా జంటిల్‌మెంట్‌లో చాలా క్లిష్టిల్ క్లియరుగా చెప్పడం జరిగింది. ఆంధ్ర తెలంగాణా నిష్పత్తి ప్రకారం

ఆంధ్రకు ముఖ్యమంత్రి. తెలంగాణాకు ఉపముఖ్యమంత్రి ఉండాలనే ప్రతిపాదన ఎంటిల్‌మెన్ ఎగ్రిమెంటులో ఉంది. మొట్టమొదటి ఉపముఖ్యమంత్రి తెలంగాణా నుంచి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి గారు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి క్యాబినెట్‌లో కంటిన్యూ అయినారు, తిరిగి సంజీవయ్యగారు ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా ఉపముఖ్యమంత్రి ఉండడము జరిగింది. తిరిగి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు ఉపముఖ్యమంత్రి పదవి తెలంగాణా నుంచి యివ్వడం మానుకున్నారు. ఎగ్రిమెంటు మీద సంతకం చేసినవారు మొట్టమొదట వ్యక్తి ఈయన. తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేసిన మొట్టమొదట రాజకీయ వ్యక్తి ఈయనేనని నేను మీతో మనవి చేస్తున్నాను.

1969వ సంవత్సరం వరకు ఈ రాష్ట్ర శాసన సభ స్పీకర్‌గా ఒక్క తెలంగాణా వ్యక్తిని కూడా నియమించలేదు. మాడపాటి హనుమంతరావుగారు తప్పిస్తే కొన్ని ల్‌లో కూడా ఒక్క తెలంగాణా ఛేర్మన్‌ను కూడా 1969వ సంవత్సరం వరకు నియమించలేదు. రాజకీయంగా తెలంగాణా ప్రజలకు జరిగిన అన్యాయాలను ఆ నాయకుల దృష్టికి తీసుకవస్తున్నాను. అధికారం వాళ్ల చేతులలో వుంది....సంతకం చేసిన పెద్దలు వాళ్ళు. కేంద్రంలో వాళ్ళ ప్రభుత్వం వుంది. రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఈరోజు తెలంగాణా వెనుకబడి వుందంటే అది ఎవరివల్ల కాదు, ఈ 35 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణాను చిన్నచూపు చూడడం మూలంగానే అని మనవిచేస్తున్నాను. ఎవరు ఆన్యాయం చేసినప్పటికి—తెలంగాణా ప్రజలు ప్రత్యేకించి చాలా అమాయకులు. ఎవరి మాటలు అంత తేలిగ్గా నమ్మే వారు కాదు. దేశంలో కాంగ్రెస్ కంచుకోట అంటే వాళ్ళు చెప్పకొనేది తెలంగాణా ఒక్కటే కంచుకోట అని. శ్రీమతి ఇందిరా గాంధీగారు కూడా దేశంలో ఎక్కడా సెక్యూర్డ్ కాన్‌స్టిట్యుయెన్సీ లేకపోతే తెలంగాణాలో మహబూబ్‌నగర్ కాన్‌స్టిట్యుయెన్సీ నుంచి పోటీ చేశారు. తెలంగాణా ప్రజలు అమాయకులు కాబట్టి ఎవరికి పడితే వారికి ఓటు వేస్తారనే వుద్దేశ్యంతో మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేశారు, ఆ ప్రజలు ఆ నాడు ఎంతో అభిమానంతో వారిని గెలిపించారు. కాని తీరా వారికి జరిగిన అన్యాయాలను బేరీజు వేసుకొన్న తరువాత ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాడు తెలంగాణాలో కాంగ్రెస్‌ను కూకటి వేళ్ళతో పీకి వేయడం జరిగిందని మనవిచేస్తున్నానంటే ఈ నాడు మన ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారి మీద తెలంగాణా ప్రజలు చాలా గొప్ప ఆశలు పెట్టుకొని వున్నారు. ఈ ముఖ్యమంత్రిగారు చాలా, చాలా గట్టి మనిషి, ఎప్పుడు ఏ వాగ్దానం చేసినప్పటికి తప్పకుండా తీరుస్తారని గట్టి నమ్మకం తెలంగాణా ప్రాంత ప్రజలకు వుంది. తప్పులు ఎవరు చేసినా శిక్ష అనుభవించేది మేము కాబట్టి ముఖ్యమంత్రిగారిని ప్రార్థేయపడుతున్నాను. తప్పులు ఎవరు చేసినారు, బాధ్యులు ఎవరు అనేది సమగ్రంగా

తీసుకోకుండా తెలంగాణా ప్రజలకు న్యాయపరంగా రావలసిన, పెద్ద మనుషు ఒప్పందం ప్రకారం రావలసిన మొత్తం సౌకర్యాలను ఒక సారి రెవ్యూ చేయిస్తారని కోరుతున్నాను. ఎనభై ఇంతవరకు తెలంగాణాకు జరిగిన అన్యాయాలు ఏమిటనే దాని మీద ఒక పున్నత స్థా ి విచారణ జరిపించి ఈ అన్యాయాలను రెక్టిఫై చేయడానికి, వారికి ఎంతో అండ దండగా వున్న ప్రజాస్వామికానికి చెనుకబడిన తనాన్ని తీర్చడంలో సహకరిస్తారని, సహా యం చేస్తారని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. సుధాకరరావు :— అధ్యక్ష, మహిపాల్‌రెడ్డిగారు చక్కటి ఉప న్యాసం ఇచ్చారు. మొదట్లో ఏనేటప్పుడు మాకు కొంత పుస్సుకత కనపడినప్పటికి కూడా, అది క్రొత్తగా ఈ పచ్చ చొక్కాలు వేసుకొన్న మహానుభావులకు ఈ చరిత్ర తెలియదేమో, వారికి మహిపాల్‌రెడ్డిగారు చెబుతున్నారని అందుకొరకు ఓపికపట్టి వుండ మనుకొన్నాము బహుశ ఇప్పుడు తెలుగుదేశం క్రొత్త సభ్యులకు తెలంగాణా వారి ఆందోళన అర్థం అయివుండవచ్చు. కాంగ్రెస్ వారిదే కుట్ర, వాళ్లలో వాళ్ళకు పడకుండా వుండడం చేత తెలంగాణా ఈ స్థితిలో వుందని మహిపాల్‌రెడ్డిగారు చెప్పారు. నిజమే ఆయి సంవత్సరాల క్రిందట 1983వ సంవత్సరంలో ప్రజల ముందు ఎన్నికల కొరకు ఇలాంటి ప్రచారం చేసివుంటే బాగుండేది. ఎనిమిది సంవత్సరాల తెలుగుదేశం చరిత్రకూడా జరిగిపోయింది. ఈ ఎనిమిది సంవత్సరాలలో తెలంగాణా గురించి ఏమి చేశారని ప్రశ్నించే అధికారం నాకు వుంది. ఆ బాధ్యత మాపైన వుంది. 30 సంవత్స రాల లోపల ఏమి చేశారు, ఎమి చేశారని 1983వ సంవత్సరంలో చెప్పివుండేది దిన, దినం గడచిన కొద్ది, సంవత్సరాలు గడచిన కొద్ది వారు ఏమి చేస్తున్నారని చెప్పుకొనే సమయం ఆ సన్నమయింది. అది గుర్తు వుంచుకోండి. అయితే మా ప్రతిపక్ష నాయకు లందరు కూడా తెలంగాణాకు అన్యాయం, అక్రమము, అశ్రద్ధ జరిగిందని అంకెలు ఆధారం చేసుకొని ఉదాహరణలతోటి లెక్కలతో నిర్ధారించి, విరూపించి చెప్పినందున నేను అందరికి అభివందనములు అందజేస్తున్నాను. కాబట్టి వారు చెప్పిన వివరాలకు, వారు వివరించిన అన్యాయాలకు ఎక్కువ కలపడం కూడా అనవసరం అని నేను భావి స్తున్నాను. మా ప్రతిపక్ష సోదరులను అడుగుతున్నది-నిజమే, మనకు అన్యాయం, అక్రమం జరిగింది. మనపైన అశ్రద్ధ చూపడం కూడా జరిగింది. అయితే దానిని మనం ఎలా ఎదుర్కొందాము? ఇది మనకు సవాలుగా తయారు అవుతున్నది. దీనికి సమాధానం ఏమిటి? దీని గురించి నర్సిరెడ్డిగారు ప్రత్యేక తెలంగాణా కావాలన్నారు. రాజేశ్వరరావు గారు చిత్త శుద్ధిఅనే మాటలు చెప్పారు. ఇంకా ఎవరెవరో మేము వస్తే తప్ప ఈ దేశా నికి, రాష్ట్రానికి మోక్షమే లేదని ప్రతిపక్ష సభ్యులు ఓంకార్‌గారు చెప్పారు. బాగానే వుంది. చిత్తశుద్ధి వుందను కొన్నాము. ప్రత్యేక రాష్ట్రం వద్దను కొన్నాము అయినా మనం బాధ్యతగల రాజకీయ పేత్తలుగా ఒక అన్యాయం, అక్రమం జరిగిందని అంగీ కరించుకొంటే దానికి తగిన పరిష్కారమార్గం సూచించవలసిన బాధ్యత, ధర్మము మన పైన వుంది. నేను రెండు, మూడు ప్రశ్నలు అడుగుతున్నాను. ప్రత్యేక తెలంగాణా వద్దులెండి. జిల్లా ప్లానింగ్‌కు, డిస్ట్రిక్టు బడ్జెట్‌కు, డిస్ట్రిక్టు అధికారాలకు ఒప్పుకొంటారా?

నేను, స్పీకర్ నారాయణరావుగారు, మహిపాల్‌రెడ్డిగారు, ఇంకా చాలా మంది పద్యాలయి తెలంగాణాకు చెందిన వాళ్ళము వున్నాము, అన్ని విధాలా అనుభవం తెచ్చిన వాళ్ళలో ప్రప్రథముంగా రెజిస్లేటర్‌గా తెలంగాణా ఉద్యమంలో అరెస్ట్ చేయబడ్డ వాడిని నేను ఇప్పటికి కూడా నా మనస్సు ప్రత్యేక తెలంగాణానే తగిన ఆకారమని నమ్మతుంది. సిద్ధాంత పూర్వకంగా వాదిస్తున్నాను. ఎప్పుడ ంతే కేంద్ర, రాష్ట్ర సమస్యలు వచ్చాయో వాటిని పరిష్కరించేందుకు రెండు మార్గాలు వున్నాయి. దేశంలో ఐక్యత వుండాలన్న లోకల్ మనుషులకు కొంత అధికారాలు వుండాలన్న రెండు మార్గాలు వున్నాయి. ఒకే ఒక భాష మాట్లాడే రాష్ట్రాన్ని రెండు రాష్ట్రాలుగా విభజించవచ్చు. జయప్రకాష్ నారాయణ్, రాం మనోహర్ లోహియా సిద్ధాంతాల ప్రకారం ఒకే భాష మాట్లాడే రాష్ట్రాన్ని రెండు మూడు రాష్ట్రాలుగా చేయవచ్చు. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రంగా వుందంటే అది కన మీద వుండే సానుభూతితోటికాదు. కేరళం యు. పి. బీహార్‌ను విభజించాల్సిన అసమర్థతతోటి ఈ ఆంధ్ర రాష్ట్రానికి పెనుక వచ్చింది కాని సిద్ధాంత పూర్వకంగా కాదని మనవి చేస్తున్నాను. అబే మాదిరిగా ఒకే భాష మాట్లాడేది ఒకటి, రెండు రాష్ట్రాలు వుండవలసిన అవసరం వుంది. ఈ క్రొత్త ప్రభుత్వం ఆ అవసరాన్ని నొక్కి నొక్కి ప్రజల ముందు చెప్పవలసిందే. లేకపోతే ఎన్టట్లయితే ఈ లింగ్విస్టిక్ కేసు అక్కడకుపోయి, ఇక్కడకు పోయి అంతం అవుతుంది. భారతదేశం లేదా అనే పరిస్థితి కల్పించి, భారత దేశ ఐక్యత కావాలన్న వాళ్ల కళ్ల తెరిపించి ఒకటి, రెండు రాష్ట్రాలు వుంటేనే బాగుంటుందని తేలించి. నా తెలుగు తెలంగాణా తెలుగు, ముఖ్యమంత్రి రామారావుగారి తెలుగు నాకు అర్థమే కాదు. ఆ భాషా, ఆ సమాసాలు, ఆ డైలాగ్స్ నాకు అర్థం అయ్యేవికావు. ఏవో పదకాలు పేర్లు కూడా ఇంత పొడుగు పెద్ద పేర్లు పెడితే అవి వుచ్చారణ చేయడానికే నాకు వీలుగాకుండా వున్నది. నేను కూడా తెలుగు వాడినే. నేను కూడా తెలుగు మాట్లాడుతాను. కానీ రామారావుగారు చదివినా కూడా నాకు అర్థం అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. పోసీయండి. అదే మాదిరిగా ఈ కేంద్ర రాష్ట్రాల సమస్య కాదు మరి మా జిల్లాల గతి ఏమిటి? రాజీవ్ గాంధీ ఇప్పుడు ఏదో జిల్లా ప్లానింగు చేస్తాను అని అంటున్నాడు. రాజ్యాంగ సవరణ చేస్తాను అంటున్నాడు. అది చేయవలసిందే, నాలుగు స్థంభాలపైన నిలబడి ఇల్లు గట్టిపడుతుంది. రెండు స్థంభాలమీదనే కాకుండా భారతదేశము నాలుగు స్థంభాలమీద ఉంటే గట్టి పడుతుందని ఆశించేవారము మేము. ఇక్కడ అప్పుడు అన్యాయాలు అక్రమాలు జరిగాయి. జరగలేదని ఎవరూ చెప్పలేదు. చెప్పజాలరు. అన్యాయాలు అక్రమాలు ఉన్నాయని ఒప్పుకున్నప్పుడు మరి మన బాధ్యత కాదండి? మరి డిస్ట్రిక్టు ప్లానింగు ఒప్పుకుంటాడా? బడ్జెట్ ఎలో కేషన్సు ఒప్పుకుంటాడా ఈయన: బడ్జెటీ లో పెడతాడు కోట్లు. ఖర్చు చేసే ప్పుడు ఎక్కడో పోతాయి. బడ్జెట్ అంటే నాకు అర్థము కావరంలేదు. తేమ కూడా బ్రోచెనర్ చేసిన వాడిని. పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ చెప్పిన వాడిని. పదీ పరమత్సరాలు

సాయి 4.4

చదువుకుని పది సంవత్సరాలు చెప్పినాను. నా శిష్యులు చాలమంది ఇప్పుడు దీంట్లో తోటి ఎం. ఎల్. ఏలుగా ఉన్నారు. ఇప్పుడు చెప్పే మాటలు ఒకటి. చేసేదె వేరు. ఈ బడ్జెట్ అర్థము కాదు. బడ్జెట్ అంటే ఎంత ఖర్చు పెట్టాలి అంటారో అంతా ఖర్చు పెట్టాలి. దీనిని ఖర్చు పెడతామని అంగీకారం తీసుకుంటారో ఆ విధంగానే ఖర్చు పెట్టాలి. కాని చెప్పేది ఒకటి చేసేది వేరొకటి. ఆ మాదిరిగా ఈ బడ్జెట్ ఏమి చేస్తారు? నేను వివరాలలోనికి పోదలచుకోలేదు. రాగవరెడ్డిగారు చెప్పారు. విభాగం కాకుండా మధ్యలో ఎన్నో మార్గాలు ఉన్నాయి. అవి అన్నీ అమలులో పెట్టుకున్నప్పుడుగాని మన అన్యాయాలు అక్రమాలు అన్నీ మూరము కావు కదా. లేకపోతే చిత్తశుద్ధి పనిచేయలేదు. లేకపోతే విశాలాంధ్ర కూడా స్థిరముగా ఉండదు అని. ఆదే ముఖ్య మంత్రిగారిని ప్రార్థించాను. సమాధానం చెప్పలేదు. ఈ అన్యాయాలు అక్రమాలు తొలగించి ఈ రోజు తెలంగాణా సమస్యను తీర్చండి అని అడిగే గతి మాకు పట్టలేదు. అన్యాయాలు అక్రమాలు ఏవిధంగా మాకు కాకుండా నిర్మూలించేందుకు ఏ యంత్రాంగాన్ని సృష్టిస్తాము ఏ పద్ధతులను అవలంభిస్తాము చెప్పండి. అన్ని రంగాలలోపం అన్యాయాలు జరిగాయని ఒప్పుకోవడం జరిగింది. ఆర్థిక రంగం కానీయండి, ఉద్యోగ సమస్యలు కానీయండి ఆధికార దుర్వినియోగం సద్వినియోగం కానీయండి మంచికి చెడ్డకి ఏమైనా కొంతకాలం నేను ఇర్రిగేషన్ మంత్రిగా ఉన్నాను. ఇప్పుడు ఆ చరిత్రలోనికి పోకుండా కొన్ని విషయాలు మీ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను. ఈ రోజు మేము తెలంగాణా వారము రాయలసీమ మిత్రులు అక్కడ నిరహార దీక్షలు చేస్తున్నారు కాబట్టి ఆ సందర్భంలో కొన్ని విషయాలు చెప్పక తప్పదు. 1. శ్రీశైలము గురించి మాట్లాడతాను. శ్రీశైలము ప్రాజెక్టు కేపిలము హైడల్ ప్రాజెక్టు అనే విర్ణయించ బడింది, నిర్మించ బడింది. 1975లో నాలలో చేరేప్పుడు అక్కడ ఊరులేనప్పుడు, ఆ రోజులలో 1975లో మేము దీన్ని సాగుబడికి కూడా ఉపయోగించుకోవాలి అని పోతిరెడ్డిపాలెం లోపల రెగ్యులేటరు కట్టడం జరిగింది. అది కట్టింది మేము, తెలంగాణా వారము, మా తెలంగాణా ముఖ్య మంత్రి, ఈ రోజు ఆ పోతిరెడ్డిపాలెం లోపల ఆ రెగ్యులేటర్ లేకపోతే శ్రీశైలము మంచి రాయలసీమకి నీళ్ళు ఇచ్చే సమస్యలేదు. మొదట చర్య తీసుకున్నది మేము, మా కాంగ్రెస్ వారము అని నొక్కి నొక్కి చెబుతున్నాను. రెండవ విషయం నేను మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన సంగతి చెబుతున్నాను. 1979—80లో, ఈ రోజు ఎట్లా అయితే నిరాహార దీక్షలు చేస్తున్నారో ఆ రోజు రైతు నాయకుడు సంజీవరెడ్డి నిరాహార దీక్ష పెట్టినాడు. రాయలసీమ రైతు సంఘం అధ్యక్షుడు, కార్యకర్త. మేము అప్పుడు తమాషా చేయలేదు. మాటలు చెప్పలేదు. ఉపన్యాసాలు ఇవ్వలేదు. మేము నిచ్చితమైన చర్య తీసుకున్నాము. పిలిచినాము. ఆ సభకు నేను, అంజయ్యగారు ముఖ్యమంత్రిగారు అయనే అధ్యక్షత వహించారు. మీటింగు పెట్టినాము. ఇప్పుడు అధ్యక్షులుగా సీటిపారుదల మంత్రిగారు ఉంటారట. ముఖ్యమంత్రిగారు ఉండరట. ఒక ఇరిగ్రేషన్ కాదు. తెలంగాణాకు సంబంధించిన అన్ని విషయాలు చర్చించవచ్చు అనినా కూడ. ఆ రోజు

అంజయ్యగారు ముఖ్యమంత్రి. ఇంకా పూజ్యులు అయిన సుందరయ్యగారు, రాఘవరెడ్డి గారు అప్పుడు ఈ స్థాయికి రాలేదు పిహెచ్. రాజేశ్వరరావుగారు. సూర్యప్రకాశరెడ్డి గారు, యజ్ఞనారాయణగారు బి.జె.పి. అంతా ఉన్నారు. ఆ రోజు ఈ సమస్య వచ్చింది. మేము అప్పుడు ఏమీ చెప్పలేదే. 800 టి. ఎం. సి. నీళ్లు సర్పలస్ ఉన్నాయని చెప్పలేదు. మాకు అంత ధైర్యము ఎక్కడిదిఁ అంత మొండి తనము కూడా మాకు ఎక్కడిదిఁ మేము ఎవార్డు ప్రకారం సాధ్యా సాధ్యాలను దృష్టిలో పెట్టుకుని అప్పుడు మేము ఏమి అన్నాము. వాగ్దానాలు చేసే అలవాటు మాకు లేదు. సర్పలస్ నీళ్ళు ఎన్ని ఉన్నాయి, ఎన్ని లేవు మాకు తెలియదు. అదీ కాక మా దృష్టిలో ఆ సర్ప్లస్ నీళ్ళు వాడుకునే అధికారం మాకు ఉందని మేము ఆనుకోము అని చెప్పినాము. అయినా రాయలసీమకు నీళ్ళు ఎట్లా అన్నాము. రాయలసీమకు నీళ్ళ పెంబడి తెలంగాణా సమస్య కూడా ఉంది. తెలంగాణాకి నీరు ఎక్కడిది. సుందరయ్యగారి సలహాతో మా అందరి సహాయంతోటి సహయోగముతోటి మేము ఒక ఒప్పందానికి వచ్చాము. అది ఎట్లాఁ 800, 400. టి. ఎం. సి. అని కాదు. మేము వచ్చింది ఏమిటంటే, రాయలసీమకి. తెలంగాణాకి లెప్ట, బాంక్ కెనాల్ తెలంగాణా, రైట్ కెనాల్ రైట్ బ్రాంచి కెనాల్. లెప్ట బాంక్ కెనాల్‌కి ఈ మూడును. నీళ్ళు కేటాయించినాము లెప్ట కెనాల్‌కి కూడా. అంతేకాదు, ఏ లెక్కల ప్రకారమూ ఈ సర్ప్లస్ ఉన్నాయని మేము వాదించలేదు. మేము అన్నది ఏమిటంటే. మాకు కావలసింది ఉపన్యాసాలు కాదు, మాకు కావలసింది ప్రజలను రెచ్చకొట్టడం కాదు. పోలవరం నుండి ఇస్తామన్నారు. 45 టి. ఎం. సి. మనకు పోలవరం నుండి వస్తాయనుకున్నాము. అదే మాదిరిగా రీప్లేసుమెంటు రీజన రేషన్‌ను బట్టి ఇవ్వన్నిటిబట్టి లెక్కలు వేసి లెప్ట కెనాల్‌కి 19 టి. ఎం, సి. 5 టి. ఎం. సి. దీనికి అవి అన్ని హైదరాబాదు పిటీకి వచ్చే నీరు ఆస్సీ ఒప్పించాము. దాని ఆధారముగానే లెప్ట బ్యాంకు కెనాల్ ఒప్పుకోవడం జరిగింది. ఎవరి ద్వారాఁ సెంట్రల్ వాటర్ కమిషన్ ద్వారా. కేంద్ర ప్రభుత్వం సంబంధం లేదు. కేంద్ర ప్రభుత్వం వీరికి అనుమతి ఇవ్వలేదు. కొన్ని విషయాలు మనం తెలుసుకోవాలి. తెలపకపోతే తెలుసుకునేందుకు ప్రయత్నం చేయాలి. అది సెంట్రల్ వాటర్ పవర కమిషన్ ద్వారా రావలసిన మంజూరి. అది ఏమిటిఁ దాని బాధ్యతలు ఏమిటి, విషయాలు ఏమిటి అని కూడా అర్థము చేసుకోవాలి. ప్రచారానికి బాగానే ఉంది. కాని కేంద్రం నుంచి మనకు అనుమతి రావడం లేదు. అంటే మీరు కమీషన్ యొక్క బాధ్యతలు ఏమిటిఁ కమిషన్ చేయవలసిన బాధ్యతల గురించి రెండు ముక్కలు చెబుతాను. దానికి డిజైను, ప్లిక్చరు ఏ విధంగా ఉందో చూడవలసిన బాధ్యత ఉంది ఏదో జూడిడ మూసలో పోసి డామ్ కట్టుకు పోతే రాదు, స్టాండర్డ్ స్పెసిఫికేషన్ ప్రకారం డామ్ డిజైను, ఎలియవేషన్ ఏ మాదిరిగా ఉండాలి. అది అంతా టెక్నికల్‌గా ఆలోచించవలసిన బాధ్యత సెంట్రల్ వాటర్ కమి

ఎన్ పైన ఉంది. అదే మాయిగా ఎత్తైలివిటీ ఆఫ్ వాటర్. 300 టి. ఎం. సి. మనకు
ఎత్తైమెంట్ లిఫ్ట్ వాటర్, 800 టి. ఎం. సి. మనకు ఉన్నాయి సంలోషం. నీళ్ళుంటే
ఈ ఎం. టి. ఎం. సి. గురించి మాచా మాట్లాడుతాను. అంతే యీ ప్రోజెక్టుకు కను
కా 4.20 మున్నుము కర్ణాటకకు సంబంధించిన నిషయం ముగిసి ఉంది. వారు ఏమైనా
అభ్యంతరం చెబుతూ ఉత్తరం రాసే ఎందుకు కాంట్రోవర్సీస్ క్రియేట్ చేస్తారు. ఈ
అభ్యంతరం మీద సెంట్రల్ వాటర్ కమిషన్‌వారికి పంపుచెప్పి వారిని ఒప్పించే సమర్థత
ఎవరిదగ్గర ఉంటే ఏ ప్రోజెక్టుకు అభ్యంతరం ఉండదు. మూడవది, సెంట్రల్ వాటర్
కమిషన్ క్లియరెన్స్ మేం ప్రోపర్ ఫైర్ పంపాము. ఉంటే ప్రోజెక్టులు ఆరంభించవ
చ్చని అభ్యంతరం ఉండదు. మన ముఖ్యమంత్రిగారు తెలుగు గంగ ప్రోజెక్టును ఆ
విధంగా సాధించారు. ఆ తెలుగు గంగ ప్రోజెక్టు పూర్తి చేస్తామని వాగ్దానాయి
చేశాము. 1985 సంవత్సరం అయిపోయింది. 1988 సంవత్సరం అయిపోతున్నది.
ఇంకా తెలుగు గంగకు పర్మిషన్ రాలేదు. ఇప్పుడు సెంట్రల్ వాటర్ కమిషన్ ఎందుకు
ఉంది, దాని బాధ్యత ఏమిటి అనేది అర్థం చేసుకోండి. 300, 400 టి. ఎం. సి.
మిగులు నీరు ఉందని అంటున్నాము. అది ప్రవాహానికి అయితే బాగుంది కాని అది
ఎంత వైజులో ఉపయోగించుకోవాలి అనేది చూడాలి. ఇపుడు యీ ప్రభుత్వం తరఫు
నుంచి ముఖ్యమంత్రిగారు మా నీరు మా భూమి, మా ఆకాశం మాకు వాడుకునే అధి
కారం ఉందని అంటున్నారు. అంతే మూడు సంవత్సరాల క్రిందటే బారిగేషన్
విషయం మీద నేను ఎనిమేట్ చేసి మాట్లాడినపుడు యీ తెలుగుగంగ వివాదం యీ
తెలుగుదేశం ప్రభుత్వం సృష్టించినదని చెప్పాను, ఇపుడు మిగులు నీరు ఉంటే ఇతర
రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక వారికో సంప్రదించండి. మరి యిపుడు రాయలసీమ
వారు ఏమి అంటున్నారంటే మాకు ఎస్యూర్డ్ వాటర్ ఇరిగేషన్‌కొరకు కావాలంటున్నారు.
వారి కోర్కెలు తీర్చి యిన్నివందలు టి. ఎం. సి. నీరు మిగులు నీరు నుంచి యిచ్చామని
చెప్పండి. ముఖ్యమంత్రిగారు శంకుస్థాపనచేసిన ప్రోజెక్టులన్నింటినీ నీరు కేటాయించినట్లు
చెప్పండి. ముఖ్యమంత్రిగారు రాజకీయఅనుభవంతో చెన్నికల్‌నాయుడ్డి కూడా సమకూర్చు
కొనివారు హృదయ పూర్వకంగా యీ మిగులు నీరు ఉన్నదిఅని చెబుతున్నపుడు ఆ
300,400 టి.ఎం.సి.ల నుంచి రాయలసీమకు 150 టి. ఎం. సి. నీరు కావాలని అడుగు
తున్నపుడు ఒప్పుకోండి. ఇపుడు రాయలసీమ లెజిస్లేటర్సు ఏజిటేషన్స్ చేస్తున్నారు.
దివాకరరెడ్డిగారు హాస్పటల్‌లో జాయిన్ అయినారు. ఈ ఏజిటేషన్స్ లేకుండా 300
టి.ఎం.సి. మిగులు నీరు నుంచి 150 టి. ఎం. సి. రాయలసీమ వారికి 110 టి.ఎం.సి.
తెలంగాణా వారికి యిచ్చేయండి. ఆ విధంగా సమస్య పరిష్కారం అయిపోతుంది.
ఎవరు కోరేది వారికి పంపి యిచ్చేయండి. ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి మిగులు
నీరు పంచడానికి సర్వాధికారం వుంది అంటున్నారు కాబట్టి వారికి 150 టి. ఎం. సి. లు.
వీరికి 100 టి.ఎం.సి.లు యిచ్చి మిలిగిన 100 టి. ఎం. సి.లు మీ జేబులో పెట్టుకోండి.

ఈ విధంగా సమస్య పరిష్కారం అయిపోయింది. ఎందుకు 10 రోజుల నుంచి రాయల సీమ రెజిస్లేటర్స్‌ను దాచిస్తున్నారు. ఇది గుఱ్ఱమంత్రిగారి వార్తత. దుని ఎవరి వార్తత కాదు, దుని ఎవరికి సంబంధంలేదు. ఎందుకంటే అధికార పార్టీలో నుంచి మొదటిసారిగా మాకు సీరును గుంజే సర్వాధికారం స్థిరమని చెప్పారు. అట్లా ఏ పార్టీ మాకా సీరు మిగులు స్థిరమని ప్రకటించినది లేదు. ఈ విధంగా ఏ అధికారం పార్టీకూడా మిగులునీరు వుందని ప్రకటన చేయలేదు. మీరు ఆ విధంగా ప్రకటించారు కాబట్టి ఆ మిగులు నీరును పంచేయండి. అన్నమ రాయలసీమ, దుగభద్రానగర్, శ్రీశైలం ప్రాజెక్టు తెలంగాణా ప్రాంత సమస్యలు పరిష్కారం అయిపోతాయి. ఇక గోదావరి నదికి సంబంధించి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద 8 జిల్లాలకు సంబంధించిన రెజిస్లేటర్స్‌ను మన ఇరిగేషన్ మంత్రిగారు మీటింగుకు ఆహ్వానించారు. ఆ ఆహ్వానం నాకు రెండు రోజుల మీటింగు తరువాత వచ్చింది. ఎందుకు ఆహ్వానాన్ని పోస్టులో పంపించారు? స్పెషల్ మెసింజరు ద్వారా పంపితే ఖర్చు అవ్వదుందని చెప్పి పొదుపు చర్యగా సంతానంగారు రెటరువ్రాస్తే శివ రేడీన వేసిన లెటరు నాకు రెండు రోజులకి అందింది. ఆ విషయం అలా వదిలేయండి. ఇక ఇరిగేషన్ మంత్రిగారు చెప్పేది ఏమిటంటే వరల్డ్ బ్యాంకు వారితో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు విషయంలో ఒప్పందం చేసుకున్నాము. వారి దగ్గర నుంచి డబ్బు రావాలి అన్నారు. ఏమి ఒప్పందంఅది. ఎక్కడయినా అప్పుతెచ్చి పోయే ఒప్పందాలు చేసుకుంటారా? మేము కూడా ఇంతవరకు ప్రభుత్వంలో వుండి ఒప్పందాలు చేసుకోలేదా? అయినా మేము ఎపుడూ ఎవరికీ లొంగలేదు. వరల్డ్ బ్యాంకు వారికి ఈ స్కీము ప్రకారం యింత ఖర్చు అవుతుందని దానికి యింతడబ్బు యివ్వండి దానికి యింత భూమి సాగు అవుతుందని చెప్పండి. ఒకవేళ ఆ భూమి ఆ విధంగా సాగుకాకపోతే అందుకు బాధ్యత అధికారులపై వుంటుంది. ఎందుకంటే మాకు అప్పు యిస్తున్నారు కాని డబ్బు దానం చెయ్యడంలేదు. మేము మొదటి కాల్వలు త్రవ్వుతాము నీరు పంపుతాము. అపుడు నీరు అందకపోతే మేము మా వాటర్ మేనేజిమెంటు వారిని నిందిస్తాము అని చెప్పుకునే యోగ్యత, సమర్థత లేని ప్రభుత్వాన్ని నేను ఎక్కడా చూడా

5.00 చూడలేదు. వరల్డ్ బ్యాంకువారు అప్పు ఇస్తామంటే మీరు బార్గెయిన్ చేయండి. మాకు 15 లక్షల ఎకరాలకు నీరు కావాలనీ, లేదా 15 లక్షల ఎకరాలకు నీరు రాకపోతే ఆ నీటిని ఉపయోగించ వలసిన బాధ్యత మాపై వుందనీ, తరువాత చేస్తామనీ చెప్పండి. అంతే గాని మీరు మొదటే నిబంధనలు పెట్టవద్దు అని వరల్డ్ బ్యాంకువారికి చెప్పండి. మనకు మొదట 4 లక్షల ఎకరాలకు నీరు రావలసివస్తే దానికి వాళ్లు నిబంధనలు పెడితే ప్రాజెక్టు ఎక్కడవస్తుంది? అందువల్ల శ్రీరాంసాగర్ గురించి వరల్డ్ బ్యాంక్ పెట్టే నిబంధనలకు మీరు ఒప్పుకోవద్దని చెపుతున్నాను. నీళ్ళు సరిపోకపోతే నీటిని ఎలా ఉపయోగించుకోవాలన్న బాధ్యత మనపై ఉంది తప్ప మనను డిక్టేట్‌చేసే అధికారం వరల్డ్ బ్యాంక్‌కు లేదు. ఈ విషయాన్ని మీరూ, మీ ఆఫీసరూ గ్రహించండి అని చెపుతున్నాను అది అయిపోయింది. శ్రీరాంసాగర్ ఎక్కడ వుందయ్యా? స్టేజ్-I ఏమిటి

స్టేజ్-II ఏమిటి? అది అర్థంచేసుకొన్నారా మీరు? మొత్తం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సాంక్షన్ అయింది. అయితే ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్ అని ఎందుకు పెడతారంటే మన ఆర్థిక వనరులనుబట్టి, మన సమయాన్ని, టెక్నికల్ కాంపిటెన్సీని బట్టి ఫస్ట్‌ఫేజ్, సెకండ్‌ఫేజ్ అంటాము. ఎల్.ఎం.డి. మటుకు ఫస్ట్‌ఫేజ్ ఉంది. ఎల్.ఎం.డి. సెకండ్ ఫేజ్ లేదు. సరస్వతీ కాలువ ఫస్ట్‌ఫేజ్‌లో లేదు, లక్ష్మీ కాలువ ఫస్ట్‌ఫేజ్‌లో లేదు. అంటే నేను 1980లో ఒక ఆర్డరు తీసి వరంగల్‌ను ఫస్ట్‌ఫేజ్ క్రింద మార్చాను, సరస్వతీ కాలువ, కడెం ప్రాజెక్టును ఫస్ట్‌ఫేజ్ క్రింద మార్చాను, లక్ష్మీకాలువను సాంక్షన్ చేశాను. లక్ష్మీ కాలువలో, సరస్వతీ కాలువలో నీరు పారుతుంటే చూసి ఎంతో ఆనందించాను.

(సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మీరు ధైర్యం, సాహసం తెచ్చుకోండి. ప్రచారం చేసుకోవడం వేరు, ప్రభుత్వాన్ని నడపడం వేరని మనవిచేస్తున్నాను. విషయాలను సరిగా అర్థంచేసుకోండి, ప్రభుత్వాన్ని నడిపే సమర్థత తెచ్చుకోండి ప్రచారంలో, వాగ్ధానాలతో ప్రభుత్వాన్ని నడపడంకాదు, మనకు అనేక సమస్యలు ఉన్నాయి. ఇప్పుడు స్పీకర్‌గారు కూడా వచ్చారు. స్పీకర్ నారాయణరావుగారు, నేను తెలంగాణా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లాం. స్పీకర్ గారూ, నన్ను క్షమించాలి. మహీపాల్‌రెడ్డిగారు ఇందాక మాట్లాడినప్పుడు మీరు ఉండి-వుంటే మీకూ, మాకూ కొంత రెమిలిపెన్స్ వచ్చేది. అది మీరు పోగొట్టుకున్నారు. మేము అనుభవించాం. ఇంకా మనకు అనేక సమస్యలు వున్నాయి. ఈనాడు శ్రీరాంసాగర్‌నుంచి 5 టి. ఎం. సి.ల నీరును-అంటే 50 వేల ఎకరాల సాగుబడికి పనికివచ్చే నీరును రామగుండంలోని ఫెర్టిలైజర్ ప్లాంటువారు, ఎన్.టి.పి.సి. వారు వాడుకొంటున్నారు. మీరు వారితో బార్గెయిన్ చేయండి. మేము మీకు 5 టి.ఎం.సి.ల నీరు ఇస్తున్నాం, ఆ 5 టి.ఎం.సి.ల నీరు మీరు తెచ్చుకొంటారా లేక ఆ 5 టి.ఎం.సి.ల నీటికి బదులు మాకు ఏమైనా కంపెన్సేట్ చేస్తారా అని అడగండి. అట్లాగే ఏలేరు ప్రాజెక్టు నుంచి వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు నీరు ఇస్తున్నారు. ఏలేరు క్రింద ఒక్క ఎకరం కూడా దెబ్బతినకుండా నీరు ఇస్తామని చెప్పిన మీరు మా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి 5 టి.ఎం.సి.ల నీరు పోతుంటే దానికి ప్రత్యామ్నాయం ఆలోచించకుండా కూర్చున్నారు. ఆ టి.ఎం.సి.ల నీటికి సరిపోయే అదనపు ఎలక్ట్రిసిటీని మాకు ఇవ్వండి. దానిని లిఫ్ట్‌కు వాడుకొంటామని చెప్పండి. కాని అలాంటి పని చేయడంలేదు. మా తెలంగాణా ప్రాంతంలో హుజూరాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, చేములవాడ ఈ ప్రాంతాల విషయం గురించి ఆ రోజులలో రాజేశ్వరరావుగారు నా దగ్గరకు వచ్చి ఆడిగితే ఆ ప్రాంతాలలో సర్వే చేయించాను. అక్కడ ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్స్ పెట్టుకోవచ్చు. గోదావరి నది క్రింద మా ప్రాంతంలో 25 లక్షల ఎకరాలు సాగు చేసుకొండా పుంటే అందులో కనీసం 15 లక్షల ఎకరాలైనా సాగు చేసుకోలేని పరిస్థితులలో దానిని ఐ. డి. పెట్‌గా మారుస్తారట. ఏమేమో నాటకాలు చేస్తారట. ఏ ఆధా

రంమీద చేస్తున్నారో చెప్పండి. ఇదంతా మీ అసమర్థతను కప్పిపుచ్చు కోవడానికి తప్ప నిజంగా చేయాలన్న ఉద్దేశంలేదు. ఇక గోదావరి క్రింద పోలవరం వుంది, ఇంచ్చంపల్లి లేదు. ఏమంటే కేంద్రం, కేంద్రం అంటారు. పోలవరం ప్రాజెక్టుతో కేంద్రానికి ఎలాంటి సంబంధం ఉండబోదు. సంబంధం ఏమైనా వుంటే కొంతవరకు ఇంచంపల్లి ఇంటర్ స్టేట్ ప్రాజెక్టుకు కాబట్టి అది ఆగిపోయింది కాబట్టి దాని గురించి ఆలోచించి మా నోట్లో నీరు పోయండి అని కేంద్రాన్ని అడగితే కొంత అర్థం వుంది కాని దానిగురించి అడిగారా: పోలవరం గురించి అంటున్నారు. ఇంచంపల్లి గురించి మీరు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలతో ఎప్పుడైనా సంప్రదింపులరా: ఇక్కడ మీరు అధికారంలో వున్నారు, ఇంకొకచోట వేరేవారు అధికారంలో వుంటే వారు మీకు సమానస్కంధులు కారా: ఇక్కడ వున్నవారు కాంగ్రేస్ ముఖ్యమంత్రులు అయినంత మాత్రాన వారిని మీరు బహిష్కరిస్తారా: ఏమిటి మీ ఉద్దేశం: మీదే ఒక గవర్నమెంట్ మీదే ఒక రాష్ట్రమా: ఇతర రాష్ట్రాల గవర్నమెంట్లను మీరు అంగీకరించరా: ఇక్కడ మీరు ఇంటర్నేషనల్ లా తెచ్చారా: ఇతర రాష్ట్రాలతో డిప్లమేటిక్ రిలేషన్‌షిపా: ఏమిటిది: Has the Sovereign Republic of Andhra Pradesh severed its diplomatic connect connections with Maharashtra and Madhya Pradesh? అలా మీరు ఎనౌన్స్ చేస్తారా: వారితో మాట్లాడి ప్రాజెక్టును పూర్తి చేయండి అంటే మంచిది అంటారు, అలాగే కూర్చుంటారు. ఆ రోజులలో మేము ఇంచంపల్లి బోర్డు పెట్టాం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఒప్పందంచేశాం. మీ వద్ద ఆ ఎగ్రిమెంట్ వుంది, దానిని మీరు చదివారో లేదో తెలియదు. అది చూడండి, ఇంచంపల్లి గురించి మాట్లాడండి. ఈ విధంగా గోదావరి నదిపై ఇంచంపల్లి, శ్రీరాంసాగర్ తప్పితే మధ్యలో మాకు ఏ ప్రాజెక్టుకూ అవకాశంలేదు. మేము ఎక్కడైనా నీటిని ఉపయోగించుకోదలచుకొంటే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారానే వుపయోగించుకోవాలి. తెలంగాణాలోని ఆరు జిల్లాలకు సంబంధించిన గణనీయమైన ప్రాజెక్టుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు. తెలంగాణాలోని మూడింట రెండు వంతుల ప్రాంతానికి సంబంధించిన ఈ ప్రాజెక్టు గురించి మీరు ఏమి శ్రద్ధ తీసుకుంటున్నారు: స్పీకర్ గారూ మీరు ఇప్పుడు హైదరాబాదులో వుంటున్నా మీది తిమ్మాపూరే. ఆ ప్రక్కన మీరు, ఈ ప్రక్కనే మేము. గోదావరి నదిపై ప్రాజెక్టుకు ఎన్ని కోట్ల రూపాయలు మీరు బడ్జెట్‌లో ఎలాట్ చేశారు: ఎన్ని కోట్లు నిజంగా ఖర్చుచేశారు: వరంగల్‌కు పోయే 45 మైళ్ళ కాలువను నేను రెండు సంవత్సరాలలో త్రవ్వితే ఏడు సంవత్సరాలైనా ఇప్పటికీ దానిమీద డిస్ట్రిబ్యూటర్స్ లేవు. 3, 4 లక్షల ఎకరాలకు కావలసిన డిస్ట్రిబ్యూటరీస్ ఎప్పుడు ఏర్పాటుచేస్తారో చెప్పమనండి. నేను ఒకసారి మంత్రిగారికి సలహా ఇచ్చాను ఊరికే ఇక్కడ కూర్చోకుండా ప్రాజెక్టులవెంట తిరుగుతుండండి అంటే ఇప్పటికీ అయన శ్రీరాంసాగర్‌కు పోలేదు. మంత్రులైనవారు బాధ్యతను గుర్తించి ప్రాజెక్టుల వెంట పర్యటనకు వెళ్ళాలి. నేను మూడుసార్లు కరీంనగర్ వెళ్ళాను. కాలువల ఎలైన్‌మెంట్

మాచుపల్లి ఎత్తిపోతపథకం డీపుర్ కెళ్ళాను, మేము ముసలివాళ్ళం అయ్యాము, కాని పిల్లలు మాకంటే లక్షణమైన ముసలివాళ్ళు. మేము ఎప్పుడైనా పక్షపాతము పోయారా లండే పోలేము. మా ఆస్తిపాస్తులు రెండు నమ్ముకొట్లు వినపడతాయి, అవి కృష్ణా నది, గోదావరి. ఇది మరొక నది చెన్నానది. ఆ చెన్నా సీటిని మొత్తం ఉపయోగించుకోవటం ముఖ్యమైన విషయమేమో. ఇక్కడ అదిలాబాదు, మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంతాలకు నది ప్రయోజనకరమైనది. ఆ ప్రాంతాలకు నదిగురించి మహబూబ్‌నగర్, అచ్చంపేట ప్రాంతాలకు మన్ననూరు ఒప్పందం కుదిరింది. ఇది ఆదిలాబాదుకు మిగిలిన ప్రాంతానికి మహబూబాబాదు ప్రాంతాలకు, ఒప్పందం కుదిరింది, మనకు ఎన్ని మిలియన్లు, ఎన్ని టి.యం.సి.లు ఇవ్వాలనే విషయంలో ఇరిగేషన్ మంత్రి గారు ఇంకా చెబుతున్నారు. వైన గంగ ప్రాజెక్టు అని ఒక ప్రాజెక్టును ఇవ్వకోవడం జరిగింది. మంగపేట దగ్గర ప్రాణహిత నదిమీద గరిగుట్ట. ప్రాణహిత మహారాష్ట్ర నీ వీదర్భా రెండు, మూడు ప్రాజెక్టులను కట్టుకునే అధికారం ఇంది, ఆదిలాబాద్, ఆరంగల్ రెండు ప్రాంతాలలో నీటి కొరత ఉన్నది. కాబట్టి ప్రాణహిత మహారాష్ట్ర నీ వీదర్భా రెండు, మూడు ప్రాజెక్టులను కట్టే అధికారం ఇంది. అయితే ఇప్పటికి మనకు, మహారాష్ట్రకు మధ్య ఒప్పందం అవసరమైన ప్రాణహిత ప్రాజెక్టును గురించి ఆలోచించారా? ఎవరన్నారు వచ్చి చెప్పారు. 'మా ప్రభుత్వం సిద్ధంగా ఇంది. మీరు రావాలంటే' అని. మనం వెళ్లండే ఎవరైనా గ్రద్ధ తీసుకుంటారా? తీసుకోరు. మన నీటిపారుదల వ్యవహారం ఎలా వుంటుందో అనేక సందర్భాలలో ఎత్తిచూపుతూ వచ్చాను. ప్రతిపక్ష నాయకులు కూడా ఒప్పుకున్న విషయాలు వాళ్లే నాయకులు. వాళ్లే స్పష్టంగా అన్నారూచి, అక్రమాలు, ఆగ్రద్ధ జరిగాయని ఒప్పుకున్నప్పుడు, కారకులు చెప్పడం అనేది వారిని కించపరచడమే నని చెప్పి, వివరాలలోకి పోవడంలేదు. ఇరిగేషన్ విషయంలో కొన్ని విషయాలు చెప్పాను. వైన గంగ గురించి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గురించి మీ అభిప్రాయాలు చెప్పండి. అదే మాదిరిగా ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా కోరేది ఏమిటంటే, నిరాహార దీక్షలో వున్నవారు సాయంత్రానికంతా విరమించే విధంగా, వాళ్ళ దగ్గర వున్న 300 టి.యం.సి.లో, 350 టి.యం.సిలో, ఆ సీటిని పంచివేయమనండి. తెలంగాణా రాయలసీమల మధ్య సక్రమంగా సీటిని పంచి, ఆ పంపకాన్ని ఉపయోగకరం చేసే మాదిరిగా సెంట్రల్ వాటర్ కమిషన్‌ను, దేవేగౌడనో, దొమ్మయ్‌నో వారిని కూడా ఉన్నంచే విధంగా చేయమని చెప్పండి. అందువల్ల వారు చిరంజీవిగా వుంటారు. 'తల్లి లాంటి వచ్చి ఒళ్ళోకి తగాదా పెట్టినట్లు తెలంగాణా, రాయలసీమ సమస్యలంటే, మేము ఏమి చేస్తాము? చెప్పినట్లుగా సీటిని పంచి సమస్యను పరిష్కారం చేయవలసిందిగా కోరుతూ, ముగిస్తున్నాను. థ్యాంక్స్.

పాఠం 6.10

శ్రీ సి. ఆనందరావు (కరీంనగర్) :— ఆంధ్రప్రదేశ్ ఫార్మ్ అయిన 38 సంవత్సరాల తరువాత మరలా ఈరోజు తెలంగాణాలో యిరిగేషన్ ప్రాజెక్టు డెవలప్

మెంట్ యాక్టివిటీస్ విషయమై ప్రత్యేకంగా చర్చ జరగవలసిన అవసరం ఏర్పడినందుకు నేను ఒక సమైక్యతా వాదిగా ఎంతో చింతిస్తున్నానని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. 1956-57లో యూనియన్ సెక్రటరీగా నేను ఫున్నప్పుడు ఫజలాలీ కమిషన్ వాళ్ళు వచ్చి నన్ను హైదరాబాదుకి పిలిచినప్పుడు అనుభవం కలిగింది. మా హైదరాబాదును ఫక్కకు తీసుకెళ్తే ఏంచేసుకుంటారు. మహారాష్ట్ర, కన్నడ, తెలుగు, ముస్లిం అంతా కలిసి పోవడానికే ఫున్నాము. ఏమీకు చేరుచేస్తారు అని నేను చెప్పడం జరిగింది. అలా చెప్పినప్పుడు, అది పోయి వాళ్ళు మహారాష్ట్రకు పోతుంది. కన్నడ కర్ణాటకకు పోతుంది. మీ రంగనాథ్ ఏమీ అంటూరు ఆశ్చర్యపడడం జరిగింది. అలా అయితే ఏ రాష్ట్రాలు ఏకపక్షంగా ఫుంచండి. మీరు ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేస్తున్నారు కదుక చెప్పనవసరంలేదు ఒకేసారి ఫుంటామని, అప్పుడు మేము చెప్పడం జరిగింది. కాని పరిస్థితి ఏదో జరిగిపోయింది. జెంటిల్‌మెన్ అగ్రిమెంట్‌ను, ఎంత ముఖ్యమంత్రి, ఎంత ఉప ముఖ్యమంత్రి ఎంత మంత్రి ఇవన్నీ చేసి పట్టించుకున్నా పాపానపోలేదు. మాకు నృత్తిపరే పుంది ఏనుక ఎవిడెన్స్ పట్టించుకోలేదు. 1969లో ఎప్పటివలే మూవ్‌మెంట్ వచ్చిందో. అప్పుడు మీరంతా సంప్రదించవలసిన అవసరం ఎప్పటినుండి, కరెక్ట్ మొదలగు వారితో, ముఖ్య సిటిజెన్స్‌తో మీటింగ్ పెట్టినప్పుడు, అప్పటి గన్ను మాత్రం పేలడం జరిగింది. అప్పుడు నేను రాష్ట్ర విభజన రాష్ట్ర సమస్యను చూస్తూనే వాటి లనే స్టాండ్ తీసుకోవడం, క్రైసిస్ మేనేజ్‌మెంట్ మూవ్‌మెంట్ ప్రత్యేక తెలంగాణాను సమర్థించే వారు మాపై కక్ష కట్టడం జరిగిపోయింది. అయితే ప్రత్యేక తెలంగాణా మూవ్‌మెంట్ కావడానికి వీలులేని రాదు. నా దృష్టిలో అందుకు ముఖ్య కారణం, తెలుగు తెలంగాణా నాయకత్వాన్ని లేకుండా చేసే ప్రయత్నం అప్పటి ఆంధ్ర ముఖ్యమంత్రి చేసిన దానికి నిరసనగా, విద్యార్థుల సమస్య, ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు యివన్నీ తెలంగాణా నాయకులు ముందుపెట్టి సపరేట్ తెలంగాణా నినాదం ఇవ్వడం జరిగింది. ఆ నినాదం వచ్చినందుకు వారిని ఏమీ అనడం లేదు. అప్పుడు వాళ్ళు ఆ పద్ధతిలో రియాక్ట్ కావడానికి సహేతుకమైన కారణాలు ఫున్నాయి. అప్పుడు ఈ విషయంలో, సపరేట్ తెలంగాణా లేకుండా ఫుంటే సొల్యూషన్, డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ విషయంలో సొల్యూషన్ ఏవిధంగా ఫుండాలి అనేది వచ్చినప్పుడు చర్చలు జరపడం జరిగింది. తెలంగాణా 4 జిల్లాలలోను కరీంనగర్ జిల్లా వారసు అన్నింటిలోను తక్కువగా ఫున్నాము. రేపు తిలాపాపానికి అన్యాయం జరుగుతే, నిజామాబాద్‌కు అన్యాయం జరుగుతే, మహబూబ్‌నగర్‌కు అన్యాయం జరుగుతే, సపరేట్ ఆదిలాబాద్, సపరేట్ నిజామాబాద్ నినాదాలతో వెళుకబడినతనం పోతుందా? ఆ విధంగా వారి డెవలప్‌మెంట్ సరిగా జరుగుతుందా అనే విషయం చర్చనీయాంశంగా నేను చెప్పదలచుకోలేదు. అంతేకాదు కరీంనగర్ జిల్లానే చూసుకుంటే. అసలు ఈరోజు నాయకత్వం ఒకే వర్గం వారికి ఫుంటే. వేరొక వర్గంవారు మాకు న్యాయం జరగడంలేదు కనుక మాకు సపరేట్ సిరిసిల్లా సపరేట్ సుల్తానాబాద్ కావాలి

అంటే ఎలా ? మన సమస్యలకు ఇది పరిష్కారం కాదు. సపరేట్ కావాలనే వాదం సమస్యలకు పరిష్కారం కాదని ఆనాడు నేను చెప్పడం జరిగింది. ఈనాడు తెలంగాణాకు అన్యాయం జరిగిందా లేదా అంటే, జరిగి వుండవచ్చు. లేదా జరిగి వుండకపోవచ్చు. ప్రత్యేక ప్రాంతానికి అన్యాయం జరిగి వుండవచ్చు. ఏ విషయంలోనూ అన్యాయం జరగలేదని నేను చెప్పడంలేదు. ఈ అన్యాయానికి పరిష్కారం ఏమిటి ? ఏ పద్ధతిలో పరిష్కారం చేయాలి అన్నప్పుడు మనం సమగ్ర విచారణ జరపవలసిన అవసరం ఎంత యినా వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అసలు డెవలప్‌మెంట్ ఏదయినా తెలంగాణాలో జరిగిందా ? లేదా అన్నప్పుడు జరుగకపోతే, ఎందుకు జరుగలేదు ? ఎవరు బాధ్యులు అనేది విచారించవలసి వుంటుంది. మనం ఈనాడు యిరిగేషన్ డెవలప్‌మెంట్‌ను గురించి చర్చ జరుపుతున్నాము. అంకెలగారడీని చూస్తున్నాము. ఇరిగేషన్ విషయంలో 1983 నుండి 1984 వరకు తెలంగాణా ప్రాంతంలో రూ. 443 కోట్ల 90 లక్షలు, ఖర్చు చేసినట్లు అంకెలు చూపుతున్నాయి. అదే సమయంలో 1983 నుండి 1988 వరకు రాయలసీమ ప్రాంతంలో రూ. 300 కోట్ల 63 లక్షలు, ఆంధ్రప్రాంతంలో రూ. 388 కోట్ల 54 లక్షలు ఖర్చు చేసినట్లు అంకెల ద్వారా తెలుస్తుంది. అయితే తెలంగాణా ప్రాంతంలో యిరిగేషన్ డెవలప్‌మెంట్ ఎంత కావలసివుందో అంత అయిందని నేను చెప్పడంలేదు. ఇంకా యిరిగేషన్ డెవలప్ కావలసి వున్నది. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ అనేది అంకెల ద్వారా ఎలా తేలుతుంది. మా దగ్గర శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వుంది. అక్కడ ప్రాజెక్టు కట్టే అవకాశం వుంది. రూ. 1000 కోట్లు ఖర్చుపెట్టే అవకాశం వుంది. పదహారు లక్షల ఎకరాల భూమిని సాగుచేసే అవకాశం వుంది. మరొక ప్రాంతంలో ప్రాజెక్టు కట్టేవీలు, డబ్బుఖర్చు పెట్టేవీలు లేకపోవచ్చు. అంత మాత్రాన తెలంగాణాకు ఎక్కువ చేశాము. రాయలసీమకు చేయలేదు అనే వాదన సరి అయినదికాదు. ఎక్కడయితే డెవలప్ చేసే అవకాశం వుందో అక్కడ, అవసరం అయిన ఫండ్స్ ఖర్చుచేసి డెవలప్ చేశామా ? లేదా అనేది చూసినప్పుడు, ఈ 35 సంవత్సరాల కాలంలో ఏమి జరిగిందంటే, అనుకున్న పద్ధతిలో డెవలప్‌మెంట్ జరుగకుండా కుంటుపడిపోయింది. ఏ పద్ధతిలో డెవలప్ చేయాలో అది చేయలేదు. 1962లో శ్రీరాంసాగర్‌కు పునాది రాయి వేస్తే 25 సంవత్సరాల తరువాత ఈనాటి వరకు 10 లక్షల ఎకరాలు సాగుకావాలని అంటే, కరీంనగర్ జిల్లాలో 5 లక్షల ఎకరాలు సాగు అవుతోందని యిరిగేషన్ డిపార్ట్‌మెంట్‌వారు అంటారు. లేదు, ఒక లక్షా 50 వేల ఎకరాలు మాత్రమే సాగు అవుతోందని రెవిన్యూ డిపార్ట్‌మెంటు వారు అంటారు. ఇది మన పరిస్థితి. ఇది ఏమిటని ఇంజనీర్స్‌ను ఆడుగుతే 8 టి.యం.సి. మేరకు సిల్ట్ వచ్చిందని, మళ్ళీ ఎంత సంవత్సరాలు గడుస్తే ప్రాజెక్టు వుంటుందో, లేదో అని చెప్పే పరిస్థితిలో మనం వున్నాము, ముఖ్యంగా నేను మనవి చేసేది ఏమిటంటే తెలంగాణాకు జరుగవలసినంత జరిగిందా, లేదా అని చూసినప్పుడు ఇంకా జరిగేవీలు వుంది..

మరి అట్లాగే రాయలసీమ సోదరులు అనవచ్చు, ఆంధ్ర సోదరులు అనవచ్చు, మరి ఇంకా జరిగే వీలు ఉందని. అయితే ఒక ప్రాంతానికి అన్యాయం జరిగిందా లేదా అన్నప్పుడు అసలు ఒక సమగ్ర విచారం దృష్టిలో పెట్టుకోక తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ అన్నప్పుడు అక్కడ ఉన్న వనరులు ఏమిటి, ఏ పద్ధతిలో ఖర్చు పెడుతున్నాము, ఏ పద్ధతిలో ఖర్చు పెడితే ఎక్కువ ప్రయోజనం, లాభం అవుతుంది అన్నది దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. ప్రత్యేకంగా తెలంగాణా అని ఈ డిస్కషన్ చేసే బదులు మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ఇరిగేషన్ ప్రాజక్టు ఏ పద్ధతిలో అమలు జరుగుతున్నాయని మనము చర్చించినట్లయితే ఒక సమగ్రమైన అభిప్రాయం, సమగ్రమైన డెవలప్‌మెంట్ కోసం అవకాశం ఉండదేమోనని నేను భావిస్తూ మీ ద్వారా ఈ సభకు మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ విషయం వచ్చినప్పుడు కరీంనగర్ జిల్లా చాలా బాగా ఉంది అంటారు. నాకు ఏ మాత్రం సంతృప్తికరంగా లేదు. కరీంనగర్ జిల్లాలో గోదావరి ప్రవహిస్తూ ఉంది. మా ముందే వీళ్ళు పోతున్నాయి, సస్యశ్యామలం ఉంది, ఇటు సగమే కాని అన్ని చోట్ల కాదు జిల్లాలో. మరి వారి సంగతి ఏమిటి? కరీంనగర్ జిల్లాలో ఒక ప్రక్కన పారినంత మాత్రాన సరిపోతుందా? ఒకాయన భోజనం రెండవ అయనకు వస్తుందా? ఎవరి బ్రతుకు వారిది, ప్రతి మనిషి బ్రతకాలి. కనుక ప్రతి మెట్ట ప్రాంతాలను అయినా డెవలప్ చేసే ప్రయత్నం చేయాలి. అందుకొరకు ఉదయం చెప్పినట్లు ఆసలు మెట్ట ప్రాంతాలకు లిఫ్టు ఇరిగేషన్ స్కీములు తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉందని ఈ సందర్భముగా మీకు మనవి చేస్తున్నాను. అయితే ఇరిగేషన్ విషయంలో అంకెలు పెట్టి లెక్క చూస్తే ఆసలు తెలుగు దేశం ప్రభుత్వం హయాములో ఏమైనా అన్యాయం జరిగిందా అంటే జరగలేదని ఖచ్చితముగా తెలుస్తోంది. మనము డిస్కస్ చేయవచ్చు. తెలంగాణా ప్రాంతాన్ని ఇరిగేషన్ విషయములో ప్రత్యేకంగా డెవలప్ చేయవలసిన అవసరం ఉంది, అయినా సంతృప్తిగా చర్యలు ఏమాత్రం లేవని నేను ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. రెండవ విషయం వస్తే ఇరిగేషన్ తరువాత ఎలక్ట్రిసిటీ విషయం వచ్చినప్పుడు అసలు మనకు 1956—57లో 231 పంప్‌సెట్స్ ఉంటే 1982—83లో 2,29,294 పంప్‌సెట్స్‌ను ఎనర్జయిజ్ చేయడం జరిగింది, కనక్షన్స్ ఇవ్వడం జరిగింది. అయితే 1982—83 తరువాత ఈ అయిదు సంవత్సరాల కాలంలో మొత్తం 5,47,939 వరకు దీని సంఖ్య చేరింది. అంటే గత 30 సంవత్సరాలలో 2,29,294 పంప్‌సెట్స్‌ను ఎనర్జయిజ్ చేస్తే ఈ అయిదు సంవత్సరాలలో 3,18,645పంపుసెట్స్‌ను ఎనర్జయిజ్ చేయడంజరిగింది. దీనికి తెలుగుదేశం ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం ఎంతయినా ఉందని మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాము. ఆపోజిషన్ వారు కానివ్వండి, కాంగ్రెస్ వారు కానివ్వండి, ఇంకా ఎవరయినా కానివ్వండి, విజాన్ని నిజంగా గుర్తించి అభినందించినప్పుడే ఈ ప్రాంతానికి సేవచేసినవారు అవుతారని నేను ఈ సందర్భముగా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

ఎడ్యుకేషన్ విషయానికి వస్తే నిజంగా కొంత ఆధ్వాన్నముగా ఉంది. లిట్రెసీ స్టేట్ ఏవరేజ్ 29.9 శాతం అయితే తెలంగాణాలో 22 శాతం ఉంది. అ ఎనప్పుడు తెలంగాణా విషయములో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. జూనియర్ కళాశాలలు పెట్టడం విషయం ఎచ్చింది. డబ్బు అంటే కొంత కష్టముగా ఉంది, అందుకే కోపరేటివ్ సెక్టర్‌లో కాలేజీలు పెట్టారి అన్నారు. మరి డబ్బు ఉన్న వాడ, విజ్ఞాన ఏంతులు ఎవరయితే ఏంటారో వారు ఈ అవకాశాన్ని వాడుకొని కోపరేటివ్ సెక్టర్‌లో జూనియర్ కాలేజీలు పెట్టాలనే ప్రయత్నం చేస్తూ ఉండవచ్చు, వారు వెడుతూ ఉండ వచ్చు, దాని తెలంగాణాలో మనము అనుకుంటున్నా కోపరేటివ్ సెక్టర్‌లో జూనియర్ కాలేజీలు రాకపోతూ ఉండవచ్చు. అయినప్పుడు ఆంధ్రలో 89 శాతం లిట్రెసీ రేటు ఉన్నప్పుడు తెలంగాణాలో 22 శాతం ఉన్నప్పుడు ప్రభుత్వ పరంగా ఖర్చు చేయవలసిన డబ్బు ఎడ్యుకేషన్‌పై కొంత తెలంగాణా ప్రాంతముపై ఎక్కువ ఖర్చు చేయవలసిన అవసరం ఉందని చెప్పి మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. అసలు ఒక పోలసీ ఒక స్టేట్‌కి ఉన్నప్పుడు ప్రాంతం వేసిన్ మీద పోలసీ రాక అసలు లిట్రెసీ ఎక్కడ ఎంత ఉన్నది చూసి తక్కువ లిట్రెసీ ఉన్నచోట ప్రభుత్వ పరంగా ఎక్కువ డబ్బు ఖర్చుచేసి కాలేజీలు, జూనియర్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ స్కూల్స్, టెక్నికల్ కాలేజీలు తెలంగాణా ప్రాంతములో ప్రభుత్వ డబ్బుతో చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఆంధ్ర ప్రాంతము, రాయలసీమ ప్రాంతము కంటె తెలంగాణా ప్రాంతము వెనుకబడి ఉంది. కనుక ఈ సందర్భముగా ముఖ్యమంత్రిగారి దృష్టికి మీ ద్వారా తెచ్చేది ఏమిటంటే ప్రభుత్వపరంగా డబ్బు ఖర్చు పెట్టి యినా తెలంగాణా ప్రాంతాన్ని ఎడ్యుకేషనల్‌గా అభివృద్ధి చేయాలని చెప్పి మనవి చేస్తున్నాను.

అసలు సర్వేవెన్ విషయానికి వస్తే ఇది చాలా సున్నితమైన విషయం. ఇది చాలా ముఖ్యమైన విషయం కూడా. అసలు సర్వేవెన్‌లో తెలంగాణా ప్రాంతము వారికి అన్యాయం జరిగింది, జరుగుతోంది, ఇక ముందు కూడా జరగబోతుంది అని నేను ఖచ్చితముగా చెప్పగలను. అసలు దీనికి కారణం ఏమిటి? కారణం తెలుగు దేశం ప్రభుత్వం కాదు, బహుశా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాదేమోని నేను మనవి చేస్తున్నాను. అసలు కారణం ఏమిటంటే అసలు మన ప్రకృతి దానికి ముఖ్యమైన కారణం ఎవరయినా క్లర్క్, అకౌంటర్ జాబ్ కావాలంటే అయ్యా, అయ్యా అని నాలుగు సార్లు తిరగడం సాంప్రదాయం, ఈ తెలంగాణా వారి టెంపర్‌మెంటులోనే కొంత ప్రొటెస్ట్ పద్ధతి ఉంది. ఎందుకు ఇయ్యవు, ఎలా ఇయ్యవు అంటారు. అయ్యా నాకు ఇష్వు అనే బదులు ఎందుకు ఇవ్వవు అని అడిగే ఈ ప్రకృతి వల్ల అసలు చిన్న చిన్న ఉద్యోగాలలో బహుశా తెలంగాణా వారికి అవసరం ఉన్నంత, అవకాశం ఉన్నంత ఇవ్వడం లేదు. అంతేకాదు, రాజకీయంగా చూసిన అపోజిషన్ లీడర్స్ అందరూ తెలంగాణా

వారే. ఎందుకు అంటే ప్రొటెక్షన్ అనేది వారి బ్లడ్‌లోనే ఉంది ఎట్లాగైనా చేసి పని చేయించుకోవాలి అనే పద్ధతి లేదు. ఏదయినా అన్యాయం జరిగితే ఎందుకు చేస్తున్నావు అని కాట్లాడే పద్ధతి. ఆ తత్వం ఏదయితే ఉందో దానివల్ల వీరందరూ అపోజిషన్ పేడర్స్ అయిపోయారు. ఉద్యోగాల విషయం చూచేవరికి వాస్తవంగా అన్యాయం జరుగుతోంది. అందుకొరకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా మనవి చేసేది ఏమిటంటే అసలు ఉద్యోగాల విషయంలో తెలంగాణా వారి ప్రకృతి ఎటువంటిది, రాయలసీమ వారి ప్రకృతి ఎటువంటిది, ఆంధ్ర వారి ప్రకృతి ఎటువంటిది ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని అసలు ప్రకృతిలో సంబంధము లేకుండా ఒక ప్రాంతం వారికి అన్యాయం జరిగింది అనే భావన లేకుండా ఉద్యోగాలు ఇప్పించడములో వారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. మొన్న అసలు ఈ వయిలీ విషయం వచ్చింది. గుంటూరులో అప్పాయింట్ చేసి వారిని హైదరాబాదుకు ట్రాన్స్‌ఫర్ చేశారని మన సోదరులు మాధవరెడ్డిగారు చెప్పడం జరిగింది. అలాగే ఎన్విటిల్లోనో వచ్చింది. దానికి కారణం ఏమిటీ ఎక్కడికయినా ఉద్యోగానికి పోయే తత్వం వారిది. ప్రక్క ఊరిలో ఉద్యోగం అన్నా పోనేనే తత్వం వీరిది. దానికి మూలా ఇవన్నీ కారణాలు ఉన్నాయి. అయినప్పటికి ఈ ఉద్యోగాలలో అన్యాయం జరిగిందనే దానికి ప్రత్యేకమైన వారకుండా ఏ రోజు కారణాలు అసలు ఎవరైతే ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితిలో ఉన్నారో, ఇవ్వగలిగిన వారు ఎందరున్నారో చిన్న ఉద్యోగాలు అవగడ ఎంతో ఎందుకు నాకు ఇవ్వలేదు అనే పద్ధతిలో ఉద్యోగాలు అవగడంవల్ల తెలంగాణాకు ముఖ్యంగా అన్యాయం జరగ దానికి కారణమని ఈ సందర్భంగా మీకు నేను మనవి చేస్తున్నాను. అయినా ఈ తత్వంతో సంబంధం లేకుండా తెలంగాణాకు న్యాయం చేయవలసిన అవసరం ఎంత ఉంది. అసలు తెలంగాణాకు అన్యాయం జరిగితే వీరి తత్వములో ఇంకోటి ఉంది. ఊరుకొని ఊరుకొని 10 ఏళ్ళ తరువాత లేనిపోని అల్లర్లు జరుగుతాయి. అట్లానే 1969లో తెలంగాణా ఏజిటేషన్ జరిగింది. అట్లానే అన్యాయం జరిగిందని ఇంకో 5, 10 ఏళ్ళ తరువాత మా కరీంనగర్ జిల్లాలో రోజూ ఏదో ఒకటి జరుగుతుంది. ఎదయినా చిన్నది జరిగింది అంటే బస్సులు కాల్చుడు, నక్సలైట్స్, చంపుడు, చచ్చుడు, అటువంటి తత్వం వీరిది అందుకొరకు ఈ అన్యాయం జరగకుండా చూడవలసిన అవసరం ఎంతయినా ఉందని దీనిపై ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని నేను ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

ఇంకా ఎన్నో విషయాలు ఉన్నాయి. అభివృద్ధి అన్నప్పుడు ఇరిగేషన్ ఉంది, సర్వీసెస్ ఉంది. డయిరీ ఉంది, వేలాట్రీ ఉంది, ఎన్నో శాఖలు ఉన్నాయి. ఈ అన్ని శాఖలలో కూడా అవసరం ఉన్నంతవరకు తెలంగాణాకు న్యాయం జరిగే దానికి ముఖ్య మంత్రిగారు ఒక కమిటీ వేస్తున్నారు కనుక వారిని ప్రత్యేకంగా అభివందించవలసిన అవసరం వుంది. ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ అనే విపక్షత ముఖ్య మంత్రిగారికి

లేదు. ఏదైనా అన్యాయం జరిగింది అంటే తప్పకుండా సరిదిద్దుతాను అనే ప్రకృతి వారిది. వెనుకటి నాయకులలా కుట్ర కుతంత్రాలు వారికి లేవు. ఏదో మంచి కావాలి అంటే ఎమోషన్‌లో మంచి చేస్తామనే తత్వం వారికి ఉంది. తెలంగాణా వారు వారిపై ఎంతో ఆశ పెట్టుకున్నారు. అందు కొరకు ఈ డిబేట్‌ను దృష్టిలో ఉంచుకొని అన్ని రంగాలలోను తెలంగాణాకు న్యాయం చేసే ప్రయత్నం తప్పక చేస్తారని నేను ఈ సంద ర్భముగా మనవి చేస్తూ, కృతజ్ఞతలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

5.30 శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):— అధ్యక్ష, ఈ రోజు జరుగుతున్న చర్చలకు, వాస్తవములో యిటీవల మనము అనుకోకుండా ఒక క్లిష్టమైన సమస్యపట్ల జరుగుతున్న ఆందోళన సందర్భములో ప్రతిపాదించినటువంటి తెలంగాణా ప్రాంత లెజిస్లేటర్సు కోరిన మేరకు మీరు దయతో అంగీకరించారు. తెలంగాణ ప్రాంత సమస్యల విషయము, తెలంగాణా ప్రాంతములో ప్రజలు అనుభవిస్తున్న అసమానతలు, నేటికి తెలంగాణ సమస్యల పరిష్కారములో ప్రభుత్వము తరపున జరుగుతున్న జాప్యాన్ని గురించి. నిర్లక్ష్యం గురించి ఏకరువు పెట్టడం సమంజసమని భావించి మేము పార్టీ విభే ధాలు లేకుండా కోరినప్పుడు తమరు దయతో అంగీకరించారు. రూలింగు పార్టీవారు కూడ ఆ చర్చకు అంగీకరించారు. సంతోషము. నేను ప్రస్తుతము యితర అంశాల గురించి చర్చించదలచుకోలేదు. చాలా మంది వ్యక్తులు ఆ సమస్యల మీద కూడ తమ దృష్టికి కేంద్రీకరించి యీ సభ దృష్టికి తెచ్చారు. నేను మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల గురించి ప్రస్తావిస్తాను,కృష్ణా బేసిన్‌లో 88 పర్సంటు క్యాచ్‌మెంటు ఏరియావున్న యీ తెలంగాణా జిల్లాలలో అభివృద్ధికి నోచుకోనటువంటి మహబూబ్‌నగర్ గురించి, నల్లగొండజిల్లా గురించి విశేషంగా చెప్పదలచుకున్నాను. మీకు తెలుసు. గతములో అధికారములోవున్న కాంగ్రెస్ ప్రభుత్వాల కాలములో మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజక్టుల గురించి మేము నిర్మోహమాటంగా యీ శాసనసభ పేడికను వుపయోగించు కొని ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబింప చేయడానికి ఎలుగెత్తి చెప్పడం జరిగింది. దీర్ఘ కాలముగా అంటే కొన్ని పందల సంవత్సరాల నుండి మహబూబ్‌నగరు జిల్లాకు అన్యాయం జరుగుతూ వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లా పూర్తిగా వెనుకబడిన జిల్లా. అట్లాగే నల్లగొండ జిల్లా కూడ అభివృద్ధికి నోచుకోనటువంటి బేక్‌వర్డు డిస్ట్రిక్ట్. డ్రాట్ ప్రోన్ ఏరియాలో చేరినటువంటి ప్రముఖమైనటువంటి యీ జిల్లాల గురించి, యిరిగేషను డెవలప్‌మెంటు గురించి ప్రత్యేక శ్రద్ధ వహించే ఆవశ్యకతను గురించి స్పష్టం చేస్తూ వచ్చాము. బచావతు కమిటీవారు చాలా జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత కృష్ణా రివరు వాటరు డిస్ప్యూట్ విషయములో ప్రభుత్వాలు విచక్షణతో కూడిన నిర్ణయాలు తీసుకో కుండా, ఏ రిజర్వేషను లేకుండా, స్పష్టంగా, 800 టి. యం. సి. లో మిగిలిపోయే 17.34 టి. యం. సి. వాటరును మహబూబ్‌నగరు జిల్లాలోని జూరాల ప్రాజక్టు నిర్మాణం కొరకు వాడుకోడానికి మ్యాండేట్ యిచ్చి ఎవార్డులో వ్రాశారు. అది మీకు తెలుసు.

బచావత్ కమిటీవారు క్లియరెన్సు యిచ్చిన తరువాత మన రాష్ట్ర ప్రభుత్వము 1980-81 లో యీ ప్రాజక్టు నిర్మాణ కార్యక్రమము చేపట్టబడింది అప్పుడున్న ముఖ్యమంత్రి అంజయ్యగారు దీనికి శంఖుస్థాపన చేశారు. ఆ తరువాత యీ ప్రాజక్టు నిర్మాణ విషయంలో ఎలాంటి జాప్యం జరుగకుండా పని మరుకుగా సాగుతుందనే నమ్మకం మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు ఏర్పడింది. కాని జరిగిన పరిణామం, జరుగుతున్న అభివృద్ధి, యీ ప్రాజెక్టు నిర్మాణంలో జరుగుతున్న ప్రగతి తీరు గమనిస్తే చాలా బాధ కలుగుతుంది. వాస్తవంలో ఏక్సియరెన్సు లేనటువంటి ఎలబులిటి ఆఫ్ వాటర్ ఎట్ 75 పర్సంటు డిపెండబులిటి గురించి స్పష్టత లేనటువంటి ప్రాజక్టు విషయంతో మనరాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత యిచ్చి దానిని ఒక ప్రెస్టేజియస్ ప్రాజక్టుగా గుర్తించి కోట్ల రూపాయల డబ్బు ఖర్చు చేస్తున్నది. కాని జూరాల ప్రాజక్టు విషయంలో, ఇది నిర్మాణం చేపట్టిన నాడు దానికి చేసిన అంచనా ఖర్చు రు. 76 కోట్లు. ప్రభుత్వంలో సంకల్ప బలం వుండి చిత్తశుద్ధి వుంటే ఏ ప్రభుత్వం అయినా గాని రెండు నుండి మూడు సంవత్సరాల కాలపరిమితి చాలు దానిని పూర్తి చేయడానికి వందల కోట్ల డబ్బు మనము ప్రాజక్టు క్లియరున్సు గురించి నేటికి నమస్య పరిష్కారం గాని పరిస్థితులలో ఖర్చు పెడుతున్నాము. కాని జూరాల ప్రాజక్టు గత ఏమి అ దంటే యీ రోజు ఎస్టిమేటు ఏకేటా చేస్తే పెరగడమంటే - 205 కోట్లకు పెరిగిపోయింది. రు. 205 కోట్లు మనకు పెరిగిన యీ ప్రాజెక్టుపైన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చును ఒకసారి ఆలోచిస్తే తెలుస్తుంది 45 కోట్లు ఖర్చు చేశారు. హామీలు యిస్తున్నారు. 1991-92 వరకు మేము పార్షల్‌గా నీరు యిస్తామంటున్నారు. పార్షల్‌గా నీరు యిచ్చే దుర్దితి ఎందుకు వచ్చింది యీ రాష్ట్ర ప్రభుత్వానికి? బచావత్ కమీషను క్లియర్ చేసినప్పుడు - మహబూబ్‌నగర్ జిల్లా హిస్టారికల్ రీజన్స్‌వల్ల నాటి ఉమ్మడి నిజాం రాష్ట్రం మీదు మొక్కలు అయిన కారణంగా, కర్నాటక భాగంలో హెడ్ వర్క్స్ వున్న ఏరియాలో ఒరిజినల్ భీమా ప్రాజక్టు నుండి 9 లక్షల ఎకరాలు. ఆల్మట్టి కృష్ణాప్రాజక్టు నుండి 7 లక్షల ఎకరాలు, తుంగభద్ర కాలవ నుండి గద్వాల, అలంపూర్ తాలూకాలలో రెండు లక్షల ఎకరాలకు నీరు రాబలసినటువంటి అవకాశం చేజారిపోయింది గాట్టి జూరాల ప్రాజక్టును సత్వరమే చేపట్టాలని మహబూబ్‌నగరు జిల్లా అభివృద్ధిని కోరి యీ నీరు కోటా యిస్తున్నామని చెప్పిన తరువాత - రాష్ట్ర ప్రభుత్వం యింత దయావాక్షిణ్యము లేకుండా వ్యవహరిస్తున్నదంటే మా గోడు ఎవరికి చెప్పుకోవాలి? వాస్తవంలో ముఖ్యమంత్రిగారికి తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ అన్న భేద భావం లేకపోవచ్చు. కాని ప్రజలు మనం చెప్పే మాటలనే దృష్టిలో పెట్టుకొనేది. ప్రజలు మనం క్రియాత్మకంగా చేసిన పనులు పరిశీలిస్తారు. బ్యాక్‌వర్డ్‌నెస్‌పై వాట్‌చేసే సంకల్పం మీకు ఉంటే ఈ రాష్ట్రంలో తెలంగాణా, రాయలసీమ లేక ఆంధ్ర అన్న తేడాలు లేకుండా ప్రజలతో సమగ్ర ఆంధ్రరాష్ట్ర దృక్పథం ఏర్పడాలన్న అభిప్రాయం. చిత్తశుద్ధి మీకు ఉంటే ఈ జూరాల ప్రాజెక్టు విష

1.40

యంలో ఇంత స్టేట్ షడ్యూల్ ట్రీట్‌మెంట్ అవసరం లేదు. ఇంత సీత కన్ను వహించ వలసిన అవసరం లేదు. నిజం చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లోనే 1987-88 లో రు. 20 కోట్లు కేటాయించింది. చివరికి ఖర్చు చేసింది ఎంత అంటే రు. 14 కోట్లు మాత్రమే. 1986-87లో రు. 11 కోట్లు మాత్రం ఖర్చు పెట్టారు. ఈ రకంగా 1987-88 వరకూ ఇంత ఈ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం మందకొడిగా సాగుతూనే ఉంది. చివరకు రు. 300 కోట్ల వరకూ పెరిగిపోవచ్చు అంచనా ఖర్చులు. కనీసం వర్ధమాన సంవత్సరంలోనైనా మీ బడ్జెట్ ఎస్టిమేషన్‌లో ఆలోచన చేసి ప్రొవిజన్ ఎక్కువ కేటాయించి ఉంటే ఈ ప్రాజెక్టు ఈ గతి పట్టకపోయి ఉండేది. పాక్షికంగా నీళ్ళు ఇస్తామని చెబుతున్నారు. చివరకు జరిగిందేమంటే జూరాల ప్రాజెక్టు లెఫ్ట్ మెయిన్ కెనాల్ వర్క్స్ ఆగిపోయింది. 35 కి.మీ. వరకూ పని సాగింది. ఇంక ముందు పని సాగడానికి వీలు లేదని ఇంజనీర్లు చెబుతున్నారు. డిస్ట్రిబ్యూటరీస్ కోసం సెపరేట్ ఎస్టిమేట్ వేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నివేదిక పంపించారు. ఆ నివేదిక మళ్ళీ ఆమోదం పొంది రావాలి. ఇచ్చిన తరువాత 67 వేల ఎకరాలకు నీళ్ళు అందించే ఆ మెయిన్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్స్ 35 కి.మీ. వరకూ పరిమితం చేసి కేవలం 12 వేల ఎకరాలకు మాత్రమే నీళ్ళు అందించే దుష్టబుద్ధి ఈ రోజు మీలో వ్యక్తమవుతోంది చివరకు ఆ ప్రాజెక్టుకు గ్రహణం పట్టి వినాశనం అయ్యే కాలం సమీపించిందేమోనని బాధపడుతున్నాను. భీమా ప్రాజెక్టు ఈనాటిది కాదు, భీమా ప్రాజెక్టు డిమాండ్ నిజాం ప్రభుత్వం వాళ్ళు కేటెయిర్డ్ ఎస్టిమేట్స్ తయారుచేసి బ్రహ్మాండమయిన ప్లాన్స్ తయారు చేయించారు. మా మిత్రదృష్టం లేదో ప్రస్తుతమున్న అధికారంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారు బూర్గుల రామకృష్ణారావుగారికి కూడా దృష్టి అటువైపు పోలేదు. ఆనాడు వారికి వాటర్ కాన్షియస్‌నెస్ లేదు. చివరకు మహబూబ్‌నగర్ జిల్లాకు భీమా వంటి బృహత్తరమయిన ప్రాజెక్టు రాకుండా పోయింది. ఈనాడు పరిస్థితి ఎట్లా వచ్చిందంటే కృష్ణా రివర్ వాటర్ టాప్ చేయలేము. ఇటు శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి జూరాల ప్రాజెక్టు పోర్షియో నుంచి అయినా, భీమా నది మంచంలోనైనా నీరు మేము తీసుకోవాలంటే గ్రావిటీ ద్వారా ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మాణం చేసుకోవలసిన అవకాశం లేకుండా పోయింది. గ్రావిటీ ఫ్లోర్ ద్వారా అవకాశం లేనప్పుడు, మాకు ఆల్టర్నేటివ్ మిగిలింది లిఫ్ట్. ఈ భీమా ప్రాజెక్టు విషయంలో ప్రాజెక్టు ఇన్వెస్టిగేషన్ డివిజన్ కాంక్షన్ చేసారు. భీమా లిఫ్ట్-1 ఎస్టిమేషన్ తయారయ్యింది. భీమా లిఫ్ట్-2 ఎస్టిమేషన్ తయారు చేసారు. భీమా లిఫ్ట్-2కు ఒక ప్రత్యేకత వుంది. 70 వేల ఎకరాలకు నీళ్ళు ఇచ్చే స్కీమ్‌లో జూరాల ప్రాజెక్టు లిఫ్ట్ మెయిన్ కెనాల్ రెగ్యులేటర్‌లోనే భీమా లిఫ్ట్-2కి నీళ్ళు అందించే వసతి కల్పించడం జరిగింది. అంటే భీమా లిఫ్ట్-2కు సంబంధించిన పాక్షిక మైన పనులు జూరాల ప్రాజెక్టు లెఫ్ట్ మెయిన్ కెనాల్ రెగ్యులేటర్స్ ద్వారా, దాని కెపాసిటీ పెంచడం ద్వారా పూర్తిచేసుకోగలుగుతాము. దానికి ఊకచెట్టు వాగు హెడ్‌వర్క్స్

దగ్గర లిఫ్ట్ పెట్టి నీళ్ళు తీసుకోవలసి వుంది. తక్కువ ఖర్చు కూడా. భీమా లిఫ్ట్-2 ఇమీడియట్‌గా పీకప్ చేయడానికి ఎట్లాగూ వీలు లేనందున భీమా లిఫ్ట్-1 ప్రాజెక్టు ఫిజిబిలిటీ రిపోర్టు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించారు. క్లియరెన్సు రావడానికి బహుశా నీళ్ళు తక్కువ ఉండడంవల్ల కొంచెం ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దానికి బదులు సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రపోజ్ చేసారు. భీమా లిఫ్ట్-1కి సంగంబండ రిజర్వాయర్‌కు ఇండిపెండెంట్ క్యాచ్‌మెంట్ ఉంది. దానితో ఈరోజు 35 వేల ఎకరాలకు నీరు ఇచ్చే స్కీమ్ సంగంబండ రిజర్వాయర్. ఇది మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించినప్పుడు భీమాప్రాజెక్టు మేము చేపడతామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసారు ఎన్నోసార్లు, సంగంబండ రిజర్వాయర్ కన్‌స్ట్రక్షన్ కార్యక్రమం చేపడతామన్నారు. ఎందుకంటే తెలంగాణా మీరు అనవద్దు, రాయలసీమ అనవద్దు, అని చెప్పడం బాగానేఉంది, సంతోషిస్తాము. నాకు కూడా ఇదే ఇష్టం ఉంది. రెండుసార్లు యాజిటేషన్‌లో పాల్గొని, రెండు సార్లూ తెలంగాణా పీడిత ప్రజానీకానికి జరుగుతున్న అన్యాయాలను చూసి తట్టుకోలేక ప్రత్యేక రాష్ట్రం రూట్ కనఫర్ చేస్తేనే ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలోని ఈ ప్రజలకు మోక్షం ఉందని భావించిన వాళ్ళలో నేనూ కూడా ఒకడిని. మా పోరాటం గమ్యం చేరుకోలేదు. మేము ఆ పోరాటానికి స్వస్తి చెప్పవలసివచ్చింది. సమగ్ర రాష్ట్రంలోనే మా భవిష్యత్తును తీర్చి దిద్దుకుంటామన్న ఆశలు చిగురించిన తరువాత మేము కలసి పనిచేయడానికి కూడా ఒప్పుకొన్నాము. కానీ జరుగుతున్న అక్రమాలు చూస్తుంటే భరించలేకుండా ఉన్నాము. ఇది మళ్ళీ ఒక అగ్ని పర్వతంకా ఉంది. ఒక గివురుగప్పిన నిప్పుగా ఉంది, అన్న సంగతి ముఖ్యమంత్రి గారు అర్థం చేసుకోవాలి, తెలుగుదేశం కావచ్చు, కాంగ్రెసు ప్రభుత్వం కావచ్చు. ఏ ప్రభుత్వం వారయినా ఈ ప్రాంతీయ ప్రజల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజలు క్షమించరు. చరిత్ర క్షమించదు. చారిత్రాత్మకమయిన కాలదోషంచేత అన్యాయాలు జరిగినప్పుడు వీటిని రూపుమాపి, ఆ ప్రజలకు విశ్వాసం జనింప చేసేటటువంటి బాధ్యత ఉత్కృష్టమయిన లక్ష్యం మీరు దృష్టిలో పెట్టుకొని దానిని అమలు చేసే ప్రయత్నం చేయాలి. ఈ భీమా ప్రాజెక్టు సంగతి చెప్పాను. మొల్లా చింతపల్లి శ్రీశైలం ప్రాజెక్టు బేక్ వాటర్ టాప్‌చేసి మొల్లచింతపల్ల సైట్ నుంచీ పీకాప్ పాయింట్ మంచీ నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి ఈ నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాలకు నీళ్ళు అందించే ఒక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మీ ప్రభుత్వమే ఇన్వెస్టిగేట్ చేయించింది. ఇన్వెస్టిగేషన్ రిపోర్టు కూడా తయారయింది. మీ ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. 20 టి.ఎం.సి. నీను వాడుకొని 2 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే బృహత్తర పథకం సిద్ధంగా ఉంది. అది కార్యరూపం ధరిస్తుందో, లేదో వేరే సంగతి. కనీసం ఆ ప్రాజెక్టు విషయంలో మీరు ఆలోచిస్తున్న పద్ధతి మాకు అర్థం కావడంలేదు. చివరకు అది అమలులోకి వస్తుందో లేదో పదిలపెట్టండి. ఈనాడు ఈ ప్రాజెక్టు డిమాండ్ ఎంత ఉంది? ఎంతనీరు అవసరాలకు ఉంది. ఎక్కడి నుంచి తీసుకురావాలన్న విషయం

తీవ్రంగా పరిగణించే అవసరం వుంది. శ్రీశైలం ప్రాజెక్టు లెఫ్ట్ బ్యాంగ్ కెనాల్ విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఆల్ పార్టీ అగ్రిమెంట్‌లో ప్రాసుకొన్నాము అది పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచీ శ్రీశైలం ప్రాజెక్టు రైట్ బ్యాంక్ కెనాల్ లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు నీరు ఇచ్చినప్పుడు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ద్వారా నల్గొండ జిల్లాకు 3 లక్షల ఎకరాలకు 38 టి. ఎం. సి. నీరు ఇచ్చి తీరుకూడా లన్న అంశాన్ని ఒక అగ్రిమెంట్ రూపంలో ప్రాసుకొన్న సంగతి కూడా మర్చిపోవద్దు. ఆల్ పార్టీ అగ్రిమెంట్‌లో వుంది లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కోసం ఒక సపరేట్ రెగ్యులేటర్ కూడా ప్రపోజ్ చేసి కొంత వరకూ దానికి డబ్బు కేటాయించారు. కొంత ఖర్చు చేశారు. పని మధ్యంతరంగా ఆపివేశారు, ఆ తరువాత అనావసరంగా ఎస్టా, ఎన్నాళ్లా అని తగాదాలు లెవ్చిపెట్టుకొన్నారు. ఈ లెఫ్ట్ మెయిన్ వరకేసి ముఖ్యమంత్రిగారు తమ సంకల్పం మార్చుకొంటే బాగుంటుంది. లెఫ్ట్ కేరుతో ఎంత వరకు కన్‌స్ట్రక్ట్ చేయాలో ఆలోచన చేసుకోవాలి. పవర్ అత్యంత అవసరాల మైంది. ఎక్కాక్కడ మినీ మినీ కూడా ఎంతో ఏర్పడుతుంది. పవర్ జనరేటర్స్ ద్వారా లెఫ్ట్ పేయుతో పంప్‌సెట్స్ ఉపయోగించి నీరు సరఫరా చేస్తాము ఇంతపెద్ద ప్రాజెక్టుకు లండే 3 లక్షల ఎకరాలకు నీరు నష్టము చేసే స్కీమ్ ఆచరణ సాధ్యం కాదని ఎంతో మంది ఇంజనీర్లు చెప్పుతున్నారు. ఇంజనీర్లలో భిన్నాభిప్రాయాలుండొచ్చు. కానీ మొత్తానికీ ఓవీనియన్ ఎకౌంట్‌లోకి తీసుకోవాలి. శ్రీశైలం ప్రాజెక్టు లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ ఆ ఎత్తేసి గ్రావిటీ ఫ్లో ద్వారా ఎన్నో లక్షల ఎకరాలకు నీరు ఇవ్వించే అవకాశం ఏర్పడే పరిస్థితి లుకూడాన్ని పాడుచేసి ప్రయత్నం చేయవద్దు. శ్రీశైలం ప్రాజెక్టులో క్యారీఓవర్ కెపాసిటీ చాలా వివేకితంగా వుంది అందుకు ఎంతో నీరు టన్నెల్‌ద్వారా గ్రావిటీ ఫ్లో ద్వారా నల్గొండ జిల్లాకు అందించే అవకాశాలున్నాయి. మీరు శ్రీశైలం టన్నెల్ విషయంలో సి, ఇ: గ్లోబల్ జర్మనీ కంపెనీ వారిని ఇన్‌వైట్‌చేసి, వారికి పర్మిషన్ ఇచ్చి, పంపిన సంగతి మీరు మరచిపోతున్నారు. ఆ టన్నెల్ విషయం పాంగోపాంగంగా ఆయన టెక్నికల్ ఫీజిబిలిటీ తెలిసికావి వచ్చి, మీ ప్రభుత్వానికి ఒక రిపోర్ట్ కూడా ఇచ్చారు. ఆ రిపోర్టును స్వయంగా చూచి, అందులో ఏముందో ముఖ్యమంత్రిగారు పరిశీలనచేసి, ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. టన్నెల్ విషయం డ్రాప్ చేయకూడదని కోరుతున్నాను.

కృష్ణా బేసిన్‌లో వున్న మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో కృష్ణా వాటర్ - అవైలబిలిటీ ఆఫ్ 75 శాతం డిపెండబిలిటీ ప్రకారం, వాటర్ సేవింగ్స్ మనం ఏమైనా చూపితే - మాడర్నైజేషన్ ద్వారా ఈ హౌస్‌లో అది చర్చకు వచ్చింది సేవింగ్స్‌కు అవకాశముంటే, కెనాల్ ఇరిగేషన్ సిస్టంలో మార్పులు తీసుకొని వచ్చి, లైనింగ్‌ద్వారా మాడర్నయిజేషన్ ద్వారా గ్రౌండు వాటర్ పొటెన్షియల్‌ను యూజ్ చేయడంవల్ల అదనంగా 100 టి. ఎం. సి. నీరు లేకపోతే 200 టి. ఎం. టి. నీరు సేవ్ చేసే, ఆ నీటిని,

ప్రపోజ్ చేసిన కొత్త ప్రాజెక్టులకు ఖర్చు చేసే అవకాశ ముంటే ఎస్కార్ట్ వాటరుగా ట్రీట్ చేయడానికి ముంది అవకాశముంది. మీరు చిత్తశుద్ధితో ఈ సమస్యను పరిష్కరించాలనే ప్రయత్నంలో వున్నారు. దయచేసి ఈ నక్లస్ వాటర్ ఆ ఫియర్ మీద ఏపెండ్ కాకుండా ఎస్కార్ట్ వాటరును దృష్టిలో పెట్టుకొని, దాన్ని ఇట్లా తీసుకొని రావొచ్చనే ఆలోచనలో ప్రయత్నం చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గురించి చాలా ముంది గౌరవ సభ్యు మాట్లాడారు, నాకు కూడా ఒక ఫీలింగ్ వుంది. ఏనాడో, చెప్పిన ఆ బృహత్తరమైన ప్రాజెక్టు ఈనాటికి స్టేజ్-II దశను ఇంకా తీసుకోకపోవడం దురదృష్టకరం. మూసినది పరకు ఆ పీరు తీసుకొని పోవలసిన అవసరం వుంది. ఏరియల్, డిస్ట్రిబ్యూటరీ సర్వే మొత్తం సర్వే చేశారు. ఎస్టిమేట్స్ క్లియరయ్యాయి. డిస్ట్రిబ్యూటరీ ఇప్పటివరకు అవలు చేయలేదు. నిధు ఖర్చు చేయలేకపోతున్నారు. దానికి బడ్జెటు ప్రొవిజన్ పెంచకపోతే, తెలంగాణాలో అసంతృప్తికి అదే కారణమవుతుందని మనవి చేస్తున్నాను. మెయిన్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల మిగతా ఇతర అంశాలు ఎన్ని వున్నప్పటికీ మొత్తం మీద ఆసంతృప్తి జ్వాలలు రగుల్కొనడానికి ఇది ఇంధనంగా ఉపయోగపడే ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని, వాటిని పరిశీలించే ప్రయత్నం చేయండి, లేకపోతే, ఇన్ హోర్టాఫ్ హోర్ట్ పెపరేటిస్ట్ సెంటిమెంట్స్ మనసులో నింపుకొని పోరాటము జరిపి, బయట పడిన వాళ్ళం కాబట్టి, పోరాటము మాతో సాధ్యము కాలేదనుకున్నా, వచ్చే జనరేషన్ వుంది. పొస్టరిటీ వుంది. మేము పరిచెట్టిన పోరాటాన్ని వారు తిరిగి పట్టే అవకాశ ముంది. ఆ ప్రమాదం నుండి కాపాడుకోవాలంటే, చిన్న రాష్ట్రాలు ఎప్పుడు వస్తాయో తెలియదు కాని, మొత్తం మీద తరిస్థితిని మీరు సమీక్షించి, ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడాలని అభిలషిస్తున్నారు, కాబట్టి, అన్యాయం, అక్రమం జరగకుండా, అసమానతలు ఎక్కడా ప్రత్యక్షం కాకుండా మీరు ప్రయత్నం చేసి, సెపరేట్‌గా కీజినల్ బేసిస్ మీద, మీరు ప్రొవైడ్ చేసిన బడ్జెటు ఎలొకేషన్స్ పక్రమంగా ఆయా సంస్థలలో ఖర్చు అవుతున్నాయా లేవా, ఖర్చు చేయవలసిన ఆయా ఆఫీసర్లపైన బాధ్యతను ఫిక్స్ చేయండి. సెప్టెంబరు నెల వచ్చేసరికి, డబ్బు ఖర్చు అయిందా లేదా, దాన్ని ఎక్కడా డైవర్ట్ చేసే ప్రయత్నము చేయకుండా. ఈ తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరగకుండా. ఈ డబ్బు యింకో ఆంధ్ర ప్రాంతానికి తరలించే కుండా, తగు జాగ్రత్తలు వహించి తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :— అధ్యక్ష, ఈరోజున వెనుకబడిన జిల్లాల, వెనుకబడిన ప్రాంతాల సమస్యలను చర్చించుకుంటున్నాము. రాష్ట్రము మూడు రీజిన్స్‌గా వుంటూవున్నా, మూడు రీజిన్స్‌కు కూడా అసమానతలు వున్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలున్నప్పటికీ, ఆక్కడ కోస్తా ప్రాంతం అయితేవేమి, రాయలసీమ

అయితేనేమి, తెలంగాణా ప్రాంతములో ఆ రెండు ప్రాంతాలకంటే వెనుకబడిన భాగం ఎక్కువగా వుందని చెప్పడానికి సందేహించవలసిన అవసరం లేదు. వెనుకబడిన ప్రాంతము గురించి, మాట్లాడుతున్నప్పుడు, ఆది వేరుభవంతో మాట్లాడుతున్నారనిగాని, ప్రాంతీయ దురభిమానంతో మాట్లాడుతున్నారనిగాని, ఎవరూ వూహించరాదని మనవి చేస్తున్నాను, 32 సంవత్సరాల కాలములో మన ఆంధ్రలో ముఖ్యంగా తెలంగాణా రైతాంగము కృష్ణా గోదావరి ప్రాంతము యొక్క నీరు ఆయకట్టు ఎండమావుల్లాగా తెలంగాణా ప్రాంత ప్రజలకు మిగిలిపోయింది. ఈ నాగార్జునసాగర్ ఎడమ కాలువ కూడా మనం, నిజంగా చూస్తే, అది ఒక మాటలో చెప్పాలంటే నయవంచనకు గురైందని చెప్పడంలో సందేహం అవసరం లేదని అభిప్రాయ పడుతున్నాను.

చాలామంది పెద్దలు శ్రీరాంసాగర్ గురించి, తెలంగాణా సాగర్‌గా మరో పేరు గాంచిన పోచంపాడు ప్రాజెక్టు దాదాపు 6 జిల్లాలలో లక్షల ఎకరాలు సాగుబడిలోకి వచ్చే అవకాశం వున్న ఈ ప్రాజెక్టు, అసలు నీరు అందించేదిపోయి. ఆయకట్టు అభివృద్ధి చెందక, కేవలం ఈరోజున తెలంగాణా జిల్లాలలో ఏ విధంగా అభిప్రాయం కలిగిందంటే పర్కాల జిల్లాల వారికి అదొక సప్లయి ట్యాంకుగా కనబడుతున్నది. ఇది దురదృష్టకరమైన విషయం. ఆ భావన ఎందుకు వచ్చింది? ఇది తెలుసుకోవలసిన అవసరం ఏర్పడిందని మనవి చేస్తున్నాను.

ఇచ్చంపల్లి ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టు నీడన మరుగున పడిపోయిందనే అభిప్రాయం ఒక ప్రక్కన వుంది. ఆకలి చావులతో ఆలమటిస్తున్న మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు, తెలుగు గంగ హోరులో మాయమై పోయిందనే అభిప్రాయం ఈనాడు తెలంగాణా ప్రజల్లో ఏర్పడింది. తెలంగాణాకు రావలసిన నీరంతా పీమ్మటతున్నది? ఎందుకు తెలంగాణా అభివృద్ధికి నోచుకోలేదు? తెలంగాణా ప్రజలు ఎందుకు ఈ విధమైన పరిస్థితికి బలయిపోతున్నారనే భావం రోజు రోజుకు పెరిగిపోతున్నది. ఈ ప్రాజెక్టు కంటుపడడంవల్లనో వాటికి రావలసిన డబ్బులు కేటాయించక పోవడంవల్లనో ఈ పరిస్థితి తెలంగాణా ప్రాంతములో కనిపిస్తున్నది. ఈ ప్రాంతము రైతాంగం యొక్క దాహము ఎపుడు తీరుతుంది? తీరుతుందా లేదా? అనే అనుమాన వాతావరణం అక్కడ ఏర్పడింది.

అంతేగాక పీఠ్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ విషయాలలో అధికారాలను వీరు తమ గుప్పెట్లో పెట్టుకున్నట్లుగా కన్పిస్తున్నది. ఆరోజు నుండి ఈ రోజు వరకూ ఒకే పరిస్థితి కనపడుతున్నది. తెలంగాణాపట్ల జరుగుతున్న వాస్తవ విషయాలు, ప్రజలు భావిస్తున్న భావనలను సభాముఖంగా తెలియచేస్తాను. ఈరోజు ఎవరైనా తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నదని చెపితే ప్రాంతీయ దురభిమానంలో చెబుతున్నారని వారిపై దుమ్మెత్తిపోస్తున్నారు. చంద్రశేఖర్‌గారు అప్పటి పరిస్థితికి ఇప్పటి పరిస్థితికి ఎందుకు ముడిపెట్టి మాట్లాడారో నాకు అర్థం కావడంలేదు. నైజాం కాలంలో చంద్రశేఖర్ అని

ప్పుకునే పరిస్థితి లేదు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రశేఖర్ అని చెప్పుకునే పరిస్థితి ఉంది. నైజాం కాలంలో లాల్‌టోపీ, షెర్వాణీ విధిగా వాడే పరిస్థితి వుంది. కాని రోజు అందులో మార్పు వచ్చింది. ఈరోజు పచ్చచొక్కా విధిగా వాడే పరిస్థితి చ్చింది. ఎన్. ఆర్. సి. వారు ఇచ్చిన రిపోర్టులో వున్న 378వ అంశాన్ని చదివి ిపిస్తాను. అందులో "విద్యలో వెనుకబడివున్న తెలంగాణా ప్రజలు ఎక్కువ అభి ద్ధి చెందిన కోస్తా ప్రాంతం వారివల్ల కష్టములపాలు కావచ్చునని, స్వార్థంకు ఉపయో ిపడవచ్చునని తెలంగాణా వాదుల మనస్సులలో వున్న భయమే విశాలాంధ్రకు ప్రతి ంలతకు గల ముఖ్య కారణాలలో ఒకటి. హైదరాబాద్ నగరం వెలుపలవున్న లంగాణా జిల్లాలు విద్యా విషయంలో చాలా వెనుకబడి వున్నవి. దాని ఫలితంగా ప్రభుత్వోద్యోగాలలో నియమించునప్పుడు ఆంధ్రలో కంటె తక్కువ విద్యార్హత గలవారు ుకొనబడుతున్నారు. ఆంధ్రలో చేరినచో తాము ఆంధ్రులతో సమాన స్థాయిలో ండజాలమని, ఈ భాగస్వామ్యంలో పెద్ద భాగస్థుడే అన్ని లాభాలను తక్షణం పొందగల ని ఇక తెలంగాణా ప్రాంతమే సాహసవంతులైన కోస్తా ఆంధ్రులచే పలన ప్రాంతంగా ూర్చి వేయబడునని తెలంగాణా ప్రజల నిజమైన భయం." ఇదీ ఫజలాలి కమీషన్ 956వ సంవత్సరంలో ఇచ్చిన రిపోర్టులో వున్న విషయం. 32 సంవత్సరాల తర్వాత కూడా ఇదే పరిస్థితి వుందని తెలంగాణా వారిలో ఆ భయం వుంది. 1953లో రిపోర్టులో వ్రాసిన విషయాలు ఈరోజు నిజం, నిజం, నిజం అని తెలంగాణాలో వున్న ప్రతి ఒక్కరూ అనుకునే విధంగా పరిస్థితులు తయారయ్యాయి. ఆ రిపోర్టులో వున్న దానిని భూస్థాపితం చేసి ఆరోజు పెద్దమనుష్యులు కలసి ఒక ఒప్పదం చేసుకున్నారని చెప్పారు. ఆ వివరాలలోకి నేనిప్పుడు పోదలచుకోలేదు. దాని తరువాత పది పాయింట్స్ అమలు లోనికి వచ్చాయన్నారు. ప్రభుత్వంలో ఎవరున్నారన్నది ప్రధానాంశం కాదు. ఆనాడు వున్న టెన్ పాయింట్స్‌లో ఏ ఒక్క పాయింట్ కూడా అమలు చేయకపోవడంవల్లనే 1969లో తెలంగాణా ఉద్యమం వచ్చిందని మనవిచేస్తున్నాను. 13,14 సంవత్సరాలు చూసి చూసి చివరకు విసుగు చెంది తెలంగాణా ప్రజలు ఉద్యమం ప్రారంభించారు. తరువాత అది రాజకీయదురుద్దేశ్యాలవల సమాప్తమయింది. దాని తరువాత ఒక అంగీకా రానికి వచ్చి ఆరు ఫాయింట్స్ మాత్రం అన్నారు. మన రాష్ట్రంలో ముఖ్యులైన ప్రతి ఒక్కరూ వాటిని గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. అసలు ఆరు సూత్రాలు వున్నాయని లెక్కసుకోలేని పరిస్థితుల్లో ఈరోజు ప్రభుత్వాధి యంత్రాంగం నడుస్తున్నది. ఆ ఆరు పాయింట్స్ చదవటానికి ఇప్పుడు టైమ్ లేదుకాని వాటిలో ఒక్కటైనా పాటిం చారా అని అడుగుతున్నాను. ఈరోజు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచటానికి ఆయా ప్రాంతాలలోనే ఒక్కో ఆదాయాన్ని పెచ్చించాలనే సూత్రం ఈనాడు అమలు జరుగుతున్నదా అని నేను సూటిగా అడుగుతున్నాను. ఆరు సూత్రాల ఒడంబడిక ఈనాడు పీరుకారిపోయింది. ఆరు సూత్రాల కార్యక్రమానికి మీంలేని పరిస్థితిని కలుగ చేశారు. 1973లో వచ్చిన ఆరు సూత్రాల పథకం 15 సంవత్సరాల సుదీర్ఘకాలంలో

సమం ఎంతవరకు అమలు చేశామో బేరీజు చేసుకోవాలి. దానిపై ఒక వైట్ పేపర్ రిలీజ్ చేయవలసి వుంది. 6 సూత్రాల పథకం క్రింద కార్యక్రమాలు అమలు జరగలేదని ప్రకటించవలసివుంది. ప్రణాళిక పద్దు, ప్రణాళికేతర పద్దు, కేంద్రం నుంచి సహాయంగా ఇచ్చినవాటిలో, వెనుకబడిన ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాల కోసం ఇచ్చినవాటిలో, అప్పుల ద్వారా ఇచ్చినవాటిలో ఇంకా ఎంతైనా ఉపయోగించారా, ఉపయోగించకపోతే ఎందుకు ఉపయోగించలేదో తెలంగాణా ప్రజాప్రతినిధులకు తెలియచేయవలసిన అవసరం వుంది. ఈ ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చిన నిధులను, ప్రణాళిక పద్దులను తారుమారు చేస్తున్నది. ప్రాంతీయ సమతుల్యత దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నది. ఈ ప్రభుత్వం సహకారం పొందిస్తున్నదా అని అడుగుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో వున్న జనాభా 38 పర్సంట్ అయితే, తెలంగాణా విస్తీర్ణం 44 పర్సంట్ అయితే తెలంగాణా ప్రాంతం నుండి వచ్చే ఆదాయం 42 పర్సంట్ అంటే తెలంగాణా అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు పెడుతున్నది 30 పర్సంటు మాత్రమేనని ఎనది చేస్తున్నాను. 42 పర్సంట్ ఆదాయం ఇస్తుంటే 30 పర్సంట్ మాత్రమే తెలంగాణా అభివృద్ధి కోసం ఖర్చు పెడుతున్నట్లు కనిపిస్తున్నది.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు)

పాం 6.10 ఆర్థిక వ్యత్యాసాలు చాలా తీవ్రంగా యీ ప్రాంతములో కనబడుతున్నాయి. అవి ఎంతవరకని రీజినల్ కమిటీలను వేసుకున్నాము. వేసుకున్నటువంటి తెలంగాణా రీజినల్ కమిటీ, రాయలసీమ రీజినల్ కమిటీలను 1983 లో రద్దు చేయడం జరిగింది. రీజినల్ కమిటీలు వుంటే ఏ ఏ జిల్లాలు వెనుకబడి వున్నవి, ఎక్కడెక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేయాలనేది రెవ్యూ చేసుకోడానికి అవకాశం వుండేది. ఆలోచించుకోవడానికి అవకాశం వుండేది. ఆ అవకాశం సమాప్తం అయిపోయింది వాటిని రద్దు చేయడం ద్వారా. ఎందుకు రద్దు చేయవలసి వచ్చిందీ ఆ కమిటీలను రద్దు చేసి సీ షోర్ డెవలప్‌మెంటు కమిటీ అని వేసుకొని దానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా అయిన పరిస్థితి యీనాడు ఆంధ్ర రాష్ట్రంలో కనబడుతున్నది. రీజినల్ కమిటీలు వున్నప్పుడు, వెనుకబడిన ప్రాంతాలకు బడ్జెటు ప్లాను అవుట్‌లే తక్కువ అయినప్పుడు, పది పర్సంటు అందులో నుండి కేటాయించే అవకాశం వుండేది. అది లేకుండా పోయింది. ఆ రోజు బేక్‌వర్డ్‌నెస్‌ను బేసిస్ చేసుకొని 2:3:5 రేషియో ప్రకారము రీజినర్‌కమిటీలకు డిస్ట్రిబ్యూట్ అయ్యేది. యీ రోజు ఆ అవకాశం లేకుండా పోయింది, రీజినల్ ఫీలింగ్స్ మీకు వుండకూడదు అంటే యీ రీజియన్‌లో వున్నటువంటి వ్యత్యాస అభివృద్ధి కొరకు మీరు తీసుకున్నటువంటి కార్యక్రమాలు ఏమిటీ అనేది ప్రజల ముందు చూపాలి. అట్లా చూపే పరిస్థితి కనబడడం లేదు. 83 లో తెలుగు దేశము ప్రభుత్వం వచ్చింది దాదాపు అయిదున్నర సంవత్సరాలు అయింది. మాటి మాటికి

మీరు అంటున్నారు అందరి సమగ్ర అభివృద్ధి అని, తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రజలు అనే బేధాభిప్రాయం లేకుండా ఆంధ్రులము ఒక్కటే, అది కోట్ల ఆంధ్రులము అని చెబుతున్నారు. నేను ఒకటి అడుగదలచుకున్నాను. యస్. టి. రామారావు గారికి గ్లామర్ వుంది, పేరు ప్రభ్యాతులు వున్నవి, మానాభిమానాలు ప్రజల హృదయాలలో నిండి వున్నవి. ఆ వ్యక్తి చొక్కా పట్టుకొని ఏ ఒక్క తెలంగాణ వ్యక్తిని అయినా ఆంధ్ర ప్రాంతానికి తీసుకుపోయి ఏవో జనరల్ ఎన్నికలలో సమగ్రతను చాటాడానికి పేరుతో ఎన్నిక చేయగలరా అని అడుగుతున్నాను. అ పరిస్థితి రాదు. తెలంగాణ వాడిని ఆంధ్రా ఒట్లరు ఎన్నుకునే పరిస్థితి లేదు. ఎక్కడ సమానత్వం వుంది అని అడుగుతున్నాను. ఎక్కడ తెలంగాణ, ఆంధ్ర ఐక్యము అయ్యే దానికి ఆధారం వుంది? అదే ఆంధ్ర ప్రాంతము నుండి తెలంగాణ చిన్నాలకు ఎచ్చి హైదరాబాదును ఖాళీలనే రాజధానిగా తయారు చేశారు. రాజధాని నగరమైన హైదరాబాదులో ఏ వీధికి పోయినా ఆంధ్ర ప్రాంతము నుండి వచ్చిన ప్రజలే వుంటున్నారు కేవలం తెలంగాణ పేరులో తెలంగాణ వ్యక్తి హైదరాబాదులో నిలబడితే గెలిచే పరిస్థితి లేని వాతావరణం కనబడుతున్నది. తెలంగాణ ప్రాంతములో యీ రోజు ఆంధ్ర ప్రాంతము నుండి వచ్చిన వారు అనేక రంగాల ఎన్నిక రావడానికి ఆధారం వుంది. కాని తెలంగాణ వాడు ఒక్కడు కూడ కోస్తా జిల్లాల్లో ఎన్నిక అయ్యే పరిస్థితి లేదని సభాముఖంగా మరొకసారి చెబుతున్నాను. ఇది అసమానత్వం కాదా? సమానత్వం తీసుకురావడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారు? మేము తెలంగాణాలో గెలవాలి అనుకుంటారు గాని తెలంగాణ వాడిని గెలిపించాలనే అభిమానం కోస్తా సోదరులకు వుండా అని అడుగుతున్నాను. వుందని నిరూపిస్తారా? నిరూపించమని కోరుచున్నాను. 1956 లో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన నాటి నుండి ఒక్క ఉదాహరణ కూడ యీ రాష్ట్రములో కన బడదు. అందరు సమైక్యత ఆంధ్రప్రదేశ్ కొరకు పోరాడుదాం, పాటుపడుదాం, ప్రగతి రావాలని ఉపన్యాసాలు చెబుతున్నారు గాని ప్రాక్టికల్‌గా ఒక్క ఉదాహరణ చూపించగలరా అని సవాలు చేస్తున్నాను. ఈ రోజు ఎందుకు మనవి చేస్తున్నానంటే తెలంగాణ నిధులను స్వాహా చేస్తున్నారు. ఎన్నో కమీషన్లు తెలియజేశాయి ఇక్కడి నిధులు స్వాహా అయిపోతున్నాయని, అన్యాయం జరుగుతున్నదని. భార్గవ కమీషను మన ముందున్న ప్రత్యక్ష సాక్ష్యం. ఆ కమీషనులో నిర్ధారించినట్లుగా చెప్పి వున్నారు. తెలంగాణ డబ్బును రు 80 కోట్లు మిగులు చూపించారు. ఎందుకు ఖర్చు పెట్ట లేదో భార్గవ కమీషను నిర్ధారించిన ప్రకారము ఖర్చు కావలసి వుంది. ఎందుకు ఖర్చు కాలేదని అడుగుతున్నాను. నిజంగా మన ముఖ్యమంత్రిగారు ఆదర్శాన్ని చూపించారని ఆనాడు అనుకున్నాము. తెలంగాణ నుండి ఒక నియోజకవర్గము, ఆంధ్ర ప్రాంతము నుండి ఒక నియోజక వర్గము, రాయలసీమ నుండి ఒక నియోజకవర్గము, యిట్లా మూడు నియోజకవర్గాలను ఎన్నుకుని నాకు సమైక్యభావం వున్నదన్నట్లుగా చూపారు. నల్లగొండనుండి ఎక్కడైతే ఆకురి మంటలు వున్నవో, దప్పి దాహముతో అలమటించి

పోతున్న జనం వుందో, అక్కడి నుండి-ఎన్నిక అయిన ముఖ్యమంత్రి గారు, ఆ వల్లగొండ ప్రాంతానికి యీ ఆరు సంవత్సరాలలో చేసింది ఏమిటీ అని అడుగుతున్నాను. చూపించగలరా అని అడుగుతున్నాను. చూపించ లేరు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లి పొయారు, అక్కడ యిప్పటికి దాదాపు రు. 35, 40 కోట్లు ఖర్చు చెట్టినట్లుగా వినికిడి. ఇంకా ఎంత ఖర్చు పెట్టారో తెలియదు. ఆ ఒక్క నియోజకవర్గానికి అంత ఖర్చు పెట్టారు. నల్లగొండకు ప్రాతినిధ్యం వహించి మరి ఎన్ని కోట్లు ఖర్చు చేశారని అడుగుతున్నాను. ఈ రోజు ఎడ్యుకేషను గురించి అనేక మంది చెప్పారు. నిజంగా బాధతప్తమైన హృదయముతో చెప్పక తప్పదు. ఎడ్యుకేషనులో బేక్‌వర్డ్‌నెస్ వుంది గాబట్టి యీ ప్రాంత ప్రజలు ఆంధ్ర ప్రాంతపువారి పత్తిడులు ఎదుర్కోలేని పరిస్థితి ఏర్పడింది గాబట్టి దీనిని తెలంగాణాగా వుంచడం మంచిదని ఆ రోజు ఫజల్ అలీ కమీషన్ చెప్పిన దానిని పెడచెవిని పెడుతూ అదే నిర్లక్ష్య వైఖరితో యీ రోజు వరకు కొనసాగిస్తున్నారు నిరపధికంగా. ఏ విధమైనటువంటి అడ్డంకి లేకుండా యిది కొనసాగుతూ వుంది. నేను ఒకటి మనవి చేస్తున్నాను. సామాజిక మార్పు కొరకు సోషల్ రిఫార్మ్స్ తీసుకురావాలని, సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా అట్టడుగున వున్నటువంటి జాతులు, అలాగే క్రింది స్థాయిలో వున్న వ్యక్తుల అభివృద్ధి కొరకు రెండు రూపాయలకు కిలోబియ్యం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం ఎవరి మీద ప్రేమ ఒలకబోస్తున్నది, ఎవరి కోరకు మొసలి కన్నీరు కారుస్తున్నదిఁ మీరే మా దేవుళ్ళు, మీ సేవ కొరకే విచ్చేసాం అని చెబుతున్న యీ ప్రభుత్వాన్ని ఒకటి అడుగుతున్నాను. ఎస్.సి. ఎస్ టి.లు వున్న ప్రాంతాలలో ఎన్ని కాలేజీలు, ఎన్ని స్కూళ్ళు తెరిచారుఁ తెలంగాణాలో ఉన్నటువంటి ఎస్. సి, ఎస్. టి. లకు ఎంత మందికి, వారికి అవసరమైన పాఠశాలలను మీరు పెట్టారు అని అడుగుతున్నాను. దరిద్రనారాయణులను పుద్ధరించడం మా ధ్యేయం, వారే మా దేవుళ్ళు అని చెబుతున్నాను. తెలంగాణా 48 పర్సంటు ఏస్ సి లు, 52 పర్సంటు ఎస్ టి.లు వున్నారు. మీరు చేసిన ప్లాన్ ఎలోకేషన్సు ఏమిటీ: ప్రపోర్షినేటుగా వున్నాయా అని అడుగుతున్నాను. ప్రభుత్వము మాడు పాలిటెక్నిక్స్ యిచ్చింది. పాడేరులో ఒకటి యిచ్చారు, భద్రాచలంలో ఒకటి యిచ్చారు, శ్రీశైలంలో ఒకటి యిచ్చారు. తెలంగాణాలో ఎక్కడ అని అడుగుతున్నాను. భద్రాచలం అనేది తెలంగాణా అన్న తరువాత 18 పర్సంటు హరిజనులు అయినప్పుడు వారికి ఎన్ని కాలేజీలు యిచ్చారుఁ నిజంగా రిపోర్టు చదువాలంటే పెద్దగా వుంది. దాని జోలికి పోను. వాని ఎస్ సి, ఎస్ టి. లకు యిచ్చిన కాలేజీలు ఏ మాత్రము తెలంగాణాలో లేవని చెప్పడానికి వెనుకాడడం లేదు. ఉదాహరణకు మెకానికల్ అండ్ ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ పెట్టారు. ఆ ఎంట్రెన్స్ ఎక్కడెక్కడ జరుగుతున్నదీ అనేది ఆలోచించదలసిన ఆవసరం వుంది. ఆంధ్రలో ఆ ఎగ్జామినేషను వ్రాసిన వేలమంది విద్యార్థులు వున్నారంటే, తెలంగాణాలో 26 వేల మంది వున్నారు. ఎంట్రెన్స్ జరిపినటువంటి కాలేజీలు

క్కడ మూడు వున్నవి. కోస్తా జిల్లాల్లో ఏడు తెరిచారు. ఈ విధంగా యింజినీరి జరుగుతున్నాయి. స్టేటువైడ్ ఎడ్యుకేషనల్ యినిస్టీట్యూషన్ జె ఎస్ టి యు సి. చెబుతారు. ఆ జె ఎస్ టి యు సి.లో సీట్ను కేటాయింపు ఏవిధంగా వుండాలనేది రణ అయింది. ఆ రేషియో ప్రకారము యివ్వడం జరుగుతుందా?

ఆంధ్రా. ఉస్మానియా. శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీలలో ఏదైతే రేషియా 32:22 ఉందో ఆ విధంగా 1971 సెన్సస్ ప్రకారం నిర్మాణం అయింది. కాని 1 జనాభా లెక్కల ప్రకారం చూస్తే తెలంగాణాలో 88% పెరిగినా ఈ ప్రభుత్వం యోలో మార్పు తీసుకొని రాలేదని మనవిచేస్తున్నాను. అది శోచనీయమైన విషయ మనవిచేస్తున్నాము. ఈరోజున ఎందుకు ఇంత నిరక్ష్య వైఖరి తెలంగాణా జల ఎడల చేస్తున్నారని అడగాలనుకుంటున్నాను. నీటి విషయం గురించి అనేక ది చెబుతున్నారు. విషరాలతోబాటు ఎన్నో రిపోర్టు చదివి వినిపించారు. నేను డిచెయిల్సులోకి పోను. యావత్ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ఇతర జిల్లాల ంచి హైదరాబాద్ నగరానికి వచ్చారు, హైదరాబాద్ నగరంలో ఉన్నారు, వారిని మ్మని అనడం లేదు. వారు మా సోదరులుగా ఇక్కడికి వచ్చారు కనుక వారికి ాదా సదుపాయం కావాలని మంచిపీరు అడిగితే ఈ సభలో దురదృష్టకరమైన వాతా రణం కనిపించింది. ఈ రాష్ట్రంలో ఈ రోజున చూస్తున్నాము. వెనుకబడిన పాంతాల అభివృద్ధి అని చెప్పుకుంటూ ఇంకొక ప్రక్కన ఏమి చేస్తున్నారు? ఈ రోజున హైదరాబాద్ నగరానికి కృష్ణ నీరు తరలించాలని నిర్ణయం తీసుకున్న తరు ంలో ఆ కృష్ణ నీరు హైదరాబాద్ రావడానికి వీలులేదని రాయలసీమ వేర వెనుకబడిన ారు కావాలని కోరుతున్నారు, ఎక్కడెక్కడైతే వారు పెద్దపెద్ద భవనాలు కట్టుకొని వసిస్తున్నారో అక్కడ వారికి అవసరమున్నటువంటి నీరు వద్దనే మాటలు మాట్లాడు కున్నారు. ఇది ఆలోచించవలసిన అవసరం ఉంది, గమనించవలసిన అవసరం ఉంది. ఈ రోజున మనకు ఎంత అన్యాయం జరుగుతున్నదో ఒకసారి ఆలోచించండి. నేను ఆ విషరాలలోకి పోవడం లేదు, ఇరిగేషను దృష్ట్యా ఆలోచిస్తే నేను ఒక విషయం మనవిచేస్తాను. తెలంగాణా ప్రాంతంలో ఇంకా ఇరిగేట్ చేయవలసిన లాండు 90 % మిగిలి ఉందని మనవిచేస్తున్నాను. కేవలం 10 %కు మాత్రమే మనం పోయాము. ఆంధ్రా రీజియన్‌లో ఇంకా 40 % డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. రాయలసీమ రీజియన్‌లో ఇంకా 55, 60% వరకు డెవలప్ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. నగరానికి, నీరు కావాలని అన్నారు. మన ప్రభుత్వంవారు ఒక ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టును సభలో ప్రవేశ పెట్టారు. ఆ రిపోర్టులో నీరే విధంగా ఉంది 3.90 టిఎమ్‌సి వాటరు హైదరాబాద్ నగరానికి ఉంటున్నది. అవి ఎలకేట్ చేయబడి ఉందని ఆ రిపోర్టులో వ్రాయబడి ఉంది. పేజి 88లో పట్టికలో విరూపించి విధ్వంస చేసి చూపించారు, ఎప్పటి నుంచి ఈ హైదరాబాద్ నగరానికి ఎన్ని టి. ఎమ్. సి.లు

రావాలని చెక్కుచూస్తే అది మనకు చాలా విచిత్రంగా కనిపిస్తుంది. ఇది తప్పు రిపోర్టు అని ఈ ప్రభుత్వం కొట్టిపారవేయవచ్చు. ఈ రిపోర్టు మీరు అంగీకరించారా లేదా మీరు సభ్యుందు పెట్టారు. మీరు ఏ భాగంతో సభ్యుందు పెట్టారో వివరించాలి. సభ్యుందు అంగీకరించి పెట్టారా, అంగీకరించకుండా పెట్టారా 1964 నుంచి 3.90 సీడు ఎస్కార్టు వాడుకలో స్వాధీనంగా ఉంటున్నది హైదరాబాద్ నగరానికి కేటాయించడం జరిగింది. ఈ టైన్ సిటీస్‌కు వాటరు మేటు 3.90 టి. ఎమ్. సి ఎలకేట్ చేయబడింది. 1964 నుంచి 1988 వరకు చెక్కుచేస్తే ఇన్ని సంవత్సరాలలో ఎన్ని టి. ఎం. సి. వాటరు హైదరాబాదుకు రావాలని అందరికీ ఆశ్చర్యకరమైన ప్రశ్నగా మిగిలిపోతుంది ఆ రిపోర్టు ఏమిటి. ఆ రిపోర్టు ఎవరు వ్రాసారు. అది వాస్తవమా కాదా వాస్తవం అయితే ఆ నీరు ఎక్కడికి పోయింది ఇన్ని సంవత్సరాలనుంచి. ఆ నీరు ఇప్పుడు ఇస్తారా అని అడుగుకున్నాను.

గవర్నమెంటు లండిక్టేకింగ్సు ఉన్నాయి. కార్పొరేషన్సు అని బోర్డులు అని ఉన్నాయి. వీటిలో విచిత్రమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. దాదాపుగా 6గ కార్పొరేషన్సు ఉన్నాయి. సమైక్య ఆంధ్ర రాష్ట్రానికి మీరు ఉద్ధరకులు. సమైక్య ఆంధ్ర రాష్ట్రానికి మన సౌభాగ్యానికి ఆదర్శం అని చెబుతున్న మీరు ఏమి చేస్తున్నారు. ఈ 6గ కార్పొరేషన్సులో ఎంతమంది తెలంగాణా వాళ్ళని మీరాకో చెప్పగలరా ఎంత మందిని మీరు నియమించిన కార్పొరేషన్సు. బోర్డులు అన్నీ ఆంధ్ర సోదరులకే ఇచ్చారు. అందుకే ఉన్యాయం జరుగుతున్నదనే ఫీలింగు రోజురోజుకు ఎక్కువ లభ్యమవుతున్నదని మనవి చేస్తున్నాను. ఈ రోజున ఆర్. టి. సి.లో దాదాపుగా 500 మంది ఆఫీసర్లు ఉన్నారు నిష్పక్షపాతంగా. 500 మందిలో కేవలం 40 మంది మాత్రమే తెలంగాణా ఆఫీసర్లు ఉన్నారు. దాదాపుగా 460 మంది ఆంధ్రా ఆఫీసర్లు ఉన్నారు. అందుకే నేను ఈ సభలో అనేకసార్లు చెప్పి ఉన్నాను. తెలంగాణా మొత్తం 11 జిల్లాలలో ఒక్క తాతా మెర్సిడైజ్డు బస్ మీరు ఇచ్చారా అని అడుగుతున్నాను. కోస్తా ఆంధ్ర జిల్లాలలో ఉన్నటువంటి రోడ్లు మీద తాతా మెర్సిడైజ్డు బస్‌లు నడుస్తున్నాయి. తెలంగాణాలోని రోడ్లు మీద ఆశోక లేలాండు బస్‌లు నడుపుతున్నారు. నేను ఛాలెంజి చేస్తున్నాను. ఇది వాస్తవం కాదని అంటే దేనికైనా సిద్ధం, ఈ లేలాండు బస్‌లు ఎందుకు నడుపుతున్నారని అంటే వెనుకబడిన ప్రాంతంలో రోడ్లు బాగుండలేదని మంత్రిగారు సమాధానం చెప్పారు. రోడ్లు బాగుండ లేదు. తాతా మెర్సిడైజ్డు బస్‌లు సున్నితమైనవి కనుక తెలంగాణాలో ఇవ్వడానికి అవకాశం లేదని అన్నారు. అది తెలిసి కూడా అభివృద్ధి చేయడానికి మీరు సిద్ధంగా లేరు. మెయిన్ రోడ్లే బాగుండకపోతే గ్రామాలలోని రోడ్లు ఎక్కడ బాగు పడ్డయో ఆలోచించండి. ఈనాడు తాతా మెర్సిడైజ్డు బస్ ఒక్కటైనా ఇచ్చి ఉన్నారా నేను ఈ సభలో చెప్పిన తరువాత ఇన్ని సంవత్సరాలు దాటినా ఈరోజు వరకు తెలంగాణాలో ఆ బస్ వేయడానికి ఆలోచించారా అని ప్రశ్నిస్తున్నాను. సున్నిత

మైన బస్‌లలో ఆంధ్ర ప్రదానీకమే ఎక్కాలి, ఇక్కడి ప్రజలు ఎక్కకూడదనే భావం కార్పొరేషనులోని అధికారులలో ఉంటే, మంత్రులలో ఉంటే ఇది సమానత్వం ఎక్కడుందని అడుగుతున్నాను. రీజినల్ ఫీలింగ్సు రావా అని అడుగుతున్నాను. ఈ ఫీలింగ్సుకు కారకులు ఎవరు కాదా అని ఆలోచిస్తున్నాను, ఈ విధమైన తప్పులు పెట్టుకొని సరిదిద్దుకోకుండా మీరు ఈ రోజున సమానత్వం కోసం అడుగుతున్నామనే మాట తప్పు అని మనవి చేస్తున్నాను.

ఎస్. ఆర్. బి ల పేర జరుగుతున్నది పెద్ద కుంభకోణం అని మనవి చేస్తున్నాను. కేవలం కోస్తా ఆంధ్ర జిల్లాలలో ఉన్నటువంటి సోదరులు ఎవరైతే వైట దేశాలకు వెళ్ళి ఉన్నారో వారికి ప్రయారిటీస్ ఇస్తున్నారు, తెలంగాణావారు ఒకరిద్దరు పోయి ఉంటే వారు జీరో డిగ్రీ పర్సన్సు అయినా వారికి ఎంకరేజిమెంటు లేదని మనవి చేస్తున్నాను. ఈ విధంగా ఒక విషమైన ప్రాంతీయ దురభిమానాన్ని మీరు ఈ రోజున చూపిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 1985లో తెలంగాణా ఎస్. బి. ఓ. లకు మీరు ఒక విషమైన వాగ్దానం చేసారు. సీకు పాయింటు ఫార్ములా ఇంప్లిమెంటు చేస్తామని స్పష్టమైన వాగ్దానంతో అగ్రిమెంటులోకి దిగారు. 1985 నుంచి ఇప్పటివరకు మీరు అది ఇంప్లిమెంటు చేసారా? ఆ అగ్రిమెంటును మీరు ఫారము చేసారా లని అడుగుతున్నాను. ఎంతవరకు ఫారము చేసారనేది స్పష్టంగా ప్రకటించవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారి మీద ఉందని మనవి చేస్తున్నాను. యూనివర్సిటీలలో సెనేట్ లండ్ సిండికేట్సుకు ఎలక్షన్సు రద్దు చేసారు. ఆ ఎలక్షన్సు ఎవాయిడ్ చేసారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల సిండికేట్, సెనేట్సులో ప్రభుత్వం ద్వారా నామినేట్ చేస్తున్నారు. ఎవరినీ తెలంగాణా ప్రాంతపు విద్యావంతులను కాదు, తెలంగాణా ప్రాంతంవారిని కాదు. ఆంధ్ర ప్రాంతం వారిని నామినేట్ చేయడం జరుగుతున్నది. దానివల్ల తెలంగాణా విద్యార్థుల యొక్క ఇంట్రెస్టు దెబ్బ
6.30 తింటున్నది. అందువల్ల విద్యార్థులలో భయాందోళనలు ప్రారంభమైనాయని మనవి చేస్తున్నాను, కాకతీయ యూనివర్సిటీలో పెంపుడి మేస్త్రీగా పని చేసిన యస్. ఏ. ఆర్. కె. ప్రసాద్ రెక్రిమినేట్ చేయబడ్డాడు. 1985 నుంచి 1987 వరకు గుంటూరులో కార్యకర్తగా పని చేస్తే దానికి ప్రతిఫలంగా ఏ యూనివర్సిటీలో రెక్రిమినేట్ చేయబడ్డాడో ఆ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలరు పెలక్షను గురించి నియమించబడిన పెర్సికమిటీలో యితనిని ప్రభుత్వము నియమించింది.

(ప్రతి పక్ష సభ్యులు వైపు నుంచి షేమ్ షేమ్ అని కేకలు)

మా తెలంగాణాకు అన్యాయం జరిగిందని మా తెలంగాణాకు ప్రభుత్వం అన్యాయం తలపెట్టిందని భయాందోళనలు చెందుతున్నారు. అని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రములో అసెంబ్లీలో ఉన్నటువంటి యం. యల్. ఏ. లతో రీజినల్ కమిటీవ్ ఫార్మ్ చేసి వాట్

ద్వారా వెనుకబడ్డతనాన్ని తగ్గించాలని ఈ రీజినల్ కమిటీస్ అవసరాన్ని గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— అధ్యక్ష, వెనుకబడ్డ ప్రాంతమైన తెలంగాణా ప్రాంతానికి విద్య, వైద్య రంగాలతో పాటుగా ఇరిగేషను ఇండస్ట్రీస్ రంగాలలో కూడా అన్యాయం జరిగిందనే సంగతి సోదర గౌరవ శాసన సభ్యులు చాలా విచరంగా చెప్పడం జరిగింది. వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతానికి ఏ రంగంలో అన్యాయం చేసినది—ఎవరు అని అంటే గత 35 ఏండ్లుగా పరిపాలించిన కాంగ్రెసు ప్రభుత్వాలు అనే విషయం మన అందరికి తెలిసిన నిజ సత్యము అని మనవి చేస్తున్నాను, గౌరవనీయులైన సమర సింహారెడ్డిగారు నిజాన్ని ఒప్పుకున్నందుకు ఈ సందర్భముగా అభినందిస్తున్నాను, విద్యా రంగానికి వస్తే ప్రాథమిక విద్య నుంచి కళాశాల విద్య వరకు తెలంగాణా ప్రాంతానికి గత 35 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వాలు చేసినటువంటి అన్యాయాలను ఈ తెలుగుదేశం సరిదిద్దుకుంటూ పోవాలి, అట్లాగ సరిదిద్దవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉందని మనవి చేస్తున్నాను, ప్రాథమిక విద్య దగ్గర నుంచి కళాశాల విద్యవరకు అన్యాయం జరిగిన సంగతి గురించి చెప్పారు. ఈరోజున శ్రీ యన్ టి రామారావు గారు అధికార వికేంద్రీకరణ చేయాలనే భాగంలో మండలిక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రతి మండల హెడ్‌క్వార్టర్సులో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయము తీసుకున్న సందర్భములో వారిని అభినందిస్తూ యింకా మండల హెడ్‌క్వార్టర్సు జూనియర్ కాలేజీలు లేనిచోట్ల వెంటనే ప్రభుత్వము జూనియర్ కళాశాలను స్థాపించాలని ముఖ్యమంత్రిగారిని యీ సందర్భంగా మరొకసారి కోరుతున్నాను. కొన్ని డిస్ట్రిక్ హెడ్‌క్వార్టర్సులో డిగ్రీ కళాశాలలు లేవు. గత కాంగ్రెసు ప్రభుత్వాలు చేసినటువంటి అన్యాయాన్ని సరిదిద్దాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విషయం చూసినట్లయితే గత 35 సంవత్సరాలుగా తెలంగాణా, రాయలసీమ ప్రాంతములలో ఎక్కువ బావులు త్రవ్వించుకోలేదు. గత 35 సంవత్సరాలు చూసినట్లయితే 2,29,294 కనెక్షన్లు యిస్తే ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఈ అయిదు సంవత్సరాలలో 3,18,645 ఎగ్రికల్చరల్ కనెక్షన్సు యిచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. బావులు మీద ఆధారపడి వ్యవసాయం చేసుకునే రైతుల విషయంలో విద్యుచ్ఛక్తికి స్లాబ్ సిస్టము పెట్టి తెలంగాణా రైతులను ఆదుకున్నందుకు నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ రోజున తెలంగాణా ప్రాంతములో 132 కెవి సబ్‌స్టేషన్సు 220 కెవి సబ్ స్టేషన్సు లైన్సు కంప్లీటు చేయలేదు. ఆ లైన్సు కంప్లీటు చేయాలని ఆ సబ్ స్టేషన్సు పూర్తి చేయాలని ఆ విధంగా పూర్తిచేసి రో వోల్టేజి బాధల నుంచి రైతులను ఆదుకోవాలని మరొకసారి నేను కోరుతున్నాను. ఇరిగేషను విషయం గురించి ఆలోచిస్తే గత 35 సంవత్సరాలుగా ఇరిగేషను ప్రాజెక్టు, మైనరు, మేజరు, మీడియం ఇరిగేషను ఖర్చు పెట్టినది చూసినట్లయితే ఆంధ్ర రీజియన్‌కు 523 కోట్ల 40, లక్షల రూపాయలు, రాయలసీమకు 80 కోట్ల 57 లక్షల రూపాయలు తెలంగాణాకు

737కోట్ల 88 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత గత అయిదు ఏండ్లుగా ఇరిగేషను గురించి ఖర్చు పెట్టినది చూసినట్లయితే ఆంధ్ర రీజియన్‌కు 382 కోట్ల 54 లక్షల రూపాయలు. రాయలసీమ ఏరియాకు 360 కోట్ల 20 లక్షల రూపాయలు, తెలంగాణా ప్రాంతానికి 443 కోట్ల 90 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ రోజున తెలంగాణా ప్రాంతములో నాగార్జునసాగరు లెఫ్ట్ కెనాల్ విషయానికి వచ్చినప్పుడు నాగార్జునసాగరు లెఫ్ట్ కెనాల్ భాగంగా నల్గొండ జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషను గురించి 9.6 టి యం సి వాటరు యిస్తే లక్ష యకరాలు సాగు అవుతుందని ఈ విధంగా యివ్వాలని గతంలో ఎగ్రిమెంటు ఉంది. ముఖ్యమంత్రిగారిని ఈ సందర్భములో ఆ ప్రాంతమువాళ్ళు కలిసినప్పుడు రెండు కోట్ల రూపాయలు విడుదల చేశారు అందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ మరొక 10 కోట్ల రూపాయలు విడుదల చేస్తే లక్ష యకరాలు సాగులోనికి తేవడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని ఆ విధంగా విడుదల చేయాలని కోరుతున్నాను. కృష్ణా బేసిన్‌లో తెలంగాణా ప్రాంతము 20,167 స్క్వేర్ మైల్స్ కేచ్‌మెంట్ ఏరియా ఉంది. తెలంగాణా ఏరియాలో కృష్ణా బేసిన్‌లో ఫర్క్యులేషను టాంక్సుగాని లాంగింగ్ బ్రీచెస్ కారకు గాని ఏమైనా ఎక్స్‌టెండ్ చేసుకోవాలంటే బాన్ ఉంది. ఆ బాన్ లిఫ్ట్ చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతమున్నటువంటి కృష్ణా బేసిన్‌లో సర్క్యులేషను టాంక్సు ఎట్టుకోవడానికి ఆనకట్టలు కట్టుకోవడానికి ప్రాముఖ్యత నివ్వాలని ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. నల్గొండ జిల్లాలోని శ్రీశైలం
40 లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ గతంలో ఎన్నో సంవత్సరముల నుండి పెండింగులో వున్నప్పటికీ 35 సంవత్సరాలు కాంగ్రెసు నాయకులు చిత్తశుద్ధిలేక చేయలేని పనులను, ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుగారికి కేంద్ర ప్రభుత్వము క్లియరెన్స్ లేకుండానే, నల్గొండ ప్రాంతములోని వెనుకబడిన ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశం కలిగింది దాని ఫలితంగా అందుకు నిధులు కేటాయించి, నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలకు నీరు అందించడానికి కృషి చేయాలని కోరుతున్నాను.

ఎస్. ఆర్. ఎస్. పి. ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయం వచ్చినప్పుడు, గతంలో స్వర్గీయ ఇందిరా గాంధీగారు. జనగాం వచ్చిన సందర్భంలో వెనుకబడిన భువనగిరి ప్రాంతానికి అక్కడి ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు లిఫ్టు ద్వారా కొంత వాటర్ ఇచ్చి, లక్ష 88 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నప్పుడు, నిజంగా తెలంగాణాకు అది ఎంతో అవసరమున్న ప్రాజెక్టు కాబట్టి, ఈ విషయంలో పరిశీలనచేసి, ప్రపోజల్ పంపడం జరిగింది. అది ఇంకా ఏమైనా పెండింగులో వుంటే ఆ ప్రపోజల్‌ను కేంద్రానికి పంపి. క్లియరెన్స్ తీసుకొని పచ్చటకు ప్రోత్సహిస్తే, వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి కొంతకు కోంతయినా న్యాయం జరుగుతుందని ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాము. గత 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో, కాంగ్రెసువారు తెలంగాణాకు చేసిన అన్యాయాలను

... చి. ఇపుడు ఆ అన్యాయాలను తెలుగుదేశం ప్రభుత్వములో ఎన్. టి. రామారావు గారు సరిదిద్దుకుంటూ పోతున్న సందర్భములో, జరిగిన అన్యాయాన్ని సరిదిద్దవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు నిజంగా అన్ని ప్రాంతాలు నావే, అన్ని ప్రాంతాల మనుష్యులు నావే అనే అధిపత్యంతో వేదాభిప్రాయాలు లేకుండా, కృషి చేస్తున్నారు. దీనికొకటే నిదర్శనం. ముఖ్యమంత్రిగారు మూడు ప్రాంతాల నుండి కంటెస్ట్ చేయడం. వెనుక బడిన రాయలసీమ ప్రాంతమయిన అనంతపురం నుండి వారికి ప్రాతినిధ్యం వుంది. ఆ విధంగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిలోకి తీసుకొని రావలెననే ఉద్దేశంతోనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చెపట్టుతున్న విషయం అందరికి తెలుసు. హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాలు, బడుగువర్గాల వారిని ఆర్థికంగా దాగుచేయడానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, వారి కాళ్ళ మీద వారు నిలబడేలా, భారతదేశంలో ఎక్కడా చేయలేని, ఆలోచించలేని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో, వెనుకబడిన వర్గాలను పైకి తీసుకొనిరావలెననినే సంకల్పించారు. తెలంగాణాలో గత 30 సంవత్సరాలుగా కాంగ్రెసువారు ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టక పోవడంవల్ల ఎంతో అన్యాయం, జరిగింది. ఇపుడు ఆ అన్యాయం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ వెలువ తీసుకొంటున్నాను.

శ్రీ పి. శ్రీపాదరావు :— అధ్యక్ష, అనమానతలు జరిగినదానిలో తెలంగాణా ప్రాంతానికి ఏవిధంగా అన్యాయం జరిగిందని చెప్పడానికి ముందంజ వేయడానికి రమ్మంటే-అందుకు తెలుగుదేశం పార్టీగాని, కాంగ్రెసు పార్టీ గాని, ఇంకా వేరే పార్టీ గానీ. ఏదయినా గాని, కాంగ్రెసు వారు అన్యాయం చేశారని గాని, తెలుగుదేశం అన్యాయం చేసిందని గాని కాదు. మా ప్రాంతమునకు ఇదివరకే న్యాయం జరగలేదని చెప్పుటలో వెనకంజ వేయుట లేదు. ఎవరో ముఖ్యమంత్రిగారికి దగ్గర అవాలనో లేక వేరే తీరుగానో కాంగ్రెసువారు ఈ విధంగా తెలంగాణాకు అన్యాయం చేశారు. ఏమీ అభివృద్ధి చేయలేదని అనడం మాత్రం పొరపాటని మనవి చేస్తున్నాను. ఒక్కసారి ప్రాజెక్టుల మీదున్న లెక్కలు మనవి చేస్తున్నాను. పెద్ద ప్రాజెక్టులు. మధ్య తరహా ప్రాజెక్టులు తెలంగాణాలో వున్నాయి. ట్రయిబల్ ఏరియాలో వున్న ప్రాజెక్టులు కొన్ని వున్నాయి. వీటికి ఎలాట్ చేసిన ఎమౌంట్ అంచనా వ్యయంగానీ, ప్రణాళికలో చేర్చినా అయిన ఖర్చుగాని, 7వ పంచవర్ష ప్రణాళిక-అంటే 5 సంవత్సరములలో 3 సంవత్సరములు పోయినాయి, మిగతా 2 సంవత్సరములలో తెలంగాణా ప్రాంతములోగల ప్రాజెక్టులకు ఏ విధంగా ఖర్చు చేశారో ఒకసారి చూడండి. నేను ప్రాంతీయ తత్వముతో మాట్లాడడం లేదు. తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిందని చెప్పడంలో వెనకంజ వేసేది లేదు.

శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు రు. 870 కోట్లు అంచనా వ్యయం. 650 కోట్లు రూపాయలు ప్రణాళికలో చేర్చారు. రు. 77 కోట్లు 7వ ప్రణాళికలో మొదటి 3 సంవత్సరములో చేయవలసిన ఖర్చు చేశారు. 574.43 కోట్లు రూపాయలు ఇంకా 2 సంవత్సరములో ఖర్చు చేయాలసి వుంది. అంటే ఆంధ్రకు తెలంగాణాకు వ్యత్యాసము మీరు తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టుకు ఎలాట్‌మెంట్ లేదు. రు. 15.83 కోట్లు ఇస్తే, జరిగింది, రు. 1.66 కోట్లు సింగూరు ప్రాజెక్టుకు రు. 39.40 కోట్లు అంచనా వుంటే రు. 57.02 ప్రణాళికకు చేయవలసిన ఖర్చుంటే, రు. 32.67 కోట్లు 7వ పంచవర్ష ప్రణాళికలో మొదటి రెండు సంవత్సరాల్లో ఖర్చు చేస్తే. ఇంకా రు. 24.35 కోట్లు ఖర్చు చేయవలసి వుంది. శ్రీశైలం ఎడమ కాలువ మీద రు. 353 కోట్లు అంచనా, రు. 30 కోట్లు ప్రణాళికలో చేర్చింది. రు. 12.58 కోట్లు మొదటి 2 సంవత్సరాల్లో ఖర్చు చేశారు. మిగతా 3 సంవత్సరాల్లో రు. 87.47 కోట్లు ఖర్చు చేయవలసి వుంది జూరాల ప్రాజెక్టుపైన రు. 244.75 కోట్లు అసలు అంచనా వ్యయం వుంటే 48 కోట్లు ప్రణాళికలో చేర్చారు రు 4,59 కోట్లు 7వ ప్రణాళికలో 2 సంవత్సరాలలో ఖర్చు చేస్తే, రు. 26.41 కోట్లు మిగతా 3 సంవత్సరాలలో ఖర్చు చేయవలసి వుంది. పులిచింతల ప్రాజెక్టును 7వ పంచవర్ష ప్రణాళికలో తీసుకొనుటం లేదు. పైగా ఈ ప్రాజెక్టుపైన పెట్టవారు వుండి గుండ్లవాగు ఎడమ మొత్తం ఖర్చు 10 సంవత్సరాలలని అన్నారు. ఏ ప్రాజెక్టుపైన ఎవరికి చేసిన అన్యాయం పోన్నాపోవా, రు. 1652.57 కోట్లు ఇది అంచనా వ్యయం ఆ ఎత్తే ప్రణాళికలో చేర్చింది. రు. 910.4 కోట్లు. 7వ ప్రణాళికలో మొదటి రెండు సంవత్సరాల్లో ఖర్చు చేసింది. రు. 51.40 కోట్లు.ఇంకా ఖర్చు చేయవలసింది రు. 758.01 కోట్లు ఈ విధంగా రు. 1652 కోట్లు ఖర్చు ఎవరంటే 5 సంవత్సరాలలో చేయవలసి వుండగా అంటే ప్రతి సంవత్సరం రు. 182 కోట్లు చొప్పున ఖర్చు చేయవలసిన దిర్మాం వుంది 2 సంవత్సరాల్లో రు. 364 కోట్లు ఖర్చు పెట్టవలసినదానికి రు. 171 కోట్లు మాత్రమే చేశారు. అంటే వానికి రు. 213 కోట్లు తెలంగాణాకు కోత చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇక ఆంధ్ర ప్రాంతం గురించి ఒకసారి చూడండి.

నాగార్జున సాగర్‌గాని, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజి గాని, పెన్నార్ గాని, పోలవరం గాని మొత్తం మీద తీసుకుంటే, వ్యయం అంచనా రు. 2475.04 కోట్లు చేయవలసింది. రు. 188.9 కోట్లు ఖర్చు చేసింది రు. 698.4 కోట్లు. చీన్నిబట్టి, తెలంగాణా ప్రాంతము 2 సంవత్సరాల్లో ఎంత ఖర్చు? ఎంత మిగిలిందీ? ఇంత కోత వేశారో ఈ వ్యత్యాసాన్ని గమనించండి. అక్కడ ఎక్కువ, తెలంగాణాకు తక్కువ చేయడం జరిగిందని చెప్పడానికి ఇదొక నిదర్శనం.

ఇంద్రసేనారెడ్డిగారు ప్రాజెక్టు విషయం గురించి చెబుతూ, ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చేపని లేదా అవి అన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టును తీసుకొనవలెనని ముఖ్యమంత్రిగారు అనలు క్లియరెన్స్ వున్నా లేకున్నా, తీసుకొన్నందుకు

వారిని అభినందిస్తున్నాను. ఆ విధంగానే ముఖ్యమంత్రిగారు ఇచ్చంపల్లి ప్రాజెక్టును తీసుకొన్నా వారిని అభినందించవలసిందే. ఇంచంపల్లి ప్రాజెక్టు నిజాం ప్రభుత్వములో అయక్ అలీ అప్పటి ప్రయిమినిష్టరు హయాంలో 607 అడుగులతో మొదలు పెట్టిన బృహత్తర ప్రాజెక్టుగా తయారుచేసిన దానికి క్లియరెన్స్ ఇవ్వటలో పోలేదు. దాన్ని 470 అడుగుల ఎత్తు వుండాలని, దాని తరువాత, 370 అడుగు అని, 1982-83 వచ్చేపరికి, 330 అడుగులకు తయారు చేయాలని లేకపోతే చాలా ప్రాంతం మునుగుతుందని వచ్చింది దాని తరువాత మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణా. ఆంధ్రప్రదేశ్‌కు ఈ విధంగా భేదాలు వచ్చి, ఎక్కువ ప్రాంతం ఒక దిక్కున్నే మునుగుతుందని. ఎక్కువ ఒకరి దగ్గరే ఖర్చు అవుతుందని, ఈ మూడు ప్రాంతాల విభేదాలవల్ల ఆగింది. అంతేగాని ఇందులో కావాలని జాప్యము జరుగలేదు. కాని కేంద్ర ప్రభుత్వంతో ఇబ్బంది అని దీనికో చెబుతున్నారు. జరిగింది అని లేదు. మహా రాష్ట్రకి, ఆంధ్రప్రదేశ్‌కి ఎక్కువ ప్రాతం మునుగుతూ ఉన్నది. కాబట్టి పేద్యానికి ఎక్కువ పనికి రాకుండా ఎడురు చూస్తే ప్రాజెక్టు మన దానిలో వస్తుంది. ఏందుకు చెబుతున్నానంటే మా మంత్రిగారి నియోజకవర్గంలో ఈ ప్రోజెక్టు ఉంది. ఇచ్చంపల్లి ప్రోజెక్టు వుంది. దీనిని అమలు పెట్టడంలో వెనుకంజవేసే ప్రవక్తి లేదు. నీళ్లు తీసుకోవడంలో అటు గోదావరి జలాలను తీసుకోండి అభ్యంతరంలేదు. తీసుకోవలసిన ధర్మము ఎప్పుడూ ఉంది. దాని క్లియరెన్సు కొరకు ఆగని వారు దీని క్లియరెన్సుకి ఆగరు అని మనవి చేస్తున్నాను. చిన్న ప్రోజెక్టుల విషయంలో మొన్ననే నేను ఇరిగేషన్ మీద మాట్లాడుతూ మీతో మనవి చేశాను. తీగలవాగు, అరెవాగు, మర్రివాగు, బుగ్గలవాగు ఉన్నాయి, కేవలం ఎలాట్‌మెంటు ఆపి పెట్టారు. మరి అది తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేసినట్టు కాదా అని అడుగుతున్నాను. అధ్యక్ష, మీకు తెలుసు. వెదర్ ల్యాండ్సు ఎసిపైన్సు ప్రోగ్రాము క్రింద 1982లో 136 గ్రామాలకు 9 కోట్ల రూపాయలు మెదక్ జిల్లా కొరకు ఎలాట్ చేశారు. 1983 నుంచి 88 అని నేను అనడం లేదు, ఎందుకు చేశారో నాకు అర్థము కావడంలేదు. మెదక్ జిల్లాకి డ్రౌట్ ఏపెక్టెడ్ ఏరియా కాబట్టి చేయాలి అవి వెదర్ ల్యాండ్సు ప్రోగ్రాముకు మన ప్రభుత్వం అంగీకారం చేకూరింది. అది మెదక్ జిల్లాకు 136 గ్రామాలకు ఇచ్చేబదులు 1983-84, 1984-85, 1985-86 తరువాత బహుశ: 1987 లో దానిని అది సమానత్వం కొరకు చేశారో నాకు అర్థం కాలేదుకాని ప్రకాశం డిస్ట్రిక్టుకి, మహబూబ్‌నగర్ డిస్ట్రిక్టుకి, కర్నూలు డిస్ట్రిక్టుకి, మెదక్ డిస్ట్రిక్టుకి ఒక 50 పర్సంటు దు. 9 కోట్లలో తీసుకుని 1/4, 1/4, 1/4 సమానర్షం చేసి పాడేరారు. తెలంగాణా ప్రాంతానికి కర్నూలు ప్రకాశం డిస్ట్రిక్టు తీసుకుంటే అది అన్యాయం కాదా: అది మెదక్ డిస్ట్రిక్టుకి సంబంధించిందా: ఏ విధంగా మీరు దానిని కిట్టాయికి ఇచ్చినట్లు చెప్పింది: మెదక్ డిస్ట్రిక్టులో డ్రౌట్ ఏపెక్టెడ్ ఏరియా కొరకు వెదర్ ల్యాండ్సు ప్రోగ్రాము క్రింద ఇస్తే ఈ విధంగా పంచిపెట్టడం జరిగింది. మీరు ఇచ్చిన కాగితములోనే ఉంది ఇక రెండవ విషయం కూడా మీకు తెలుసు.

8.50

ఆర్టికల్ 371 (బి) క్రింద కాన్‌సిట్యూషన్ క్రింద 6 పాయింటు ఫార్ములా ఇన్ కార్పొరేట్ చేసుకున్నాము. అది తెలంగాణా ప్రాంతానికి అన్యాయాలు జరుగుతాయి అని చేసుకున్నాము. కోర్టు ఎస్టాబ్లిష్ చేశాము. ట్రిబ్యునల్సు, మీకు తెలుసు ఈ ప్రాంతంలో ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతోంది అని ట్రిబ్యునల్సు పెడితే అన్యాయం జరిగిందని ట్రిబ్యునల్‌కి వెడితే ట్రిబ్యునల్ ఇచ్చిన జడ్జిమెంటుని ఏవైడ్ చేసి పారేశారు. ఎందలకొద్ది కేసులను ట్రిబ్యునల్ ఇచ్చిన జడ్జిమెంటులను ఏవైడ్ చేసిన చరిత్ర వాళ్లకు అన్యాయం చేసిన చరిత్రఅవుతుంది, మరి తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరగలేదు అనుకుంటే తప్పు. మీరు ఏమైనా ఉంటే న్యాయం కావాలి అని చెప్పండి ఎవరు చేశారు అనకండి; అప్పుడుఉన్న మంత్రులలో అప్పుడు అదృష్టమో దురదృష్టమో నాశనము ఎందుకు చేశారు; కాని పార్టీ మారగానే పార్టీలో మంత్రులు కాగానే కాంగ్రెస్ వారు అన్యాయం చేశారు అంటే బాగాలేదు. కాబట్టి తెలంగాణాకు జరిగిన అన్యాయాలను పట్టుకునేందుకు ముందుకు వచ్చి ఆ ప్రాంతాన్ని ముందుకు తీసుకురండి. నరేంద్రగారు మాట్లాడుతూ చెప్పారు. మరి నేను మెడికల్ డిమాండుమీద ఇన్‌సిడెంట్ చేస్తూ కూడా చెప్పాను. 29 వేల మంది స్టూడెంట్సు ఉన్నచోట పది సెంటర్సు 26 వేల మంది వున్న దగ్గర మూడు సెంటర్స్ మరి అది ఏ ప్రాంతీయ తత్వం; అభివృద్ధి కావాలి అని మాట్లాడుతున్నారు కాని ఈ విధంగా ప్రోజెక్టులలో. ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో చేస్తే ఎట్లా; నేను ఎడ్యుకేషన్ మినిష్టరుగారికి కూడా రిప్రెజెంటు చేశాను ఎడ్యుకేషన్ మీద మాట్లాడితే మీ దగ్గర ఏమీ జరుగుతోందో నాకు తెలియదుగాని ఆంధ్ర ప్రాంతంలోగాని. రాయలసీమలోగాని తెలియదుగాని, మా దగ్గర మాత్రం డిస్టర్బుడు ఏరియా ఉందని మీకు తెలుసు. ట్రైబల్ ప్రాంతం ఉందని మీకు తెలుసు. మాకు టెక్నికల్‌గా ఐ.టి.ఐ.లు గాని మరి టెక్నికల్ కోర్సులు ఏమైనా గాని పెట్టమని 4. 5 సంవత్సరాల నుంచి అడుగుతుంటే మీరు ఏమైనా పెట్టారా; మీరు విద్వేషం ఏమైనా చేశారా; మా దగ్గర ఉన్న ప్రాంతంలో; అప్పుడు అన్యాయం జరిగిందో, ఇప్పుడు ఎం. ఎల్. ఏ. లుగా ఉన్నాము కనుక మాకు జరిగింది చెబుతున్నాము. ఎలక్ట్రిసిటీలో 220 కె.వి. లైనులు తెలంగాణా జిల్లాలలో ఎక్కడ ఉంది; ఎన్ని అప్లికేషనులు పెండింగు ఉన్నాయి, చెక్ చేశారా; 35 సంవత్సరాలలో అన్యాయాలు జరిగి వుండవచ్చు. 5 సంవత్సరాలలో ఎక్కడైనా సరిదిద్దమని కోరుతున్నాము. అప్పుడు మేము ఎం. ఎల్. ఏ. లుగా లేం . ఈ విధంగా తెలంగాణాకు చేయవలసిన న్యాయాలు ఎన్నో ఉన్నా .. ఎలక్ట్రిసిటీ విషయంలో మీ చేతిలో వున్నది అయినా మీరు చేయండి. క్లియరెన్సు ఇచ్చినది కూడా 23 గ్రామాలు రామగుండం, వరంగల్లు, మహాదేవ్‌పూర్ ప్రాంతాలలో క్లియరెన్సు ఇచ్చినాయి. పూర్తికాలేదు. మెదక్ జిల్లాలోను, ఆదిలాబాదు, నిజామాబాద్ 220 కె. వి. లైనులు 132 కె. వి. సబ్ స్టేషనులు రాజంపేట, మిరియాలగూడ కన్సిడర్ చేస్తూ జగిత్యాలలో 220 కె. వి. లైను, మంచిలలో 132 కె. వి. సబ్ స్టేషనులు తీసుకోవాలని కోరుతున్నాను. కల్వకుర్తిలో కూడా తీసుకోవాలని

కోరుతున్నాను. ఈ లిస్టు తమకు సబ్‌మిట్ చేస్తున్నాను. (లిస్టు అందజేశారు). ఈ విధంగా 220, కె. వి. లైనులు తీసుకుని తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేసి ప్రాంతీయము అని లేకుండా సమైక్య వాదిగా అందరము నిలుచుందాము అని తెలంగాణా కు న్యాయం చేయమని మనవి చేస్తూ శంపు తీసుకుంటున్నాను.

శ్రీ వాయిని నరసింహారెడ్డి :— అధ్యక్ష, యీనాడు తెలంగాణాలో జరిగిన
7.00 అన్యాయం గురించి యీ శాసనసభలో చర్చకు రావడం చాలా సంతోషం. మన రాయలసీమ మిత్రులు వారికి జరిగిన అన్యాయం విషయంలో యీరోజు పోరాటం చేస్తున్నారు. వారికి న్యాయం జరిగాలి. రాయలసీమ వారికి సక్రమంగా నీరు అందాలని అదెంతో మాకున్నా వారికి ఉంది. కాని వారు చేసిన పద్ధతితో ఏజిటేషన్ స్పీకరుగారి పద్ధకు పోవడంగాని, మార్షల్‌చేత గెంటించుకోవడం దాని చేయకుండామా అభిప్రాయమును. మా లసమ్మతిని ముక్కుడ యధేచ్ఛగా చెప్పదలచుకున్నాము. ఇక్కడ ఎవరూ కూడా సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకులు కారు. అలా సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకించేవారిని బూలరేట్ చేసేది లేదు. కాని యిపుడు జరుగుతున్నది చెబుతూ ఉంటే దానిని మన ముఖ్యమంత్రిగారు గాని, తెలుగుదేశం శాసనసభ్యులు గాని మిస్ అండర్‌స్టాండ్ చేసుకోవద్దు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణా ప్రజలకు అనుమానాలు ఉండేవి. ఏన్నో విషయాలలో ముందు ఉన్న ప్రజలతో కలిస్తే ఏమి అవుతుందో అనే అనుమానాలు ఉండేవి. ఫజలాలి కమీషన్‌వారు తెలంగాణా, ఆంధ్రులు కలిస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. దాని నిజంగా అట్లాగు తెలంగాణాలో అభివృద్ధి జరిగిందా మేము ఏది అయినా అడిగితే ప్రత్యేక రాష్ట్రం కావాలంటున్నామని. దేశద్రోహులమని కమ్యూనిస్టుపార్టీ సోదరులు అంటున్నారు. కాని ఎవరు అయితే చేసుకున్న ఒప్పందాలు ఉల్లంఘించి వాటిని అమలు జరపకపోతే వారు మంచివారా ఒప్పందాలు అమలు జరప మని అడిగితే వారు దేశద్రోహులా ఈనాడు యీ ప్రాంతీయ అసమానతలను చెక్కిపై చేసినట్లయితే ఎవరూ యీ సమైక్య రాష్ట్రాన్ని విడగొట్టలేరు. అట్లాకాకుండా యీ విధంగా తెలంగాణాలో, రాయలసీమలో అభివృద్ధి లేకుండా చేస్తే నిప్పురు గప్పిన నిప్పులాగా ఉన్న ప్రజలు మేల్కొంటారు, ఇపుడు కోస్తా ఏరియాలో కూడా వెనుక బడిన ప్రాంతాలు శ్రీకాకుళం, విజయనగరం మొదలైన జిల్లాలు ఉన్నాయి. వారికి కూడా న్యాయం జరగాలి. కాని ఒక ప్రక్క ఆకలితో మాడుతున్నవారిని, ఒక ప్రక్క అజీర్తితో బాధపడుతున్నవారిని తేడా గ్రహించి సహాయం అందించాలి. ఇపుడు కోస్తా ఏరియాలో పొలాలు నీటితో మునిగిపోయి సరిగా పారే డ్రయినేజ్ సిస్టమ్ కావాలని వారు అడుగుతున్నారు. ఇక్కడ తెలంగాణా ఏరియాలో త్రాగడానికి నీరులేదు పొలాలు నీరు లేక ఎండిపోయాయని మేము అంటున్నాము. మా ప్రాంతాలలో కోడ్లు వేయాలి. ఆనాడు సెపరేట్‌గా తెలంగాణా కావాలని ఉద్యమం పిలిచి అందులో 350 మంది దాకా బలి అయినారు. వారి త్యాగాలు వృధాగా పోవు. తెలంగాణా ప్రజలు యిపుడు నిప్పురు

కిష్టిన నిష్పాలాగా ఉంది ఆరోపణచేస్తున్నారు. ఇప్పుడు రెవరేట్ కావాలనే వాదనకు బిందేవని నేను ఒప్పుకుంటాను. కాని ఎట్లాగు అభివృద్ధి కార్యక్రమాలు ఖరిస్తే రెవిగుదాయివాదానికి దారితీస్తుంది. దానికి అవకాశం లేకుండా యీ ప్రభుత్వంలో ఉన్నవారు చేయాలి. ఇదివరకు కాంగ్రెసువారు యీ తెలంగాణా అన్యాయం చేసారు. ప్రధాన మంత్రి ఇందిరాగాంధీగారిని మెదక్ నుంచి గెలిపించినాని కూడా తెలంగాణా ప్రాంతానికి ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదు. 35 సంవత్సరాలు పాలనలో కాంగ్రెసువారు ఏమీ చేయలేదు కాబట్టే మిమ్ములను అధికారంలోకి తీసుకువచ్చారు. ప్రజలు రెవిగుదారు. ఈ విధంగా అసమానతలు ఎంతా కొనసాగిస్తే మిమ్ములను కూడా అధికారం నుంచి కొంగిస్తారు. ఈ అసమానతలకు ప్రజలు తప్పు ఏమీ లేదు, రాజకీయ నాయకులు, ఆఫీసర్లు ప్రభుత్వాలు నమ్మిందూ యీ విధంగా ప్రాంతీయ అసమానతలు సృష్టిస్తున్నారు. దీనిని మెరుగు పరచాలి. ఇప్పుడు హైదరాబాదు సిటీ ఎక్కువ సిటీ అయిపోయింది. ఆనాటి విశాలు నవాబు తెలంగాణా ప్రాంతం మీద అంతా ఖర్చు చేసి హైదరాబాదు సిటీని బాగుచేసారు, ఎక్కో కాలేజీలు ఎక్కడో ఓపెన్ చేసారు. ఇప్పుడు రాసన సమ్మతి అడిగినా హైదరాబాదు కాలేజీలలో ఏ విద్యార్థికి సీటు దొరకకుండా లేదు. తెలంగాణా రావిదాకి మెడికల్, ఇంజనీరింగు సీట్లు దొరుకుతున్నా ఎ. తెలంగాణా రాసిన సమ్మతులు మేము ఊరుకున్నా ఎక్కడ విద్యార్థులు ఊరుకోరు. ఇక్కడ పుట్టిన వారికి సీటు దొరకిపోతే ఏమి చేస్తారుగా కాబట్టి యీ హైదరాబాదు సిటీని ప్రిజోన్‌గా చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే తెలంగాణాలో స్కూల్సులేవు, కాలేజీలు లేవు, చదువు చెప్పడానికి టీచర్లు ఉండరు. కాలేజీలు నడపడానికి ఫండ్స్ లేవు. కాబట్టి ముఖ్యమంత్రిగారు యీ తెలంగాణా ఎరియా విషయంలో యుద్ధప్రాతిపదికమీద తీసుకొని అభివృద్ధి చేయాలి. ఇపుడు తెలంగాణా జిల్లాలలో ఖర్చు చేయడానికి ఆర్థిక వనరులు లేవని అంటున్నారు. కాని ఒక సంవత్సరంలోనే యీ పనులు చేయవలసిందని మేము అడగడంలేదు. ఈ అసమానత్వమును మారం చేయడానికి ఒక ప్రణాళిక వేసుకొని ఆరోపన చేయాలి. అపుడు ప్రభుత్వం వెనుక మేము ఉంటాము. లేకపోతే తెలంగాణా ప్రజలకు అన్యాయం జరుగుతూ ఉంటే వారు ఊరుకోరు. నాగార్జునసాగర్ నీరు ఆనాడు కె. ఎల్. రావుగారు ఆయన నియోజకవర్గానికి తీసుకొన వెళ్ళడంవల్ల లెఫ్ట్ కెనాల్ క్రింద 30 గ్రామాలు మునిగిపోయాయి. లక్ష ఎకరాలకు వంటలకు నీరు రాకుండా పోయింది. తరువాత లెఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు యిస్తామని అనడం తరువాత పెంగళరావుగారు వచ్చి దానిని 50,000 ఎకరాలుగా తగ్గించడం జరిగింది. రామిరెడ్డి కమిషన్ వేసి లెఫ్ట్ ఇరిగేషన్‌ద్వారా నీరు ఇస్తామన్నారు. కాని ఏమీ చేయలేదు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌కు మంత్రి కృష్ణమూర్తిగారు అన్యాయం చేసారు. తెలుగుగంగకు అనుమతి లేక పోయినా డబ్బు ఖర్చు పెడుతున్నపుడు యీ లెఫ్ట్ కెనాల్ విషయంలో డబ్బు ఖర్చు పెడతామని ముఖ్యమంత్రిగారు ఎందుకు అనరు? అందుకొరకే ముఖ్యమంత్రిగారు తెలుగు

గంగకు ఏ విధంగా డబ్బు కేటాయించి ఖర్చు పెడుతున్నారో అదే విధంగా లెఫ్ట్ కెనాల్‌కు కూడా డబ్బు కేటాయించి నల్లగొండ జిల్లాకు న్యాయం చేయాలని, ఎత్తు ప్రదేశాలకు, కరువు ప్రాంతాలకు టనల్ ద్వారా నీరు పడ్తేనే కరువు నివారణ జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవతీసుకోవాలని కోరుతున్నాను. పెట్రోకెమికల్స్‌లో ఈరోజు 15 పర్సెంట్ కూడా తెలంగాణా ఉద్యోగులు లేరు, 40 శాతం వుండాలి. తెలంగాణాలో 1969లో తెలంగాణా ఉద్యమం వచ్చింది, ఉద్యోగస్థుల ఉద్యమం వచ్చింది. అయినా ఇది రెక్టిఫై కాలేదు, పెట్రోకెమికల్స్ ఉద్యోగులలో 15 శాతం మంది మాత్రమే తెలంగాణా ప్రాంతంవారు ఉన్నారు, మిగతా 85 శాతం ఉద్యోగాలలో తెలంగాణేతరులు వున్నారు. ఇదెక్కడి అన్యాయం? ప్రొవిన్షియల్ ఇనిస్టిట్యూషన్స్‌లో తెలంగాణావారు ఎవరికీ స్థానం లేదు. ఇందాక నరేంద్రగారు చెప్పారు, కార్పొరేషన్ హెడ్స్‌లో 60 మందిలో ఒక్కరు కూడా తెలంగాణావారు లేరు. మేము ఏమి అనాలి? ప్రత్యేక తెలంగాణా అంటే తప్పు అంటారు. జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పటికైనా తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని రెక్టిఫై చేసి ఆ ప్రాంత భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ప్రయత్నంచేస్తే తప్పకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమైక్యంగా వుండాలనే మేము కోరుతున్నాను. ఇదివరకు తెలంగాణా రీజనల్ కమిటీ ఉండేది, ఆ కమిటీ తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు సరిగా జరుగుతున్నాయో లేదా అని చూసేది. ఇప్పుడు ఆ కమిటీని పూర్తి అధికారాలలో రివైవ్‌చేసి దానిద్వారా తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని రెక్టిఫై చేయాలని ఉదయం నర్సిరెడ్డిగారు చెప్పారు. ఇదివరకు హైదరాబాదు చుట్టుపట్ల రంగారెడ్డి జిల్లాలోని రైతులు తమ భూములను అమ్మి కాని నేడు కూలీనాలీ చేసుకొని, రిక్షా త్రొక్కి జీవనం గడుపుతున్నారు, ఈనాడు భూమి ఫుల్ పెరిగింది, వారికి భూమి లేకుండాపోయింది, పని లేకుండా పోయింది. ఇందాక నరేందర్‌గారు చక్కటి మాట చెప్పారు. తెలంగాణా ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోరి నప్పటికీ వారు చాలా సహృదయులు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చినవారిని యం.ఎల్.ఏ.లుగా గెలిపించారు. నారాయణరావుగారు అదిలాబాదు నుంచి గెలిచారు. కాని ఎవరైనా తెలంగాణావారు ఆంధ్ర ప్రాంతంనుంచి గెలవగలరా అని అడుగుతున్నాను. గెలవలేరు. వైజాగ్‌కు ఉద్యోగం కోసం వెడితే తన్ని వెళ్ళగొట్టారు, ఈ విషయాలన్నీ ఇక్కడ చర్చించుకొంటే బాగుండదు, కాని ఇవి వాస్తవాలు, ఇది మీ చేతిలో లేదు, మా చేతిలో మేము సహించినా అన్యాయాలు జరుగుతోంటే మా ప్రాంతం ప్రజలు మాత్రం సహించరు. ఉద్యోగాలలేక నిరుద్యోగంతో ఆలమటిస్తుంటే వారిలో తప్పకుండా తిరుగుబాటు తత్వం ఏస్తుంది. కాబట్టి ఈ అసమానతలను చూసంచేసి తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని రెక్టిఫై చేయాలని కోరుతున్నాను.

ప్రాజెక్టుల విషయం తీసుకొంటే 115 టి.ఎం.సి. నీరు భీమా ప్రాజెక్టుకుగానీ, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కుగానీ, శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కుగానీ కేటాయించలేదు. కాబట్టి ఆ వాటర్ కేటాయించి తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని తొలగించాలని కోరుతున్నాను

అదే విధంగా కోస్తా ప్రాంతంలోని మెట్ట ప్రాంతాలకు కూడా న్యాయం జరిగేట్టు చూడ వలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆప్పుడే మనం సమైక్యంగా వుండడానికి అవ కాశం వుంటుందని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ వెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:— అధ్యక్ష, ఒక సబ్మిషన్. ఈవేళ ఉదయం నుంచి తెలంగాణాకు జరిగిన అన్యాయాల గురించి విపరంగా అందరూ మాట్లాడుతున్నారు, మనం విన్నాం. అదేవిధంగా మొన్న రాయలసీమ సోదరుల ఆవేదనను కూడా విన్నాం ఆంధ్ర లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం. ప్రకాశం. నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని ఎగువ ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. మాకు కూడా బాధగా వుంది. మేము ప్రజలకు సంజాయిషీ చెప్పుకోవాలి. మా బాపిరాజుగారివి మీసాలు తీయించుకొమ్మని చెప్పాను. వారిని చూస్తే ఏదో దగ్గుడు, పిండారీల మాదిరిగా అనుకొంటున్నారు, మీసాలు తీసివేస్తే ప్రశాంతంగా వుంటుంది లేకపోతే మేమేదో ఈ రాజ్యాన్ని దోచుకొని పోతున్నట్టు అనుకొంటారు. ఆంధ్ర ప్రాంతం గురించి మాట్లాడక పోతే మెము ఆ ప్రాంతంవారికి అన్యాయం చేసినట్టు వుంటుంది కాబట్టి ఆంధ్ర ప్రాంత గురించి కూడా డిస్కస్ చేయడానికి మీరు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

చైర్మన్ :— నోటీసు ఇవ్వండి, పరిశీలిస్తాము.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్ష, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల సమస్యల పట్ల ఎవరికీ సందేహం వుండకూడదు, వారి ఆవేదనను చెప్పుకొంటున్నారు. కాబట్టి మనకు ఇంకో ధాట్ వుండకూడదు. వారి గోడు వారు చెప్పుకోవడం ధర్మం. అంతే నేను ఏమి అనుకొన్నానంటే సమైక్య రాష్ట్రం ఏర్పడి ఇన్ని సంవత్సరాలు గడిచి పోయింది కాబట్టి సమైక్య రాష్ట్రంపై వున్న గౌరవంకొద్ది కోస్తా ప్రాంతంవారుగానీ, రాయలసీమవారుగానీ, ఆంధ్ర ప్రాంతంవారుగానీ—శాసన సభ్యులుగా వున్నవారు రాష్ట్ర మంతటి గురించీ మాట్లాడతారేమో, మాసి ఆవండిద్దామని ఎదురుచూశాము, కాని అలాంటి అదృష్టం మాకు కలుగలేదు, ఎవరి ప్రాంతం గురించి వారు మాట్లాడే పరిస్థితి రావడం దురదృష్టకరమే అయినా గత్యంతరంలేక చెప్పుకొంటున్నారని మేము వింటున్నాం.

శ్రీ ఎ. నరేంద్ర :— బాపిరాజుగారు మాట్లాడకూడదని ఎవరూ అనలేదు.

శ్రీ కె. బాపిరాజు :— మీ ఆవేదన ఎలా వుంది అంటే తెలంగాణా మీ జేబులో వున్నట్టుగా ఉంది. బాధ్‌గా అనడంలేదు, కాని మీ బాధ మధ్యన మేము నలిగిపోతున్నాం. మమ్మల్ని ఎవరో తిడుతున్నారని బుచ్చయ్యచౌదరిగారు అన్నారు. మా మీసాలు చూసి ఎవరూ భయపడడం లేదు, మేము కూడా ఎవరికీ భయపడడంలేదు. ముఖ్యమంత్రి గారైనా, ఎవరైనా పది రకాలుగా పనిచేస్తే హృదయపూర్వకంగా హర్షించేవారమేకాని బాధపడేవారం కాదు. ఎందుకంటే కార్లో తిరిగి చూస్తే తెలుస్తుంది తెలంగాణా ఎట్లా

ఎండిపోతోంది. ఈ విషయంలో సందేహం అక్కరలేదు. ఆనాడు కాటన్ దొరగారు ప్రాజెక్టు కట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకాశం బ్యారేజ్ కట్టింది, అట్లాగే శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కట్టివుంచకపోతే 800 టి. ఎం. సి ఎట్లా వచ్చిందో ఆలోచించి కొన్ని సానుభూతితో మాట్లాడితే బాగుంటుంది, చివరకేసి మీరు మమ్మల్ని తెలంగాణా వ్యతిరేకులనే అనకండి. అంటూ కొంచెం కొసరి ప్రజలకు మంచి పనులు చేద్దామని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎన్. జనార్దనరెడ్డి (నాగర్‌కిర్నూల్) :— అధ్యక్షా, ఈ రోజు తెలంగాణా ప్రాంతం అభివృద్ధి గురించి, నీటి కేటాయింపు గురించి, ఇతర సమస్యల గురించి చాలా సభ్యులు మాట్లాడారు. ఈనాడు మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణాలోనే కాదుంటా యూనిక్ ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన జిల్లాలని ముఖ్యమంత్రిగారికి మనవి చేసుకొంటున్నాను. ఈనాడు నాకు బాధకలుగుతున్నది. 1963 వరకు మీరు రాజీనామా, అంటే తెలంగాణా ఉద్యమం ప్రారంభించేదానికి ముందు మొట్టమొదట 'జంప్' కాల్ ఇచ్చిన సందర్భంలో నన్ను అరెస్టు చేయడం జరిగింది. ఆనాడు ఉద్యోగులు, విద్యార్థులు ఉద్యమం చేపట్టారు తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని రూపిద్దాం, తెలంగాణా ఇంట్రెస్ట్స్‌ను సేఫ్‌గార్డ్ చేసుకోవాలి లేకపోతే ప్రత్యేక తెలంగాణాకు సాధించాలన్న నినాదంతో ఆనాడు ఉద్యమాన్ని చేపట్టిన విద్యార్థి నాయకులలో నేను కూడా ఒకణ్ణి. ఆనాడు దురదృష్టంకొద్ది కాంగ్రెస్ నాయకులు ఈ ఉద్యమంలో చేరి దాదాపు 350 మందిని పొట్టన పెట్టుకొని సాధించింది ఎమిటంటే ఈ సుధాకరరావు గారుగానీ లేక కీర్తిశేషులు రాజారాంగారుగానీ, మదన్‌మోహన్‌గారు గానీ మంత్రులయ్యారు, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు, కాని మేము మాత్రం రెండున్నర
మా 7.20 సంవత్సరాల విద్యను పోగొట్టుకొని జైలుకు వెళ్ళాం, లాఠీ దెబ్బలు తిన్నాం. దాని తరువాత కూడ యీ రోజు యీ విధంగా తెలంగాణ గురించి చర్చకు రానడం చాలా బాధ కలిగిస్తున్నది. ఈ రోజు అడుగుతున్నాను. 1968-69 ఆందోళన తరువాత కూడ యీ కాంగ్రెస్ నాయకులు యీ తెలంగాణాను ఎందుకు నిర్లక్ష్యం చేశారు? ఈ రోజు సమరసింహారెడ్డిగారు తెలుగు దేశము ప్రభుత్వాన్ని విందించను అన్నారు. చాలా సంతోషం. కాని నేను మాత్రం ఆ రోజు ఉద్యమములో ప్రత్యక్షంగా నష్టపోయాను. నాగరకర్నూలులో నా ఇంటి మీద ప్రత్యక్షంగా దౌర్జన్యం చేసి చాలా విధాలుగా హింసించిన సంగతి చాలా మందికి తెలుసు. సమైక్యత మీటింగు నాగరకర్నూలులో పెట్టడం జరిగింది. రాయలసీమ తెలుగుదేశమెంటు మీద మాకు ద్వేషం వుంది, కాని సమైక్యత రాష్ట్రం ముఖ్యమే కావాలి. ఆంధ్ర రాష్ట్రము సమైక్యంగా వున్నప్పుడే ప్రగతి వుంటుందని విశ్వసిస్తున్నాము. ఈనాడు రాయలసీమ నాయకులు నిరాహారదీక్ష చేస్తున్నారు. ఒకవైపు ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు, కూర్చోండి, అన్ని పార్టీలవారితో ఆలోచిద్దాము, సమస్యను పరిష్కరించుకుందాము అంటే ఏ డిస్కషను లేకుండా, ఏదీ లేకుండా వారు నిరాహార దీక్షకు కూర్చోవడం, చౌదరిగారు హాస్పిటలైజ్ కావడం, ఎంతో ఉద్రిక్తతను

పకురావడం అంటే తెలుగు దేశము ప్రభుత్వాన్ని దించాలని ప్రయత్నం చేస్తున్నారు. నిని ఎందు హర్షించరు. నాలాంటి విద్యార్థుల నష్టపడిన వారు వున్నారు. ఈ సభ ద్వారా ఆంధ్ర దేశములోని ప్రజానీకానికి, ముఖ్యంగా ఎద్యార్థులకు మనవి చేస్తున్నాను. విధంగా అయితే ఆ రోజు మా విద్యను పోగొట్టుకున్నామో, యీ రోజు రాజకీయ లాభము కొట్ర చేస్తున్నారు. అందుకని వారి వెనుకాల పోవద్దు, వారు చెప్పినట్లుగా ంటే నష్టం జరుగుతుంది, లాభం జరుగదు అని వారందరికి నేను మనవి చేస్తున్నాను. కి మహబూబ్‌నగర్ జిల్లా విషయానికి వస్తే జూరాల ప్రాజెక్టుకు 1980లో నంత్సర ంలో శంఖుస్థాపన చేశారు. 1983లో తెలుగుదేశము ప్రభుత్వం వచ్చింది. అంతవరకు ర్చు పెట్టింది ఎంతః రెండు కోట్లు మాత్రమే. వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ ావాలంటే 5 ఏండ్లలో ఖర్చు చేయవచ్చును అన్నారు. 3 ఎండ్లు వారే అధికారములో ున్నారు, రెండు కోట్లు మాత్రమే ఖర్చు పెట్టవలనని అవకాశం ఏమి ఇచ్చింది? ఈ రోజు ుగుదేశము ప్రభుత్వం, యిరిగేషను మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు, 1992 నాటికి, ులు సహకారిస్తాము లని, ప్లాను చేశామని, హామీ యిస్తామని చెప్పారు, దానికి గర్వపడుతున్నాను. పోతే మా మహబూబ్‌నగర్‌జిల్లాలో 61 గ్రామాలు శ్రీశైలం ప్రాజక్టు ల్లో మునిగిపోయినవి, ఒక రాయలసీమ అంతటాని ఆ నీటిని మేము ఉపయోగించుకోలేని పరిస్థితి వుంది. వ్యాక్ వాటరుకినుండి అయినా ఎన్ని లిఫ్ట్ యిరిగేషను స్కీములు పెట్టి మైతే అన్ని పెట్టడానికి ఎస్టిమేట్ చేసి ఆ జిల్లాలో ఎంతమేరకు యిరిగేషను చేయ గలిగితే అంత మేరకు చేయవలసిందిగా అందుకు ముఖ్యమంత్రిగారు సహరించవలసిందిగా మనవి చేస్తున్నాను. జూరాల, ధీమా, నంగంమెట్ట రిజర్వాయరు విషయాలకు వస్తే-కేవలం రు 42 కోట్లు నంగంమెట్ట కొరకు ఖర్చుపెడితే దాదాపు 25 వేల ఎకరాల అయకట్టును సాగుచేయడానికి వీలుంటుంది. దానిని మంజూరు చేయవలసిందిగా ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను. ములకచింతల, నెట్టంపాడు స్కీములను యీ జిల్లా కొరకు చేపడితే, జిల్లా మొత్తాన్ని సస్యశ్యామలం చేయవచ్చు. అంతకు ముందు ముఖ్య మంత్రిగారు మా జిల్లా పర్యటించినప్పుడు ఇండస్ట్రీస్ విషయములో-అచ్చంపేట ప్రాంత ములో కలప దొరుకుతుంది గాబట్టి-మిల్లును స్థాపించాలని కోరి వున్నాము, దానిని అంగీ కరించాలని కోరుతున్నాను. ఇక విద్య విషయములో చూస్తే-రాజేంద్రనగర్‌లో అగ్రి కల్చర్ కాలేజి వుంది, అది సిటీ క్రింద వస్తుంది. తెలంగాణ జిల్లాల కొరకు అగ్రికల్చర్ కాలేజి అవసరం వుంది, పాలంలో అన్ని వసతులు వున్నవి. అక్కడ అగ్రికల్చర్ కాలేజీని స్థాపించాలని మనవి చేస్తున్నాను. నరసింహారెడ్డిగారు మాట్లాడుతూ, సిటిలో వున్న అగ్రికల్చర్ కాలేజీలోగాని, మెడికల్, యింజనీరింగు కాలేజీలలో గాని అందరు విద్యార్థులు చేరుతున్నారని చెప్పారు. ఈరోజు, ఉస్మానియా, గాంధీ, కాకతీయ, మెడికల్ కాలేజీలలో గాని అలాగే ఇంజనీరింగు కాలేజీలలో గాని మొత్తంగా చూచుకుంటే సిటీ ప్రాంతంవారు 80 పర్సంటు వున్నారని మనవి చేస్తున్నాను, ఆ డిస్పారిటీ పోగొట్టాలి.

మిగతా జిల్లాలలోని రైతుల పిల్లలు కూడ డాక్టర్లు, యింజనీర్లు అయ్యే అవకాశం కల్పించాలి. ఇంతకు ముందు ఉస్మానియా మెడికల్ కాలేజీలలో 15 పర్సంటు సిటీకి, మిగతా 85 పర్సంటు తెలంగాణ జిల్లాల వారికి యిచ్చే పరిస్థితి వుండినది. ఇప్పుడు మాత్రము దాదాపు 85 పర్సంటు సిటివారికే పోతున్నాయి. కేవలం 15 పర్సంటు మిగతా వారికి అంటే ఎస్. టి. ఎస్. సి.లు జిల్లాల నుండి వస్తున్నారు, మిగతా వారు సిటీలో వుంటున్నారు. ముఖ్యమంత్రిగారు దానిపైన చర్య తీసుకొని సిటీ కొరకు ప్రత్యేకమైన కాలేజీలు పెట్టి, మిగతా అన్ని కాలేజీలలో జిల్లాలకు సీట్లు డిస్ట్రిబ్యూట్ చేసే విధానం పరిశీలించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. సుధాకరరావుగారు నర్సిరెడ్డిగారు ప్రత్యేక తెలంగాణ కావాలన్నారు. ఆ రోజు మేము ఎన్ని విధాల నష్టపోయామో మాకు తెలుసు అందుకని మేము రాయలసీమ విడిపోవడానికి గాని, తెలంగాణా విడిపోవడానికిగాని, ఆంధ్రప్రదేశ్ ముక్కలు కావడానికిగాని ఒప్పుకోము. సమగ్రమైనటువంటి ఆంధ్ర ప్రదేశ్‌లోనే మాకు మంచి జరుగుతుందనే విశ్వాసం వుందని చెబుతూ యీ అవకాశం యిచ్చినందుకు తపకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను,

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):— అధ్యక్ష, తెలంగాణా సమస్యలపైన యీ రోజు సభలో చర్చకు అవకాశం యిచ్చినందుకు స్పీకరుగారికి మొదట ధన్యవాదాలు తెలుపుతున్నాను. నా కంటే ముందు 11 సభ్యులు తెలంగాణా సమస్యల గురించి వివరించారు. మాట్లాడిన వారిలో నర్సిరెడ్డిగారిని, సమరసింహారెడ్డిగారిని, సుధాకరరావుగారిని, వెంకటేశ్వరరావుగారిని, శ్రీపాదరావుగారిని, జనతా సభ్యులు నర్సింహారెడ్డిగారిని, బిజెపి సభ్యులు నరేంద్రగారిని మనసారా అభినందిస్తున్నాను, వారికే కాదు, ముఖ్యంగా తెలుగు దేశము పార్టీ సభ్యులు అయిన మహిపాల్‌రెడ్డిగారిని అభినందిస్తున్నాను. ధైర్యంగా యీ రోజు తెలంగాణా సమస్యల గురించి ఏ తొణుకూ బెణుకూ లేకుండా సాహసముతో చెప్పినందుకు ముఖ్యంగా వారిని అభినందించవలసిన అవసరం వుంది. పోతే ఇరిగేషను, విద్య, హెల్త్ గురించి చాలా మంది సభ్యులు విపులముగా చెప్పారు. నేను ఆ డీటేల్స్‌లోకి పోకుండా కొన్ని విషయాలు యీ సభ దృష్టికి తెస్తున్నాను. కొంత మంది సభ్యులు సెంట్రల్ గవర్నమెంటు, పి దబ్లు పి పి. పర్మిషను ఇవ్వలేదని-ముఖ్యంగా కృష్ణా వాటర్‌ని గురించి చెప్పడం జరిగింది. 1984లో యిదే ప్రభుత్వం ఒక నోటును కూడ మాకు అందించడం జరిగింది. ఆ నోటులో పేర్కొన్న పాయింట్సును యీ సభ దృష్టికి తెస్తున్నాను. It is at page 17, 4th para in the note on the development of irrigation in drowght effected aaeas in Krishna-Pennar basin in Andhra pradesh: ',According to the Krishna Water Disputes Tribunal, the State of Andhra Pradesh in permitted to utilise the waters of Krishna river flowing down the territory without acquiring any right over and above the allocated quantity of 800 TMC. The quantum of such surplus flows and its occurrence cannot be assessed. In view of this, it is not possible to plan any nem schemes as the

Central Water Commission would clear the schemes when only availability of water is assured on 75 percent dependability."
అధ్యక్ష, నేను దీనిని ఎందుకు చదివాను అంటే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ గురించి పా॥ 7.30
కాని, ఈ రోజు రాయలసీమ సోదర శాసనసభ్యులు ఏదైతే చేస్తున్నారో ఆ డిమాండ్ గురించి కాని చర్చించినప్పుడు ఈరోజు ప్రభుత్వం, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు 300 టి.ఎమ్.సి సర్‌ప్లస్ వాటర్ ఉందన చెప్పడం జరిగింది. మరి 300 టి.ఎమ్.సి సర్‌ప్లస్ వాటర్ ఉన్నప్పుడు కూడా ఆ సర్‌ప్లస్ వాటర్‌తో కొత్త ప్రాజెక్టులు కాని, కొత్త స్కీమ్స్ ఏవీ తీసుకోకూడదని చారే చెప్పారు. మరి నిన్న కొంతమంది తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు మీ ప్రధాని ఇంటిముందు, ఆంధ్ర ప్రదేశ్ మంత్రుల ఇండ్ల ముందు పర్మిషన్ కొరకు ధర్నా చేస్తాము అన్నారు. మరి ప్రభుత్వమే 1984లో మాకు ఈ నోట్ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన తరువాత రేపొద్దున్న ఏ విధంగా ప్రధానిని అడుగుతారో చెప్పవలసిందిగా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదే కాదు. కాంగ్రెస్ హయాములో ఏమి చేశారని, ఏమి స్కీములు తీసుకున్నారని శాసన సభ్యులు అన్నారు. చాలా స్కీములు తీసుకోవడం జరిగింది. ఈ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మద్రాసుకు నీరు సప్లయి చేసే కెనాల్‌కు తెలుగు గంగ అని పేరు మాత్రమే తీసుకున్నారు. కొత్త స్కీమ్ ఇంతవరకు స్టార్ట్ చేయ లేదని మీ ద్వారా సభకు తెలియపరుస్తున్నాను. అదే కాదు, నేను కొన్ని ప్రాజక్టుల గురించి చెపుతాను. ఇచ్చంపల్లి ప్రాజక్టు గురించి చాలామంది సభ్యులు చెప్పారు. మరి ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు 7-8-1978 త్రైపార్టయిట్ అగ్రిమెంట్ మూడు స్టేట్స్ ద్వారా తీసుకోవడం జరిగింది. దాని తరువాత కొన్ని మీటింగ్స్ పెట్టుకోవడం జరిగింది కాని ఇప్పటి వరకు దాని కంట్రోలు బోర్డు ఫారమేషన్ చేయలేదు. ఆ ఫార్మేషన్ ఎప్పుడు చేస్తారని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

ఈ శ్రీరామ సాగర్ ప్రాజక్టు మొదట హైదరాబాదు గవర్నమెంట్‌లో 271 టి.ఎమ్.సి వాడుకొనేందుకు ఆ రోజు పరిస్థితి చేయబడింది. కాని దానిని 200 టి.ఎమ్.సి కి ఈ స్టేట్స్ రీ ఆర్గనైజేషన్ అయిన తరువాత వాడుకోడానికి అగ్రిమెంట్స్ చేసుకోవడం జరిగింది. కాని ఇప్పుడు 150 టి.ఎమ్.సి మాత్రమే వాడుకొనేందుకు మనము తీసుకుంటున్నాము. మరి శ్రీరాంసాగర్ ఫేజ్-1 లో 284 నుంచి 284 వరకు పొడిగించి ఫేజ్-2 ఇంతవరకు తీసుకోవడం జరగలేదు. ముఖ్యమంత్రిగారు దీనికి ఫౌండేషన్ వేయడం జరిగింది. దీనిపై ఆక్కడి ప్రజలు ఎన్నో సదుస్సులు, రాస్తా రోకో కార్యక్రమములు చేపట్టడం జరిగింది. ఏ ఒక్క పార్టీయో కాదు, అన్ని పార్టీలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. సి.పి.ఎమ్, తెలుగు దేశం పార్టీ వారు కూడా ఒక సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. మరి దీనిపై ఇంతవరకు ఏ కార్య క్రమం తీసుకోలేదు. ఫేజ్-2 ఎప్పుడు తీసుకుంటారు? దీనికి అడ్డంకులు పెడుతు న్నారా అన్నది చెప్పవలసిందిగా నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. తరువాత

మిగతా జిల్లాలలోని రైతుల పిల్లలు కూడ డాక్టర్లు, యింజనీర్లు అయ్యే అవకాశం కల్పించాలి. ఇంతకు ముందు ఉస్మానియా మెడికల్ కాలేజీలలో 15 పర్సంటు సిటీకి, మిగతా 85 పర్సంటు తెలంగాణ జిల్లాల వారికి యిచ్చే పరిస్థితి వుండినది. ఇప్పుడు మాత్రము దాదాపు 85 పర్సంటు సిటివారికే పోతున్నాయి. కేవలం 15 పర్సంటు మిగతా వారికి అంటే ఎస్. టి. ఎస్. సి.లు జిల్లాల నుండి వస్తున్నారు, మిగతా వారు సిటీలో వుంటున్నారు. ముఖ్యమంత్రిగారు దానిపైన చర్య తీసుకొని సిటీ కొరకు ప్రత్యేకమైన కాలేజీలు పెట్టి, మిగతా అన్ని కాలేజీలలో జిల్లాలకు సీట్లు డిస్ట్రిబ్యూట్ చేసే విధానం పరిశీలించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. సుధాకరరావుగారు నర్సిరెడ్డిగారు ప్రత్యేక తెలంగాణ కావాలన్నారు. ఆ రోజు మేము ఎన్ని విధాల నష్టపోయామో మాకు తెలుసు అందుకని మేము రాయలసీమ విడిపోవడానికి గాని, తెలంగాణా విడిపోవడానికిగాని, ఆంధ్రప్రదేశ్ ముక్కలు కావడానికిగాని ఒప్పుకోము. సమగ్రమైనటువంటి ఆంధ్ర ప్రదేశ్‌లోనే మాకు మంచి జగురుతుందనే విశ్వాసం వుందని చెబుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి):— అధ్యక్ష, తెలంగాణా సమస్యలపైన యీ రోజు సభలో చర్చకు అవకాశం యిచ్చినందుకు స్పీకరుగారికి మొదట ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా కంటే ముందు 11 సభ్యులు తెలంగాణా సమస్యల గురించి వివరించారు. మాట్లాడిన వారిలో నర్సిరెడ్డిగారిని, సమరసింహారెడ్డిగారిని, సుధాకరరావుగారిని, వెంకటేశ్వరరావుగారిని, శ్రీపాదరావుగారిని, జనతా సభ్యులు నర్సింహారెడ్డిగారిని, బిజెపి సభ్యులు నరేంద్రగారిని మనసారా అభినందిస్తున్నాను, వారికే కాదు, ముఖ్యంగా తెలుగు దేశము పార్టీ సభ్యులు అయిన మహిపాల్‌రెడ్డిగారిని అభినందిస్తున్నాను. ధైర్యంగా యీ రోజు తెలంగాణా సమస్యల గురించి ఎత్తిచూపి సాహసముతో చెప్పినందుకు ముఖ్యంగా వారిని అభినందించవలసిన అవసరం వుంది. పోతే ఇరిగేషను, విద్య, హెల్త్ గురించి చాలా మంది సభ్యులు విపులముగా చెప్పారు. నేను ఆ డీటేల్సులోకి పోకుండా కొన్ని విషయాలు యీ సభ దృష్టికి తెస్తున్నాను. కొంత మంది సభ్యులు సెంట్రల్ గవర్నమెంటు, పిడబ్లు పి సి. పర్మిషను లివ్వలేదని.ముఖ్యంగా కృష్ణా వాటర్‌ని గురించి చెప్పడం జరిగింది. 1984లో యిదే ప్రభుత్వం ఒక నోటును కూడ మాకు అందించడం జరిగింది. ఆ నోటులో పేర్కొన్న పాయింట్సును యీ సభ దృష్టికి తెస్తున్నాను. It is at page 17, 4th para in the note on the development of irrigation in drowght effected aaeas in Krishna-Pennar basin in Andhra pradesh ',According to the Krishna Water Disputes Tribunal, the State of Andhra Pradesh in permitted to utilise the waters of Krishna river flowing down the territory without acquiring any right over and above the allocated quantity of 800 TMC. The quantum of such surplus flows and its occurrence cannot be assessed. In view of this, it is not possible to plan any new schemes as the

Central Water Commission would clear the schemes when only availability of water is assured on 75 percent dependability."

అధ్యక్ష, నేను దీనిని ఎందుకు చదివానను అంటే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ గురించి సా॥ 7.3(కాని, ఈ రోజు రాయలసీమ సోదర శాసనసభ్యులు ఏదైతే చేస్తున్నారో ఆ డిమాండ్ గురించి కాని చర్చించినప్పుడు ఈరోజు ప్రభుత్వం, మన రాష్ట్రం ముఖ్యమంత్రిగారు 300 టి.ఎమ్.సి సర్‌ప్లస్ వాటర్ ఉందన చెప్పడం జరిగింది. మరి 300 టి.ఎమ్.సి సర్‌ప్లస్ వాటర్ ఉన్నప్పుడు కూడా ఆ సర్‌ప్లస్ వాటర్‌తో కొత్త ప్రాజెక్టులు కాని, కొత్త స్కీమ్స్ ఏవీ తీసుకోకూడదని వారే చెప్పారు. మరి నిన్న కొంతమంది తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు మీ ప్రధాని ఇంటిముందు, ఆంధ్ర ప్రదేశ్ మంత్రుల ఇండ్ల ముందు పర్మిషన్ కొరకు ధర్నా చేస్తాము అన్నారు. మరి ప్రభుత్వమే 1984లో మాకు ఈ నోట్ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన తరువాత రేపొద్దున్న ఏ విధంగా ప్రధానిని అడుగుతారో చెప్పవలసిందిగా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదే కాదు. కాంగ్రెస్ హయాములో ఏమి చేశారని, ఏమి స్కీములు తీసుకున్నారని శాసన సభ్యులు అన్నారు. చాలా స్కీములు తీసుకోవడం జరిగింది. ఈ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మద్రాసుకు నీరు సప్లయి చేసే కెనాల్‌కు తెలుగు గంగ అని పేరు మాత్రమే తీసుకున్నారు. కొత్త స్కీమ్ ఇంతవరకు స్టార్ట్ చేయ లేదని మీ ద్వారా సభకు తెలియపరుస్తున్నాను. అదే కాదు, నేను కొన్ని ప్రాజక్టు గురించి చెపుతాను. ఇచ్చంపల్లి ప్రాజక్టు గురించి చాలామంది సభ్యులు చెప్పారు. మరి ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు 7-8-1978 ట్రైపార్టయిట్ అగ్రిమెంట్ మూడు స్టేట్స్ ద్వారా తీసుకోవడం జరిగింది. దాని తరువాత కొన్ని మీటింగ్స్ పెట్టుకోవడం జరిగింది కాని ఇప్పటి వరకు దాని కంట్రోలు బోర్డు ఫారమేషన్ చేయలేదు. ఆ ఫార్‌మేషన్ ఎప్పుడు చేస్తారని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

ఈ శ్రీరామ సాగర్ ప్రాజక్టు మొదట హైదరాబాదు గవర్నమెంట్‌లో 271 టి.ఎమ్.సి వాడుకొనేందుకు ఆ రోజు పరిస్థితి చేయబడింది. కాని దానిని 200 టి.ఎమ్.సి కి ఈ స్టేట్స్ రీ ఆర్గనైజేషన్ అయిన తరువాత వాడుకోవానికి అగ్రిమెంట్స్ చేసుకోవడం జరిగింది, కాని ఇప్పుడు 150 టి.ఎమ్.సి మాత్రమే వాడుకొనేందుకు మనము తీసుకుంటున్నాము. మరి శ్రీరాంసాగర్ ఫేజ్-1 లో 284 నుంచి 284 వరకు పొడిగించి ఫేజ్-2 ఇంతవరకు తీసుకోవడం జరగలేదు. ముఖ్యమంత్రిగారు దీనికి ఫౌండేషన్ వేయడం జరిగింది. దీనిపై ఆక్కడి ప్రజలు ఎన్నో నదుస్సులు, రాస్తా రోకో కార్యక్రమములు చేపట్టడం జరిగింది. ఏ ఒక్క పార్టీయో కాదు, అన్ని పార్టీలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నాడు. సి.పి.ఎమ్, తెలుగు దేశం పార్టీ వారు కూడా ఒక సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. మరి దీనిపై ఇంతవరకు ఏ కార్య క్రమం తీసుకోలేదు. ఫేజ్-2 ఎప్పుడు తీసుకుంటారు? దీనికి అడ్డంకులు ఎవరు వున్నారా అన్నది చెప్పవలసిందిగా నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. తరువాత

గోదావరి ప్లడ్ ఫ్లో కెనాల్ కూడా తీసుకుంటే ఘనగిరి, అలేరు ప్రాంతాలు, ఆదే విధంగా నల్లగొండ ప్రాంతం కూడా తీసుకురావచ్చు అవకాశం వుంది. వీనికి కూడా ఇరిగేషన్ చేయాలని మీ ద్వారా నేను అడుగుతున్నాను. ఈ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము కూడా తీసుకోవాలని వీనికి ఎర్లీ ఇరిగేషన్ చేయించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

నాగార్జునసాగర్ గురించి ఇప్పుడు కొన్ని సభ్యులు కొంతమంది చెప్పడం జరిగింది. 13 టి.యం.సి. చెప్పు కెనాల్ను ఆధునికీకరించి కృష్ణా డిస్ట్రిక్ట్ కొంత తీసుకున్న తరువాత 16 టి. యం. సి. అంటే అది మా తెలంగాణా ప్రాంతానికి చెప్పి ఇరిగేషన్ ద్వారా ఇవ్వాలని కోరుతున్నాను. 1.2 లక్షల ఎకరాలకు కాకుండా క్రాప్‌కి మరియు ఇన్ని ఎకరాలంటేకాదని కూడా ఇంతవరకు ఇవ్వడం లేదు. ఈ 1.2 లక్షల ఎకరాలకు ఎడమ కెనాల్ ద్వారా కాకుండా క్రాపుకి ఇన్నాళ్ళనుంచీ నీరు పోరుతున్నాము. ఈ ప్రాజెక్టు ద్వారా కెనాల్ ఎప్పుడు ఎన్నారా, ఎన్నాళ్ళు చెప్పి ఇంతవరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. ఎక్స్‌పర్ట్స్ కమిటీ అన్నారు. మరి రెండు కమిటీలూ ఏవో వేయించారు చెప్పారు కాని ఇంతవరకు అవి ఉన్నాలా అన్నది తేలలేదు. అన్యాయం ద్వారానే తీసుకోవాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. అన్యాయం ద్వారానే తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఇదే రాదు కర్టైల్‌మెంట్ మేజర్స్ గురించి ఇంతవరకు మాట్లాడిన సభ్యులు చెప్పారు. మరి ఈ సెక్రటేరియట్ స్టాఫ్ తరువాత మదర్ డెయిరీ ఎక్కడో చేరే ప్రాంతాల నుంచి రిక్రూట్ చేసి ఈ ప్రాంతానికి తీసుకొస్తున్నారు కాని ఇక్కడి వారిని తీసుకోవడం లేదు. ఇవన్నీ మీరు దృష్టిలో ఉంచుకొని తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేయాలని చెప్పి మీ ద్వారా కోరుతూ మరి తెలంగాణా సమస్యలు పరిష్కరించకుంటే ఈ సమైక్య వాదంతో ప్రజలు ఊరుకోరని చెప్పి మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— అధ్యక్ష, ఈరోజుల్లా తెలంగాణా ప్రాంతములో జరిగినటువంటి, ఉన్నటువంటి అసమానతల పైన ఉదయం నుంచి ఇప్పటివరకు చర్చలు జరిగాయి. సరే, ముఖ్యంగా ఈ ప్రాంతీయ అసమానతకు ఎవరు కారణం, ఏమిటి. ఈ చర్చలో వివరాలలోకి పోరాదు. ఏ ఒక్కరి జోలికి నేను పోవదలం లేదు. నేను తమ ద్వారా ఈ సభకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయదలచుకొన్నాను. అది మీమిటంటే ఆంధ్రప్రదేశ్ సమైక్యత, ఆంధ్ర ప్రదేశ్ సమగ్రత గురించి మాట్లాడటం ఉదయం నుంచి వినగుతున్నటువంటి అనేక రకాలైనటువంటి కొన్ని విషబీజాలను చల్లుతున్నామేమోనన్న భయం నాకు ఎందుకుతోంది. వాస్తవం. తెలంగాణాలో

అసమానతలు ఉన్న మాట వాస్తవం, రాయలసీమలో అభివృద్ధి జరగని మాట వాస్తవం. వీనికి కారణాలు ఏమిటి? చారిత్రక పరిణామ విస్మరించి ఎవరెందు కారకులు చెప్పారు. ఇది గజమ్ మిథ్య పలాయనం మిథ్య అనే భావన జరుగుతూ ఉంది అయితే వీరు వీనికి కారకులు, కారణాలు ఏమిటి అని మనము పరిశీలించుకుంటే చాలా చారిత్రక అవశేషాలు, చారిత్రకంగా ఉన్న పరిస్థితులు మనం ఎవరం మార్చలేనివి వీటి మూలం లోంచి మాట్లాడినట్లైతే ఉంటుందని నా అభిప్రాయం. ఈనాడు ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ఆనాడు మూడు ముక్కలుచెక్కలుగా ఉన్నది. మద్రాసులో కొంత భాగం ఉంటే, ఇక్కడ నిజాం నిరంకుశ ఉక్కుపాదాల క్రింద నలిగే ప్రాంతము కొంత ఉంటే, వారా కొద్ది ప్రాంత ఈనాడు కర్నాటకలో ఉన్న పరిస్థితి ఉంది. మహారాష్ట్ర లో వున్నటువంటి ఆంధ్ర ప్రజలకు-ఒక వెల్ఫేర్ పరిపాలను మనాహోయిస్తే ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం తన అవసరాల దృష్ట్యా చొరగా అయ్యే ప్రాంతాలను కట్టడం ఇల్లే తక్కిన-అభివృద్ధి జరిగిన మాట వాస్తవమే-అక్కడ వున్నటువంటి నీటి వనరులను ఎలాగోలాగింతుకోవడం ద్వారా, కాని మిక్కడ తెలంగాణాలో నిజాం ఉక్కు పాదాల కింద నలిగి గ్రామీణ సంపద అంతా భూస్వాములకు చేరిపోయింది, జమీందార్లు, దోర ఇనాందార్ల దోపిడీ క్రింద నలిగి పిప్పి అ న పరిస్థితి వుంది. ఇవాళ విద్య విషయం గాని వైద్య విషయం గాని చూడండి ఏ విషయంలో చూచినా ఆనాడు మిగిలిన అసమానతలు వున్నాయి. వెళ్ళాలు అనేక మంది చెప్పారు. ఆ వెళ్ళాల్లోకి పోను. వానికి గల చారిత్రాత్మక కారణాలు విస్మరించ రాదని నా అభిప్రాయము. దానిని విస్మరిస్తే యీ అభివృద్ధికి భవిష్యత్తులో మార్గం వెదుక్కునే దానిలో విఫలం అవుతాము. మొన్న రాయలసీమ పైన జరిగిన చర్చకు గాని యీవాళ తెలంగాణ అభివృద్ధి పైన జరిగే చర్చకు గాని ప్రధాన కారణం యీ రాష్ట్రంలో వున్నటువంటి జల సంపదను వినియోగించుకోవడంలో ఎందుకు వెనుకబడిపోతున్నాము? దానిని ఉపయోగించుకోవడములో ఏ రకంగా విఫలం అయినామనే వాస్తవాన్ని పరిశీలించాలి. దానికి ఆంధ్ర ప్రదేశ్ కారణం అని చెప్పుకుంటే ఆత్మ వంచన అవుతుంది. గత ప్రభుత్వాల క్రింద నలిగిపోయిన పరిస్థితి వుంది. ఆ తరువాత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి 32 సంవత్సరాలు అవుతోంది. ఈ 32 సంవత్సరాలలోజరిగిన దానికి సహకరించిన రెడ్డి గారు డీటేల్డ్ లెక్కలు చెబుతూ యీ ప్రభుత్వాన్ని నిందించడం లేదు, గత ప్రభుత్వాలు ఆ పాపములో పాలు పంచుకోవాలని చెప్పారు, గాబట్టి ఆ విషయాల్లోకి పోను విషయములో డిస్ప్యూట్ చేయదలచుకోలేదు. అంధ్రప్రదేశ్ యీవాళ ముక్కచెక్కలుగా వుండినట్లయితే నాగార్జునసాగరు కట్టుకోగలిగే వారము, శ్రీశైలం, శ్రీరాంసాగరు ప్రాజక్టులను కట్టుకోగలిగేవారమా? వాటికి వున్న ఆర్థిక వనరులు ఏమిటి, మార్గాలు ఏమిటి అని అడుగుతున్నాను. వాస్తవం అది కాదు. అందువల్ల, ఆనాడు చారిత్రాత్మక కారణాల వల్ల ఏర్పడిన అసమానతల వల్ల యీవాళ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయము గురించి ఆలోచించడం ద్వారా సమస్య పరిష్కారానికి తోడ్పడాలి

వాలి. ఎవరెవరు దీనికి కారణం అని కాంగ్రెస్‌ను విందించడం లేదు. అధికారములో వున్న ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేస్తే చారిత్రాత్మకంగా ఏర్పడినటువంటి అసమానతలను తొలగించడానికి మార్గం దొరికేది. ఆ రకంగా ఆలోచించకుండా అనేక తగాదాలతో రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోకుండా పదవుల పంపకం, స్వార్థంతో ప్రవర్తించడం వల్ల ఇది జరిగింది తప్ప మరొకటి కాదు. ఆన్నింటికంటే ప్రధానమైనటువంటి, పెట్టుబడిదారీ విధానము అవలంభించే ప్రభుత్వము బాగు చేస్తుందనే నమ్మకం లేదు. కొంత మంది ప్రశ్నించారు, సూత్రప్రాయంగా తడిమారు, ఆంధ్రలో శ్రీకాకుళం ఏమిటీ, విజయనగరం ఏమిటీ, విశాఖ ఏమిటీ, తూర్పు గోదావరిలో ఏజన్సీ ఏరియా ఏమిటీ, పశ్చిమ గోదావరిలో ఏజన్సీ ఏరియా ఏమిటీ, కృష్ణా జిల్లాలో వున్న మెరక ప్రాంతం ఏమిటీ, రాయలసీమ, నెల్లూరు జిల్లా పరిస్థితి ఏమిటీ? అక్కడ దరిద్రము లేదా అని అడుగుతున్నాను. ఇవాళ, ప్రాంతీయతత్వం, కుల తత్వం, మత తత్వముతో దేశం కుళ్లుకింపు కొడుతోంది. ఈ ప్రాంతీయతత్వం, కులతత్వం, మతతత్వమునకు కారకులు అయ్యేవారు ఆలోచించాలి. అంధ్ర ప్రాంతాన్ని తీసుకోండి. అందలం ఎక్కి తిరిగే కమ్మ అతను వుంటే అడుక్కుతినే కమ్మ అతను వున్నాడు, అది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. రాయలసీమలో అందలం ఎక్కి తిరిగే రెడ్డి అతను వుంటే అడుక్కు తినే రెడ్డి అతను లేడా అని అడుగుతున్నాను. ఇది వాస్తవమైనటువంటి విషయం. ఆనాడు ఫ్యూడల్ దోపిడి జరిగితే యీనాడు పెట్టుబడిదారీ దోపిడి జరుగుతోంది. సామాన్య ప్రజలకు జరిగేది ఏమీ లేదు. అందువల్ల సామాన్య ప్రజలందరు సమైక్యంగా వుండాలి. ఆంధ్ర దేశంలో అపారమైనటువంటి గనుల సంపద, భూగర్భ సంపద, జల సంపదలకు కొరత లేదు. వెనుకబడిన ప్రాంతాలకు యీ వనరులను ఏ రకంగా వుపయోగించాలని అనేది సమగ్రంగా ఆలోచించి వాటిని బాగు చేయడానికి మార్గాలను వెదకడానికి ప్రయత్నం చేయాలి తప్ప మరొక రకంగా ఆలోచించ కూడదు. చారిత్రాత్మకంగా ఏర్పడినటువంటి అసమానతలు వున్నవి, ఆ తరువాత వచ్చిన పాలకులు చిత్తశుద్ధితో పని చేయలేదు. ఇక్కడి ప్రాంతములో వచ్చినటువంటి అసంతృప్తికి ఆనాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వుంది. నేను ఏమీ అనడం లేదు. అసంతృప్తి వుంది. దానికి వెనుకబడిన తనం కారణం. కొంత మంది విద్యార్థులు నిజంగా నమ్మి ఆ ఉద్యమంలో తమ ప్రాణాలను బలి యిచ్చారు. కొంత మంది స్వార్థ ప్రయోజనాలు నెరవేరినవి. తదుపరి వారిని తీసుకువెళ్ళి వదిలేసి వుంచారు. అది వాస్తవమైన విషయం. కాబట్టి దానికి వున్నటువంటి జబ్బు తెలుసుకొని ముందుగానే పరిస్థితిని పరిపెట్టి చారిత్రాత్మకంగా ఏర్పడిన అసమానతలను అవగాహనగా తీసుకొని కొంత ప్రాంతాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారనే వాదన సరైంది కాదని సభాముఖంగా మనవి చేస్తున్నాను. అందుకని వున్న వనరులను ఎలా వుపయోగించాలి అనేదాని గురించి సామరస్యంగా కూర్చుని ఆలోచించాలి. ఆరు కోట్ల ప్రజలకు బాధ్యత వహించే యీ శాసనసభలో చర్చ జరుపుతున్నాము. ఈ

చర్చలు యీ పద్ధతిలో కొనసాగితే ఎట్లా తెలంగాణ జిల్లాలు వున్నవి, నాగార్జునసాగరు ప్రాజక్టువల్ల ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు నీళ్ళు వచ్చాయి. ఖమ్మం జిల్లాలోనే మరొక ప్రాంతానికి నీరు రాకపోతే, నీ ప్రాంతకం అభివృద్ధి చెందింది, నా ప్రాంతం అభివృద్ధి చెందలేదని జిల్లా తగాదాలు, తాలూకా తగాదాలు, ఆఖరుకు గ్రామ తగాదాలకు దిగజారే పద్ధతిలో పోతే దేశము బాగుపడదు. ఆ రకంగా చర్చలు జరిగితే అభివృద్ధికి దోహదం కాదు. అది ఒక రకమైనటువంటి విషబీజాలు నాటి ప్రజల మధ్య కలహాలను, విభేధాలను సృష్టించడానికి వుపయోగపడుతుందని మా పార్టీ అభిప్రాయం. దానికి ఒక పరిష్కార మార్గం చూడాలి, వాస్తవంగా చారిత్రాత్మకంగా తెలంగాణాకు అన్యాయం జరిగింది, చారిత్రాత్మకంగా రాయలసీమకు అన్యాయం జరిగింది. చారిత్రాత్మకంగా కోస్తా ప్రాంతములోని కొన్ని ప్రాంతాలకు అన్యాయం జరిగింది. దానికి సంబంధించినంత వరకు ఎట్లా బాగు చేయాలని అన్ని పార్టీలు సమగ్రంగా ఆలోచించి పరస్పర సహకార ముతో కృషి చేయాలి. ఏ రకమైన అభివృద్ధి కాంగ్రెస్ పాలనలో జరుగలేదని నేను అనడం లేదు. వారు ఏమి అనుకున్నప్పటికి, తెలంగాణాలో నాగార్జునసాగరు వచ్చింది కాంగ్రెస్ హయాములోనే - అది లేదనుకుంటే గజం మిథ్యా, పలాయనం మిథ్యా అన్నట్లవుంది, అట్లాగే శ్రీరాంసాగరు ప్రాజక్టు వచ్చింది, తెలంగాణాలో కొన్ని పరిశ్రమలు వచ్చినవి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత యివి జరిగినవి. జరుగవలసినంత జరుగలేదు. దానికి కారణం ఆ ప్రభుత్వాలు అవలంభించిన పెట్టుబడిదారీ విధానము, దోపిడి విధానము, తెలుగుదేశము ప్రభుత్వం వచ్చి అయిదు సంవత్సరాలు అయింది. దానికి సర్టిఫికెటు యిస్తున్నాననుకుంటే పొరపాటు. కాని ఆ ప్రభుత్వాన్ని పట్టుకుని నాలుగు రోజులు పరిపాలించవిచ్చారా అని అడుగుతున్నాను. ఆ ప్రభుత్వం కుదురుకోవానికి అవకాశం కల్పించారా? అది జరుగలేదు. ఆ పరిస్థితులన్ని విస్మరిస్తే లాభం లేదు. మొన్న తమకు జరిగిన అన్యాయాల గురించి రాయలసీమ సభ్యులు చెప్పారు, తెలంగాణ సభ్యులు తమకు జరిగిన అన్యాయాల గురించి యివాళ చెప్పారు. ఉన్న వాస్తవ పరిస్థితులను చెప్పడములో తప్పలేదు. రీజినల్ కమిటీలను వేస్తే పరిష్కారము అవుతుందన్నారు. నిన్నమొన్నటి వరకు అవి ఏమి చేశాయి? ఆ విషయం ఆలోచించండి. అందుపల్ల అది పరిష్కారం కాదు. అన్ని పార్టీలవారము యీ ఆంధ్ర దేశములోవున్న అన్ని ఏనరులను ఏ రకంగా వినియోగించుకోవాలనే పద్ధతిలో ఆలోచించి, దానికి ప్రాధాన్యత యిచ్చి వినియోగించుకోవలసిందే తప్ప మరొక రకంగా ఆలోచిస్తే ఎంతో ఎక్స్ప్లాయిట్ చేస్తున్నారనే వాదన చేస్తే సరైనది కాదని మా బలీయమైన అభిప్రాయము. ఎవరు ఏ రకంగా వ్యతిరేకించినా ఆనాడు భాషాప్రయుక్త రాష్ట్రాలను కాంగ్రెస్ గుర్తించింది, ఈ భాషాప్రయుక్త రాష్ట్రాల విచ్చిత్తికి కాంగ్రెసే పునాదులు వేసింది కొన్ని చోట్ల పొనుము చూస్తున్నాము వేర్పాటు వాదాలు - ఈనాడు భారతమంతా తగలబడిపోతోంది. దానికి యీ దేశాన్ని పరిపాలించే పాలక పార్టీ చాలా జాగ్రత్తగా గమనించాలి. ఆ పరిస్థితి ఎక్కడకి పోతుందో ప్రాంతీయ విషతత్వాన్ని ఒకసారి ఎక్కిస్తే అది భస్మాసుర హస్తం

అన్నతుంది, అది మనకే ఎదురుతిరుగుతుంది. అందుకని ఆ రకంగా ఏ పార్టీ అలోచించినా అది సరైనది కాదు. ఎదీ అభివృద్ధి జరుగాలి అన్నా ఆంధ్రప్రదేశ్ సమైక్యత ద్వారానే జరుగాలి. అన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్న ప్రాంతాల అభివృద్ధికి ప్రయత్నం చేయడానికి ఎవరూ కోరుకోవాలి తప్ప మరొక రకంగా ఆలోచించినా అభివృద్ధి ఎదురగను, జరిగదు అని మా పార్టీ అభిప్రాయం. మీరు మొన్న ఎన్నిక జరిపిన పంతంనా ప్రయత్నం బలవంతానికి పెట్టింది. మీరు ఈ నిర్ణయం శాసనసభలో పెట్టినటువంటి ప్లోర్ పేపర్లతో పాటు మీ రాష్ట్రంలో చిన్నచిన్న లన్ని రాడికేడు పార్టీలు అమా ప్రాంతాలకు సంబంధించిన నాయకులతో మీరిచ్చే మంత్రిగారు ఆఫీసరను ఒకరిని పిలిచి చేయడం. ముఖ్యమంత్రిగారు తప్పుకొలుగా పిలిచే నాకు అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రిగారు ఆదేశించిన కడువరకే ఇది జరిగింది. ముఖ్యమంత్రిగారు ఎత్తుగడతో ప్రయత్నం చేస్తారు. తమరు అధ్యక్షులుగా వుండడం వల్ల మంచి. ఎందుకంటే ఇంటిగేషను మంత్రిగారికి ఆ పోర్ట్‌ఫోలియో గురించి చెప్పడం మంచి చెడూ ఎగ్జిరా వుంటాయి, ముఖ్యమంత్రిగారికి వున్న పనుల వత్తిడ్లో సాధ్యం కావని నా అభిప్రాయం అంటే ముఖ్యమంత్రిగారు నేరుగా వారే అధ్యక్షత వహిస్తే అభ్యంతరం లేదు, వారే అధ్యక్షత వహించాలని కోరుతున్నాను.

(సభాపతి అధ్యక్ష స్థానములో చున్నారు)

పాం 7.50 అందుకని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ విషయాన్ని చర్చ తీసుకున్నదనే నమ్మకం నాకు వుంది. ముఖ్యంగా సీట్ల పంపిన ప్రకారం మీరు నెలలలోగా పరిష్కార మార్గాలు చూపిస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం మీద వుంది. కోస్తా, రాయలసీమ, తెలంగాణాలలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి సమస్యల పరిష్కారానికి చూసుకోవాలని కోరుతున్నాను సీ కాంచను కొక సీ కాల్మొక్కుతా అన్న తెలంగాణాలోని అమాయక ప్రజలు చేసి కోరుకొలసిందే. ఆంధ్రులందరం ఒక జాతిగా వచ్చాము. అలా వచ్చిన మనం సమైక్యంగా వుండాలి. భూగర్భ సంపద, జల సంపద రాష్ట్రం అంతటా ఉపయోగపడాలి సమైక్యతకు భంగం రాకుండా తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ రామారావుగారు చక్కని పద్ధతిలో రాష్ట్రాన్ని నడుపుతూ అవసరమైన నిధులు కేటాయిస్తూ రాష్ట్రాన్ని వెలుగు బాటలో నడుపుతారని ఆశిస్తూ వెలువ తీసుకుంటున్నాను.

శ్రీ జి. నారాయణరావు (పాతపట్నం) :— అధ్యక్ష, ఈ శాసన సభలో గత మూడు సంవత్సరాల నుండి వింటున్న మాటలను బట్టి వెనుకబడిన ప్రాంతాలంటే రాయలసీమ, తెలంగాణాలే అనే భావం సభ్యులలో వున్నట్లు తెలుసుకున్నాను. వాస్తవానికి విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు చాలా వెనుకబడివున్నాయి. వాటి ఆర్థిక పరిస్థితి ఎమిటో గమనంలోకి సభ్యులు తీసుకుంటున్నట్లు కన్పించడం లేదు. ఇక్కడ చాలా మందికి తెలియకపోవచ్చునవి శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా-

ఇక్కడ శాసన సభ్యులుగా వున్న ఎర్రన్నాయుడుగారి తల్లికి జాకెట్ వేసుకోవాలని లెయనంతటి వెనుకబడిన జిల్లా అది. దానికి ఆయన వున్న జామిందారీ పాలన కారణం ఉత్తరాంధ్రలో అంటే విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఆరోగ్యకేంద్ర హాస్పిటల్స్ 260 వుంటే రాయలసీమలో 421 వుంటే తెలంగాణాలో 549 వున్నాయి. అలాగే ఉత్తరాంధ్రలో 690 మంది డాక్టర్లు వుంటే రాయలసీమలో 1,17 మంది వుంటే తెలంగాణాలో 1,491 మంది డాక్టర్లు వున్నారు. ఆరు ఫ్లేటికి ఇచ్చిన సీమ ఉత్తరాంధ్రలో 108 మంది వుంటే రాయలసీమలో 193 వుంటే తెలంగాణాలో 132 వున్నాయి. మిగిలిన డిస్పెన్సరీలు ఉత్తరాంధ్రలో 8 వుంటే రాయలసీమలో 47 వుంటే తెలంగాణాలో 155 వున్నాయి. హోమియోపతి డిస్పెన్సరీలు ఉత్తరాంధ్రలో 36 వుంటే రాయలసీమలో 37 వుంటే తెలంగాణాలో 84 వున్నాయి. ఇరిగేషన్ కెనాల్స్ క్రింద ఉత్తరాంధ్రలో 1,14,179 హెక్టార్ల మాగాణి వుంటే రాయలసీమలో 1,49,505 వుంటే తెలంగాణాలో 3 16,789 హెక్టార్ల మాగాణి వుంది. మొక్కజొన్న డిస్పెన్సరీలు ఉత్తరాంధ్ర మూడు జిల్లాలలో కలిపి 138 వుంటే రాయలసీమలో 851 వుంటే తెలంగాణాలో 1103 వున్నాయి. ఎడ్యుకేషన్‌ను సంబంధించి ఉత్తరాంధ్రలో 87 పర్సంటు అయితే రాయలసీమలో 1.6 పర్సంట్, తెలంగాణాలో 98.8 పర్సంట్ ఆ ఉంది. ఇక, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ప్రకారం చూస్తే ఉత్తరాంధ్రలో 2902 కిలో మీటర్స్ అయితే రాయలసీమలో 3515 కిలో మీటర్లు, తెలంగాణాలో 6020 కిలో మీటర్లు రోడ్లు అయ్యాయి. జిల్లా పరిషత్, మండల సమితుల రోడ్ల విషయం చూస్తే ఉత్తరాంధ్రలో 7734 కిలో మీటర్లు అయితే రాయలసీమలో 21,325 కిలో మీటర్లు అయితే తెలంగాణాలో 35,320 కిలో మీటర్లు అయింది. పోస్ట్ ఆఫీసుల విషయంలో ఉత్తరాంధ్రలో 1008 వుంటే రాయలసీమలో 3691 వుంటే తెలంగాణాలో 3854 వున్నాయి. టెలిగ్రాఫ్ ఆఫీసులు ఉత్తరాంధ్రలో 158 వుంటే రాయలసీమలో 551 వుంటే తెలంగాణాలో 887 వున్నాయి. బ్యాంకుల బ్రాంచీలు ఉత్తరాంధ్రలో 440 వుంటే రాయలసీమలో 688 వుంటే తెలంగాణాలో 1259 వున్నాయి. ఏ విధంగా చూసినా తెలంగాణా, రాయలసీమ కంటే ఉత్తరాంధ్రలోని మూడు
8.00 జిల్లాలు వెనుకబడినట్లు కన్పిస్తున్నది. బడ్జెట్‌లో తెలంగాణాకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. సవరేట్‌గా ఏ విధంగా చూపించారో మరి తెలంగాణాకంటే, రాయలసీమ కంటే ఇంకా నిర్లక్ష్యం చేయబడిన ఈ మూడు జిల్లాలపట్ల గత ప్రభుత్వాలు కానీ, ఈ ప్రభుత్వం కానీ సరైన పద్ధతిలో దానికి చెందవలసిన కోటా ఎక్స్‌పెండిచర్ చేయలేదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ వాళ మన తెలంగాణా రీజనల్ కమిటీ వేస్తే ఇక్కడ జరుగుతున్న అన్యాయం తొలగించబడుతుందన్నప్పుడు తెలంగాణా కంటే ఏ విధంగాను వెనుకబాటుతనంలో తీసిపోనటువంటి శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలు కలిపి ఒక రెవరేట్ డెవలప్‌మెంట్ బోర్డ్ వేయమని రాష్ట్రంలో వెనుకబడిన ఈ నాలుగు ప్రాంతాలకు కూడా 2 వందల 50 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం కేటాయించాలని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్) :— అధ్యక్ష, తెలంగాణాకు గత 32 సంవత్సరాలలో జరిగిన అన్యాయం, డిస్‌పారిటీస్, డిస్‌క్రిమినేషన్స్ ఇవన్నీ మనం వేసుకొంటే భవిష్యత్‌లో ఇలాంటివి మరల జరగకుండా వుండాలని చర్చించుకొంటున్నాము. విశాలాంధ్ర ఏర్పడినప్పుడు రాయలసీమ, తెలంగాణా, కోస్తా జిల్లాలో వున్న వారందరు ఒక త్రాటిమీదకు వచ్చి ఈ తెలంగాణా జాతి మీద వున్న యాన్‌ప్రేషన్స్ పూర్తి అవుతాయనే ఆలోచనతో అనాడు అందరు త్యాగాలు చేసి మెర్జికావడం జరిగింది. కానీ గత 32 సంవత్సరాల తరువాత ఈ జాతి ఒక హోమోజనస్ జాతిగా గాకుండా మళ్ళీ తెలంగాణా ప్రాంతమని, రాయలసీమ ప్రాంతమని సర్కారు ప్రాంతము సెపరేట్‌గా మూడు భాగాలుగా చీలిపోవడం జరిగింది. ఎవరు ఎంతగా ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకోడానికన్నా తెలంగాణా ప్రాంతమని, రాయలసీమ ప్రాంతమని, కోస్తా ప్రాంతమని 32 సంవత్సరాల మన ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత జరిగిందంటే మనకే సిగ్గుచేటని చెప్పక తప్పదు. మరిఇది ఎవరిఛాధ్యత అంటే అటు పాలకులు కాంగ్రెస్‌వారి బాధ్యత, ఇటు తెలుగుదేశంవారి బాధ్యత వుందని చెప్పక తప్పదు. ఏదయితే గత కాంగ్రెస్ పరిపాలనతో అన్యాయం, వివక్షత జరిగిందో అది కొద్ది, కొద్దిగా జరిగి ఇప్పుడు ఈ 5 సంవత్సరాలలో విపరీతంగా మైక్రోస్కోప్ క్రింద పెట్టి చూస్తే ఎంత పెద్దగా కనపడుతుందో ఆ విధంగా ఈనాడు కనపడుతుంది. దీనిని తగ్గిరచడానికి వీటి విషయం విశదీకరంగా మనం మాట్లాడుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. ఈ ప్రభుత్వం ఒస్రషియో పేరీ అండ్ నజిషియో ఫాస్ట్ అనే సిద్ధాంతం మీద నడుస్తున్నది, వాస్తవాలను ఎక్కీకరించడం, అబద్ధాలను చెప్పడం ఈ రెండు పద్ధతుల మీద నడుస్తున్నది. కేటాయింపులు మాత్రం ఘుమ్మరంగా వుంటున్నాయి. బడ్జెట్‌లో మాత్రం జూరాల ప్రాజెక్ట్‌కు 200 కోట్ల రూపాయలు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు వందకోట్ల రూపాయలు కేటాయింపులుంటే చివరకు సంవత్సరాంతానికి ఖర్చు అయింది చూస్తే 9 కోట్ల రూపాయలు, 14 కోట్ల రూపాయలు మాత్రమే. ఇలాంటి సిద్ధాంతాల మీద ఈ ప్రభుత్వం నడుస్తున్నదంటే ఈ వివక్షత, సెంటిమెంట్స్ చూస్తే తెలంగాణాకు అన్యాయం జరుగుతుందని వారికి అర్థం కావడం లేదా తెలంగాణా ప్రజలలో ఈ భావం రావడం లేదా అని వారితో మనవి చేస్తున్నాను. తెలంగాణాకు ఏమి కంట్రిబ్యూట్ చేసిందని వారు అడగవచ్చు, వైశాల్యంలో 40 శాతం వున్న తెలంగాణా ప్రాంతంలో 38 శాతం ప్రజలు వుంటే ఆదాయంలో 40 శాతం ఈ ఆంధ్ర రాష్ట్రానికి ఎక్స్‌పెక్ట్ చేస్తుంది. కానీ కేటాయింపులో 30 శాతం మాత్రమే తెలంగాణాకు ఇస్తున్నారు. దేవుకిబిడ్డ ప్రాంతంలో వున్న అప్‌ల్యాండ్ ఏరియాలను, రాయలసీమ ప్రాంతాన్ని, తెలంగాణా ప్రాంతాన్ని, కోస్తా జిల్లాలో అప్ ల్యాండ్ ఏరియాలను డెవలప్ చేయాల్సిందే. ఇరిగేషన్ ఇంకా ఎగతా విషయాలను కూడా ఆలోచన చేయాలి. డెవల్ట్ విషయంలో అలాట్‌మెంట్ ఏ విధంగా జరుగుతుంది. ఇంతకు ముందు పెద్దలు ఎంతో మంది స్టాటిస్టిక్స్ ఇవ్వడం జరిగింది. ఆ స్టాటిస్టిక్స్‌లోకి నేను వెళ్లడం లేదు. మన తెలంగాణాలో 25 శాతం స్కూల్స్ వుంటే ఆంధ్ర ప్రాంతంలో 75 శాతం స్కూల్స్

ఉన్నాయి. టీచర్స్ నిష్పత్తి అదే విధంగా వున్నది. మూడు రోజుల క్రితం నేను హెల్త్ మీద మాట్లాడినప్పుడు చెప్పడం జరిగింది. 13 హాస్పటల్స్ ఓపెన్ చేస్తే అందులో తెలంగాణా ప్రాంతంలో 1988-89వ సంవత్సరంలో ఒక్కటి మాత్రమే ఓపెన్ చేశారు. ఈ డిస్‌పారిటీస్ కనపడడం లేదా? సమైక్యత పేరియేషన్ స్థితి మీద నడుపుతున్నారని మనవి చేస్తున్నాను. బచావత్ విషయానికి వస్తే ఇంతకు క్రితం పెద్దలు సమరసింహారెడ్డి మిగతావారు కూడా స్టాటిస్టిక్స్ చెప్పారు. నేను ఆ స్టాటిస్టిక్స్‌లోకి పోకుండా ఏ ప్రాంతంలో అయినా వాటర్ అలకేషన్ మూడు గైడ్‌లైన్స్ మీద తీసుకోవాలని ఒకటి సీటి పరీవాహక ప్రాంతం, వెనుకబడ్డ ప్రాంతం తరువాత కరువు ప్రాంతం ఈ మూడిటిని ప్రాతిపదికగా తీసుకొని ఒక సిద్ధాంతం మీద, ఒక ప్రాతిపదిక మీద జరగాలని ఆనాడు నిర్ణయం చేశారు. మరి ఆ విధంగా జరిగిందా? రాయలసీమలో క్యాచ్‌మెంట్ ఏరియాలో 18.39 వుంటే 120 టి. ఎం. సి.ల వాటర్ అలాట్ చేశారు. 16.72 శాతం అలాట్‌మెంట్ అంటే 2 శాతం తక్కువగానే యిచ్చారు. తెలంగాణాలో 68.56 క్యాచ్‌మెంట్ ఏరియా వుంటే 34.71 శాతం అలాట్‌మెంట్ జరిగింది. అంటే 266 టి. ఎం. సి.ల నీరు మాత్రమే యిచ్చారు. అదే విధంగా ఆంధ్రలో కృష్ణా బేసిన్‌లో 13.11 శాతం క్యాచ్‌మెంట్ ఏరియా వుంటే అలకేషన్ 48 50 శాతం. ఇందులో ఎంత అన్యాయం జరిగిందో అర్థం చేసుకోవాలి. బచావత్ పెద్ద మనిషిని గురించి మాట్లాడలేదు. కానీ అలకేషన్ విషయంలో కుంభకోణంలో, అన్యాయం ఎవరు పెద్ద నుమూలు చేశారో ఈ విషయంలో కూడా అన్యాయం జరిగిందని మనవి చేస్తున్నాను.

8.10 అలంపూర్ నియోజకవర్గంలో ఆర్. డి. ఎస్. కెనాల్ క్రింద 85 వేల ఎకరాలు సాగుబడి క్రింద రావాలె కాని అది 55 వేల ఎకరాలకు తగ్గింది. కుడి కాలువ త్రవ్వాలని రాయలసీమ సోదరులు కోరుతున్నారు కాని అది త్రవ్వితే పూర్తిగా డ్రై అయ్యే అవకాశం వుందని మనవి చేస్తున్నాను. ఏన్నో రంధ్రాలు వున్నాయి. పది కన్‌స్ట్రక్షన్ స్లూయిస్ వున్నాయి. రోజుకు 100 క్యూసెక్స్ నీరు రాఘవేంద్రస్వామి దేవాలయం క్రిందకు పోతున్నది. దానిని ఆపాలి. ఆర్. డి. ఎస్‌లో ప్రవహించవలసిన నీరు ఆలంపూర్, గద్వాలకు రావలసిన నీరు రాఘవేంద్రస్వామి దేవాలయం క్రిందకు పోతున్నది. దానిని ఆపవలసిన అగత్యం వుంది. వరల్డ్ బ్యాంక్ లోన్ వస్తుందనే నెపంతో మైన్ రెపెన్స్ గ్రాంటు గాని, రిపేర్స్‌గాని, సిల్ట్ రిమూవల్‌గాని ఏమీ లేకుండా ఆర్.డి ఎస్ ను నెగ్లెట్ చేస్తున్నారు. కె. పి. కెనాలను వైబులైజ్ చేస్తున్నారు. 39 టి. ఎమ్. సి వాటర్ ఇవ్వవలసింది 63 టి. ఎమ్. సి. తీసుకుపెడుతున్నారు, మాకు రావలసిన 16 టి.ఎమ్. సి. వాటర్ మాకు ఇవ్వవలసిందని కోరుతున్నాను. కాని మాకు 7 టి. ఎమ్ సి మాత్రమే మాత్రమే ఇస్తున్నారు. ఇది అన్యాయమని మనవి చేస్తున్నాను. ఆర్. డి. ఎస్. ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకోవాలని కోరాము. హైడ్రాలాజికల్ క్లియరెన్స్ ఇచ్చారు గాని ఫైనాన్షియల్ క్లియరెన్స్ ఇవ్వటానికి వెనుకంజ వేస్తున్నారు. నాగార్జునసాగర్ క్రింద

గుంటూరు, ప్రకాశం జిల్లాలలో 99 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు తీసుకుంటే ఆర్.డి.ఎన్. క్రింద ఆరు మాత్రమే తీసుకున్నారు. మైన్‌టెనెన్స్, రిపేర్స్ కొంత జరిగినా ఆ కంట్రాక్టర్లకు ఇంతవరకూ పేమెంట్ జరగలేదు. ప్రతి సంవత్సరం 50 లక్షలు ఇవ్వాలని ఎస్టిమేట్స్ కమిటీ నిర్ణయిస్తే గత రెండు సంవత్సరాల నుండి ఆర్. డి. ఎన్.కు ఒక పైసా కూడా ఇవ్వనందువల్ల కంట్రాక్టర్లు కోర్టుకు వెళ్ళే పరిస్థితులు ఏర్పడ్డాయి. నిన్న వెల్దుర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రిగారు పుక్తల్ తాలూకాకు వచ్చినప్పుడు ఫేమా ప్రాజెక్టు పూర్తి చేసే సంవత్సరానికి 25 కోట్లు ఇస్తుంది అని హామీ ఇచ్చారు. అన్నారు సర్వే అయినది కాని ఈ బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా ఫేమా ప్రాజెక్టుకు ఎలాట్ చేయలేదు. ఇటు వంటి డిస్పారిటీస్ తొలగించటానికి చర్యలు తీసుకోవాలి. గద్వాల, అలంపూర్‌లలో శాశ్వత తాగు నివారణ కావాలంటే నెట్టంపాడు ప్రాజెక్టు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :— ఆధ్యక్షా, తెలంగాణా సమస్యలపై చాలామంది సభ్యులు సహృద్భావంతో మంచి సూచనలు ఇచ్చారు. ఎలాంటి ఆవేశాలూ లేకుండా చర్చ జరిగినందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను .

SRI G.V. SUDHAKARA RAO :— Point of order. In this House as per the agenda, not only disputes about irrigation but also about health, Jobs, employment etc. Agenda clearly states irrigation and other issues.

SRI K.E. KRISHNA MURTHY : Irrigation, I will answer; rest. concorned winisters mill answer; Chief Minister will answer.

SRI G.V. SUDHAKARA RAO ;– Whenever a comprehonsive and overall problem has to be examined, the responsibility for answering that is that of the Chief Minister and not the individual concerned Ministers. Therefore there is a collective responsibility and the Chief Minister has an oblgation to give satisfactory answer to this House That is why, I suggest that the Chief Minister may reply to that.

SRI N.T RAMA RAO :– They share the performance of the Government and they are all the Members of the Cabinet Here, Iam hearing all the proceedings and the Ministers have to clarify. This is according to the procedures that have been adopted by the Government. With that permission only, thev are speaking on behalf of their departments to give better clarifications for Hon'ble Members

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, రెండు ఉద్యమాలతో రాష్ట్రాభివృద్ధి రెండుదశాబ్దాలు వెనకబడిందని ప్రజలందరూ తెలుసుకున్నారు. ఆ మాట వాస్తవం, కాని

ఆ ఉద్యమాలలో ఎంతోమంది బలి అయిన సంగతి ఎవరూ మరచిపోలేరు. ఈనాడు కొందరు నాయకులకు అనేక ఆలోచనలు వుండవచ్చు వాని ప్రజలు మాత్రం ఇక ఉద్యమాల జోలికి పోరని నా విశ్వాసం. ఇక దానిపై నేను ఎక్కువ చెప్పదలచుకోలేదు. ప్రాంతీయ అసమానతలు ఏర్పడ్డాయని సభ్యులు కొందరు చెప్పారు. హిస్టారిక్స్ రీజన్స్ వల్లా, హిస్టారిక్ రీజన్స్ వల్లా, హిస్టారిక్ యాక్సిడెంట్స్ వల్లా అలా ఏర్పడ్డాయని కూడా వారే చెప్పారు. కోస్తా ఆంధ్రలో అనేక ప్రాజక్టులు వున్నాయంటే ఆ వాటి బ్రిటిష్ హయాంలో కొన్ని ప్రాంతాలలో ప్రాజెక్టులు వచ్చిన మాట వాస్తవమే. ఆ తరువాత వచ్చిన పాలకులు కూడా ఆ అసమానతలను సరిదిద్దలేకపోయారు, వారి హిస్టారిక్ రీజన్స్ వల్ల సమానత్వం తీసుకురావాలనే ఆలోచన వారికి రాలేదు, ఇంతకు మేము తెలుగుదేశం ప్రభుత్వాన్ని నిందించడం లేదు అని అనేకమంది సభ్యులు చెప్పారు, అంతకు వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ముఖ్యంగా వాస్తవంలో ఏ ప్రాజక్టు కట్టినా ఇతోధికంగా దాని ఫలితాలు చూపుతూ వారత జీవానికి దస్తాయన్న సంగతి మనము మరచిపోకూడదు. అదే విధంగా మేము అనేక ప్రాంతాలలో అనేక ప్రాజక్టులు రావాలనియానాటికి దిమాండు చేస్తున్నారు. కృష్ణా డెల్టాలో వాటర్ ఎరకేషను కార్మికులైనా అనేక మంది గౌరవ సభ్యులు అడుగుతున్నారు, యీ ప్రాజక్టు యిట్లా రావాలంటున్నారు వారి మాటలలో కొన్ని సార్లు ఎమ్బార్గో వాటరు, కొన్ని సార్లు రిసేవింగ్ వాటరు, కొన్నిసార్లు సర్‌ప్లస్ వాటరు అనే భావన గోచరిస్తున్నది. నేను ఒకటి మనవి చేస్తున్నాను. This Government is ready and pleased to sanction any number of projects ఒక చుక్క నీరు వృధా పోకుండా లేక పోతే సముద్రములో కలవకుండా యీ ప్రాంతం ఆ ప్రాంతం అనకుండా ఆంధ్ర రాష్ట్రమంతా అన్ని ప్రాంతాలలో ప్రాజక్టులను తీసుకొని యీ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలనే వుద్దేశంతో మా ప్రభుత్వం ముందుకు పోతున్నదని తెలియజేస్తున్నాను. సర్‌ప్లస్ వాటరు గురించి మీ ప్రభుత్వం అనేక తగాదాలను సృష్టిస్తున్నదని కొంత మంది చెప్పారు. సర్‌ప్లస్ వాటరు అని చూపించి కేంద్ర ప్రభుత్వాన్ని అన్యాయంగా దిమాండు చేస్తున్నారని కొంత మంది అన్నారు. నేను అడుగుతున్నాను. ఈ రోజు అన్‌యుటిలైజ్డ్ వాటరు గోదావరిలో 761 టి యం సి. యింకా వుంది. దానికి 26 స్కీమ్సును మేము కాంటెంప్లేట్ చేసి కొన్ని స్కీమ్సును సి డబ్లు పి సి.కి పంపించడం జరిగింది. కేవలం రెండు సర్‌ప్లస్ వాటరు కాదుకదా. ఈ రోజు తెలంగాణాలో దాదాపు 20 స్కీమ్సు వున్నవి. దీనిలో తగాదా ఏమీ లేదు, ఎందుకుగాను కేంద్ర ప్రభుత్వము క్లియరెన్సు యివ్వలేదని అడుగుతున్నాను. ఈనాడు చాలా మంది అడుగుతున్నారు. అక్కడ యీ ప్రాజక్టుకు క్లియరెన్సు లేకపోయినా మొదలుపెట్టారుగదా, యిక్కడ కూడ మొదలుపెట్టవచ్చుగదా అని, ఇక్కడ కూడమొదలు పెట్టాం. కాని వప్పులు బెల్లాలు పంచినట్లుగా తలా ప్రాజక్టుకు రు. 6 కోట్లు, 8 కోట్లు పంచే బదులు పెండింగ్ ప్రాజక్టుల క్లియరెన్సు కొరకు మనము పోర్ చేస్తున్నామంటే రేపు ప్లానింగ్

కమీషను, సి డబ్లు పి సి. గాని క్లియరెన్సు యిస్తే వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్స్ లేకపోతే నెదర్లాండ్సు ఎసిస్టెన్స్, లేకపోలే పోదెండు, రష్యాల నుండి ఎక్కడినుండి అయినా వడే నిధులు తీసుకువచ్చి ఆ ప్రాజక్టులను పూర్తి చేయాలనే ధ్యేయముతో కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కాని మరొక వుద్దేశముతో కాదని మనవి చేస్తున్నాను.

SRI G. V. SUDHAKARA RAO :— Sir, on a point of clarification .

(Interruption)

Mr. SPEAKER :— Let him complete and you can ask the clarification later on.

SRI G.V. SUDHAKARA RAO : — It is a vital issue.

MR. SPEAKER :— What happens is, he will be deprived of his continuity. You will be given an opportunity to ask for clarification after he completes his speech.

SI G.V. SUDHAKARA RAO : Thank you very much.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:— ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయడం లేదని చాలా మంది చెప్పారు. కాని యీ తెలుగు దేశము ప్రభుత్వము డాక్టరు యన్ టి. రామారావు గారి నాయకత్వములో ఏర్పడిన తరువాత వెనుకబడిన ప్రాంతాలను గాని కరువు పీడిత ప్రాంతాలను గాని ప్రత్యేక దృష్టిలో పెట్టుకొని అటు తెలుగు గంగ గాని యిటు ఎడమ కాలువ గాని చేపట్టడం జరిగింది - యీ ప్రభుత్వములో-అని తెలియజేస్తున్నాను. ఆయితే సాంకేతికపరమైనటువంటి యిబ్బందులు, పరిపాలనాపరమైనటువంటి యిబ్బందులు ఏ ప్రభుత్వానికి తప్పవు. దానివల్ల కొంత జాప్యం జరిగి వుండవచ్చు, కొంత నిధులు ఖర్చు పెట్టి వుండకపోవచ్చు. అంతమాత్రానా యీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పడం న్యాయం కాదు. నేను అంకెల ద్వారా యీ చేస్తున్న ఖర్చుల వివరాలను చెబుతాను. దానికంటే ముందు అంటే ప్రతి ప్రాజక్టుపైజీకు పోకముందు ఒకటి మనవి చేయదలచుకున్నాను. సుధాకర రావు గారు యింతకు ముందు యిరిగేషను మినిస్టరుగా పని చేశారు. డాక్టరు కె.ఎల్. రావు గారంతటి యిరిగేషను మినిస్టరు అనే భావన వారిలో వుందేమో తెలియదు. కాని వారు మాట్లాడినప్పుడు విరుద్ధమైనటువంటి స్టేటుమెంట్స్ యివ్వడం జరిగింది. మా ముఖ్యమంత్రిగారు సి డబ్లు పి పి. ఎప్యూవల్ లేవిడే ప్రాజక్టుకు శంఖుస్థాపన చేశారు, ఎక్కడ వుంది న్యాయం అని చెప్పారు. ఇదే పెద్దమనిషి అంజయ్యగారిని తీసుకువెళ్ళి పోలవరం ప్రాజక్టుకు శంఖుస్థాపన చేసిన విషయం మరిచిపోయినారా అని అడుగుతున్నాను.

SRI G.V. SUDHAKARA RAO : – Mr. Speaker, Sir...

Mr SPEAKER : It has gone on record ..

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— అదే విధంగా ఆవేశముతో ఊగిపోతూ ఆ పెద్ద మనిషి, నేను పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరును కట్టావని చెప్పారు, యీ రోజు రాయలసీమవాసులకు పని చేస్తున్నదని చెప్పారు. కాని యీ పెద్దమనిషి ఆ రోజు

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ హెడ్ రెగ్యులేటరును ఎందుకు కట్టలేదని అడుగుకున్నాను. అంటే కాంట్రడిక్టరీ స్టేటుమెంట్సు. ఒకవేళ నిజంగా వీకు రాయలసీమ పైన అంత ప్రేమ వుంటే తెలంగాణ మీద ప్రేమ ఎందుకు లేకపోయిందని అడుగుతున్నాను. ఇవాళ మా ప్రభుత్వాన్ని నిందించడం తగని పని అని మనవి చేస్తున్నాను. ఈనాడు శ్రీరాంసాగరు ప్రాజక్టు గురించి మేము వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్స్ తీసుకు వచ్చాము. ఆ వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్స్ తీసుకు రావడానికి ఆలస్యం అయింది. ఒప్పుకుంటున్నాము. అయితే యింత ఆలస్యానికి కారణం ఎవరంటే—యీ రోజు మాకు యిచ్చిన 70 పర్సంటు వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్స్ నుండి 30 పర్సంటు వీరమిష్టి కోరుతున్నటువంటి కేంద్ర ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. ముష్టిలో వీరముష్టి అంటారు. మేమే వరల్డ్ బ్యాంకును ఎసిస్టెన్స్ అడుక్కుంటుంటే దానిలో 30 పర్సంటు కమీషను తీసుకొనే వ్యవహారం చేస్తూ అనేక యిబ్బందులను కలిగించారు. వరల్డ్ బ్యాంకు టర్మ్స్ అండ్ కండిషన్సును మేము ఒప్పుకోడానికి సిద్ధపడితే గవర్నమెంటు ఆఫ్ యిండియా మాకు లెటర్సు వ్రాసి తెలిపింది. మీరు గనుక యీ కండిషన్సును ఒప్పుకుంటే యితర ప్రాజక్టులకు అప్లయి చేయవలసి వస్తుంది గాబట్టి వేయిట్, వేయిట్ అని అనేకసార్లు చెప్పడం జరిగింది. అందువల్ల కొంత యిబ్బంది యీ ప్రాజక్టులకు కలిగింది. 1983 లో మా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి 1987-88 వరకు మేము పెట్టిన ఖర్చు వివరాలు చెప్పదలచుకున్నాను. మేజర్ అండ్ మీడియం యిరిగేషను - కోస్టల్ ఆంధ్రలో 342.24 కోట్లు ఖర్చు పెడితే రాయలసీమలో రు. 266.32 కోట్లు ఖర్చు పెడితే తెలంగాణలో రు 395 26 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇది 41 పర్సంటు అని మనవి చేస్తున్నాను. అదే విధంగా మైనరు యిరిగేషన్ రు. 40.31 కోట్లు కోస్తా ఆంధ్రలో. 34.31 రాయలసీమలో, 48.65 తెలంగాణాలో - యిది కూడ 40 పర్సంటు. ఇక పోతే యీ సంవత్సరము ఎలోకేషన్సు - రు. 74.15 కోట్లు కోస్తా ఆంధ్రకు, 63.05 రాయలసీమకు, 108,30 తెలంగాణాకు - యిది 44 పర్సంటు. అదే విధంగా మైనరు ఇరిగేషను - రు. 9 కోట్లు కోస్తా ఆంధ్ర....

SRI D.K. SAMARA SIMHA REDDY :— Sir, they are all wrong figures It is all jugglery of figures...

SRI K.E. KRISHNAMURTHY :— I stand for any challenge in tneese figures. రాయలసీమ రు. 6 24 కోట్లు ...

(ఇంటరప్షన్)

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఏలోకేషన్సు గురించి చెబుతున్నారు. ఖర్చు వివరాలు చెప్పండి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— పైన చెప్పిన ఫిగర్సు అసీ ఖర్చు పెట్టినవి. 1982-83 నుండి 1987-88 వరకు నేను చెప్పిన ఫిగర్సు ఖర్చు పెట్టినవి. దానితరువాత యీ సంవత్సరం ఎలోకేషన్సు గురించి చెప్పాను.

Sri D.K. Samara simha reddy : We have seen many such figures.

Sri N. Indrasena reddy :-- I will give a suggestion. Let him give the samc figures.

Sir K.E. Krishna Murthy :- Sir, I stand forany challenge on these figures. ఇవి దాచిపెట్టుకోవలసిన సమస్య లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— తప్పులు కొట్టుకోవడం కాదు.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఇది పద్ధతి కాదు.

(ఇంటరప్షన్)

కాంగ్రెస్‌వారు ఏదే తప్పుచేశారు, మీరూ అదే చేస్తున్నారు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— ఆ తప్పు చేయలేదని చెప్పడానికే యీ వివరాలు ఇచ్చాను.

శ్రీ పి. నర్సిరెడ్డి :— వారు ఇంత ఖర్చు పెట్టామని ఫిగర్సు ఇచ్చారు. దానితోపాటు రిజల్ట్సు కూడ చెప్పమనండి. What are physical achievements?

4 గంటలకు 8.30

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ప్రోజక్టు పైజు పచ్చినప్పుడు తప్పకుండా చెబుతాను. జూరాల ప్రోజక్టు 1978లో శంకుస్థాపన చేయడం జరిగింది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అది తప్పు 1981లో శంకుస్థాపన చేయడం జరిగింది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, వారు చెప్పినదంతా విన్నాను. మేము రిప్లై చెప్పేప్పుడు వారు వినాలి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— జూరాల ప్రోజెక్టుకు 1981 జనవరిలో శంకుస్థాపన చేయడం జరిగింది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— 1980-81లో శంకుస్థాపన చేయడం జరిగింది. గవర్నమెంటు పైడ్ ఫిగర్సు చెబుతున్నాను. 1980-81లో రు 86 లక్షలు, 1981-82లో రు 140 లక్షలు, 1982-83లో రు 202 లక్షలు అంటే బిగినింగు అంటారు. మళ్ళీ తెలుగు గంగకు పచ్చేప్పటికి బిగినింగులో ఒక సంవత్సరం రు 150 కోట్లు ఎట్లాగ ఖర్చు చేస్తారని అంటారు. Where there is a way, there is a will.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— తెలంగాణా అంటే మీరు చిన్న చూపు చూస్తున్నారు. తెలంగాణా అంటే మీరు అణచి పెడుతున్నారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—వారు నిర్లక్ష్యం చేసినటువంటి జూరాల ప్రోజక్టును.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మంత్రిగారు అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షి, ఇంగిత జ్ఞానం ఉండాలి. ఎందుకంటే కృష్ణా రివర్‌లో మొట్టమొదటగా ఏ ప్రాజెక్టు తలపెట్టకుండా ఎందుకోసం ఇన్ని సంవత్సరాలు పరిపాలించారో కొంచెము ఇంగిత జ్ఞానం ఉండాలి.

(ఇంట్రప్షన్)

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం 5 సంవత్సరాలలో రు. 47 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. మళ్ళీ ఈ సంవత్సరం రు 20 కోట్లు ఎలాట్ చేసుకొనడం జరిగింది. రు. 20 కోట్లు రాకుండా ఇంకో 4 కోట్లు ఎక్కువ ఖర్చు చేయాలని అనుకుంటున్నాము. మేము ప్రతి ప్రాజక్టుకు పైన చొండు ప్రోగ్రాములు ఇచ్చి పెడుతున్నాము. మీలాగ ఏ ప్రాజెక్టు 20,30 సంవత్సరాలు కట్టలేదని మనవి చేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులందరూ లేచి మాట్లాడడం మొదలు పెట్టారు)

అధ్యక్షి, ఈ ప్రోజెక్టుకు ఇంకా 100 కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసి ఉంది.

శ్రీ ఎ. నరేంద్ర :— దానిమీద ఖర్చు చేసింది ఎంత అని అంటే మంత్రిగారు చెప్పడం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షి, ఉదయం నుంచి రాత్రి 9 గంటలవరకు చర్చ జరిగింది. ఎవరు ఎవరినీ ప్రొవోక్ చేయలేదు. హౌసులో టెన్షనేమీ జరుగ లేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—శ్రీ సుధాకరరావుగారు ఏ విధంగా సంభాషించారో మీరు ఒకసారి రికార్డు తిరగవేయండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షి. చెప్పవలసిన విషయాలు మంత్రిగారిని నెమ్మదిగా చెప్పమనండి. కావాలని అంటే ఇంకొక రెండు గంటలు తీసుకోమని చెప్పండి. మేము కూర్చొని వినడానికి సిద్ధంగా ఉన్నాము. కాని చెప్పేటప్పుడు వాస్తవాలు చెప్పమనండి. మేము తప్పుగా అర్థం చేసుకుంటే కొంచెము విపులీకరించి చెప్పమనండి. ఇరిటేట్ అయి హౌసు ఆర్డరులో లేకుండా చేస్తే దానిలో నుంచి రిజల్టు రాదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— నేను అబద్ధం కాని సత్యదూరం కాని చెబితే You are at liberty to move a privilege motion against me.

(Interruption)

Mr. Speaker:— I will settle all the issues, please. One second please. Now, if you have any dispute with regard to the figures that he is giving, I will give you an opprtunity after he finishes. Let him complete it. Otherwise. what will happen is.

శ్రీ డి కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షి, ఇంతసేపూ మంత్రిగారు ఎన్ని ఆవాకులూ, చవాకులూ చెప్పినా మేము వింటూ ఇంటర్‌ఫియర్ కాలేదు. కాని ఏ మాత్రం ఇంగిత జ్ఞానం లేకుండా పచ్చి అబద్ధాలు చెబుతున్నారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—అబద్ధాలు అంటే I stand for any challenge. They can move a privilege motion on me.

(Interruption)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్ష, జూరాల ప్రాజెక్టు యొక్క వివరాలు చెబుతాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— తెలంగాణా అభివృద్ధి కోసం మా ప్రభుత్వంలో జరిగిన కార్యక్రమాలు చెబుతున్నాను. కాంగ్రెస్‌వారికి కడుపుమంటగా ఉండవచ్చు, మీరు ఎందుకు బాధపడుతున్నారు. మా ప్రభుత్వం చేసిందని చెబుతున్నాను.

(ఇంటర్వప్షను)

మిన్టరు స్పీకర్ :— సభ్యులందరూ కూర్చోండి.

శ్రీ సిహెచ్, విద్యాసాగరరావు :— అధ్యక్ష, ప్రభుత్వపరంగా మంత్రిగారు ఆ విధంగా ప్రొవొకేటీవ్‌గా చెప్పడం మంచిది కాదు.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :— అధ్యక్ష, ఉదయం నుంచి సుత్తి కొడుతున్నారు..... .....

(ఇంటర్వప్షను)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— పోయిన సంవత్సరం బడ్జెటులో రు 20కోట్లు ఇచ్చామని మంత్రిగారు చెప్పారే. బడ్జెటులో రు 20 కోట్లు పెట్టారు. ఆకలి చావుల విషయంలో ప్రత్యేక జిల్లా పరిషత్ సమావేశం ఏర్పాటుచేసి-జిల్లాలోగల అభివృద్ధి కార్యక్రమాలను రెవ్యూ చేయడానికి గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు నాగరకర్నూలులో సమావేశం ఏర్పాటు చేసి ఈ రు. కోట్లు ఏపాటికి. ఇది చాలదు, ఇంకో 20 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. ఈ మంత్రిగారు - ఇంకో పెద్దమనిషి ఎటువంటి ఇంగితజ్ఞానంతో చెప్పాడో - మహబూబ్‌నగర్ పట్టణంలో సదస్సుపెట్టి ఈ రు 40 కోట్లతో ఏమి అవుతుంది, నేను ఇంకొక రు 20 కోట్లు ఇస్తున్నానని - మొత్తం రు 60 కోట్లు అని చెబితే ఇచ్చింది ఎంతఃరు 14 కోట్లు ఇచ్చారు. ఆ రు 14 కోట్లు ఎలాగ ఇచ్చారో లెక్క చెప్పమనండి. ఇది వాస్తవమా కాదా చెప్పమనండి. మంత్రిగారు చెప్పేవన్నీ జగ్లరీ ఫిగర్సు.

శ్రీ ఎ. నరేంద్ర :— మా ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే విధంగా తెలుగు దేశం పార్టీ సభ్యులు మాట్లాడుతున్నారు. గౌరవనీయులైన ఆదెన్నగారు మాట్లాడుతూ ఉదయం నుంచి సుత్తి కొట్టారని చెప్పారు. ఇది చెప్పగొప్పే విధంగా ఉంది. మమ్మల్ను హేళన చేసినట్లు ఉంది. మమ్మలను అపహాస్యంపాలు చేసినట్లుగా ఉంది. ఇది విడ్డూరంగా ఉంది. ఇది వాపస్ తీసుకోవాలి, క్షమాపణలు చెప్పాలి. ఆ విధంగా మాట్లాడడం గౌరవం కాదని మనవి చేస్తున్నాను. దానిమీద మీరు రూలింగు ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకు మమ్మల్ని అపహాస్యం చేస్తున్నారు దీనిమీద రూలింగు యివ్వాలి, మమ్మల్ని అప

8.40

హాస్యంపాలు చేసే అధికారం తెలుగు దేశం శాసన సభ్యులకు ఎక్కడ ఉంది? అధ్యక్ష. తమరు దీని మీద రూలింగు యివ్వాలి. సుత్తి కొట్టడం అంటే అర్థము ఏమిటి? తెలంగాణా విషయం సుత్తిగా ఉందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— చర్చలు ఉదయం నుంచి 9 గంటల వేళ మంచి వాతావరణంలో జరిగినవి ...

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్ష, యీ సమస్యను నీరు కార్చకుండా పాలకులు ఓపికతో సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. వారు ఉద్రేకాలు ఎందుకు పడవలసి వస్తున్నదిః మాకు ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేయవలసిన బాధ్యత వారిపైన ఉంది. ఆ విషయాన్ని వారు గమనించాలి. యిష్టము వచ్చినట్లుగా మాట్లాడుతూ మా బాధను వారు అర్థము చేసుకోకుండా వారు ఉద్రేకపడడం కూడదని కోరుతున్నాను.

(Interruption)

Mr. Speaker :— Let us not go into it.

శ్రీ సి. నర్సిరెడ్డి :— వారు మమ్మల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం సరియైన పద్ధతి కాదు. మంత్రిగారు సక్రమంగా మాట్లాడుతూ మాకు ఉన్నటువంటి అనుమానాలు తీర్చవలసిన బాధ్యత ఉంది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— తప్పకుండా...అధ్యక్ష.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఇంగిత జ్ఞానం లేనివారు తెలంగాణా ప్రజలు. అందుకే సమైక్యంగా ఉండము విడిపోదాము అని అన్నాము. సమైక్య ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండలేము అన్నాము. ఆదెన్నగారు సుత్తి కొట్టడం అని అంటున్నారు. అటువంటప్పుడు తెలంగాణా శాసన సభ్యులము మేము ఎందుకు ఉండాల యిక్కడ? యిన్నాళ్ళు గత 35 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వాలు తప్పుడు అంకెలతో పరిపాలన సాగించారు. మీరు వచ్చిన ఈ అయిదు సంవత్సరాల నుంచి తప్పుడు అంకెలతో పరిపాలన సాగిస్తున్నారు. ఇట్లాంటి మోస పూరితమైన ప్రకటనలు చేయవద్దు అని కోరుతున్నాను. సుత్తి కొట్టడం అనే మాట విత్‌డ్రా చేసుకోండి. లేకపోతే మేము శాసన సభ్యులము బయటకు వెళ్ళి పోతాము.

Mr. Speaker :— All right. I have already said about it.

శ్రీ సి. నర్సిరెడ్డి :—మాకు ఉన్న అవకాశాలు గురించి, మా పాతకాలాల గురించి మా గురించి చెప్పుకుంటే అంతేగాని సుత్తి కొట్టడు ఏమిటి? అధ్యక్ష, రిక్వెస్ట్ మూడులో అడగితే సుత్తి కొట్టారు అంటారు ఏమిటి? నేను కూర్చోమా. ఆ మాటను విత్‌డ్రా చేసుకోమనండి. లేకపోతే నేను కూర్చోను.

శ్రీ కె ఆదెన్న:—వారు చెప్పిన విషయాలు ప్రొద్దున నుంచి ఓపికగా విన్నాము మంత్రిగారు చెప్పే విషయాలు వారు ఓపికతో వినకపోతే ఎట్లాగండి అన్నాము. దానివి నేను విత్ డ్రా చేసుకుంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :— ఏ పార్టీ అయితే ప్రభుత్వములో అధికారములో వారికి ఎక్కువగా బాధ్యత ఉంటుంది. వారు ఆవేశాలకు పోకుండా కోపాలకు పోకుండా వాడే చర్చను కొద్దిగా మోడరన్‌గా వాడితే ఎవరి మనస్సులకు బాధ కలగదు. ఆ బాధ్యతను తెచ్చుకుని మంత్రిగారు ఆ విధంగా చెప్పడంలో యిబ్బంది ఉంటుంది. లేకపోతే సమస్య లేదు. వారు ప్రొవోకేటివ్‌గా మాట్లాడడములో ఒకటువంటి వాతావరణం ఏర్పడింది. వారు సరిగా చెబితే ఏమీ లేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—అధ్యక్షా, తెలంగాణా ప్రజలు ప్రేమతో మమ్మల్ని ఎన్నుకున్నారు. వారు ఎన్నుకున్న ప్రాంతానికి అంతో ఇంతో ప్రభుత్వం చేయాలనే ఉద్దేశ్యంతో. చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వము ముందుకు సాగుతున్నది. పైలట్ ప్రోగ్రామ్ పెట్టుకుని ముందుకు పోతున్నాము. మా ప్రభుత్వం ఏర్పడిన ఈ అయిదు సంవత్సరాలలో 47 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. అంతకు ముందు నూరుకోట్ల రూపాయలు కలుపుకుని మొత్తం 50 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. అది 20 కోట్ల రూపాయల ప్రాజెక్టు. దీని మీద 100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టగలిగితే మొదటి దశకు చేరుకుంటుంది. 1988—89 సంవత్సరములో 24 కోట్ల రూపాయలు, 1989—90 సంవత్సరానికి 37 కోట్ల రూపాయలు 1990—91 సంవత్సరానికి 35 కోట్ల రూపాయలు అటు తరువాత 13 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే దాదాపు 109 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టగలిగితే మొట్టమొదటి దశకు చేరుకుంటాం. మొదటి దశ నుంచి వాటరు సేధ్యము గురించి యిస్తానికి వీలు ఉంటుందని చెప్పాను. దీనిని యిక్కడతో లిమిట్ చేస్తున్నారా అని చెప్పినారు అంటే వాటరు ఇంవెస్టు చేస్తే వాటరు డ్రా చేసుకోగలుగుతాము. జూరాల ప్రాజెక్టు. నేను ఆవేశంగా ఎందుకు చెప్పానంటే కృష్ణ మీద మొట్టమొదటగా ఈ ప్రాజెక్టు చేపట్టవలసి ఉంది. గత ప్రభుత్వాలు ఆ ఆలోచన చేయలేదని....

శ్రీ కె వెంకటేశ్వరరావు :— దీనిని టాప్ ప్రయారిటీ యిచ్చి చేయాలి.

మిస్టర్ స్పీకరు :— ఎవరు ఏమీ చేశారు. ఏ ప్రభుత్వాలు ఏమి చేసినది అనేది ఎలక్టోరేట్ ముందుకు పోయినప్పుడు చెప్పుకోవాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— వారే మాట్లాడుతూ బచావత్ ఎవార్డు మేము తీసుకుని వచ్చాము, పారెస్ట్ క్లియరెన్సు మేము తీసుకుని వచ్చాము, ఇంటర్ స్టేట్ డిస్‌ప్యూట్ ఏమీ లేకుండా క్లియరెన్సు మేమే తీసుకుని వచ్చాము, మీరు ఎందుకు చేయలేదు అని అడిగారు. మా గవర్నమెంటు ఏమి ఖర్చు పెట్టినదో చెప్పాను. మా ప్రోగ్రాము చెప్పాను ఎక్కడ తక్కువ అయినదీ.

శ్రీ కె. వెంకటేశ్వరరావు:— మీ ప్రోగ్రాముతో నేను శాటిసిఫై కాలేదు. రెండు సంవత్సరాలలో పూర్తి చేయవచ్చు.

శ్రీ యం. బాగారెడ్డి :— శాసన సభ్యులు 17.6 టి.యం.సి ఉంటే 10 టి.ఎం సి.కి తగ్గించారని చెప్పడం జరిగింది. మంత్రిగారు సమాధానం యివ్వాలి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:— 17.84 & టి.యం.సి. ఎలాట్‌మెంటు ఉంటే 10 టి.యం.సి. 1988 సంవత్సరములో ఎప్రూవ్ చేయడం జరిగింది. 2 ఫిమ్స్ అయితే 17.84 టి.యం సి. అవుతుంది. ఏ మాత్రం రిజర్వాయరు కెపాసిటీ పెంచినా కిర్లాయిక రాష్ట్రములో సబ్‌మెర్జి అవుతుందని మొదట్లో ఏర్పడుతుందని అప్పటి నాయకులు, ప్రభుత్వం చేసి ఉండవచ్చు. దానిని కేసీ అవుట్ చేస్తున్నాం. యిక సింగూరు ప్రాజెక్టు విషయానికి వచ్చినప్పుడు దీనికి 3976 సంవత్సరములో ఫౌండేషను స్థానం చేశారు. స్థానం వేసినప్పటి నుంచి 1982—83 వరకు 16 కోట్ల 51 లక్షల రూపాయలే ఖర్చు పెట్టారు. 1983 నుంచి 1988 సంవత్సరము వరకు 53 కోట్ల 33 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. యిప్పటికి రు. 68 కోట్ల 86 లక్షలు ఖర్చు పెట్టాము. మంకా 60 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఈ ప్రాజెక్టు పూర్తి కావచ్చు. దీనిని వాటను సప్లయి & కోసము ... Within a span of another 4 to 5 years. we can give water in the first phase. ఇప్పుడు 99.60 యం. జి. సిస్టము వుంటే ఎ. డి. బంచ్ 62.04 అవశ్యకత ఉంది. 2003 నాటికి యిచ్చే అవకాశం ఉంది. సెంట్రల్ వాటరు కమీషను పాలసీలో స్ట్రెకింగు వాటరు ప్రయారిటి యివ్వాలని తరువాత ఇరిగేషనుకు ప్రయారిటి యివ్వాలని. తరువాత విద్యుచ్ఛక్తికి ప్రయారిటి యివ్వాలని వారు
8.10 ఆ విధంగా ఫిక్స్ చేయడం జరిగింది. ఈ ఉద్దేశ్యముతోనే ఈ ప్రభుత్వము త్రాగు నీటికి ప్రయారిటీగా తీసుకోవడం జరిగింది. గత సంవత్సరము తాత్కాలిక గేట్స్‌పెట్టి 3 టి.ఎం.సి.ల నీరు చాలా క్లిష్టమైనపరిస్థితులలో జంట నగరాలకు త్రాగేటందుకు ఇవ్వడం జరిగింది, ఈ సంవత్సరము కూడా అదే తాత్కాలిక గేట్స్ ఎరేంజిచేసి, 3 టి.ఎం.సి. నీరు ఇచ్చాము. డిసెంబరు నాటికి గేట్స్ కంప్లీట్ చేసే కార్యక్రమాన్ని పెట్టుకొన్నాము. ఈ విధంగా పెట్టుకొన్న తరువాత చాలా మంది రైతులు, అక్కడి ప్రాంతములోని లెజిస్లేటర్సు అడుగుతున్నారు. దీనిలో 2 టి.ఎం.సి.నీరు ఇరిగేషన్‌కు ఇచ్చారా అని అంటే కాన్సెల్ చేశామని అన్నాను, టూ ప్రయారిటీ త్రాగు నీటికి ఇచ్చాము. గేట్స్ ఒకసారి తయారు అయితే 4 టి.ఎం.సి. నీరు సెక్ట్స్ అన్ని కార్య క్రమాలకు ఈ ప్రాజెక్టులో చేపట్టుతామని అన్నాము.

శ్రీ ఎం. బాగారెడ్డి :— సింగూరు ప్రాజెక్టు నుండి 40 వేల ఎకరాలకు ఇరి గేట్ చేయడానికి జోగిపేట తాలూకాకు సంబంధించి ప్రభుత్వము జి.ఓ. ఇస్యూ చేయడం. శాంక్షన్ చేయడం, ఎస్టిమేట్స్ రెడీ చేయడం, రు. 13 కోట్లకు ఎస్టిమేట్స్ 10-5-1983న కాంగ్రెసు ప్రభుత్వము శాంక్షన్ చేసింది, పెండర్లు కాల్‌ఫార్ చేసే టైంలో, ఈ ప్రభుత్వము ఫయినాన్స్ డిపార్టుమెంటు వారు 13 కోట్లి రూపాయలు ఖర్చు చేయలేమని వని ఆవండని అన్నారు. 1983 నుండి 88 వరకు 13 కోట్లి రూపా

యడు లేకుండా ఈ ప్రభుత్వము ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు మీద ఖర్చు చేయడం లేదా ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వము మంజూరు చేసిన తరువాత, ...(ఇంటరప్షన్)....

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— వాళ్లు 1976లో శంకు స్థాపన చేశారు, 1976 నుండి83 వరకు వారు ఇరిగేషన్ తీసుకోలేదు. కానీ.....

శ్రీ ఎం, భాగారెడ్డి :— వారు మిస్‌లీడ్ చేస్తున్నారు, ... (ఇంటరప్షన్)....

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— కానీ మేము ఏమి చేశాము : ట్విన్‌సిటీస్‌లో త్రాగు నీటి విషయంలో క్లిష్టపరిస్థితి ఏర్పడింది. అందువల్ల త్రాగునీరు టాప్ ప్రయారిటీగా తీసుకొన్నాము, అఫిసియల్‌గా ఆనాటికి ఖర్చు కేవలం 15 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, మేము 5 సంవత్సరాలలో 54 కోట్ల రూపాయలు ఖర్చు చేశాము — ఆర్.డి.ఎస్.

(Interruption)

MR. SPEAKER :— There is nothing hidden here. Let the Minister explain.

శ్రీ ఎం. భాగారెడ్డి :— 15 శాతం ఇరిగేషన్ వున్న తెలంగాణా జిల్లాలలో ఎక్కువ వందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందా, లేదా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:— రాజోలిబండ డయివర్షన్ స్కీము 1958లో కమిషన్ అయింది, దాన్ని ఎవరు చేశారో బాగా తెలుసు కోవలెను. 1958లో కమిషన్ అయితే, ఇపుడు మామీద పురిమి పురిమి దుంగలు పాడుతున్నారు. 1958లో కమిషన్ అయితే ఇన్ని సంవత్సరాలు అండర్ డెవలప్‌డు ఏరియాగా వుండి, ఈ 5 సంవత్సరాలలో ఏర్పడిన పరిస్థితి కాదు. మొట్ట మొదట నుండి ఏర్పడినపరిస్థితి ఇది అయితే ఈ ప్రభుత్వము ఏమి చేయదలచుకొన్నది అనేది ప్రశ్న. I have got privilege to say that for National Water Management project, we have taken a sanction to the tune of Rs. 7 crores. నేషనల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు 7 కోట్ల రూపాయలు దానికోసము శాంక్షన్ తీసుకోవడం జరిగింది, ఈ సంవత్సరము - ఈ వయివాప్యియల్ ఇయర్‌లోనే దాన్ని అమలు పెడతామని మనవి చేస్తున్నాను.... (ఇంటరప్షన్స్) నిజాంసాగర్ పరిస్థితి అందరికి బాగా తెలుసు. 1500 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సిల్టేజిని తీసివేయడం జరిగింది. రైవ్‌ఫెడ్ ప్రోగ్రాము దీనికోసము రు. 5 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ 5 కోట్లు కూడా హైదరాబారులోని చెరువుల్నికి మూడవేసి (ఇంటరప్షన్) ...

శ్రీ ఎ. నరేంద్ర :— సిల్టేజి అంటే మట్టిని తీసివేశారు అంతే కదా?

శ్రీ కె ఇ కృష్ణమూర్తి :— గేట్లను కూడా పెంచాము, కెపాసిటీని పెంచాము (ఇంటరప్షన్) ముందు నన్ను చెప్పనివ్వండి క్లారిఫికేషన్స్ తరువాత ఇస్తాను, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజి - IIపైబడుగా తీసుకొని, మా ప్రభుత్వము

శంకుస్థాపన చేసింది, శంకుస్థాపన చేసినా, రివైజుడు స్టేజి-1 లో కార్యక్రమాలు జరగలేదని వారన్నారు, రివైజుడు స్టేజి-1 ఎందుకు చేశామో సభ్యులందరకు తెలుసు, ఎందుకంటే, స్టేజి-1 కి క్లియరెన్స్ ఏదయితే వచ్చిందో, దానికి మించకుండ 60 కి.మీ. దీనితో కలిపితే, సి.డబ్ల్యు.పి- పర్మిషన్ అక్కరలేదనే ఉద్దేశముతో చేశాము.

శ్రీ జి.వి. సుధాకరరావు—స్టేజి-1 ఎండ్ స్టేజి-2 అని కేవలం ఈ ప్రభుత్వము వారియొక్క ఆర్థిక పనరులను బట్టి, వారి సౌకర్యమును బట్టి చేశారుతప్ప మొత్తము ప్రాజెక్టు ఒకటిగా క్లియరెన్స్ ఎప్పుడో వచ్చింది. కాదని అంటారేమో చెప్పమనండి. మొత్తం ప్రాజెక్టుకు క్లియరెన్స్ రాలేదని చేప్పమనండి,

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— వారు చెప్పింది నాకు అర్థం కావడం లేదు. ఈ ప్రాజెక్టు 1973-74లో స్టార్ట్ అయింది. 1972-73 నుండి 1982-83 వరకు రు. 319 కోట్లు ఖర్చు చేసి, 4-15 లక్షల ఎకరాలు ఇర్రిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేశాము. 83-84 నుండి 87-88 వరకు 1983-84లో రు. 33.50 కోట్లు, 1984-85లో 40కోట్లు 1985-86లో రు. 40 కోట్లు, 1986-87లో రు. 36.77 కోట్లు, 1987-88లో రు. 35 కోట్లు, మొత్తం 189.27 కోట్లు రూపాయలు ఖర్చు చేసి, 2 లక్షల ఎకరాలకు సాగు నీరు ఈ ప్రభుత్వము ఇచ్చింది. అంటే ఈ ప్రాజెక్టు క్రింద ఇప్పటివరకు 6.22 లక్షల ఎకరాలు మాత్రమే ఇర్రిగేట్ అయింది. కావలసిన ఇర్రిగేషన్ పొటెన్షియల్ ప్రకారం... (ఇంటరప్షన్) ..

శ్రీ జి.వి. సుధాకరరావు :— ల్యాండ్ అక్విజిషన్ ఎంతవరకయింది?

(ఇంటరప్షన్)

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— మొత్తం ప్రాజెక్టు కాస్ట్ రు. 807 కోట్లు. దీనికి దాదాపు రు. 520 కోట్లు ఖర్చు చేశాము. అయితే వోర్లడ్ బ్యాంక్ వర్క్స్ 1978-89 నుండి వాళ్ళ వర్క్స్ ప్రోగ్రాం ఇచ్చారు. దాదాపు 300 కోట్ల రూపాయలు 1993-94లో ఖర్చు చేయాలని వారన్నారు, దాని ప్రకారం ఈ ప్రభుత్వము చేయడానికి సంసిద్ధతను తెలియజేసింది. ఈ సంవత్సరమే రు. 65 కోట్లు విలువగల 7 ప్యాకేజేస్ - టెండర్లు కూడా రిసీవ్ చేసుకొనే కార్యక్రమం మొదలయింది. ఇది మూడు సంవత్సరములలోనే ఖర్చు చేసే కార్యక్రమం వుంది. అంతేకాదు, ఇంతకు ముందే చెప్పాను. దాదాపు 170 కోట్ల రూపాయలు ఈ ప్రపంచ బ్యాంక్ హూర్తి ఆసిస్టెన్స్ కొరకు 1985 నుండి కరెస్పాండెన్స్ జరిగింది. దురదృష్టవశాత్తు, వారు అనేక యిబ్బందులు- ప్రపంచ బ్యాంకు నుండి, కేంద్ర ప్రభుత్వము నుండి రావడం జరిగింది. ఇది వాస్తవము, అయినప్పటికి, వాన్ బ్యాంక్ వర్క్స్ ఆపలేదు. అని చేస్తూనే వచ్చాం. యాక్చువల్‌గా వారేమంటారంటే, మీ పి.ఎం.గారు వేసిన ఫౌండేషన్ స్టోన్ (50 కి.మీ.) వారు ఒక ఎకరా కూడా యివ్వలేదని అన్నారు.

8-30 ఈ రెండు సంవత్సరాలలో యాక్చువల్‌గా ఆ ప్రాంతమంతా మెయిన్ కెనాల్ త్రవ్వడం

ఎరిగింది. మిగిలినవాటికంటే ఛార్జి చేయడం ఎరిగింది. స్ట్రక్చర్సు రాని రైసింగు రాని పెస్టిసైడ్సే రాని. అందుకని ఆ కార్యక్రమం చురుకుగా జరుగలేదు. Dr. I ... on the floor of the Assembly that from this year ... would ... amount of work. దాలా స్పీడుగా ఈ పన్ను ఎగ్గొట్టడం మొదలు పెట్టారని మనవిచేస్తున్నాను. ఎక్కడ నెం మొదలు పడ్డు చేసి మొదలే నోటీసు పంపిస్తే మాకు చెందిన్ చేయడం జరుగుతుంది కనుక ఇక ముందు నిర్ణయం ఇవ్వండి ఈ ప్రోపోజల్సు పంపమని మనవి చేస్తున్నాను. నాగార్జున ప్రాజెక్టుకు 101 మిలియన్ ఎకరాలు ఇస్తే — శ్రీ నరసింహారెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు. వీరిని ఎలాగున్నవంటి ప్రయత్నం, పరిపాలకులు లిమిట్ చేసి ఈ భూమిని కొంత అన్యాయం చేయడం జరిగిందని చెప్పారు. శ్రీ నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ వీరి ఏ మిలియన్ ఎకరాలకు ఇచ్చారని—బిచానిత్ మొదటి అగ్రిమెంటులో కూడా ఎంత ఏమిటో చెప్పారు. అన్నీ మా ప్రభుత్వం ఏమీ చేయలేదు. ఉన్నటువంటి అగ్రిమెంట్సును కాన్సిల్ చేసుకొంటూ పోయాము. 16 లక్షల చిల్లర ఎకరాలకు ఇచ్చిన సొమ్ముతో 2 లక్షల ఎకరాలకు ఇవ్వాలని ఉంటే ఇంకా లక్ష చిల్లర ఎకరాలకు ఇవ్వలేదు. కిష్ణా ఎక్కడో ఉన్న కాదని త్రాగలేము. అయితే దాన్ని మొదట 50 వేల ఎకరాల చేసి తక్కువ అనుకూలత చేయాలని సూచన చేసారు. ఆ తరువాత ఈ 50 వేలని 40 వేలకు చెయ్ యడి చేసుకోవచ్చు ఎక్స్ ఇరిగేషన్ ఇవ్వడానికి, ఈ ఎక్స్ ఇరిగేషన్ కోసం 9.867 టియంసిలు ఉందని అగ్రిమెంటులో చెప్పడం జరిగింది. ఆ కార్యక్రమమే ఇప్పుడు జరుగుతున్నది. ఈ ప్రభుత్వం 1.1/2 నాటికి, ఎవైతే ఈ ఎక్స్ ఇరిగేషన్సు వారు సూచించారో ప్రభుత్వ అగ్రిమెంటులో అవన్నీ చేటట్టి ఇరిగేషన్ చేయబడతాయని మనవిచేస్తున్నాను. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ గురించి మనవిచేస్తాను. ఈ కెనాల్‌లో ప్రభుత్వం ఏమీ దాచి పెట్టడానికేదు మీరు చెప్పిన మెంబర్సే అఖిలపక్ష కమిటీని చూశ్చెట్టి వారితో డిస్కస్ చేయడం జరిగింది. దీనికి 450 కోట్ల టన్నెల్ కార్యక్రమానికి పి.డబ్ల్యు.పికి పంపడం జరిగింది. ఆ ప్రాంతం చారిత్రక అనేక విజ్ఞప్తులు చేయడంవల్ల తొందరగా రైతులకు నీరు ఇవ్వాలనే సముద్దేశంతో 358 కోట్ల రూపాయలకు లిఫ్ట్ ఇరిగేషను పథకం . ఈ రెండింటిపై పంపించడం జరిగింది. 1983 నుంచి నేటివరకు కెనాల్సు పైన దాదాపు 28 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అయితే ఈ లిఫ్ట్‌ద్వారా అయితే కేవలం 3 సంవత్సరాలలో నీరు ఇవ్వవచ్చునని సాంకేతిక నిపుణులు సూచించడం జరిగింది. అయితే టన్నెల్ కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం క్యాన్సిల్ చేయలేదని మనవి చేస్తున్నాను. టన్నెల్ కార్యక్రమం కొనసాగుతుంది. అయితే లిఫ్ట్ కార్యక్రమానికి రావలసిన పాసిబిలిటీస్ అన్నీ తప్పకుండా ఆలోచించి మీరు కూడా సభ్యులతోపాటు వచ్చి వైట్ చూస్తామని చెప్పారు. వైట్ అంతా చూసిన తరువాత ఈ కార్యక్రమం ఉద్ధృతం చేయబడుతుంది. దీనికి రు. 100 కోట్లు కేటాయించారు, ఖర్చు పెట్టలేదని

చెప్పడం జరిగింది. రు. 80 కోట్లు మెషినరీకి పెట్టాము. ఫారిన్ ఎక్స్చేంజి ఇవ్వడం ఉండేది. మెషినరీ పర్చేజింగ్‌కోసం ఫారిన్ ఎక్స్చేంజి రాదు. కమర్షియల్ సర్వే కార్యక్రమం మెరుగు లాంటిది ఇంటర్ నేషనల్, చెప్పి ఇవ్వడానికి ఎగ్రిమెంటు కుదుర్చుకుంటే - ఆ సర్వే కార్యక్రమానికి కేవలం రు. 41 లక్షలకు ఫారిన్ ఎక్స్చేంజి పర్మిట్ను రావాలని అంటే గుర్తించడం ఆపి ఇంపార్ట్ రిజక్ట్ చేయడం జరిగింది. ఇలాంటి ఇబ్బందులు వున్నాయి. ఈనాటికి ప్రొడక్షన్ చెప్పినా మాకు కిట్టుబడి ఉంటుంది

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మిగిలిన రు. 15 కోట్లు ఏమి అంటే?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్ష, వారికి బాగా తెలుసు, నాతో చెప్పించాలని అడుగుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎలాగైనాసరే చేబట్టి 1990 చివరినాటికి కొంత భాగానికైనా నీరు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు పదేపదే చెప్పడం జరిగింది. రివర్సబుల్ టర్బయిన్లు పెట్టి అక్కంపల్లి బ్యాలెన్సింగు రిజర్వాయరు కట్టి 3 సంవత్సరాలలో కనీసం కొంత భాగానికి అయినా నీరు ఇచ్చే ప్రయత్నాలు మన ఇంజనీర్లుకు ఉన్నాయని, దానిలో ఏమాత్రం దోషా లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఎన్.ఎ.ఎల్. రెగ్యులేటరు కార్యక్రమం గురించి చెప్పండి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్ష, ఆ రెగ్యులేటర్ కార్యక్రమం మీకు తెలుసు 1981 కి ముందు కట్టి ఉంచే శ్రీశైలం ప్రాజక్టుకు క్రస్ట్ గ్రేట్స్ పెట్టకముందు కట్టి ఉంచే అప్పుడు సులభసాధ్యమైన పని అయ్యేది. ఆరోజు కట్టలేదు. దాదాపు రు. 6 కోట్లు కేటాయించినటువంటి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షనుతో కేవలం 30 లక్షలు మాత్రమే ఈ ప్రభుత్వం చేసింది. అంతకన్నా చేయలేకపోయింది, ప్రతి సంవత్సరం ఒక నెల, 2 మాసాలు మాత్రమే 800 అడుగులు ఎలా శ్రీశైలం ప్రాజక్టులో నీరు పెట్టుకున్నాము, మనకు కావలసిన విద్యుత్ ఉత్పాదనకోసం అంతకన్నా ఎక్కువ నీరు ఎప్పుడూ ఉండాలి. దానివి తగ్గించలేకపోయాము, కార్యక్రమం చేబట్టలేక పోయాము. అదీకాకుండా టైగర్ శాంక్చురీ ఉంది. హార్డ్ కోర్ ఏరియా ఆఫ్ ఫారెస్టు ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— గత 2 సంవత్సరాలలో ఎంత ఖర్చు చేశారు?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— రెగ్యులేటర్‌పైన కేవలం రు. 31 లక్షలు ఖర్చు పెట్టాము. మీటింగులో మీరు ఉన్నారు, శ్రీ రాజేశ్వరరావుగారు. సమరసింహారెడ్డి గారు. చాలామంది సభ్యులు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ చాలా వెనుకబడిన ప్రాంతం, వెనుకబడిన జిల్లా, ఈ జిల్లాలో ఒక్క ప్రాజక్టు కూడా లేదు. క్యాచ్‌మెంట్

పీరియానుంచి కృష్ణా రివర్ పోతున్నది, దీనిమీద శ్రద్ధ చూపలేదని చెప్పారు. మీకు తెలుసు. ఈరోజు, I will take pride in the achievement of investigation of all these projects. కనీసం 20 సంవత్సరాలు అయినా ఇన్వెస్టిగేషను చేయలేదు గత ప్రభుత్వం. ఒకసారి ఆలోచించండి, వెనుకబడిన ప్రాంతం, వెనుకబడిన జిల్లా అని అందరూ చెబుతున్నారు. అయితే ఒక్క ఇన్వెస్టిగేషను కార్యక్రమం కూడా చేయలేదనిలంటే నేను ఇరిగేషను మినిస్టరుగా వచ్చిన తరువాత దీనిలో సగం నేను ఇన్వెస్టిగేషను చేయించాను. మిగిలినవి కూడా ఇన్వెస్టిగేషను చేయించే కార్యక్రమం ఉంది. ఇవన్నీ మా ప్రభుత్వం వచ్చిన తరువాతే జరిగాయి. The concept of these projects was made only in our Government. We thought of all these projects and we are concerned with all-round development of the State. ఇవన్నీ మీరు బాగా శ్రద్ధగా గమనించాలని కోరుతున్నాను. దాదాపు 115 టిఎమ్‌సిలకు ఈ ప్రాజక్టులన్నీ తీసుకుంటే ఈ జిల్లా సస్యశ్యామలం అవుతుందని అన్నారు. దీనిలో ఎక్కువ భాగం లిఫ్ట్ ఇరిగేషన్సు ఉన్నప్పుడు కొంచెము టెక్నికల్‌గా ఇన్వెస్టిగేషన్సు ఉన్నప్పుడు కొంచెము టెక్నికల్‌గా ఇన్వెస్టిగేషను చేయించవలసి ఉంటుంది. అయితే యీ ప్రభుత్వం ఒక చుక్క నీటిని
శ్రీ వి.10 కూడా వృధా చేయకుండా ప్రాజెక్టులను చేపట్టాలనే ఉద్దేశంలో ఉంది. ఇపుడు యీ విషయంలో ఏర్పాటుచేసిన కమిటీలో మీరు కూడా మెంబర్సుగా ఉన్నారు. అన్ని విషయాలు ఆ కమిటీలో చర్చించుకోవచ్చును. ఇక్కడ సభ్యులు ఏ స్కీము ముందు తీసుకోవాలంటే ఆ స్కీము తీసుకుంటాము. మూడు ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఏ కార్యక్రమాలను చేపట్టడానికైనా ప్రభుత్వం వెనుకకుపోదు. మూడు ప్రాంతాల వారికి మేము చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం. ఈ ప్రభుత్వానికి యింకో ఉద్దేశ్యం ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం ఓంకార్ :— ఈ సమస్య చాలా పెద్దది. ఈ విధంగా ప్రశ్నలు వేసి మంత్రిగారిద్దరనుంచి వివరణలు తీసుకోవడం సాధ్యంకాదు. తమరు నిడదవోలు రాయలసీమ విషయంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. అదే విధంగా యీ తెలంగాణా విషయంలో కూడా కమిటీ వేస్తే అధికారులతో, ఇంజనీర్లతో కలిసి దానికి సంబంధించిన శాసనసభ్యులు చర్చించుకోవచ్చును. కాబట్టి యీ విషయంలో ఒక కమిటీ వేయడానికి ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

Sri G.V. Sudhakar rao :— Mr. Speaker, Sir, The Minister for Irrigation questioned why did we lay the foundation for th-'right canal', and not for the 'left canal'. The explanation is simple : Once the submergence of area starts taking place we must take up regulater too and complete it. Otherwise it would not be possible to take up regulater work once the reservoir becomes full. That is why, as early as '75, when a decision was taken to draw hy

del power also from this project we laid the foundation. If not Mr. Krishna Murthy, atleast his father (Mr. Madanna) who was a popular and poor man had to be obliged along with other persons of his kin.

Now, coming to the question why we not take up the regulator at 'left canal'—I may say there is no difficulty it could be taken up even at this stage. Even in '81, it could have been taken up and completed but this was not done.

Now, I seek come clarifications from the Minister. He is talking of world Bank loans. He is talking as if they negotiated as an independent sovereign agency, aad not through Government of India. I want to know from Mr. Krishana Murthy if he is aware of the procedure of World Bank Loan and how it is negotiated.

Then he talk of 30% cut from loan. He must know the negotiations will be between a sovereign country and the World Bank, and the State will not be in picture. The negotiations are between Government of India and the World Bank.

Mr SPEAKER : Why do you feel it necessary to explain all these things ?

SRI G.V. SUDHAKAR RAO : Because, certaian allegations have been made, which are mialeading.

Mr. SPEAKER : It is not a debate. You may help the House ?

SRI G.V. SUDAKAR RAO : But, Why mialead the House?

Therefore, I may state that the World Bank Loan can be obtained only through Government of India. The Hon'ble Minister says. "Government of India is putting obstacles". But he is forgetting one fact : that unless Central Goverment sponsors the scheme the State cannot approach the World Bank directly. At State level you cannot do these things.

Then about 3'·% deduction, he must know that the Government of Indiahave to pay back in dollars, the loan obatained from world Bank, and that too with interest. which ever State in India gets loan the procedure is the same. It is not as if beeause Telugu Desham is in power here, there is this discrimination. It is a procedure which was followed when even Congress Government was here in this State.

He has talked about Sriramsagar. I would like to know if fully payment has been made for the land acquired : if not, how much is yet to be paid ?

As early as 1972, Kakatiya canal was taken up and was to be extended between LMD and Warangal, Now, howmuch distributory work has been completed and what potential has been created for irrigation ? The Minister may clarify.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ప్రపంచ బ్యాంకు పెరమ్ప్ అండ్ కండిషన్స్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో ఎండేవి యిప్పుడు ఉండాలని రూల్సులో ఎక్కడా లేదు. వాటిని మెయిన్ అండ్ కండిషన్స్ చేంజి అయినాయి. వాటి మూడు క్లాజులు మాత్రమే మార్చారు. ఒకటి కాంట్రాక్టర్లకు గవర్నమెంటు 15 రోజులలో వారి బిల్లులకు చెయ్యాలి చేయని పక్షంలో కాంట్రాక్టరు అతని ఎర్నెస్టుమని క్లెయిమ్ చేయవచ్చును. చేయకపోయినా క్లెయిమ్ చేసుకోవచ్చును. దీనికి మేము ఎన్నిసార్లు గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు ఒప్పుకోలేదు. దీనిమీద రెండుమూడు సార్లు కరెస్పాండెన్సు గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారితో జరిగింది. వారు అన్నది ఎమంటే ఆ కండిషన్ ఒప్పుకుంటే మిగతా ప్రాజెక్టుల విషయంలో కూడా ఇదే కండిషన్ మల్టీ బ్యాంకు వారితో ఒప్పుకోవాల్సి వస్తుంది అని చెప్పడమైనది. ఇక రెండవది ఎడ్వాన్సు మొబిలైజేషన్ విషయంలో నాగార్జున ప్రాజెక్టుకు సంబంధించి లేదు. అంతే ఇపుడు మా ఎడ్వాన్సు మొబిలైజేషన్ కాంట్రాక్టర్లకు యిచ్చేది ఫ్రీ ఆఫ్ ఇంటరెస్టుమీద యిస్తున్నారు. ఇంటరెస్టు ఫ్రీ యిస్తానికి మేము ఒప్పుకోలేదు. దీనిమీద ప్రొలాంగ్డ్ కరస్పాండెన్సు జరిగిన తరువాత రిజర్వు బ్యాంకు ఇంటరెస్టు 14 నాకు . బ్యాంకు ఇవ్వడం జరిగింది. తరువాత పైపిన్ ఎక్సలేషన్ క్లాజుపెట్టి 65 నాకు పైపిన్ ఎక్సలేషన్ క్రింద కాంట్రాక్టర్లకు యివ్వాలన్నారు. దానిని 75 నాకు పరిధిలకు మరి అంతే ఎందో దానిని ప్రొలాంగు చేయడానికి వారితో కరెస్పాండెన్సు చేసాము. మరి ప్రపంచ బ్యాంకు రూల్సు చేంజి కాకుండా ఉండవు. ఈ నిబంధనలు వెరిఫై చేసుకోవచ్చును. ఇక శ్రీరాం సాగర్ మెయిన్ కెనాల్ మాత్రం 284 నుంచి 284 మైలు వరకు మెయిన్ కెనాల్ నుంచి డిస్ట్రిబ్యూటరీస్ కార్యక్రమం అంతా కూడా వరల్డ్ బ్యాంకు ముందు పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం నుంచి కార్యక్రమం అంతా చేపడతామని మనవి చేస్తున్నాను.

రాత్రి 8.20

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్ష, ఇప్పుడు మంత్రిగారిని నేను కనీసం నాగార్జునసాగర్ మీద ఉన్నటువంటి లిఫ్టుల సంగతి ఏమిటని అడిగాను. వారు ఏదో రు. 2 కోట్లు ఇచ్చామని చెప్పారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— నేను ఏమి చెప్పాను అంటే నాగార్జునసాగర్ క్రింద ఏ. తే గవర్నమెంట్ సాంక్షన్ చేసి ఉందో అన్నీ మొదలుపెట్టడం, 1990 వరకి పూర్తి చేస్తామని కమిట్‌మెంట్ ఇచ్చాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— కమిట్‌మెంట్ ఇచ్చారు. నేను మరొకటి అడిగాను. సహకార సంఘం ఆధ్వర్యాన 18 లిప్టులను స్వాధీనం చేసుకొని వాటికి కరెంటుకి డబ్బులు చెల్లించలేదు. వాటి రిసొసేషన్ లేదు.

SRI K. E. KRISHNAMURTHY :— I will call for a meeting with the Bankers. అది సెటిల్ చేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నాకు చిత్రం - అంజయ్యగారి గవర్నమెంటు ఎన్నప్పుడు తరువాత భవనం వెంకట్రామ్‌గారి గవర్నమెంటు వున్నప్పుడు వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆ నాటి నుంచి ఇదే పద్ధతి. అసలు వాటికి 36 వేల ఎకరాలే కాని 18 వేల ఎకరాలలో కూడా పారడం లేదు. మీరు 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు. అని చెప్పారు. ఈ ఎబ్బంది ఉంది. కనీసం చెంటనే చేయగలిగిన పని అది. దీనిని ఫార్ములేట్ చేయడానికి ఇంకా ఆలస్యం జరుగుతోంది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఆసెంబ్లీ అయిపోగానే మీటింగ్ పెట్టి సెటిల్ చేస్తాను

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— తెలంగాణా వెనుకబడినతనాన్ని చర్చించే సందర్భములో సీటి పారుదల చాలా ముఖ్యమైనది కాబట్టి నేను సర్వసాధారణమైన విషయాలు మాట్లాడుతూ ప్రత్యేకించి కరీంనగర్ జిల్లాకు సంబంధించి తోటి శాసన సభ్యులకు సంబంధించిన ఏరియాలోని మెట్ట ప్రాంతాలకు 500 చెరువులు రెండున్నర టి. ఎమ్. సి. శ్రీరామసాగర్ నీళ్లతో నింపడానికి ఎత్తిపోతకాలకు సంబంధించిన పథకాలు ఎస్టిమేట్స్ అయ్యాయి. సర్వే జరిగింది. అది 1981-82లో జరిగింది. ఆ కాగితాలు అలాగే ఉన్నాయి. మళ్ళా ఈ ప్రభుత్వం వచ్చాక సర్వే చేశారు. అవి చేయడములో అవసరమైన అలాంటి స్కీములు ద్వారానే వెనుకబడిన ప్రాంతాలలో సంతృప్తి కలుగుతుందని చెప్పి కనీసం మంచినీటికి కరువు లేకుండా ఒక పంటకు నీరు వచ్చే గారంటీ ఉంటుందని మనవి చేస్తున్నాను. దానిని గురించి మంత్రిగారు పరిష్కారం చేయకపోవడం చాలా విచారకరం. ఇలాంటి విషయాలను ఆలోచించకపోవడం కేవలం కమిట్ చేయబడిన ప్రాజక్టుల గురించి మాట్లాడడంవల్ల రాష్ట్రంలోని ప్రాంతాలు వెనుకబడి ఉంటాయి, వెనుకబడిపోతాయి. ఇప్పటికైనా మా కంతళోష వినీ మీరు కనికరించి వెనుకబడిన ప్రాంతమైన కరీంనగర్ జిల్లాలోని మెట్ట ప్రాంతాలైన నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన 500 చెరువులను నింపుకోడానికి రెండున్నర టి.ఎమ్.సి నీళ్లు ఎత్తిపోతల ద్వారా చేయడానికి కమిట్‌మెంట్ ఇస్తారా? దానికొరకు ప్రయత్నం చేస్తే ప్రజలు సహకరిస్తారు, శ్రమదానం చేస్తారు అని చెప్పిన తరువాత వదిలిపెట్టడం లేదు. మీరు ఏమయినా ఆలోచించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఈ పరిక్యులర్ స్కీమ్స్ గురించి ప్రస్తావన చేయలేదు కదా నేను చెప్పాను. గౌరవనీయ సభ్యులు రాజేశ్వరరావుగారు చెప్పినట్టు వంటిది కూడా ఈ కమిటీకి రిఫర్ చేసి వెంటనే మూడు నెలల్లో దీనిని తీసుకొనేది లేనిది వారికి తెలుపుతామని తెలియజేస్తున్నాను. పీరైనంతవరకు ప్రభుత్వం కన్సిడర్ చేస్తుం దని, పరిశీలిస్తామని చెప్పుతున్నాను. కొత్త స్కీములు అన్నీ కమిటీలో పెట్టాలి. కమిటీ డిసైడ్ చేస్తే తెసుకోవడానికి వీలుగా ఉండదు.

శ్రీ పి.వి.చ్. రాజేశ్వరరావు :— ఇంజనీర్సే చెప్పారు. గవర్నమెంట్‌వారు నిర్ణయం చేస్తే అవుతుంది. పొలిటికల్ కమిట్‌మెంట్ ఇవ్వమని చెపుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— దానిని మెయిన్ కెనాల్ నుంచి వెళితే ఇబ్బంది వస్తుందనే సంకోచం మాత్రం ఉంది.

శ్రీ పి.వి.చ్. రాజేశ్వరరావు :— పెద్ద కోజాలో ఒక చుక్క నీరు కూడా క్రింది ప్రాంతానికి నష్టం కలుగకుండా చేయగలరు. చేయవచ్చని బుజువు చేస్తామని చెప్పాము. ఎందుకు దీనికి నిర్ణయం చేయరు. దయచేసి ప్రభుత్వం తరపున ప్రక టించండి. తూము క్రింది ప్రాంతానికి నష్టం కలగదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవనీయ సభ్యులు నాదగ్గరకు వచ్చినప్పుడు వారికి నేను చెప్పాను.

The policy of the Government is not to moddle with the main stream unless the water is taken to tail-end. అది పూర్తి అయిన తరువాత ఆలోచించారి తప్ప మధ్య కనక పెడితే మెయిన్ స్ట్రీమ్ కెనాల్ ఏండ్‌కి వాటర్ వెళ్ళకుండా ఇబ్బంది వస్తుంది. తప్పకుండా పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి.వి.చ్. రాజేశ్వరరావు :— మీరు పరిశీలిస్తా మన్నారు, సంతోషం. కాలువలు తీయడం అంటే ఇప్పుడు కాదు 10 ఏళ్ళ దాకా కాదు. పైగా లెక్కల ప్రకా రం కెనాల్ ఎండ్ వరకు ఉన్నప్పటికి ఒక్క ఎకరానికి కూడా నీటిచుక్క తక్కువ కాకుండా పెద్ద పెద్ద కోజాలలో కాలువ సాగుతున్నప్పుడు - తూము బాగా ఉంది, కరువు ప్రాంతము కాబట్టి మంచినీరు త్రాగడానికి క్రింది వష్టంలేకుండా చేయవచ్చును కాకపోతే ఇండిర్క్ట్ ఎక్రిటీ రబ్బీలో ఎవపర్టేషన్ ఎక్కువ అవుతుంది అన్నారు. అయి తే టీ మంచినీళ్ళ కొరకు అంటే ఖచ్చితంగా ఏదో చేయాలి అన్నారు కాబట్టి క్రింది కాలువ కిస్తే ట్రబుల్‌తో పాటు పొలాలకు కూడా ఇవ్వాలి మళ్ళీ ఉన్నది.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంగానే తమ ద్వారా వారికి తెలియ చేశాము. మెయిన్ స్ట్రీమ్ టచ్ చేయకుండా - ఇప్పుడు బాధపడుతున్నాము ప్రకాశం, గుంటూరు జిల్లాల కెనాల్ ఎండ్ ప్రాంతాలకు నాగార్జునసాగర్ నీరు ఇంత వరకు వెళ్ళలేదు. This is our experience కాబట్టి పరిశీలిస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— వరద రోజులలో కాలువలు ఎక్కువగా ప్రవహించే అవకాశం ఉంది. పెయిల్ ఎండ్ సమస్య కాదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— నాలుగు సంవత్సరాల కరువు మనం చూశాము. వరద రోజులు వరద రోజులు అని ఇవస్నీ ఖర్చు పెట్టుకుంటే ఎట్లాగ? తమరూ ఆలోచించండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ప్రాజక్టుకి సంబంధము లేదు. ఈ సమయం కాకపోతే మరో సమయంలో అల్లరిచేసేవారం కాదు. ఇబ్బంది పెట్టేవారంకాదు. మొన్న మొన్ననే 10 వేల మంది సత్యాగ్రహం చేశారు. దానిని కూడా ఆపాము. ముఖ్యమంత్రిగారు సమాధానం చెపుతారు అన్నాము. న్యాయమైన కోర్కెకు కమిట్ మెంట్ ఇచ్చినట్లయితే క్రింది ప్రాంతానికి నష్టం లేకుండా ఉన్న పరిస్థితులలో మేము తప్పకుండా చేస్తామంటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవ సభ్యులు ఏమి చెప్పినా మేము చేయము అనడం, సాధ్యంకాదని చెప్పడం లేదు. ఒక కమిటీ వేశాము. మీరూ ఉంటారు కదా? మీ పార్టీ తరపున ఇంకో ముగ్గురు కూడా ఉంటారు. అందరు న్యాయ పరిష్కారమైన విధానాలు ఆలోచన చేసుకొని వాడుకుందాము అనుకుంటాము కదా? జస్ట్ త్రి మంత్స్. కొంచెము మీరూ సమీక్షించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఉదయం నుంచి చర్చ విన్న తరువాత తప్పు చేశారని కౌంటర్ ఆర్గ్యుమెంట్స్ ఉన్నాయి. ఈవేళ చర్చకు మూలం ఏమిటంటే తెలుగుదేశం ప్రభుత్వం కానివ్వండి, కాంగ్రెస్ ప్రభుత్వం కానివ్వండి వారు చేయాలని అనుకొని చేసినా, అనుకోకపోయినా కూడా ఆంధ్ర ప్రదేశ్ అయినప్పటి నుంచి తెలంగాణాలో ఉన్న కొన్ని ప్రాజక్టులకు, మిగతా వాటికి అన్యాయం జరిగిందనే అంశం ఈ ప్రక్క నుంచి చెప్పడం జరిగింది. నేను మీ ద్వారా మంత్రిగారిని కోరేది వారు ఇంత వరకు అన్యాయం జరిగిందని ఒప్పుకున్నట్లుగా నాకు అనిపించలేదు. కడపం శ్రీరామ సాగర్ విషయంలో దానికి అన్యాయం జరిగిందని మంత్రిగారు ఒకవేళ ఒప్పుకుంటే నేను సంతోషపడతాను. ఎందుకంటే మంత్రిగారు చెబుతూ రు. 60 కోట్లు ఈ వరల్డ్ బ్యాంక్ దానికి పెండర్స్ పిలిచాము అన్నారు. మరి నేను రు. 45 కోట్లు అనుకుంటున్నాను. రు. 60 కోట్లని చూసి చెప్పారో లేదో నాకు తెలియదు. 1983 నుంచి 1988 వరకు శ్రీరాంసాగర్ ప్రాజక్టుకు ఎలాకేట్ చేసినది ప్రతి సంవత్సరం రు. 30 కోట్లు, రు. 35 కోట్లు ప్రతి సంవత్సరం ఇలా ఎలాకేట్ చేస్తూ వచ్చారు. 1982-83లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆడిట్ రిపోర్టులో స్పష్టంగా చెప్పారు. మీరు మెయిన్ కెనాల్ త్రవ్వి అట్టేపెట్టారు, ఫీల్డ్ చానల్స్ త్రవ్వలేదు కాబట్టి ఆశించిన ఫలితాలు రాలేదు అన్నారు. ఆడిట్ రిపోర్టులో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ రిపోర్టు ఈ ప్రభుత్వం పరిశీలించివట్లయితే శ్రీరాంసాగర్ ప్రాజక్టుకు

కొంత ఎమౌంట్ ఎలోకేట్ చేసి కెనాల్స్ త్రవ్వి కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావలసిన ధర్మం ఈ ప్రభుత్వానికి ఉంది. అయితే 1983 నుంచి 1988 వరకు ఐదు సంవత్సరాలు రు. 30 కోట్లు, రు. 35 కోట్లు చేస్తే కాంపెన్సేషన్‌కు, మెంటెనెన్సు, కాంపెనికు పోతోంది. అసలు కెనాల్ మీద వ్యయం చేయడంలేదు. ఈ సంవత్సరం మాత్రం వరల్డ్ బ్యాంక్ రు. 60 కోట్లు స్లూయింగ్ కమిషన్ రైనలైజ్ చేసి ధ్రువని బ్యాంకుకి లోన్ ఇచ్చింది. ఈ ప్రభుత్వం రు. 45 కోట్లు ఎలోకేట్ చేసింది. 1983 నుంచి ఇంతవరకు శ్రీరాంసాగర్‌కు అన్యాయం జరిగింది. ఎందుకంటే శ్రీరాంసాగర్ పక్కనే రాసుంచిన ప్రాజక్టు. ప్రభుత్వం దానికి ఖర్చు పెట్టకుండా మధ్యలో కొత్త ప్రాజక్టులు చేపట్టింది. ఈ ప్రాంతానికి రావలసిన ప్రాంతానికి ఇవ్వకపోవడం, కాబట్టి శ్రీరాంసాగర్ ప్రాజక్టుకి అన్యాయం జరిగిందని ఒప్పుకోని మీరు ఈ సంవత్సరం మాత్రం రు. 60 కోట్లు ఖర్చుకి ప్రపోజ్ కాలేదు. దానికి కారణం ముందే మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ 9.30

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అప్పటికి, దీనికి స్లూయింగు కమీషను, వరల్డ్ బ్యాంకు 60 కోట్లు ఎస్టైమేట్ చేసిన మాట మాత్రం వాస్తవం. అప్పటికీ దద్దెట్టు ఎలోకేషను జరగలేదు నట్లు తమకు తెలుసు. అయితే ఇప్పటికీ ప్రభుత్వ ఆలోచనలో ఉంది. స్లూయింగు కమీషనయ్యిన్ టార్గెట్ మీట్ కావాలంటే - ఎంతకు ముందు పనులు చేశాము - ఇప్పుడు ఎకరాలు పని చేసిన వెంటనే నోటీసు పంపిస్తే నిమిషాల్లో అసైన్‌మెంట్ జరుగుతుంది కాబట్టి వారు చేసిన సూచనను తప్పనిసరిగా అమలు జరపడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— శ్రీరాంసాగరు ప్రాజక్టుకు అన్యాయం జరిగిందని ఒప్పుకుంటున్నారా లేదా? ఆ ప్రాంతానికి అన్యాయం జరిగిందని ఒప్పుకుంటున్నారా లేదా?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— రు. 60 కోట్లు ఎలోకేట్ చేయడానికి ఒప్పుకున్నారా?

Mr. Speaker :— Rs. 60 crores, he is going to spend ..... అని చెప్పారు గదా.

శ్రీ యం. బాగారెడ్డి :— టెక్నికల్ రిపోర్టు ప్రకారము సింగూరు ప్రాజక్టుకో 30 టి.యం.సి. కెపాసిటి ఉంది. అంత సీదుంటుందని టెక్నికల్ రిపోర్టు. దానికో 4 టి.యం.సి. హైదరాబాద్ వీకి. నిజాంసాగరు ఆయకట్టు ఆగ్‌మెంటేషను కొరకు 6 టి.యం.సి. వుంది. పునర్నూర్ ఆయకట్టుకు ఎంత అని వుంది. సింగూరు ప్రాజక్టు కట్టిన తదుపరి 26 గ్రామాలు పూర్తిగా, మిగతా 40 గ్రామాలతో కలుపుకొని మొత్తం జిల్లాలో 66 గ్రామాలు సబ్‌మెర్జ్ అ :పోయినవి. అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం 81వ సంవత్సరములో 40 వేల ఎకరాల యిరిగేషను కొరకు యిస్తామని

చెప్పింది. ఇప్పుడు మంత్రిగారు చెలవిచ్చినట్లుగా చూస్తే యీ ప్రాజక్టును కేవలం హైదరాబాదు సిటీ వాటరు సప్లయి కొరకే కడుతున్నాము, ఆ తరువాత తిరిగి హంద్రీకి అంటే దానికి యిస్తాము లేకపోతే లేదు అంటున్నారు. సాంక్షను అయి పర్మిషన్లు అయిన తరువాత టెండర్లు కాల్‌ఫర్ చేసే సమయములో కొన్నాం పంపడం జరిగింది: హైదరాబాదు సిటీ వాటరు సప్లయి కొరకే కడితే తెలంగాణ ఖర్చులో ఎన్ని వస్తుంది. ఆ మొత్తం ఆంధ్ర ప్రదేశ్ లిస్టులో దాచారు. టెండరు, మే, 1988లో రు. 10 కోట్లు లేక, పైనాన్సియల్ ఇబ్బందుల్లో వున్నాము కట్టలేము అని కొన్నాం యిస్తే, 5 ఏండ్ల నుండి యింకా ఆ యిబ్బందులు తొలగలేదా? ఇప్పటికైనా దానిని స్వీకరిస్తారా

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— వాటరు సప్లయి మెయిన్ సిమిస్ - 4 టి. యం. సి., స్టుపిలైజేషన్ ఆఫ్ నిజాంసాగర్ ఆయకట్ - 3.35, ఫనుఫర్ - 4.06, ఇరిగేషను ఆయకట్ - 2.42, ఎవాపరేషన్ లాసెస్ - 11.59. ఇట్లా 30 టి. యం. సి. కెపాసిటితో సింగూరు ప్రాజక్టును మొదలు పెట్టడం జరిగింది. అయితే వారి కంక్లెన్షన్ ఏమంటే, దీనిలో 2 టి. యం. సి. ఇరిగేషను కొరకు వుంచినదా, మా ప్రభుత్వం తలచెట్టింది, మీ ప్రభుత్వం యిచ్చిన తరువాత మానిటోరు అని. ఇంతకుముందే చెప్పాను. 4 టి. యం. సి. వాటరు పైనక్ స్టేజికో, మేము వ్రాసేవే కెపాసిటీ యీ సింగూరుకు కలిగించిన కోజున ఎగతా అన్ని విషయాలు తప్పకుండా కన్సిడరు చేస్తాము

శ్రీయం.బాగారెడ్డి:— ఈమధ్యన చీఫ్ సెక్రటరీగారు అక్కడికి వెళ్ళి చీఫ్ సెక్రటరీ అంటే He is not an irresponsible officer; he is a highly responsible officer అక్కడ ట్రైబ్ కాన్ఫరెన్సుపెట్టి యిక యిరిగేషనుకు యిచ్చే సూచన లేదు, ప్రపోజలు లేదు, ప్రొవిజను లేదు అని క్లియరుగా చెప్పడం జరిగింది. పంచాయతీరాజ్ మంత్రిగారేమో అటువంటి ప్రపోజలు వుంది, అన్నగారు తలుచుకుంటే 40 వేలు ఏమిటీ, యింకా ఎన్ని 40 వేలకు అయినా యిస్తారని చెప్పడం జరిగింది. మంత్రిగారి సమాధానం యింకొక విధంగా వుంది. చీఫ్ సెక్రటరీగారు ఒక విధంగా, డిస్ట్రిక్టుకు సంబంధించిన మంత్రిగారు ఒక రకంగా, ఇరిగేషను మంత్రిగారు మరొక రకంగా చెబితే యీ ముగ్గురిలో ఎవరు కరక్టు? చీఫ్ సెక్రటరీగారు తేదంటారు, పంచాయతీరాజ్ మినిస్టరుగారు యిప్పుడే యిస్తామంటారు, ఇరిగేషను మంత్రిగారు తరువాత చూస్తాం అంటున్నారు.

Mr. Speaker :— What all the Hon. Minister has said, it has to be taken cognisance.

Sri M. Baga Reddy :— You mean that the Chief Secretary, who said is highly irresponsible ?

Mr. SPEAKER : I have not said like that and I cannot say

(Interruption)

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి (రామాయంపేట) :— వారు 4 టి. యం.సి. వాటరు పిట కొరకు, ఇరిగేషన కొరకు 2 టి. యం. సి. ఎలొకేషను వుందని చెప్పారు. పిగూరు ప్రాజక్టుకు యిన్ని కోట్ల ఖర్చుపెట్టి చేయంచే ప్రేమతో చేసింది కాదు. హైదరాబాదు నీటి పరిస్థితి బట్టి 4 టి. యం. సి. పరకే స్టబిలైజ్ చేయాలనే వుద్దేశ ముతో చేశారని భావిస్తున్నాము. ఇవాళ రు. 13 కోట్లకు సంబంధించిన జి.ఓ.ను ఆపు జేశారు. కనిపోతే ఆ రోజు గడ్డపార పేపి త్రవ్వి నీరు యిస్తామనుకున్నారా? ఎన్ని సంవత్సరాలు పడుతుంది యీ కాలవలు త్రవ్వడానికి? ఆ జిల్లా ప్రజల విశ్వాసం ఉండ కుండా కాలవల త్రవ్వే కార్యక్రమాన్ని విలుపరల చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఒక్కొక్కి కాలవ త్రివ్వాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుంది? దానిని ఆపు జేయడంవల్ల ఆజిల్లా ప్రజలలో భయాందోళన వీర్పడింది, అంతేకాదు ఘనాపూర్ ఆనకట్ట క్రింద 25 వేల ఎకరాల ఎస్యూర్డ్ ఆయకట్టు ఎండిపోతే కూడ చుక్క నీరు పిగూరు ప్రాజక్టు నుంచీ యివ్వలేని పరిస్థితి ఏర్పడింది. మంత్రిగారికి ముఖ్యమంత్రిగారికి ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ఒక చుక్క నీరు యివ్వలేదు. 25 వేల ఎకరాల పంట సర్వ నాశనం అయిపోయింది. ఈ జిల్లాకు మేము యివ్వము అని స్పష్టంగా నిర్ణయించు కున్నారా లేకపోతే చిత్తశుద్ధి వుంటే జి.ఓ.ను ఉపసంహరించుకొని వెంటనే కాలవల త్రవ్వకం ప్రారంభిస్తారా లేదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఘనాపూర్ ఆనకట్ట క్రింది రైతులు నావద్దకు వచ్చినప్పుడు నీరు యివ్వడం జరిగింది, వారు మరిచిపోయినారేమో....

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి :— ఇప్పుడేదు, ఇప్పుడువి అడిగిన సమయానికే వర్షం పడింది.

శ్రీ పి.నర్సిరెడ్డి :— డ్రాట్‌పోన్ ఏరియాగా, హార్డ్‌కోర్ ఏరియాగా కూడ మహబూబ్ నగర్ జిల్లా గుర్తించబడింది. ఈజిల్లాకు ఇరిగేషనులో చాలా అన్యాయం జరిగినట్లుగా గౌరవ నీటి ఇరిగేషనుశాఖ మంత్రిగారికి, ప్రభుత్వానికి అందరికీ బాగా తెలుసు. అప్పర్ కృష్ణా, లోయర్ పెన్నా ఏదైతే ఎర్రమట్టిలో నిర్మాణం అయినదో, వాటి కెనాల్స్ పెచ్చు మా ట్టిలో వేసి [illegible] అంతా చూస్తున్నాం. నీళ్లు, అక్కడి [illegible] మీరు [illegible] చేసి లక్షల ఎకరాల స్థిరీకరణలో ఆస్తులు ప్రజాస్వామ్యంలో వెలకట్టలేని జీవనాధారం. మా ప్రాంతానికి ముఖ్య మంత్రిగారు శంకుస్థాపన చేయడంతో వారు ఆ ప్రాంతాన్ని చూచి నిస్పాక్షపాతమైనటువంటి భూములను చూచి కృష్ణాజలాలతో ఏమో ప్రాజక్టును చేపడుతామని, యీ ప్రాంతానికి మోక్షం కలిగిస్తామని ప్రకటన చేయడం జరిగింది. ఈ భీమాపాజక్టు చేపట్టారు

అంటే బహుశ: చాలా యిబ్బందులతో కూడుకున్న విషయం, నాకు తెలుసు. సెంట్రల్ గవర్నమెంటుకు పోవాలి. కాని దానిలో అంతర్భాగమైనటువంటి ఒక భాగం సంఘం బండ రిజర్వాయరు అని, దానికి బ్యాలెన్సింగ్ రిజర్వాయరుగా నిర్మాణం చేయాలని సర్వేలో రూపొందించబడింది. భీమా నీళ్ళను లిఫ్ట్ ద్వారా తెచ్చి అక్కడి నుండి గ్రావిటీ ఫ్లోతో పంపించాలంటే చాలా పెద్ద ప్రోగ్రాం. అదంతా ఏమీ లేకుండా పెద్ద వాగుపైన నిర్మాణం జరుగుతుంది - ఒక ఆనకట్ట కడితే మాత్రము దాదాపు 24 వేల ఎకరాలకు నీటి వసతి కల్పించే అవకాశం వుంది, కనీసం అంతర్భాగమైన ఆ సంగెం బండ ప్రాజక్టును వెంటనే చేపట్టే అవకాశం వుంది. దరిద్రం అనుభవిస్తున్న ఆ ప్రాంతానికి ప్రభుత్వం సహాయం చేయాలనుకుంటే యీ చిన్నపాటి కార్యక్రమమైనా - ముఖ్యమంత్రిగారు అక్కడికి వచ్చినప్పుడు వాగ్దానం చేశారు కాబట్టి - చేపట్టి ఆ ప్రాంతానికి మేలు చేయడానికి మంత్రిగారు పూనుకోవాలని మీద్వారా మా ప్రజల తరపున సవినయముగా ప్రార్థిస్తున్నాను.

D 9.40

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఇంతకు ముందు రాజేశ్వరరావుగారు అడిగిన దానికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెపుతూ కమిటీ వేసుకున్నాము కొత్త కొత్త స్కీమ్స్ అన్నీ కన్సిడర్ చేయడానికి ఆలోచన అక్కడ జరుగుతుంది తాము కూడా ఉంటున్నారు, మూడు నెలల టైమ్ ఇవ్వండని చెప్పారు. దీనిని కూడా ఇందులో రిఫర్ చేసి తప్పకుండా కన్సిడర్ చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ముఖ్యమంత్రిగారు మాట చెప్పారు. చాలా చిన్నది ఇది. పెద్ద పెద్ద ప్రాజక్టులు మేము అడుగుతున్నామా ! ఆ ప్రాంతములో కాలువలు వచ్చి ఆగడం ప్రజలు చూసి భరించలేక ఇది అన్యాయం జరిగింది కాలువలు ఈ ప్రాంతానికి ఆపేశారు బోర్డర్‌పైనే అని ఆందోళన చెందుతున్నారు. చాలా బాధపడుతున్న ప్రాంతము. ఆ ప్రాంతములో చాలా తక్కువ వర్షాలు.

[ఇంటరప్షన్]

మిస్టర్ స్పీకర్ :— కాబట్టి మూడు మాసాలు ఆగండి. The seriousness has been taken into consideration. Within three months it will be desided. అంటున్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ముఖ్యమంత్రిగారు కన్సిడర్ చేస్తామంటే మాకు తృప్తి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :— కన్సిడర్ చేస్తామని చెప్పమంటున్నారు.

శ్రీ ఎ. నరేంద్ర :— భీమా ప్రాజక్టు రావడానికి కొంత లేట్ అవుతుంది. కొన్ని కోట్ల రూపాయలు కావాలి. సర్వే చేయడానికి 5 సంవత్సరాలు పట్టింది. వర్షా

చెప్తిగారు అడిగినది చాలా వాస్తవం. దానివల్ల 25, 30 వేల ఎకరాలు కనీసం సాగుబడి వస్తుంది. మనపర్తి తాలూకా శంకరసాగరం ఉంది. శంకరసముద్రం రిజర్వాయర్ పేర్చాము చేస్తే 55 వేల ఎకరాల భూమి ప్రాజక్టు క్రిందనే వస్తుంది. అదీ ఇదీ ఉండడం వల్ల లక్ష ఎకరాలు చాపు సాగుబడి చేయడానికి వస్తుంది. అంత డబ్బు పెట్టడానికి కష్టం అవుతుంది. ఈ రెండింటిని సింక్రనైజ్ చేసి మీరు వెంటనే చేపడితే చాలా హెల్ప్ చేసినవారు అవుతారు, పెద్ద మేలు చేసినవారు అవుతారు.

శ్రీ ఎన్. టి. రామారావు :— చాలా వెనుకబడిన ప్రదేశమని పేద ప్రజలు ఉన్నారని గొల్లపల్లి సుబ్బారావు నా దగ్గరకు వచ్చి చెప్పారు. ముందే చెప్పడం జరిగింది. వాడి విషయంలో గొల్లపల్లి నీటి పారుదల శాఖ మంత్రిగారికి కూడా చెప్పాను. దాని విషయం తప్పకుండా కన్సిడర్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ముఖ్యమంత్రిగారు కన్సిడర్ చేస్తామని చెప్పినందుకు నా తరపున, ఆ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

[ఇంటరప్షన్]

శ్రీ ఎ. నరేంద్ర :— వారు చెప్పినది వీడియోలో ఉందో దానిని సంగంబండ, శంకరసముద్రం సింక్రనైజ్ చేస్తే చాలా లక్ష ఎకరాలకు నీరు అధించి సాగవుతుంది. ఫుల్ ప్రాజక్టు బేస్ అవుతుంది, డబ్బు కూడా రావాలి. ఈ రెండు చిన్న చిన్నవి.

మిస్టర్ స్పీకర్ :— లక్ష ఎకరాలని చిన్న చిన్నవా ? మీరు చెప్పడం మేము వినడం.

శ్రీ ఎ. నరేంద్ర :— దానివల్ల లక్ష ఎకరాలకు నీరు వస్తుంది. చిన్న రిజర్వాయర్. శంకరసముద్రం రిజర్వాయరు సంగంబండ సింక్రనైజ్ చేస్తే కనీసం లక్ష ఎకరాలు సాగుబడిలోకి వస్తుంది. అది చిన్నపని. రిజర్వాయర్ ఎత్తు కొద్దిగా పెంచాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— వారు చెప్పింది కూడా నిజమే. దాని ఇన్వెస్టిగేషన్ ఒకసారి చెకప్ చేసి, ఎగ్జామిన్ చేసి, ఇంటర్‌లింక్ అయితే తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ ఎమ్. ఓంకార్ :— ఈ శ్రీరాంసాగర్ విషయమై నేను లేవనెత్తాను రెండు ముఖ్యమైన సమస్యలను. వారి నుంచి సమాధానం లేదు. మొదటిది, అసలు ఆ ప్రాజక్టు తక్షణంగా మూతపడిపోతున్న పరిస్థితులలో అల్టర్‌నేటివ్ స్కీమ్స్ ఇన్‌వెస్టిగేట్ చేసి చేసుకోవలసిన అవసరం ఉంది. అది దృష్టిలో ఉన్నదా ? రెండవది, సెకండ్ ఫేజ్‌కి సంబంధించి వరల్డ్ బ్యాంకు నుంచి డబ్బు వచ్చింది ఇం పనులు ఆగవు, నష్టం జరగదు అన్నారు. అది ఎంత కాలములో పూర్తిస్తారు ? చేజారాల ప్రాజక్టు ఇంకు

మించు దీనికి ప్రోగ్రాము ఉంది. మీరు స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్ళినప్పుడు చూశారు. వరల్డ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం మెయిన్ కెనాల్ నుంచి దాని డిస్ట్రిబ్యూటరీస్ వీళ్ళు ఇదివరకు ఉన్న చెరువులకు, కుంటలకు ఇవ్వకూడదనే నిషేధం ఉంది. దానిని తొలగించడం మన చేతిలో ఉన్నదని. దాదేర్ప్రదాన్లాగా కీసిగర్ జిల్లాలో కొన్ని చెరువుల నీళ్ళతో నింపుకోవానికి వీలయితే అనుమతి అయినా అదే సమస్య మా ప్రాంతములో కూడా వస్తున్నది. ఎడిటు నిచ్చి నీళ్ళు దాగా ఉన్న కుయంకోనే మిగతా ప్రాంతాలలో అవసరం అనుకున్నప్పుడు కుంటలు, చెరువులు నీళ్ళతో నింపుకొనే విధంగా మొత్తం డిజైన్ మార్చాలని ఉంటుంది. అందులో పాకాల లేక్ సమస్య ఇంపార్టెంట్ సమస్య. పాకాల లేక్ మోర్షించ డిస్ట్రిబ్యూటరీకి సంబంధించిన దగ్గర నుంచి తీసుకుపోతే ఆసందులోనే పాకాల చెరువు ఆయకట్టు ఉన్నటువంటి 7 వేల ఎకరాలే కాకుండా మరొక 30 వేల ఎకరాలు సాగయ్యేది ఉంది. దాని గురించి మంత్రి గారు జవాబు చెప్పలేదు. కాబట్టి దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ప్రోగ్రామ్ ఆఫ్ యూనిట్ ఏరియా 1993-94 వరకు జరగాలని ఉంది. వారు అడుగుతున్న మొదటి పాయింట్, థర్డ్ పాయింట్ టెక్నికల్‌గా మనము ఈ కమిటీలో చర్చించవచ్చు. అది పోలసి మేటర్ కూడా. వారు తప్పనిసరిగా ఉంటారు. సిల్టేజ్ గురించి మొదటి పాయింట్ చెప్పారు. ఆల్టర్‌నేటివ్ స్కీమ్స్ తీసుకోవాలని చెప్పారు. మరి ఇంజనీర్స్ ఒపీనియన్ ప్రకారం డిస్కషన్ చేసి వారు ఎలా చెబితే అలా చేయడానికి సిద్ధం. మూడవ పాయింట్ కూడా అదే.

శ్రీ వి. రాజయ్య (ఘనాపూర్) :— 1984వ సంవత్సరములో పడిన భారీ వర్షాలవల్ల నష్టపోయినటువంటి ప్రాంతాలను సందర్శించడానికి అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారు మా జిల్లాను సందర్శించి జనగామలో అక్కడ ఉన్నటువంటి ప్రజల విజ్ఞప్తి మేరకు, ప్రజలందరు కోరినట్లు అప్‌లాండ్ ఏరియాస్‌ను సస్యశ్యామలం చేయాలని లిఫ్టు ఇరిగేషన్ పథకాన్ని ఇవ్వాలని ప్రజల కోరిన దానికి ఆరోజు శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రామిస్ చేయడం జరిగింది. ఆ రోజు మీటింగ్‌కు గౌరవనీయ ముఖ్యమంత్రిగారు కూడా హాజరయ్యారు. ఇక్కడి నుంచి మరి దానికి సంబంధించిన ఎస్టిమేట్ పంపించినట్లయితే తప్పకుండా అటువంటి పథకాన్ని మంజూరు చేసి పంపుతామని వారు వాగ్దానం చేయడం జరిగింది. మరి నాలుగు సంవత్సరాల కాలం అయిన తరువాత దీనిమీద రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రజలు అక్కడ ఆందోళన చెందడం జరుగుతోంది. మరి ఈ సందర్భముగా గౌరవనీయ మంత్రివర్యులు దీనికి సమాధానం చెప్పాలని నేను తమరి ద్వారా కోరుతున్నాను.

A 9.50

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఈ స్కీము గురించి ఆనాడు శ్రీమతి ఇందిరా గాంధీగారు పర్యటనకు వచ్చినప్పుడు చెప్పడం జరిగింది. అందుమీదట దానిని ఇన్వెస్టి

గేట్ చేయించి తర్వాత పంపించడం జరిగింది. దాదాపు రు. 650 కోట్ల ప్రాజక్టు ఎస్టిమేట్ చేసి పంపించడం జరిగింది. అయితే యది కాస్టీలీ ప్రాజక్టు గాబట్టి ఫీజిబిలిటీ కొంత తక్కువ వుంది అని డీపేర్డ్ యిన్వెస్టిగేషను చేయవద్దని గవర్నమెంటు ఆఫ్ యిండియా నుండి లెటర్ పంపించారు. ఆ లెటరు తరువాత మేము దానిని ఆల్టర్నేటివ్‌గా చిన్న చిన్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు కట్టి ఎక్కడైతే లిఫ్టింగ్ వుందో అక్కడ కొంత తగ్గించి గ్రావిటీ పెట్టి కేవలం 400 కోట్ల రూపాయలతో దానిని తిరిగి పంపించాలని డిపార్టుమెంటుకు యినస్ట్రక్షన్సు యివ్వడం జరిగింది. వారు తయారు చేస్తున్నారు.

శ్రీ యం. రాజయ్య (ఆందోల్) :— అధ్యక్షా, సింగూరు ప్రాజక్టు గురించి చాలా వరకు చర్చ జరిగింది. కాని సమాధానం మాత్రము వగైరా వగైరా అన్నట్లుగా మిగిలిపోయింది. సింగూరు ప్రాజక్టులో 30 టి. యం. సి. వాటరు వుంటుంది. గత ప్రభుత్వము 1980లో 40 వేల ఎకరాలకు నీరు యిస్తామన్న జి. ఓ. వచ్చిన విషయము యింతవరకు చర్చకు వచ్చింది. కాని యిక్కడ దానిగురించి నిర్దుష్టంగా చెప్పబడలేదు. ఈ నీరు కొరకు ఎడమ, కుడి ప్రక్కలలో రు. 14 లక్షలు ఖర్చుపెట్టి తూములు కట్టడం జరిగింది. కాని యిప్పుడు అక్కడ ప్రచారము ఏమి జరుగుతుందంటే - గత ప్రభుత్వం నీరు యిస్తామంటే యీ ప్రభుత్వం నీరు యివ్వనంటుంది అనే చెడ్డ ప్రచారం జరుగుతోంది - మా బాధను తీర్చాలంటే, ఆ అపోహను తొలగించాలంటే గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఏదైనా ఒక నిర్ణయం తీసుకోవాలి. ఇంతకుముందు ఒకసారి అక్కడి నుండి 200 మంది ప్రజలు వచ్చి ముఖ్యమంత్రిగారికి విన్నవించుకోవడం జరిగింది. దయచేసి ముఖ్యమంత్రిగారు ఆ అపోహను తొలగించడానికి యిప్పటికైనా ఒక నిర్ణయము తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను. దానికి రు. 13 కోట్లు ఖర్చు అవుతుంది. ఆ రు. 13 కోట్ల గురించి ఒక నిర్ణయం తీసుకుంటే నా నియోజక వర్గమైన జోగిపేటకు వాకు మేలు జరుగుతుంది. ప్రజలందరు ఆశతో వున్నారు. ప్రజలందరు వారికి కృతజ్ఞులుగా వుంటారని ముఖ్యమంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను.

Sri P. Ramachandra Reddy (Sangareddy) :— Sir, it is around 10.00 p.m.; we are on fasting.

Mr. Speaker :— It is good for health. Always fasting is better than feasting. Now, let us hear Mr. Ramachandra Reddy.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (ఆదిలాబాద్) :— అధ్యక్షా, అంగట్లో అన్ని వున్నవి కాని అల్లుని నోట్లో శని వుందన్నట్లుగా మా ఆదిలాబాదు జిల్లాలో వర్షపాతం ఎక్కువ. ప్రాబ్లెమ్ చాలా తక్కువ. ఈ సందర్భంగా మంత్రిగారిని అడుగుతున్నాను. ఆదిలాబాదు జిల్లాలో లోయర్ పెన్‌గంగ ప్రాజక్టు కట్టడానికి ఏదైనా ప్రతిపాదన వుందా; దానిని జాయింటు ప్రాజక్టుగా గుర్తించి ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర ప్రభుత్వములు

అగ్రిమెంటు చేసుకున్నాయా : అది 6 అక్టోబరు, 1975 నాడు జరిగినమాట వాస్తవమా : ఆదిలాబాదు జిల్లాలో కేవలం 14 పర్సంటు యిరిగేషను సౌకర్యం వుందన్న దృష్టితో యిప్పటికైనా ఆ ప్రాజక్టును మంజూరు చేస్తారా : రెండవది, గౌరవనీయ ముఖ్యమంత్రి గారు ఆదిలాబాదు పార్లమెంటు ఎన్నికల సందర్భములో జన్నారం నుండి చెన్నూరు వరకు సభలో పాల్గొంటూ ఒక హామీ యిచ్చారు. పోయిన పార్లమెంట్ ఎన్నికలలో ఏమంటే - సరస్వతీ కెనాల్‌ను చెన్నూరు వరకు ఎక్స్‌టెండు చేసి చెన్నూరు ప్రాంతములో వున్న బడుగువర్గాల వారికి, ముఖ్యంగా అసిఫాబాదు, చెన్నూరు - ఆ రెండు చెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి వారు వాగ్దానం చేశారు. కాబట్టి ఇప్పటి కైనా గౌరవనీయ మంత్రిగారు హామీ యివ్వాలి లేకపోతే ఆదిలాబాదు జిల్లా ప్రజలు దానిని ఎన్నికల వాగ్దానము అని నమ్మే అవకాశం వుంది. ఆదిలాబాదు జిల్లాలో సాతనాల, వట్టివాగు మీడియం యిరిగేషను ప్రాజక్టులు వున్నవి. వాటి క్రింది సామాజికంగా బ్యాక్‌బర్న్ బాగుపడే అవకాశం వుంది. ఈ రెండు ప్రాజక్టులకు ప్రతి సంవత్సరము 50 లక్షలు నుండి కోటి రూపాయల వరకు మాత్రమే కేటాయించడం జరుగుతోంది. అందులో ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్ పోగా, ప్రాజక్టు అభివృద్ధి జరగడంలేదు, కాని యీ రెండు ప్రాజక్టుల నుండి కెనాల్స్ ద్వారా నీరు యిచ్చి యిరిగేట్ చేస్తామని మూడు సంవత్సరాల నుండి చెప్పడం జరుగుతోంది. మైనరు యిరిగేషను మంత్రి గారితో సహా మిగతా మంత్రులు కూడ చెప్పడం జరిగింది. కాని యిప్పటి వరకు వాటరు లెటవుట్ చేయడం జరుగలేదు. ఎప్పటి వరకు పూర్తిచేసి రైతాంగానికి మేలు చేస్తారు అవి అడుగుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— లోయర్ వెన్‌గంగ ప్రాజక్టు, మహారాష్ట్రతో జాయింటు ప్రాజక్టు. దాని ఎస్టిమేటెడ్ కాస్ట్ రు. 15 కోట్లు .....

శ్రీ డి. కె. నరసింహారెడ్డి :— అధ్యక్ష, నాది ఒక సబ్మిషన్. 304 క్రింద నోటీసు యిచ్చామంటే, we wanted to discuss about the injustice done to Telangana. Most important thing is Regional Council. అందరము చెప్పాము. చెప్పినప్పుడు ఆ యిస్యూ యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు ఒకరు చెప్పిన తరువాత మేము ఏదైనా అడుగుతాము. అన్నింటికంటే ముఖ్యమైనది రీజినల్ కౌన్సిల్ సంగతి అడిగాము. దానిమీద వారు చెప్పే జవాబునుబట్టి డిపెండ్ అయి వుంటుంది. మిగతా విషయాలు అన్నీ మాట్లాడుకోవచ్చు. వారు చెబితే అయిపోతుంది, ఇది యిప్పుడు ఒక్కొక్క డిమాండు మాదిరిగా అయిపోయింది. ఇరిగేషను డిపార్టుమెంటు, ఎడ్యుకేషను డిపార్టుమెంటు అవి దీక్షమ అవుతున్నది. ఒక్కొక్కరు ఒక్కొక్క డిమాండు గురించి చెబుతున్నారు. రీజినల్ కౌన్సిల్ ముఖ్యం, దానిగురించి ముఖ్యమంత్రిగారు చెబితే పరిపోతుంది.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ముఖ్యమంత్రిగారు చెబితే సరిపోతుంది. 15, 20 నిమిషాల్లో అయిపోతుంది. ఇప్పటికి పెద్దమనుషులుగా ఆఫీసర్సుతో, మిగతావారితో చర్చించి చెబితే - తెలంగాణా సమస్య గురించి బాగుంటుందని ఓంకార్‌గారు సలహా ఇచ్చారు. ఆఫీసర్సుతో అట్లా ఒక మీటింగు పెట్టి దీన్ని అన్ని చర్చించుకోవచ్చు. రీజనల్ కౌన్సిల్ గురించి ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేస్తే యీ సమస్య పరిష్కారం అవుతుంది.

Sri V. K. Samarasimha Reddy : Our interest is that the interests of Telangana should be safeguarded మేము ముఖ్యమంత్రిగారిని కోరేది, మిగతా మంత్రులను అడిగేది.

I do not want that these things should be reduced to mere ముఖ్యమంత్రిగారిని వినయపూర్వకంగా అడిగేది ఒక్కటే. ఈ ప్రాంతం మొత్తం హక్కులు పరిరక్షణ కొరకు యీ ప్రాంతానికి న్యాయం జరుగాలంటే, భవిష్యత్తులో ఎక్స్‌ప్లాయిటేషను జరుగకుండా వుండాలంటే, యీ ప్రాంతానికి రీజనల్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలసిన అవసరం ఎంతైనా వుంది. Entire Budget, Planning and Execution must be under the control of the Regional Council దానిని nobody can touch it..... అనే ధోరణిలో వుంచాలసిన అవసరం వుంది. మిగతా మోడర్నిజన్ కొరకు స్టేటు గవర్నమెంటు వుంటుంది. మిగతా యాస్పెక్ట్స్‌ను చూచుకోవచ్చు. రీజనల్ కౌన్సిల్ యిచ్చే విషయములో ముఖ్యమంత్రిగారి అభిప్రాయం చెబితే మేము అడుగుతాము, దానితో ఎండ్ అయిపోతుంది యీ సబ్జెక్ట్.

Mr. Speaker :— This is a proposal made by you.

Sri. D. K. Samarasimha Reddy :— Even by other parties also Sir.

Mr. Speaker :— Let the Government consider it whether it is viable or feasible or not.

(Interruption)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఉదయం మేము చాలా విషయాలలో జరిగిన అన్యాయాల గురించి చెప్పాము. దాటి అన్నింటికి సొల్యూషన్ ఏమంటే - బడ్జెటు ఎలోకేషన్సు రెవ్యూ చేయడానికి గాని వాటిని సూపర్‌వైజ్ చేయడానికిగాని యింతకు ముందు ఒక కమిటీ వుండేది. అటువంటిది మధ్యలో లేదు. ఇప్పుడు మళ్ళీ చేస్తే అలాంటివి యిక ముందు జరుగకుండా వుండడానికి వీలుంటుందని సలహా యిచ్చాము. అది గనుక ప్రభుత్వం యాక్సెప్ట్ చేస్తే యీ డిస్కషను అవసరం లేకుండా దీనికి సొల్యూషను వస్తుంది. వారి ఒపీనియన్ చెబితే దానిమీద క్లారిఫికేషను అడుగుతాము.

ఇరిగేషను ఎమాండు మీద వారు చెప్పారు. మేము అడిగాము, వారు మళ్ళీ చెప్పాలు, మేము మళ్ళీ అడిగాము, అదే వస్తున్నది, మళ్ళీ ఎక్స్యూకేషను మీద ఇలాగే వస్తుంది

10.00 శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— దయా మీయా అనేది అవతల నుంచి రావాలి మా ఎమాండ్ రీజినల్ కమిటీ ఏర్పాటు చేయాలనేది. ఆ పేరు రాకపోతే మరో మంచి పేరు పెట్టండి, మాకు అభ్యంతరం లేదు కాని మా కోర్కె అది. ప్లస్ పాంట్ ఏ కమిటీ.

శ్రీ యం. ఓంకార్ :— తమ తమ రాజకీయ అవగాహనను బట్టి సమస్యలకు తమ కోర్కెలను చెప్పుకొనే హక్కు వుంది. తెలంగాణా వారికి జరిగిన అన్యాయాలకు పరిష్కారం రీజినల్ కమిటీ పెట్టాలనే ఎమాండు మాది కాదు. మా మూడు కమ్యూనిస్టు పార్టీలు ఆ మాట చెప్పలేదు. అటువంటి కమిటీ వద్దని అంటున్నాము. వానిని స్మృతికెక్కిస్తున్నాము కూడా. ఒక దారిలో వద్దాము. మనకో సంస్కృతి వుండుకోవాలి కాని ఎడతెగని ధ్యానం రాకూడదు. అన్యాయాలు జరిగితే తొలగించుకోవటానికి ఇతర మార్గాలు ఆలోచించాలి

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— కోస్తా ఆంధ్రకుగాని, తెలంగాణాకుగాని, రాయలసీమకుగాని ఎవరికి అన్యాయం జరిగినా నిష్పక్షపాతంగా నిలబడటం సహజమే. జిల్లా స్థాయిలో ప్రణాళికా సంఘాలు ఏర్పాటు చేయాలని, వాటికి అవసరమైన రాజ్యాంగ బద్ధమైన అధికారాలు ఇవ్వాలని ఆలోచించడం తప్పు కాదు, దీనిని ప్రభుత్వం ఆలోచించి ఎవిధంగా సవ్యంగా, సక్రమంగా అమలు జరగాలో ఆలోచిస్తే ప్రతి జిల్లాకు న్యాయం కలిగే అవకాశం వుంటుంది. అప్పుడు ప్రాంతీయ తత్వాలకు, ప్రాంతీయ సంఘాలకు ఆస్కారం వుండదు, ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంకు రీజినల్ కమిటీలు వుండాలని మా అభిప్రాయం కాదు. అసమానతలను తొలగించటానికి ఏమి చేయాలనేది ప్రభుత్వం ఆలోచించాలి తప్ప రీజినల్ కమిటీకి మేము వ్యతిరేకం అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్ష, గౌరవ సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెల్పారు. ప్రాంతీయ తత్వంతో మాట్లాడుతున్నట్లుగా నాకు అనుమానం వుంది. కాని ప్రజలకు విశ్వాసం, సమైక్యత కల్పించవలసిన అవసరం వుంది. ఒకరిపై ఒకరు అనుమానాలు పెంచుకోవడం మంచిది కాదు. సమస్యలు వుంటే సమరస్యంతో పరిష్కరించుకుందాము. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగకుండా చిత్తశుద్ధితో మనం కృషి చేస్తేనే మనపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. ఎలాగూ ఒక కమిటీ వేశాము. అందులో మన సమస్యలు చర్చించుకోవచ్చు....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇప్పుడు వేసిన కమిటీ వాటర్ వంచకంతు సంబంధించినదే. అది విద్యకు, వైద్యానికి, ఇతర సమస్యలు చర్చించటానికి కాదు. ఇరిగేషన్‌కు సంబంధించినంత వరకూ ఆ కమిటీని మేము వెల్‌కమ్ చేస్తున్నాము. మిగిలిన ఇతర సమస్యల పరిష్కారానికి రీజినల్ కమిటీ అవసరమని మేము కోరాము.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఈనాడు మనం ఒక ఉన్నత స్థితిలో గౌరవ స్థానంలో వున్నాము. ప్రజలు మనపై విశ్వాసం చూంచారు. వారి సమస్యలు పరిష్కరించటానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటున్నది. పారలెల్‌గా ఇంకో కమిటి చెక్, కౌంటర్ చెక్ ఇదంతా అనవసరం. ప్రభుత్వం బాధ్యత తీసుకుని చేస్తుంది. మీరు ఉదయం నుండి చెబుతున్నవాటిని ఇంత ఓపిగ్గా చిత్తశుద్ధితో వింటున్నాము, ఏదో మంచి చేద్దామనే ఉద్దేశ్యంతోనే కదా వింటున్నాము. ఈ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుంది, వేరే కమిటి అనవసరమని మనవి చేస్తున్నాను.

శ్రీ నాయని వరపింహారెడ్డి :— తెలంగాణా వారికి ఇకముందు అన్యాయం జరగదని ఎస్యూరెన్స్ ఇస్తున్నారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఏ ప్రాంతం వారికి కూడా అన్యాయం జరగదని ఎస్యూరెన్స్ ఇస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— హైదరాబాదు సిటీకి సంబంధించి డెవలప్‌మెంట్ కౌన్సిల్ లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— ప్రతి జిల్లాలో ప్లానింగ్ బోర్డ్స్ వున్నాయి సిటీకి లేకపోతే ఏర్పాటు చేసుకుందాము. మిగిలిన అన్ని జిల్లాల్లో వుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇదివరలో వుండేది. అశోకగజపతిరాజుగారు చైర్‌మన్‌గా వున్నారు, ఇప్పుడు లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— మళ్ళీ ఏర్పాటు చేసుకుందాము.

శ్రీ పి, జనార్థనరెడ్డి :— స్పీకరుగారు హైదరాబాదు సిటీకి చెందినవారు కనుక వారిని చైర్‌మన్‌గా పేస్తే బాగుంటుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— హైదరాబాదు నగరానికి కృష్ణ నుండి నీరు ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినందుకు వారికి మా పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుకున్నాము. కాని అందుకు డబ్బు కేటాయించారా?....

శ్రీ ఎన్. టి. రామారావు :— దీని విషయంలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయించి వెంటనే మొదలు పెట్టటానికి ప్రయత్నిస్తాము.

శ్రీ పి. హెచ్. విద్యాసాగరరావు :— రీజినల్ కమిటి కంటే ఇదివరలో వున్న దానిని రెస్టోర్ చేయడం కాదు. తెలంగాణాలో, ఆంధ్రలో, రాయలసీమలో ఈ మూడు ప్రాంతాలలో ఎన్ని వెనుకబడిన ప్రాంతాలను నోటిఫై చేసి వాటిని డెవలప్ చేయటానికి కమిటి వేయాలి. అదీ మా కోర్కె.

మిస్టర్ స్పీకర్ :.... డిస్ట్రిక్ట్ బోర్డ్స్ పెట్టినప్పుడు దానికి వేరే ప్రత్యేకంగా ఏమి ఫండ్ ఎంటుంచండి?

10.10 శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు :— రాయలసీమ ప్రాంతముంది. ఆక్కడ ఒక ప్రాంతములో ఒక జిల్లానో రెండు జిల్లాల్లోనో చాలా వెనుకబడి వున్నాయి. అప్పుడు అక్కడున్నటువంటి కార్యక్రమాలను సమీక్షించడానికి ఒక ధోర్డును ప్రతి వెనుకబడిన ప్రాంతములో పెట్టాలని ఒకటి సిక్స్‌పాయింట్ ఫార్ములా మీద చాలా అనుమానాలు వున్నాయి. అనుకున్నప్పుడల్లా జి. ఓస్. ఇస్యూ చేయడం, ఇంప్లిమెంటేషన్‌లో సరిగ్గా ఇంప్లిమెంట్ కాకపోవడం, జరుగుతున్నది. అన్ని ప్రాంతాలకు అది వుపయోగపడుతుంది. దానివల్ల కన్‌ఫ్యూజన్ క్రియేట్ అయింది. అందువల్ల ఈ సిక్స్ పాయింట్ ఫార్ములాపై, ఒకసారి కమిటీని వేసి రెవ్యూ చేయించండి. అన్ని ప్రాంతాల వారికి అప్పుడు న్యాయం జరుగుతుంది. ఇది చాలా ముఖ్యమైంది. మరల మరల ఇది చర్చకు రాకుండా, ఇందులో పొరపాట్లున్నాయేమో సమీక్షించడానికి ఉన్నత స్థాయి కమిటీని వేస్తే అనుమానాలు పోతాయి.

శ్రీ ఎన్. టి. రామారావు :— సిక్స్ పాయింట్ ఫార్ములా వల్ల ఏదీ కమొలేట్ జరగకూడదని, సుందరేశన్ కమిటీని ఇదివరకు వేశాము. వారు పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఇంకా అవసరముంటే, యింకొక సింగిల్ మ్యాన్ కమిటీని వేర్పాటు చేస్తాము. అది మనకందరకూ అవసరం. దాన్ని గౌరవించడం మన ధర్మం. కాబట్టి దాని విషయంలో అశ్రద్ధ చేయడం జరుగదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఇపుడు నేను ఒక్కొక్క దీమాండు 10 నిముషాల్లో కంప్లీట్ చేయాలి. లేకపోతే షెడ్యూల్ అంతా పోతుంది, అక్కడ స్టార్ యిక్స్ అంతా కూర్చున్నారు. మనము ఏమి చేయలేక పోతున్నాము, కాబట్టి ఈ రోజు 18 రోజులు స్టాట్యూటరీ పిరియడ్‌ను కంప్లీట్ కావాలంటే, ఈ రోజు ఐదు నిముషాలయినా చర్చించుకోవలసి వుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఇర్రిగేషన్‌కు ఒకదానికే సమాధానమిచ్చారు. ఎక్స్‌కేషన్ వైద్యము, మిగతా వాటికి ఏమి చెప్పలేదు

శ్రీ సి. జనార్ధనరెడ్డి :— రీజినర్ కౌన్సిల్‌ను వేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్ష, తమరి అనుమతితో నేను వైండప్ చేస్తున్నాను. గౌరవ ఆధ్యక్షులకు, గౌరవ సభ్యులకు, తమయొక్క అభిప్రాయాలను వ్యక్తము చేసినందుకు పేరు పేరున వారందరికి ప్రభుత్వము తరపున కృతజ్ఞతా పూర్వకంగా, సవినయంగా మనవి చేస్తున్నాను. అనుభవం లేకపోయినప్పటికీ, రాజకీయంలో కొత్త అయినప్పటికీ, 1983 ఎన్నికల్లో, అందరూ, అన్ని ప్రాంతాల ప్రజాకీకం ఎంతో దయతో ఆదరణతో ఆప్యాయతతో ఆశతో, నమ్మకముతో తెలుగు దేశాన్ని గౌరవించారంటే, ప్రత్యేకంగా వారిచ్చిన బాధ్యతను కృతజ్ఞతా పూర్వకంగా నిర్వహిస్తానని సవినయంగా మనవి చేస్తున్నాను. కేవలం, ప్రలోభాలకు లోబడి, ఏ ప్రాంతానికి

అన్యాయం చేయడం గానీ, ఏ విధమైన కులమత వర్గ విద్వేషాలు పెట్టుకొని మరొక పిలంగా ఆదరించడం గాని, జరగదని ప్రతి ఒక్కరికీ హామీ పూర్వకంగా తెలియజేస్తున్నాను. ఈ రాత్రి ముఖ్యకరమైన విషయం ఏమంటే, మనలో మనము అనుమానించుకొంటూనే మాట్లాడడం రోచనీయంగా, నా దారగా తెలియజేస్తున్నాను. ఒక సంస్థాన వంతమైన విధానములో ఒకరి మీద ఒకరికి విశ్వాసాన్ని పెంచుకొనే పద్ధతిలో వుండాలి. అది ప్రయోగపడాలని కోరుకునే వాళ్ళలో నేను ముఖ్యుడిని. ఇపుడు వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. మీ యొక్క అభిప్రాయాల ప్రకారమే మనుషులం, రకరకాల ఆప్యుక్షతన, నిర్ణయించిన సమాచేశములో మనం కమిటీని చేయాలంటే ఎంతకో ప్రతి పార్టీవారు, ఫ్లోర్ లీడర్స్ ప్లస్ మూడు జోనల్ రెప్రజెంటేషన్ వుండాలని మొన్న నిర్ణయించడం జరిగింది. ప్రజలందరికీ మనము విశ్వాసాన్ని కలిగించగలిగిన అనుభవం వుండని కమిటీద్వారా వినయంగా మనవి చేస్తున్నాను మనము అనుకొన్నాము. మన రాష్ట్రాల యొక్క సమైక్యతను, మన ప్రాతినిధ్యమును పటిష్టంగా కాపాడుకుంటూనే ఒక ఉదాత్తమైన సమ్మకము మన యొక్క అభివృద్ధిని ఆకాంక్షిస్తుందనే నమ్మకం, సరియైన న్యాయబద్ధమైన విధానముతో అందరిని గమనిస్తుందని, మనలో వారికి విశ్వాసాన్ని పెంపొందించుకోవడం, మనకు అవసరమని మనవి చేస్తున్నాను. ఇప్పుడే సీటి విషయంలో నేనేమీ చెయిర్స్‌లోకి వెళ్ళదలచుకోలేదు. ప్రభుత్వము, ఏమయినానరే, ఆవేశంతో, ఆత్మతతో, పూర్తిగా మన బాధ్యతలను మనం నిర్వహించాలి. మొక్క ప్రాంతాలుగా వున్నటువంటి వారికి మనము తగినంతగా ఆదరువు కలిగించాలి. ఆ ఆత్మతతోనే ప్రభుత్వము వెళ్లుతున్నదితప్ప, మరొక విధంగా కాదని వినయంగా మనవి చేస్తున్నాను. బచావత్ కమిషన్ ఏవార్డులో వారు చెప్పిన బాగము కూడా వుంది. "There is no ground for limiting the use of assured water to Andhra Pradesh to the existing carrying capacity If the remaining is not utilised, it would be wasted in the Sea" స్పష్టంగా జలం పోతుంది కాబట్టి ఆఖరి రాష్ట్రంగా, రెండు రాష్ట్రాల వారికి 700-560 టి.యం.సి. నీరు ఇచ్చిన తరువాత, మిగిలినది వదలిపెడతారు కాబట్టి, 75 శాతం డిపెండబిలిటీ మీద, ఎపుడయినా కమువు కాటకాలతో ఇబ్బంది ఏర్పడితే, ఆఖరి రాష్ట్రంగా, తుది రాష్ట్రంగా 2000 ఎ. డి. వరకు దాన్ని ఉపయోగించుకోవచ్చు, అనే ఒక చిన్న క్లాజును తీసుకొని స్వతంత్రించడం జరిగిందని మీకందరకు వినయంగా మనవి చేస్తున్నాను. కాబట్టి, ఈనాడు తెలుగు గంగను ఆలోచించినా, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌ను ఆలోచించినా ఈ ఆదరువు వుంది కాబట్టి, మొండిగా ధైర్యంగా, ప్రజలను దృష్టిలో పెట్టుకొని, ముందుకు వెళ్ళుతున్నాము గనుక, ఈ విధానాన్ని పటిష్టము చేయడానికి దయచేసి ఇవ్వండి, ఎవరికి ఎంతతో పంచండి. నాకేమీ ఆభ్యంతరం లేదు. ఏన్నో ప్రాజెక్టులు చేశాము. అవ్నీ పూర్తిగా మన చేతుల్లో వున్నాయి. ఇది నిర్వహణ సాధ్యమని అనుకొన్నాము పూర్తిగా.

ఆర్థిక విధానం గురించి కొందరు చిన్న చిన్న చేయవచ్చని అన్నాము. కేవు ఎప్పుకుంటున్నాను. ఎందుకంటే, 4 సంత్సరాలు నుంచి మనము అనుభవించిన బాధలు వచ్చాయి, అందరికి తెలుసు. కొన్ని విధానాలవల్ల మనము ఇప్పటి ఆదాయం తగ్గిపోయింది. విన్నపాలేక మొన్న మిమ్మల్ని కోరినట్లు, సర్వీసులు, దానిమీద కార్మికులు పర్చి, దాని ప్రభావం ప్రపంచం మీద ప్రభావం, ఇప్పటి ఆదాయం తగ్గిపోయింది. దానివల్ల, గుర్తుచేసి రోజుల్లో దాని ధరలో సరిదిట్టుకోవడం జరిగింది, మీరు చూడా చేశారు, ఇలాంటి అనేక విషయాలు కొనడానికి అవకాశంలేదు. మాకున్నదానిలో చేత పెట్టి పెట్టాలి. ఈ. రోజుల్లో కోట్ల రూపాయలు తెచ్చి దానికోసం ఇవ్వడం కష్టమైన పని కూడా కాదు. కాబట్టి, మానేజ్‌మెంట్ అంతా బాగా చేయాలనేది ఏదో ఒక క్రమంలో మనము ఆలోచిస్తున్న దృష్టిలో ఈనాడు ఆచరిస్తున్న పద్ధతిని దానికి విరుద్ధంగా మనము చేస్తున్నాము. ఎన్ని అవాంతరాలు వచ్చినప్పటికీ మాదా. ఎమర్జెన్సు క్రైసిస్ వచ్చినప్పుడు వాటిని చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. క్రైసిస్ పోయిన చేయడానికి వాటిని ఎత్తివేస్తామని దానికి రద్దినయంగా మనము చేస్తున్నాము. నీటి రుసుము పోయిన కరువు వాత, కొన్ని సమస్యలు మాయంలో ఎదురవుతాయని చెప్పాము. దానికి కేవు మనమే చేస్తున్నాము. తమరే మనకు చేశారు ఇక్కడా ఎండ్స్ ప్రకారం రిప్రేజెంటేషన్‌గా వుంది దానిమీద పార్టీలలోగాని, కిటాంలోగాని ఎంతమంది ప్రాతినిధ్యం వుంది దానికి అర్హత వుంది దానికి స్పష్టంగా తెలంగాణా ప్రాంతములో వున్నటువంటి ఆ పేద ఎడ్డలు, చదువుకునే అవకాశం లేదని వాటి మనము చేశాము. ఇది తప్పకుండా గమనించి వుంటారు. ఎందుకంటే, ఈనాడు ఒక ఎమెండ్ వచ్చినప్పుడు, ఆ సిక్స్ పాయింట్ ఫార్ములాను రాదనలేము. ఇప్పుడు జరుగుచున్న విధానము తప్పు అని అనలేము. దీని మీద మరొక మార్గం వుందేమో చర్చించి సూచన చేయండి. తప్పకుండా. ప్రభుత్వము ఆచరించి తీరుతుంది. ఎందుకంటే, ప్రజలకు సరియైన సందేశము కలగాలి. విద్య విషయంలో వైద్యం విషయంలో గాని మీ అందరిలో నేను ఎక్‌పిపిస్తున్నాను. రాదనేది ఒకటిలేదు. ప్రభుత్వము తరపున నేను స్వయంగా ప్రత్యేకంగా హామీ ఇస్తున్నాను. ప్రజలకు సందించినంత పరిపు ఈ సంక్షేమ కార్యక్రమాలు విధిగా నిర్వహించబడుతాయి. అందువల్ల ప్రతి మండలంలో కూడా ప్రాంతీయ విద్వేషం లేకుండా, ప్రతి మండలంలో హెల్త్ సెంటర్లుండాలని, పోలీసు స్టేషన్, జూనియర్ కళాశాల వుండాలని ఇన్ని ప్రయత్నాలు కూడా జరుగుచున్నాయి. అన్ని మండలాలకు ఇచ్చిన తరువాత, న్యాయం అనేది లక్షణంగా అందరికి ఏర్పరచబడుతుంది. ఇంకా అనవసరమయితే, దీని విషయంలో ప్రత్యేకమైన ఏధానంలో మనం న్యాయం చేకూర్చుకుందాము. ఈ విషయంలో పూర్తిగా ప్రభుత్వము గమనిస్తుంది. ఈనాడు గౌరవ సభ్యులు కొందరు చెప్పారు. తెలంగాణాలో వున్న ఈ సమస్యల గురించి గౌరవ సభ్యులు వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లుగా, గతంలో వచ్చిన అనవాయితీ విధానంవల్ల వచ్చిన దురదృష్టకరమైన

వస్తము. కోస్తా ప్రాంతం గాని, మరొక ప్రాంతముగాని, రాయలసీమ గాని, సంక్షణంగా, నాగరికతతో వారు స్వేచ్ఛగా గాలి పీల్చుకుంటున్నారు. అటువంటప్పుడు, ఇక్కడ నిజాం నిరంకుశ నియంత్రృత్వ పరిపాలనలో మ్రగ్గినటువంటి ప్రజాపీకం, ఎన్నో యిబ్బందులలో పెన్నప్పటికి, తమదే పెలపిచ్చారు. దీనివల్ల, కొంత నాగరికతనో లేకపోతే అటువంటి అభివృద్ధి జరుగకుండా వుండే వుంచవచ్చు. కానీ ఈనాడు మన బాధ్యత అందరికీ సమానంగా, అభివృద్ధి ప్రాంతాలు, వారందరికీ చేయూత నివ్వాలి. అభివృద్ధిలేని ప్రాంతాలు. సాటివారిని పైకి లేవనెత్తాలి అనేది ప్రభుత్వము యొక్క ఆదర్శము కాబట్టి, ప్రత్యేకంగా మనకున్నటువంటి అవకాశాలు గాని, మనకున్నటువంటి విధులుగాని, మనకున్నటువంటి కార్యక్రమాలు గాని, పూర్తిగా ఎదరయితే వెనుకబడి వున్నారో, వారిని ఉద్ధరించడానికి పూనుకొనడంలో ఏమాత్రం ఈ ప్రభుత్వానికి అభ్యంతరంలేదని వారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ 10-20 గౌరవనీయులైన దాగాచెర్లెగారికి మనవి చేస్తున్నాను. కాంగ్రెసుపార్టి పక్షాన సభ్యుల పేర్లను పంపండి. అనుకున్న మూడు నెలల గడువు లోపల మనందరం కలసికట్టుగా, ఒక కుటుంబ సభ్యులుగా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు చేశారు అని ప్రజలకు నమ్మకం కలిగేలా నిర్ణయాలు తీసుకుందాము. రాష్ట్ర సమైక్యతను కాపాడుకోటానికి, పేదరికం పోవడానికి కృషిచేద్దాము. దానికి మీరంతా తోడ్పడాలని కోరుతూ మీరంతా క్రమశిక్షణతో వ్యవహరించిన తీరుకు ప్రభుత్వ పక్షాన నా హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ప్రైవేట్ యూనివర్శిటి ఇక్కడ లేదనే ఫీలింగ్ విద్యార్థులలో వుంది. అటువంటి యూనివర్శిటి ఏర్పాటు చేస్తారా? ఇక్కడ వున్న యూనివర్శిటికి 170 లక్షలు చాలా తక్కువ, ఆ కేటాయింపును పెంచాలని మేము చెప్పాము. మెడికల్ కాలేజీకి సంబంధించినంత వరకూ మొత్తం రీజియన్‌కు 100 సీట్లు మాత్రమే వున్నాయి. ప్రపోర్షనేట్‌గా రేష్యో ప్రకారం పెంచటానికి, ఇంకో కాలేజి పెట్టటానికి ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్ :— The Government has come up with a Statement. సమస్యలన్నీ ఇప్పుడే పరిష్కారం కావు. మీరు చెప్పారు, ముఖ్య మంత్రిగారు విన్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఏమీ లోటు లేకుండా పూర్తిగా పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— పెర్సెంటేజీలో 15 పర్సంటు మాత్రమే తెలంగాణా ఉద్యోగులు వున్నారు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో డైరెక్టరేట్స్‌లో తెలంగాణావారు లేరు, ఆర్. టి. సి.లో వున్న 500 మంది ఆఫీసర్లలో 40 మంది

మాత్రమే తెలంగాణావారు వున్నట్లు నరేంద్రగారు చెప్పారు. తెలంగాణా వారికి ఏ విధంగా ప్రాతినిధ్యం కల్పిస్తారు?

మిస్టర్ స్పీకర్ :— ఇవస్నీ ఓవర్‌నైట్ సాల్వ్ అయ్యేవి కావు. రెవ్యూ కమిటీ వేరే పెట్టటం జరుగుతుంది.

Sri N. T. Rama Rao :— Already is One-man Commission for Six-Point Formula to do justice to all.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :— రూరల్ యూనివర్శిటిని శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేయాలను కుంటున్నారు. ఏ ప్రాతిపదికపై అక్కడ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారు? ఆదిలాబాద్ జిల్లాలో కూడా శ్రీకాకుళం జిల్లాలో కంటే ఎక్కువ సంఖ్యలో గిరిజనులు వున్నారు. అక్కడి కంటే ఆదిలాబాద్‌లో ఫారెస్ట్ ఎక్కువ వుంది. ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన జిల్లా. ఇక్కడ కాకుండా శ్రీకాకుళం జిల్లాలో రూరల్ యూనివర్శిటి ఏర్పాటు చేయడం ఏమి న్యాయం?

శ్రీ ఎన్. టి. రామారావు :— శ్రీకాకుళంలో పెడతామని అధికారయుతంగా మేము కమిట్ కాలేదు, దాని విషయంలో సరైన స్థాయిలో నిర్ణయించడం జరుగుతుందని పనవి చేస్తున్నాను.

1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. IX — రవాణాశాఖ

అభ్యర్థన నెం. XV — ప్రజా పనులు

అభ్యర్థన నెం XLIV — రోడ్లు, వంతెనలు

అభ్యర్థన నెం. XLIII — చిన్నతరహా ఓడరేవుల అభివృద్ధి

[ఆమోదింపబడినవి]

Mr. Speaker :— The question is.

To reduce the allotment of Rs. 5,2[c],86,000/- for Transport Development by. Rs. 100/-

నల్లగొండ జిల్లాలోని మంగలపెల్లి, పట్టిమర్తి, దుగినవెల్లి గ్రామాలకు వేసిన బిమ్మలు ఆపుచేసినదానికి విరసనగా.

To reducethe allotment of Rs. 5,25,86,000/- for Transport Department by. Rs. 100/-

Failure of the Government in Nationalising private Bus routs in Krishna District and Vilayawada City.

To reduce the allotment of Rs. 5,25.86,000/- for Transport Department by. Rs. 100/-

For enhancing Bus fares asnormally.

To reduce the allotment of Rs. 5,25,86,000/- for Transport Department by. Rs. 100/-

For hiring Private buses at very high rates.

To reduce the allotment of Rs. 5,25,86.000 - for Transport Department by. Rs. 100/-

ద్విచక్ర వాహనాలపై టాక్సు విధించటానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25.86,000/- for Transport Department by. Rs. 100/-

ఆలంపూర్ చౌరాస్తాలో ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. బస్ డిపో నిర్మాణము కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,86,000/- for Transport Department by. Rs. 100/-

ఆలంపూర్ నియోజక వర్గములో N H 7 మరియు R&B రోడ్డు వెంబడి బస్సు స్టాపులయందు నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5.25,86,000/- for Transport Department by. Rs. 100/-

ఆలంపూర్, మానోపాడ్, శాంతినగర్, రాజోలి, ఇటిక్యాల, ఆలంపూర్ చౌరాస్తాలో బస్ స్టేషన్ల నిర్మాణము కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,86,000/- for Transport Department by. Rs. 100/-

రాష్ట్రములోని అన్ని రూట్లను జాతీయం చేసి ప్రైవేటు బస్సులను కాక ఆర్. టి. సి. బస్సులను యింటరకు వర్తి వూరికి బస్సును వేస్తామని చెప్పినప్పటికి రానందులకు నిరసన తెలియచేయుచున్నాము.

To reduce the allotment of Rs. 5,25,86,000/- for Transport Department by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలో ఆర్. టి. సి. బస్సులు స్కూల్స్ మరియు ఆఫీసు వేళలలో సమయములో రానందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs. 5,25,86,000/- of Transport Department by. Rs. 100/-

ఆర్. సి సి. బస్ చార్జీలు దపదపకాయిగా పెంచుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,86,000/- for Transport Department by. Rs. 100/-

ఆర్. టి. సి. బస్సులు నడవలేని రోడ్లను కూడా జాతీయం చేసి రవాణా సౌకర్యాలు తగ్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,86,000/- for Transport Department by. Rs. 100/-

గుంటూరు జిల్లా, సత్తెనపల్లి – నుదురుపాడు రైల్వేస్టేషన్ మధ్య ఆర్. టి. సి. బస్సులు నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5, 25,86,000/- for Transport Department by. Rs. 100/-

విజయవాడ నగర్, గ్రామీణ బస్సు రూట్లను జాతీయకరణ చేయకపోవడంలో జాప్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 5,25,86,000/- for Transport Department by. Rs. 100/-

తెలంగాణా ప్రాంతంలో ఆర్. టి. సి. బస్సుల సౌకర్యంగాని టూటా బస్సులు వేయలేవందుకు నిరసనగా,

To reduce the allotment of Rs. 59,00,41,300/- for Public Works by Rs. 100/-

నల్లగొండ, మిర్యాలగూడెం రోడ్ ప్రక్కలు విగబడుతున్నా రిపైర్ చేయని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 59,00,41,300/- for Public Works by. Rs. 100/-

నల్లగొండ జిల్లా, గరెడెపెల్లి, పానుగోడు మీదుగా సూర్యాపేటకు వచ్చి రోడ్ పెద్ద పెద్ద గుంటలు పడి నడవరాకుండా ఉన్నదాన్ని రెపైర్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,00,41,300/- for Public Works by. Rs. 100/-

For not taking immediate steps to repair 3 KM road in between Chennapur and Reegodu in Warangal District.

To reduce the allotment of Rs. 59,00,41,300/- for Public Works by. Rs. 100/-

శనిగరం నుండి గుండ్లపల్లి కరీంనగర్ వరకు గం సి. డబ్ల్యూ. డి. రోడ్ వైండింగ్ మరియు పూర్తి డాంబర్ చేయవందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,00,41,300/- for Public Works by. Rs. 100/-

హుస్నాబాద్ నుండి కొత్తపల్లి హైదరాబాద్‌రోడు వరకు గల జిల్లా పరిషత్ రోడ్డును పి. డబ్ల్యు. డి. తీసుకోనందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 59,00,86,000/- for Public Works by. Rs. 100/-

హుస్నాబాద్ నుండి ఎలకతుర్తి వరకు గల రోడ్డును రిపేరు, వైండింగ్ చేయ నందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 59,00,41,300/- for Public Works by. Rs. 100/-

ఎలకతుర్తి నుండి కరీంనగరం వరకు గల రోడ్డు వైండింగ్ డాంబర్ చేయ నందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 59,00.41,300/- for Public Works by. Rs. 100/-

హుస్నాబాద్ 30 పడకల హాస్పటల్ చుట్టూ కంపౌండ్ వాల్ నిర్మాణం చేయ నందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 59,00,41,300/- for Public Works by. Rs. 100/-

బోనకల్ ఆడ్డరోడ్డు నుండి వయా మధిర, ఎర్రుపాలెం మీదుగా విజయవాడ పోవురోడ్డు గుంటలుపడి, వెడల్పు తక్కువగా ఉండి వాహనాలు నడవడానికి వీలులేనంత అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్డు మరమ్మతుచేగాని, వెడల్పుగాని చేయకుండా సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 59,00,41,300/- forPublic Works by. Rs. 100/-

Failure to expedite the Building works.

To reduce the allotment of Rs. 59,00,41,300/- for Public Works by. Rs. 100/-

ఆలంఛార్ విద్యుదీకరణలో ఎన్. హెచ్. 7 నుండి ఆర్. ఆండ్ బి. రోడ్డు వయా మానోపాడు జక్. పి. రోడ్డును ఆర్. అండ్ బి. లోకి ట్రాన్సఫర్ కానందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 3,85,73,000/- for Minor Ptosr Development by. Rs 100/-

Failure of the Government to development of Kakinada Machilipatnam and Nizampatnam Ports.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

For not taking over the Panchayat Raj Road from Regondu Rad to Garimillapally which is in most backward area

To reduce the allotment of Rs. 117,65,59,000/- for Roads and Bridges by. Rs. 10/-

For tardy progress of C. D. Works the R&B Road from R&B Road to Nizamsagar.

To reduce the allotment of Rs. 117.65,69,000/- for Roads and Bridges Department by. Rs. 100/

Failure of the Government for not undertaking repair works of the bad roads in the State.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads aad Bridges by. Rs. 100/-

Failure of the Government of acquire any new roads either from Zilla Parja Parishads or from other authorities for the last 5 Years,

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

Failure of the Government to sanction construction of a cause way in the river Krishna between Kollur in Guntur Dist. and Srikakulum in Krishna District.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

Failure to take up Yerrabalem to Mohiddinpuram Road Cumbum-Andhaveedu Mandalam.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

Failure to take up repairs and further formation of C. M. Road of Allaggdda constituency, Kurnool District

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

Failure to lay road connecting Triable Magutur Tanda iVillage with Main Road of Andhaveedu Mandal of Prakasham District.

To reduce the allotment of Rs. 117, 65,69,000/- for Roads & Bridges by. Rs. 100/-

వరంగల్ జిల్లాలో రోడ్లు భవనాల శాఖ కంట్రాక్టర్లు మరియు అధికారులు కుమ్మక్కై 23 లక్షల రూపాయలు స్వాహా చేసిన చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

మానకొండెపల్లి నుండి వెల్దుర్తి మీదుగా తూప్రాన్ వరకు 35 కిలో మీటర్ల రాష్ట్ర హెచ్. ఎం. డి. వారి ఆధీనములోనికి తీసుకొనుటలో విఫలమయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

ఖమ్మం నుండి వైరా మీదుగా రాజమండ్రి కొత్తగూడెం వగైరా పట్టణాలకు పోవు ట్రంక్ రోడ్డుకు, వైరా, తల్లాడలకు మధ్యఉన్న వైరా నదికి ఉన్న కాజ్‌వే నిజాం కాలం నాటిది. ఏ మాత్రం వర్షం కురిసినా వాహనాలు కోజులి తరబడి నిలిచిపోతాయి దీనిపై ఓవర్ బ్రిడ్జి నిర్మించవలసిందిగా.] మరియు ఖమ్మం నుండి చయా పుదిర విజయ వాడ పోవు రోడ్డుకు పిరిమిరం కలకోటల మధ్య వైరానదిపై ఉన్న కాజ్‌వే ఏమాత్రం వర్షం కురిసినా, నీరదలు ఏచ్చినా కోజుల తరబడి వాహనాలు నిలిచిపోతున్నప్పటికీ ఓవర్ బ్రిడ్జి నిర్మించవందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

ఖమ్మం - కల్లూరు రోడ్డు మిట్టపల్లి నుండి వయా కుర్నవెల్లి, పెదకోరుకొండి వరకు పోవు రోడ్డు కాదావారిచే కుర్నవెల్లి వరకు బి. టి. చేయబడి, ఆర్ అండ్ బి కి అప్పచెప్పిన రోడ్డున కుర్నవెల్లి నుండి పెదకోరుకొండి వరకు వున్న 6 కి.మీ రోడ్డును కవీవం వెంటలింగ్ చేయకుండా గుంటలుపడి మట్టి రోడ్డుగా వుంచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

వరంగల్ జిల్లాలో ఆర్ అండ్ బి కాంట్రాక్టర్లు మరియు అధికారులు కుమ్మకుని 23 లక్షల రూపాయల స్వాహా చేసినను, చర్య తీసుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

State High Way (Uppal to Warangal) పై ఉన్న Railway gate లను తప్పించి ఆయా gate లపై Over-Bridge లు వేసే ప్రతిపాదన లేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

ఆలంపూర్ నియోజక వర్గములో మాన్‌దొడ్డి, యాపదిన్నె, కోయిల్‌దిన్నె, జిల్లా పురం వాగులపై బ్రిడ్జిలు నిర్మాణము కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1 7,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

ఆలంపూర్ నియోజక వర్గములో ఆర్ అండ్ బి రోడ్డు నుండి రాజోలి వరకు జిల్లాపరిషత్ రోడ్డును ఆర్ అండ్ బి లోకి మార్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

ఆలంపూర్ నియోజక వర్గములో పాన్నిపాడలవాగు మీద బ్రిడ్జి కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000 - for Roads and Bridges by. Rs. 100 -

ఆలంపూర్ నియోజక వర్గంలో ఆర్ అండ్ బి రోడ్డ్ నుండి భీమవరం రోడ్డు వయా లింగనవాయ మరియు క్యాతూరు జిల్లా పరిషత్ రోడ్డు ఆర్ అండ్ బి లోకి మార్చ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

హైదరాబాద్ నగరములోని మూసీనదిపైన ముస్లీజంగ్ బ్రిడ్జిను వెడల్పు చేసే పనిని యింతవరకు ప్రారంభించనందులకు మేము నిరసన తెలియచేయుచున్నాము.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

హైదరాబాదు మరియు సికింద్రాబాద్ పెద్ద నగరంలో ఇన్నర్ పెక్యూల్ క్రెయిన్ యింత వరకు ప్రవేశ పెట్టనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములో సంపుం లంగర్‌హౌజ్ లోని ఆర్ అండ్ బి గాంధీ శాంతి పార్క్‌ను యింతవరకు అభివృద్ధి చేయనందులకు విరవన తెలుపు చున్నాము.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

చాదర్‌ఘాట్ నుండి హయత్‌నగర్ వరకు నేషనల్ హైవే పైన బ్రిడ్జిస్ వేయ వందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలోని అమిల్లాపూర్ నుండి ఘటకేశ్వర్ రోడ్డును రోడ్డు భవనాల శాఖలో విలీనం చేయనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

Failure to provide funds for Widening the R & B Road from Cuddapah to Muddanoor even though there are there major cement industries.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

శ్రీరాంసాగర్‌కి ఎరల్డ్ బాంకు నుండి కావలసినంత డబ్బును తెప్పించలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

తాలిపేరు (ఖమ్మం జిల్లా) బ్రిడ్జి క్రింద ఉన్న లో లెవెల్ మార్గము కొద్ది వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గూడ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతూ ఉన్నందున అక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించమని విజ్ఞప్తులు చేసినప్పటికి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

ఖమ్మం జిల్లా కూనవరం మండలం కూనవరం సబేరా నది యొక్క రేవును రూ. 60,000 కు పాటపాడి రు. 20,000/- మాత్రమే వేలంపాట డబ్బుగా చెల్లించి తరువాత కిస్తీలు చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

గుంటూరు-అమరావతి రోడ్డు వెడల్పు చేయుట యింతవరకు పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100/-

గుంటూరు నుండి నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాద్ వెళ్లే రోడ్లు మరమ్మత్తులు చేయనందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100 -

నత్తెనపల్లి-నరసరావుపేట రోడ్డు బాగుచేయనందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100 -

గుంటూరు-మాచర్ల రోడ్డు మొత్తంమీద గర్లగడ్డ వాగుపై వంతెన నిర్మాణం చేయనందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000/- for Roads and Bridges by. Rs. 100 -

గుంటూరు జిల్లా అమరావతి-వొద్దేరు రోడ్డుకు తూటుకూరు - బిమ్మవరం మధ్య ఎద్దు వాగుపై వంతెన నిర్మించనందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 117,65,69,000 - for Roads and Bridges by. Rs. 100 -

గుంటూరు జిల్లా నత్తెనపల్లి-బిమ్మవరం రోడ్డు శ్వాసకోశవ్యాధి పూర్తి చేయనందుకు విరసనగా.

Mr. Speaker :— Cut Motions were negatived.

Now The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 5,25,86,000 under Demand No. IX Transport Department "

"That the Government be granted a sum not exceeding Rs. 59,00,41,300 under Demand No. XV—Public Works.

"That the Government be granted a sum not exceeding Rs, 3,85,73,000 under Demand No. XLIII–Minor Port Department.

and

"That the Government be granted a sum not exceeding Rs. 117,65,69,000 under Demand No. XLIV—Reads and Bridges."

The Motions were adepted and the Demands were granted.

The House is adjourned to meet again at 8-30 A.M. tomorrow.

(The House then adjourned 10-29 P. M. till 8-30 A. M. on Saturday, the 27th August, 1988).